THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Thirteenth day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 12th February, 1975.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker, Sri R. Dasaratharama Reddy, in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

ALLOTMENT OF THE INDUSTRIAL HOUSING QUARTERS AT VIJAYAWADA TO THE OCCUPANTS ON HIRE PURCHASE

111—

* 5298 Q.—Sri M. Nagi Reddy (Gurajala) :—Will the Minister for Finance be pleased to state :

(a) whether the previous Ministry of our State decided to give away the Industrial Housing Quarters in Vijayawada to the occupants on hire purchase system ;

(b) whether the Government are in receipt of a report with regard to the scheme by the authorised Engineers and other officials a year back ; and

(c) if so, the action taken by the Government thereon?

The Minister for Finance (Sri P. Ranga Reddy) :—(a) No Sir.

(b) Yes, Sir.

(c) The question of sale of houses constructed under the Subsidised Industrial Housing Scheme at Vijayawada, Nizamabad, Visakhapatnam and Ghatkesar is under the consideration of the Government. The Chief Engineer, Public Works Department, (Roads and Buildings) who has been asked to submit valuation statements fixing the sale price of the quarters at the four places, has submitted the same in respect of the houses at Vijayawada, Nizamabad, and Ghatkesar. The valuation statement in respect of the houses at Visakhapatnam is awaited from the Chief Engineer. As soon as it is received, the matter will be examined by the State Government, in consultation with the Government of India.

---

* An asterisk before the name indicates confirmation by the member.

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు 'ఎ' కి సమాధానం చెబుతూ, 'నో' అన్నారు. కాని, ఇంజనీర్స్ వాల్యుయేషన్ చేయుతున్నారు అన్నారు. ఇక్కడ—'హేవ్ యువర్ ఓన్ హౌస్' స్కీమునుకింద వర్కర్స్ రిపైర్ అయ్యే టప్పటికి ఆ హౌసెస్ వాళ్లకే అయ్యేటట్లుగా, వారి ఉద్యోగకాలం అయ్యే లోపలనే ఇన్‌స్టాల్‌మెంట్స్ ప్రకారం తీసుకుని—డిప్రిసియేషన్ పోను—ఆ మిగతా రిపోర్ట్సు కూడా వచ్చిన తరువాత, వారికే ఆ ఇళ్లు యిచ్చేధంగా చర్యలు తీసుకుంటారా ?

(శ్రీ పి. రంగారెడ్డి :—ఇదివరకే, '71 వ సంవత్సరంలో ట్విన్ సిటీస్‌లో మాత్రం యివ్వడం జరిగింది. తరువాత అటువంటి రిప్రజెంటేషన్స్ చాలా ప్రదేశాలనుంచి—విజయవాడ, విశాఖపట్నం, ఘటకేసర్ -నుంచి వచ్చాయి. దేని పైన, ఆ పద్ధతి అవలంభించాలనే అభిప్రాయంతోనే యీ వాల్యుయేషన్ పోర్టు పంపించమని అడగడం జరిగింది. వాటిలో మూడు పట్టణాల వాల్యుయేషన్ రిపోర్ట్సు వచ్చాయి. నాలుగవ పట్టణం వాల్యుయేషన్ రిపోర్టు యింకా రాలేదు. వచ్చిన తరువాత ఆలోచిస్తామని చెప్పాను. కాని, యీ లోపల ఒక యిబ్బంది కూడా వచ్చింది ఈ విషయాన్ని మేము గవర్నమెంటాఫ్ ఇండియాతో కన్‌సల్ట్ చేసి—ఎందుకంటే, సబ్సిడైజ్డ్ స్కీము కాబట్టి—ఒక నిర్ణయం చేయవలసి ఉంటుంది. గవర్నమెంటాఫ్ ఇండియా వారి అభిప్రాయంలో, యీ విషయమై, కొంత మార్పు వచ్చింది. ఆ మార్పు ఏమిటంటే—యిది యీ పద్ధతిన యివ్వడం మంచిదికాదని. అయితే అది అంతిమ నిర్ణయం కాదు. '74 మే, జూన్‌లలో మద్రాసులో జరిగిన హౌసింగ్ మినిస్టర్సు కాన్ఫరెన్స్‌లో అక్కడ ఒక మంత్రులతో కూడిన ఉన్నతాధికార సంఘాన్ని నియమించినారు. యీ విషయమై వారి అభిప్రాయాన్ని యివ్వండని. వారి అభిప్రాయం యింకా రావలసివున్నది. ఆ అభిప్రాయం వచ్చిన తరువాత, ఆ అభిప్రాయాన్ని పురస్కరించుకుని మళ్లీ మెంటాఫ్ ఇండియా వారికి కూడా వ్రాసి. వారి అనుమతిపొంది, యిచ్చే అవకాశం వుంటే యివ్వాలనే అభిప్రాయమే ప్రభుత్వానిది.

(శ్రీ యం. నాగిరెడ్డి :—ఇప్పుడు కొన్నిచోట్లనుంచి రిపోర్ట్సు వచ్చాయి. వాటిపైన వెంటనే డెసిషన్ తీసుకోవచ్చు; కేంద్ర ప్రభుత్వంతో పనిపై మన ప్రభుత్వం ఆలోచించవచ్చు; సబ్సిడైజ్డ్ అయినప్పటికి, ఆ సబ్సిడీ తగ్గించి వారి అవుతుంది కాబట్టి, దానితో మరికొన్ని ఇళ్లు కట్టించి యిస్తే మనకు కూడా కొంత డబ్బు వస్తుంది, వర్కర్సుకు కూడా ఇళ్లు వస్తాయి. అందువలన, యీ విషయమై మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో తీవ్రంగా కృషిచేసి యివి వచ్చేటట్లుగా చేస్తారా ?

(శ్రీ పి. రంగారెడ్డి :—ఏయినా, ఇప్పుడు నేను చెప్పినట్లుగా యీ ఉన్నతాధికార సంఘం రిపోర్టు రావాలి. వారు ఏమి చెబుతారో తెలియదు. వారికి రిఫర్ చేశారు, యీ విషయాన్ని గురించి మీరు ఆలోచించి మీ అభిప్రాయం యివ్వండని. అందుచేత, వారి అభిప్రాయం యింకా రావలసివున్నది ఆ గవర్నమెంటేషన్ కూడా ఏమిటంటే "The conference recommends the setting up of a high level committee of Ministers by the Central Governmen

to examine the various aspects of this issue and make specific recommendations for consideration of the Central Government."

కాబట్టి యీ రికమండేషన్‌పై వారు విచారించి ఏమి చెబుతారో వేచి చూడవలసి ఉంటుంది. దాని తరువాత, నేను చెప్పినట్లుగా, గౌరవసభ్యులు చేసిన సూచనలు కూడా దృష్టిలో పెట్టుకుని, ఏదయిన అవకాశం వుంటే, యిదివరలోనే మనం అటువంటి పద్ధతిని అనుసరించాము కాబట్టి, యీ ఇండస్ట్రియల్ వర్కర్సుకు యిటువంటి సహాయం చేయాలనే ఉద్దేశం వుంది.

(శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ):—ఇప్పుడు విజయవాడలో పారిశ్రామిక గృహాలలో నివసిస్తున్నవారి సంఖ్య ఎంత? ప్రభుత్వాన్ని సూటిగా చెప్పాలని కోరుతున్నాను. వీరికి యీ ఇళ్లను అద్దె కొనుగోలు పద్ధతిపై యివ్వడానికిగల అభ్యంతరమేమిటి? ఆ అభ్యంతరాలను అధిగమించడానికి అవకాశంలేదా? అని అడుగుతున్నాను.

(శ్రీ పి. రంగారెడ్డి:—చాలా సూటిగా చెబుతున్నాను; విజయవాడలో 300 మంది వున్నారు. రెండవ భాగానికి నేను మొదటనే వున్నటువంటి అభ్యంతరాలన్నీ కూడా మనవిజేశాను. అధిగమించే అభ్యంతరాలను గురించి ఆలోచించవలసి ఉంటుంది.

(శ్రీ జి కోటయ్య (చీరాల):—విజయవాడలో యీ పారిశ్రామికులకొరకు నిర్మించబడిన పారిశ్రామిక సంఖ్య ఎంత? ఇందులో కేటగిరీస్ వున్నాయా? సింగల్ రూమ్ అనీ, డబుల్ రూమ్ అనీ ఆ విధంగా వున్నాయా? వున్నట్లయితే వాటికి వసూలు చేస్తున్న అద్దె ఎంత?

(శ్రీ పి. రంగారెడ్డి:—విజయవాడలో, నేను చెప్పినట్లుగా, 300 ఇళ్లువున్నాయి అవి సింగిల్ రూం టెనెమెంట్స్. అద్దె విషయం ఆ సమాచారం నావద్ద ప్రస్తుతం లేదు.

Sri A. Sreeramulu (Eluru):—Our Government have taken a very correct decision in the twin cities by alloting these quarters in Sanatnagar to industrial workers and thus they have already set the pace for taking the matter forward. This is a policy decision because Government have invested money and year after year there is bound to be depreciation and unless Government make's up its mind to allot these things and secure something in return, it is not going to be possible for Government to expand its activities. Will the Hon. Minister assure us that the Government would take a policy decision and press this view before the High Power Committee."

Sri P. Ranga Reddy:—As I said earlier we have already taken almost a policy decision of giving houses and we did so in 1971. I very much like to adopt the same policy in other places also. The Government of India has to be consulted because we get subsidy from them and the Government of India appointed this High Power Committee and I hope they will certainly consult the Government of Andhra Pradesh when I shall put forth our case that the policy that we have already enunciated in 1971 should be adopted and if the Government of India agrees and if we get clearance, I shall certainly be very happy to adopt the same policy which we have adopted in 1971.

(శ్రీ సి వి. కె. రావు (కాకినాడ).—గవర్నమెంటు ఒక పాలసీని అవలంబిస్తున్నది అన్నారు అది చాలా వేగంగా వున్నది అసలు, ప్రభుత్వానికి యీ పారిశ్రామిక కార్మికులకు సంబంధించినంతవరకు యీ పారిశ్రామిక వాడలలో ఎక్కడెక్కడ ఎన్నన్ని ఇళ్లు కావాలి? అనేదానిలో ఒక స్పష్టమైన అభిప్రాయం వున్నదా? వుండేటట్లయితే, ఏ పద్ధతిలో కట్టాలని, ఎంత ఖర్చులో ట్టాలనే అభిప్రాయం కూడా ఏమైనా వున్నదా? పారిశ్రామికి కార్మికులు స్లమ్స్‌లో నివసిస్తున్నారు. ఈ ఇళ్లు కట్టి, వారిని గృహప్రవేశం చేయించేలోపల, యీ స్లమ్స్ బాగుచెయ్యాలనే విధానం ఏమైనా వున్నదా? అని అడుగుతున్నాను.

(శ్రీ పి రంగారెడ్డి:—అవన్నీ బాగుచెయ్యాలని, అందిరూ సంతోషంగా ప్రవర్తించాలని, వారంతా ఎంత త్వరగా యిటువంటి స్థాయికి రావాలిగా, అంత మంచిని ప్రభుత్వం ఉద్దేశం అటువంటి విధానం ప్రభుత్వానికి వున్నది. ఈ పద్ధతిలో మూడు రకాలైనవి వున్నాయి—ఒకటి—స్టేట్ ఎజెన్సీ రెండు నాన్‌రిపర్టుచేసి హౌసెస్—అందులో అప్పు 50 పర్సెంట్ ఇస్తాము, 50 పర్సెంట్ సబ్సిడీ వస్తుంది; తరువాత ఎంప్లాయర్ ఎజెన్సీ ద్వారా—అందులో కూడా 50 పర్సెంట్ అప్పు; 25 పర్సెంట్ సబ్సిడీ వస్తుంది. తరువాత మరో 25 పర్సెంట్ ఎంప్లాయర్—మేనేజిమెంటు—పెట్టుకుంటుంది తరువాత, ఇందులోనే కోఆపరేటివ్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ వర్కర్సు అని ఇండస్ట్రియల్ వర్కర్స్ పెట్టుకునేది వుంది వారికి 65 పర్సెంట్ లోన్ వస్తుంది, 25 పర్సెంట్ సబ్సిడీ వస్తుంది, 10 పర్సెంట్ మాత్రం వారు పెట్టుకోవలసి ఉంటుంది. ఈ పద్ధతులైన వున్నవి. దీనికి సాధ్యమైనంత ఎక్కువ ధనం, సాధ్యమైనంత ఎక్కువగా మీనేజిమెంట్ ముందుకు వచ్చి ఇండస్ట్రియల్ వర్కర్సుకు సహాయం చెయ్యాలని, అది వీలులేకపోతే వర్కర్సు కోఆపరేటివ్స్ ద్వారా వారే ఇళ్లు కట్టుకుని సుఖంగా వుండాలనే అభిమానమే యీ అభ్యుదయకరమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క విధానం

8-40 a.m.

(శ్రీ వి. కృష్ణ (మంగళగిరి):—ఈ వాట్‌కో, ఎల్.ఐ.సి, యిండస్ట్రియల్ హౌసింగ్ స్కీమ్సు క్రింద, కో ఆపరేటివ్ హౌసింగు స్కీము క్రింద—వేరు వేరు ఏజన్సీస్ ఫండును చేస్తున్నాయి. ఎవరెవరు నీడి పీపుల్ వుంటారు, తక్కువ ఆదాయవర్గాలవారా, మధ్య తరగతి ఆదాయవర్గాలవారా—ఎవరెవరికి ఎన్ని కావాలి అనేది ఒక ప్లాను ప్రకారం చేయడానికి వీటి మధ్యలో ఆర్డినేషన్ లేక పోవడంవల్ల హాఫజార్డ్ పద్ధతిలో జరుగుతోంది. కో ఆర్డినేటింగు బాడీ పెట్టి ఓవరాల్ కంట్రోల్ వుండేటట్లు చేస్తామని అంతవరకు వాగ్దానం చేశారు. అది ఎంతవరకు వచ్చింది?

Sri P. Ranga Reddy:—This question relates only to the industrial housing scheme, there are various types of industrial housing schemes and I agree with the hon. Member that different policies are being adopted. Perhaps it may be necessary to coordinate all these things. If a separate question is put I will be able to answer.

(శ్రీ జె. చామోదరరావు (బుగ్గారం):—ప్రభుత్వం ఇండస్ట్రీలకు లైసెన్సు యిచ్చేటప్పుడే ఇండస్ట్రియల్ లేబరుకు సరిపోయే యిళ్లు నిర్మించాలనే నిబంధన పెట్టుతుందా?

(శ్రీ పి. రంగారెడ్డి :—ఇండస్ట్రీలు యిచ్చేటప్పుడే ఆ నిర్ణయం చేస్తారని నేనుకోను. కాని యిండస్ట్రీయల్ వర్కర్సుకు యిళ్లు ఉండాలి. ఒక పరిశ్రమ పెట్టినప్పుడు వంద మంది వర్కర్సుతో ప్రారంభం కావచ్చు, తరువాత ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రాం ఉంటుంది, వర్కర్సు సంఖ్య ఎక్కువ కావచ్చు. కాబట్టి పరిశ్రమలు ప్రారంభించేటప్పుడే ఆ సంఖ్య నిర్ణయించే పద్ధతి లేదు.

STARTING OF YOGA CENTRE AT TIRUMALAI

112—

* 4800 (U) Q.—Sri Nallapareddi Sreenivasul Reddi (Gudur):—Will the Minister for Endowments be pleased to state :

(a) whether Yoga Centre will be started at Tirumalai ;

(b) if so, when will it be started ;

(c) whether site has been selected and if so, by whom;

(d) the cost of investment ; and

(e) who will bear the expenditure ?

The Minister for Endowments (Sri Sagi Suryanarayanaraju) :—

(a) and (b) : Yes Sir. The Institute of Research in Yoga and Allied Sciences which has already come into existence will start functioning in Tirumala shortly.

(c) A site has been selected by representatives including experts of the Governing Body and technical personnel of the Tirumala Tirupathi Devasthanams.

(d) The total cost of investment is expected to be of the order of rupees one crore.

(e) The Institute will bear the expenditure with the assistance of the Tirumala Tirupathi Devasthanams in the initial years.

ఎ. బి. ప్రారంభించబడుతుంది. యొగాభ్యాసము తత్సంబంధ విజ్ఞానశాస్త్ర పరిశోధనా సంస్థ తిరుమలలో యిదివరకే ఏర్పాటు చేయబడివున్నది. అది త్వరలో పని చేయడం ప్రారంభిస్తుంది.

(సి) తిరుపతి–తిరుమల దేవస్థానం సాంకేతిక సిబ్బంది, వారి కేంద్ర పాలక మండలి నిపుణులతో కూడిన ప్రతినిధులతో స్థలం ఎంపిక చేయబడింది.

(డి) మొత్తం పెట్టుబడి ఖర్చు ఒక కోటి రూపాయల వరకూ వుంటుందని భావించబడుతున్నది.

(ఇ) మొదటి సంవత్సరంలో తిరుపతి–తిరుమల దేవస్థానం సహాయంతో యీ సంస్థ ఖర్చు భరిస్తుంది.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—రికరింగు ఎక్స్‌పెండిచరు ఎంత ? పాఠ్యాంశాలేమిటి? టీచర్సు స్టాఫ్ పాట్రన్ ఏ విధంగా ఉంటుంది? వారికికావలసిన క్వాలిఫికేషన్సు ఏమిటి?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—మొట్ట మొదటి సంవత్సరం తిరుపతి దేవస్థానం 5 లక్షల ఖర్చుతో ప్రారంభించి 5 సంవత్సరాలు 25 లక్షల మొత్తం యివ్వడానికి ఏర్పాటు చేశారు. మొత్తం కోటి రూపాయిల ఖర్చు అవుతుంది కనుక ఇండియా మొత్తంలోగాని, ప్రపంచంలోగాని చందాలు వసూలు చేసి జరిపించడానికి ఏర్పాటు చేశారు. టీచింగు సంబంధించిన లెక్క యిం లాలదు. దీనిని పూర్తిగా ప్రారంభించిన తరువాత పని పెచ్చు అయినకొద్ది ఎక్కువ అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నా ప్రశ్నలలో దేనికి సమాధానం రాలేదు, అధ్యక్షా.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—దీనిని 5 లక్షల రూపాయల ఖర్చుతో ప్రారంభిస్తారు సంవత్సరానికి 5 లక్షల రూపాయల చొప్పున 5 సంవత్సరాలు దేవస్థానం యివ్వడానికి ఏర్పాటు వున్నది. మిగిలిన సొమ్ము ప్రజలద్వారా యితర దేశాలద్వారా కూడా చందాలరూపంలో సేకరించడానికి ఏర్పాటుచున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—వారు కాపిటల్ యిన్వెస్టుమెంటు ఎంతో చెబుతున్నారు. నేను రికరింగు ఎక్స్‌పెండిచరు ఎంత అని అడుగుతున్నాను.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—రికరింగు ఎక్స్‌పెండిచరు ఎంతో యింతవరకు తేలలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అందులో చేర్చుకొనేవారిని వయసుతో నిమిత్తం లేకుండా స్త్రీలనూ, పురుషులనూ కూడా చేర్చుకుంటారా? పెళ్ళి అయిన వారిని, కానివారిని కూడా చేర్చుకుంటారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—స్త్రీలనూ, పురుషులనూ కూడా చేర్చుకుంటారు.

శ్రీ వి. నాగేశ్వరరావు :—యోగాభ్యాస కేంద్రాన్ని ప్రారంభించవలసిన ఆవశ్యకత ఏమిటి? ఇందులో చేరదలచుకున్నవారి విధులు, నిబంధనలు ఏమిటి ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—పూర్వం నుండి యీ యోగాభ్యాసం వల్ల పెద్దపెద్ద మహారాజులంతా కూడా పొన్నత్వస్థితికివెళ్ళి దివ్యజ్ఞాన పురుషులయ్యారని మనం చెప్పుకుంటున్నాము. హైదరాబాదులో పతంజలి యోగాశ్రమం ఉన్నది ప్రపంచంలోని అనేక దేశాలనుంచి-అమెరికా, రష్యా, జపాన్, జర్మనీ మున్నగు దేశాలనుంచి చాలా మంది యిక్కడకువచ్చి దీనిని దర్శించి యోగాభ్యాసం చేసి-రోగాల నివృత్తి చేసుకోవడం కూడా జరుగుతున్నది.

శ్రీ ఎ. శ్రీరాములు:—యోగాభ్యాసం అంటే అర్థం కాని చాలా మంది అమాయకులం యిక్కడ వున్నాము. యోగం అంటే ఏమిటో, అభ్యాసం అంటే ఏమిటో మంత్రిగారు కాస్త చెబితే బాగుంటుందికదా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఉద్యోగ ధర్మాలు తప్ప ప్రాణాయామం, యోగాభ్యాసం వంటివి వారికి తెలియవు. పతంజలి ఆశ్రమం అభివృద్ధ

నిమిత్తం మన ప్రభుత్వం కూడా లక్షా ఏబదివేల రూపాయల చిల్లర యిచ్చింది. సెంటర్‌లు గవర్నమెంటువారు 7 లక్షల 88 వేల రూపాయలు యిచ్చారు. మొత్తం 9 లక్షల రూపాయలలో 7 లక్షల రూపాయలు ఖర్చు అయినది. దీని తాలూకు ఆస్థి తిరుపతికి తరలించేది—50 వేల రూపాయల అప్పు ఉన్నది—మూడు లక్షలకు మించిన ఆస్థితో యివ్వడం జరుగుతున్నది. పతంజలి ఆశ్రమాన్ని అక్కడకు బదిలి చేస్తున్నారు అక్కడ దీనిని ప్రారంభించడానికి క్రింద ఒక బంగళా ఏర్పాటు చేశారు. కొండపైన స్థలం ఏర్పాటు చేశారు—అది యింకా పూర్తిగా నిర్ణయం కాలేదు. ఆక్కడకు వెళ్ళి పరీక్షచేసి సెలెక్టు చేసినవారిలో సుబ్బారాయుడుగారు ముఖ్యులు.

శ్రీ జి. కోటయ్య:—యోగాభ్యాసం వల్ల మానవునికి ఉపయోగం 8-50 a. m. ఏమిటి? తలకాయ క్రింద పెట్టి రెండు కాళ్ళు పైకి యెత్తడం యోగాభ్యాసమా

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—అటువంటివి ప్రపంచ జ్ఞానం లేని ప్రశ్నలుగా అనుకుంటారేమో అని నా ఉద్దేశ్యం. మహా ఋషులు శీర్షాసనం వేసి దివ్య జ్ఞానం సంపాదించుకున్నారంటే వేరే మాట చెప్పాలా?

శ్రీ పి. బసప్ప (ఉరవకొండ):—మంత్రిగారు యోగాభ్యాసం గురించి చెబుతున్నారు. హైందవ సాంప్రదాయాన్ని బట్టి నదుల ఒడ్డున ఆశ్రమాలు కట్టుకొని యోగులు యోగాభ్యాసం చేసే వారు తిరుమల విపరీతమైన గలాటా ఉండే చోటు. యోగాభ్యాసానికి అది సరైన వాతావరణం ఎందేమో గోదావరి, కృష్ణా ప్రాంతాలలో అడవులు ఉండే చోట ఆశ్రమాలు కడితే బాగుంటుంది. అని ఆలోచన చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—తిరుమల కొండలలో నాలుగైదు మైళ్ళ దూరంలో ఒక స్థలం ఏర్పాటు చేసారు. అక్కడ ప్రజల బాధ ఏమీ ఉండదు?

శ్రీ ఎమ్ నాగిరెడ్డి:—యోగాభ్యాస సాధనను ప్రభుత్వం బలపరచడం ఇహ లోక సౌఖ్యానికా, పర లోక సౌఖ్యానికా? ఇహ లోక సౌఖ్యం ఉన్నా లేకపోయినా, సత్, చిత్, ఆనందం అనుకుంటూ సర్వం మిధ్య అనే సిద్ధాంతంతో ప్రభుత్వం ముందుకు పోదలచుకున్నదా? మంత్రులు ఎవరైనా యోగాభ్యాస సాధనలో స్వర్గాన్ని అనుభవించడానికి కృషి చేస్తున్నారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—ఇహ లోక సౌఖ్యం, పర లోక సౌఖ్యం రెండూ సాధ్యమనే మనవి చేస్తున్నాను ముందు ఇహ లోక సౌఖ్యం తప్పదు. పర లోక సౌఖ్యం అనేది వారి వారి గొప్పతనం బట్టి వుంటుంది. యోగాభ్యాసం వల్ల మంచి ఆరోగ్యం, ఆయుర్దాయం కూడా పెరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. దామోదరరావు:—యోగాభ్యాసం అన్నది శరీర వ్యాయామానికి సంబంధించినది. అటువంటిది హైదరాబాదులో వుంచకుండా తిరుమలకు తరలించడం అసమంజసమని ప్రభుత్వం గుర్తించారా?

(శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఆ సంస్థ వాళ్ళే ఆలోచించి చేసారు.

(శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—మంత్రి గారు తమ మీసాలకు యోగాభ్యాసం చేస్తున్నట్లు విన్నాను. అందుచేతనే అవి—

Mr. Speaker ;—It is not right,

(శ్రీ ఎ. శ్రీరాములు :—తిరుపతి విలాస కేంద్రంగా తయారైనది. ఆ విలాస కేంద్రంలో యోగాభ్యాస కేంద్రం కూడా పెడుతున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. తినడానికి తిండి ఉండడానికి ఇల్లు లేక లక్షలాది ప్రజలు అవస్థ పడుతుంటే కోటి రూపాయలు ఖర్చు చేసి యోగాభ్యాస కేంద్రం పెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది ?

(శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—అక్కడ యోగాభ్యాసమే కాకుండా వేదం, సంస్కృతం అన్నీ కూడా ఉంటాయి. కోటి రూపాయలు అంటున్నామే కాని ప్రపంచం మొత్తం మీద వచ్చే రాబడి బట్టి ఖర్చు చేదాం అనుకుంటున్నారు. అనవసరంగా ఏమీ కాదు. అందరి క్షేమం కోసమే అక్కడ ఏర్పాటు చేయాలి అనుకుంటున్నారు.

(శ్రీ సి. పీటర్ పాల్ (ప్రత్తిపాడు) :—యోగాభ్యాసం, వేదాలకు సంబంధించి మన సంస్కృతిని ప్రతిబింబించేట్లూ దీనిని పెడుతున్నాము అన్నారు. అటువంటిది ప్రకృతి సహజమైన వాతావరణంలో ఋషులు నిశ్చల బుద్ధితో ఉండేట్లూ చేయవలసి ఉంది. ఈనాడు దానికి భవనాలకే తొమ్మిది లక్షల చిల్లర ఖర్చు చేస్తున్నాము అంటున్నారు. ఆ చిల్లర ఖర్చులు ఏమిటి ?

(శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—తొ లక్షల చిల్లర అని నేను చెప్పలేదు. ఏ వత్సరానికి ఏ లక్షల చొప్పున ఏ సంవత్సరాలు ఇవ్వడానికి టి. టి. డి. వారు ఏర్పాటు చేశారు. రామానందయోగిగారని హిమాలయ పర్వతాలకు వెళ్లి సిద్ధి పొంది వచ్చి యిక్కడ పతంజలి ఆశ్రమం ప్రారంభించారు. ఆయన భారతదేశం మొత్తం మీద నే కాక ప్రపంచం మొత్తం మీద ప్రఖ్యాతి చెందిన వారు. అనేక చోట్లకు రావాలని కోరినప్పటికి ఆయన యిక్కడే వుండిపోయారు. ఇందులో తప్పు కాని దోషం కాని ఏమీ లేదు. అందరి మంచి కోసం దేశం మంచి కోసం చేస్తున్నామని చెబుతున్నాను.

NOTIFICATION OF VACANCIES TO THE EMPLOYMENT EXCHANGES BY THE PUBLIC SECTOR UNDERTAKINGS

113— (శ్రీ

* 5485 Q.—Sri A. Sreeramulu :—Will the Minister for Labour be pleased to state :

(a) the public sector undertakings in the state which are not notifying the vacancies to the Employment Exchange ; and

(b) why they are not prosecuted for the omission under the Compulsory Vacancies Notification Act ?

* Minister for Labour (Sri T. Anjiah) :—(a) M/s Bharat Heavy Plates & Vessels Ltd., Visakhapatnam failed to notify certain vacancies to the Employment Exchanges during the period 1967-69.

(b) A show-cause notices was issued by the Director of Employment & Training to M/s Bharat Heavy Plates & Vessels Ltd., Visakhapatnam on 6-1-'73 for non-notification of such vacancies.

As the employer promised to notify all vacancies to Employment Exchanges in future and follow the provisions of Employment Exchanges (Compulsory Notification of vacencies) Act, 1959, scrupulosly further action was dropped by the Director of Employment and Training.

Sri A. Sriramulu :—I have not got full information for my question, Sir. My question is who are the public sector undertaking in the State which are not notifying the vacancies and the Minister says there is only one Central undertaking which has violated this Compulsory notification Act.

*(శ్రీ టి. అంజయ్య :—భారత హెవీ ప్లేట్స్ వారు తప్ప పబ్లిక్ అండర్ టేకింగ్స్ వారందరూ నోటిఫై చేస్తున్నారు. నోటిఫికేషన్, రిక్రూట్ మెంట్ సపరేట్ విషయాలు.

Mr. Speaker :—The question is whether the Bharat Heavy plates & Vessels is the only institution which has violated.

Sri T. Anjaiah :—Yes, Sir.

(శ్రీ వి. నాగేశ్వరరావు :—భారత హెవీ ప్లేట్స్, విశాఖపట్నం వారు ఉద్యోగాలలో ఖాళీలు వచ్చినప్పటికి ప్రకటించకుండా ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారు పెర్సనల్ ఆఫీసర్లు కావడం ఏ ఢిల్లీ బడ్డీ ఎడ్డసో ఇచ్చిన తమ బంధువులకు తమకు కావలసిన వారికి ఉద్యోగాలు ఇస్తున్నారు తప్ప స్థానికులకు అవకాశం కల్పించని మాట వాస్తవం. ఇటువంటి విషయాలు మీ దృష్టికి వస్తే ఏమి చర్య తీసుకుంటారు?

*(శ్రీ టి. అంజయ్య :—నేను చెప్పాను. They are notifying now and they are recruiting from the Employment Exchanges at present.

(శ్రీ ఎస్. పాపిరెడ్డి (కనిగిరి) :— కంటింజెంటు స్టాఫ్ విషయంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజీల నుంచి పిలువ నక్కరలేదని చెబుతున్నారు. అది ఎంతవరకు కరెక్టు?

*(శ్రీ టి. అంజయ్య :— ప్రస్తుతం లేదు. They are notified and it is compulsory to take from the Employment Exchanges only.

(శ్రీ సి. వి .కె. రావు :— పబ్లిక్ సెక్టరు అండర్ టేకింగ్స్ మాత్రమే కాక చాలా సంస్థలు ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీల నుంచి పిలవడం లేదని ఈ మధ్య మంత్రిగారు స్టేటుమెంటు కూడా చేశారు. కంపల్సరీగా ఖాళీలను నోటిపై చేసే విషయంలో ఏఏ సంస్థలు వయలేట్ చేసాయో దానికి సంబంధించిన మంత్రిగారు సంపాదించారా?

*T. Anjaiah :—We have issued instructions to all the departments. We are receiving the quarterly returns also. Five have not notified and we have taken action against them.

(శ్రీ జి. సోమశేఖర్ (హిందూపురం) :—కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం సంస్థలు ఇక్కడ ఎక్కువగా ఉన్నాయి. వీటిలో స్థానికులకు ఎంత మందికి ఉద్యోగాలు కల్పించారు? ఇతర రాష్ట్రాల వారికి ఎంతమందికి కల్పించారు? ఇగివరలో పూర్తి వివరాలు ఇవ్వాలని ఆంచే ఇదివరలో పూర్తిగా వారు జవాబు ఇవ్వలేదు. మంత్రిగారైనా పూర్తి వివరాలు తెప్పించి మాకు సమాధానం ఇస్తారా?

9-00 a. m. *(శ్రీ టి. అంజయ్య :—మంచిది, అధ్యక్షా. వివరాలు యిస్తాను.

*Sri S. Jaipal Reddy:—Sir, is it a fact that most of the personel officers in these undertakings are outside persons? And will the Government see to it that the local persons are recruited as Personnel officers in the first place and employment opportunities are afforded to the local persons? If the Public undertakings concerned issue advertisements instead of calling from the employment exchanges, will it not serve the purposes of this Act?

*(శ్రీ టి.అంజయ్య :—అధ్యక్షా. పర్సనల్ ఆఫీసరు గురించి ఆల్ ఇండియా లేబరు కాన్ఫరెన్సులో మాట్లాడినాము. They must take the permissionఅనిచెప్పాము. అది అక్కడ సెంటరులో ఆలోచిస్తున్నారు. నోటిఫికేషను చేయాలని ఆర్టులో ఉంది. Central Government have already given permission to the Public undertakings స్టేటు గవర్నమెంటుకి కూడా నోటీసు పంపించాలి Now, they are recruiting through Employment Exchanges.

(శ్రీ సి. పీటర్ పాల్ :—అధ్యక్షా, ఎంప్లాయిమెంటులో రిజిష్టరు చేసిన తేదీలనుబట్టి సీనియర్సును పంపకుండా జూనియర్సును ఎక్కువగా పంపిస్తున్నారు. ఇటువంటివి గుంటూరులో జరుగుతున్నవి. వాటిమీద యాక్షను తీసుకుంటారా?

*(శ్రీ టి. అంజయ్య :—యాక్షను తీసుకుంటున్నాం. ఎం. ఎల్. ఎ., ఎం. ఎల్. సి. లను డిస్ట్రిక్టు కమిటీస్‌లో వేస్తున్నాం. సీనియారిటీ ప్రకారం పంపిస్తున్నారు.

(శ్రీ వి నాగేశ్వరరావు :—ఇతర రాష్ట్రాలనుంచి వచ్చినవారిని తీసుకు వస్తున్నారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజీలనుంచి పిలుస్తున్నామన్నారు. ఈ రోజులలో ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజిలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం చాలా కష్టిక. ఇక్కడ నివాసార్హత కనీసం ర్ సంవత్సరాలైనా ఉంచేనే ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజి కార్డులు పంపించవలసినదని ఉత్తరువులు జారీ చేస్తారా?

*Sri T. Anjaiah :—We have to follow All India Act, Sir.

(శ్రీ యస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—నేను అడిగిన ప్రశ్నకు పూర్తి సమాధానం రాలేదు. పబ్లికు అండర్ టేకింగ్స్‌లో ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలో నోటిఫై చేయకుండా అడ్వర్టయిజుమెంట్సుద్వారా రిక్రూట్‌మెంటు చేస్తున్నవి. అలా చేయడం ఈ చట్టానికి సమ్మతమా? కానట్లయితే ఏమి చర్య తీసుకుంటారు?

*(శ్రీ టి. అంజయ్య :—కొంతమంది అడ్వర్టయిజు చేశారు. వారిని పిలిపించి ఇనస్ట్రక్షన్సు యిచ్చాము. న్యాయం కాదు. లోకల్ ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజ్ ద్వారా తీసుకోవాలని చెప్పాము. తీసుకుంటామని అన్నారు.

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి (వాయిల్‌పాడు) :—తమిళనాడులో పర్సనల్ ఆఫీసర్సుగా వేరే వారిని ఎలా చేయడం లేదు. మన ప్రభుత్వం ఆ రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకుని సెంట్రల్ గవర్నమెంటుకి ప్రొపెజ్ చేస్తారా ? పర్సనల్ ఆఫీసర్స్ టమిలియన్స్ నంబరు ఎంత ?

*శ్రీ టి. అంజయ్య :—ఆ ఇన్ఫర్మేషను లేదు.

(శ్రీ బి. బసప్ప :—ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలో 1967 నుంచి రిజిష్టరు అయినవారికి యింకా ఉద్యోగాలు రాలేదు. ఈ లోగా 25 సంవత్సరాలు దాటిపోతున్నవి. వయఃపరిమితి దాటిపోకుండా ఉద్యోగాలు యిప్పిస్తారా ? కనీసం వారికైనా మినహాయింపు యిస్తారా ?

*Sri T. Anjaiah :—I have nothing to do with it.

Running of East Coast Industries at Vepagunta without Licence

114—

*4902 Q.—Sri C. Lakshmi Narayana (Srikakulam) ;—Will the Minister for Labour be pleased to state:

(a) is it a fact that the East Cost Industries, Vepagunta near Visakhapatnam, is running the industry with-out obtaining the requisite licence under the Factories Act and the Indian Boilers Act;

(b) is it a fact that the Government has given permission to the said industry to purchase ten thousand litres of Alcohol from Hindustan Polymers, Visakhapatnam and the same is misused;

(c) if so, the action taken by the Government; and

(d) whether a fatal accident took place in the said factory on 13-6-73 resulting in the death of a young postgraduate student in Chemical Engineering, Mr. Surya Prakasa Rao and the Managing Director of the said factory, Mr. Venkatappayya?

Sri P. Basi Reddy (The Minister for Industries):—(a) M/s East Coast Industries Vepagunta do not come under the purview of the Factories Act 1948 and hence the question of obtaining licence under the said Act does not arise. However, the Industry comes under the purview of the Indian Boilers Act, 1923 and it has not been registered under the Indian Boilers Act. The owners of M/s. East Coast Industries; Vepagunta, are being presecuted for contravention of sections 6 and 7 of the Indian Boilers Act, 1923.

(b) M/s. Hindustan Polymers Limited, Visakhapatnam have supplied to the said industry 4050 bulk litres of Denatured Spirit on 31-5-73 against a permit issued by the Board of Revenue and the Excise Superintendent, Visakhapatnam. There has been no misutilisation of alcohol.

(c) Does not arise.

(d) Yes, Sir.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి : డి కి సమాధానం చెబుతూ ఒకతను యాక్సిడెంటు లో చచ్చిపోయినాడన్నారు. అతని కుటుంబానికి కాంపెన్సేషను యిచ్చినారా లేదా ? ఇస్తే ఎంత యిచ్చారు ?

Sri P. Basi Reddy ;—He was not employed in the Factory. So the question of payment of compensation does not arise.

Sri A. SreeRamulu :—Answering to (a), the Minister said that prosecution is being done. At what stage it is ?

Sri P. Basi Reddy :—The factory ceased to work and prosecution is at the stage of trail.

Sri A. Sreeramulu :—What is the use of prosecuting when the industry has been closed ?

Sri P. Basi Reddy :—prosecution is under Indian Boilers Act and it has nothing to do with the Factories Act.

(శ్రీ) పి. వి. రమణ (అనకాపల్లి) :—అధ్యక్షా, ఇది ప్రోడక్షనులోకి రాలేదు. ట్రయల్ కి వదలినప్పుడు యిద్దరు చనిపోవడం జరిగింది. బాయిలర్సుని సరిగా యినస్పెక్టు చేస్తున్నారా ? ఉన్న బాయిలర్సు సరిగా ఉన్నవో లేదో చూసి సైసెన్సు యిస్తున్నారా ?

Sri P. Basi Reddy:—They have to get a Certificate under Indian Boilers Act. For starting production without that, they were prosecuted under Boilers Act.

(శ్రీ) సి. వి. కె. రావు :—డి కి సమాధానంలో సూర్యప్రకాశరావు, వెంకటప్పయ్య అనే వారు పైలారు చచ్చిపోయినటువంటివారు అన్నారు. అందులోకి తీసుకొని వెళ్ళి చంపేశారా ?

Sri P. Basi Reddy:—One M. Tech. boy who is a friend of the officer and M. D. of the Factory are dead, in the accident.

SERVICE RULES FOR VILLAGE DEVELOPMENT OFFICERS

115—

* 4899 Q.—Sri D. Krishna Reddy (Narasaraopet):— Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the Secretary Panchayati Raj Department has said at the Village Development Officers Conference in February 1974 at Khammam that service Rules for V.D.Os will be prepared;

(b) if so, the present stage of matter;

(c) the aim in giving in higher training to the V.D.Os; and

(d) whether any benefit has been derived either by the Government or by the V.D.Os due to the said training?

Minister for Panchayati Raj (Sri L. Laxmana Das):— (a) Yes Sir.

(b) The matter is under the consideration of the Government.

(c) The aim of giving Higher Training to the Village Development Officers is to increase the professional competence of Village Development Officers and to equip them with the latest knowledge of all modern technological development in Agriculture & Animal Husbandry subject.

(d) On account of the knowledge in higher training in the Agriculture and Animal Husbandry imparted to the Village Development Officers during the one year training period there is improvement in their professional competence. The trained Village Development Officers are faring better in the discharge of their duties,

The Village development Officers who are trained in higher training discharge their duties efficiently with better knowledge in Agriculture and Animal Husbandry.

9-10 a m

(శ్రీ) డి. కృష్ణారెడ్డి:—అధ్యక్షా, గతసంవత్సరం సెక్రటరీగారు కాన్ఫరెన్సులో కన్నడ రేషనులో వుందని ఏదైతే చెప్పారో అదే మాటను ఇప్పుడు మంత్రిగారు కూడ చెబుతున్నారు సం.రం నుంచి కన్నడ రేషనులోనే వున్నదా? వి. యల్. డబ్ల్యు అనేది వి. డి. ఓ. గా పేరు మార్చబడినది. వారికి ఏ విధమైన ప్రొమోషన్స్ రావడము లేదు. త్వరగా నిర్ణయము తీసుకొంటారా?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు:—త్వరగానే నిర్ణయము తీసుకొనబడుతుంది.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్షా, పంచాయతీరాజ్‌లో క్లరికల్ పోస్ట్స్‌లో చేరిన వారికి ప్రొమోషన్స్ వస్తున్నవి. కాని వి. డి. ఓ. లు అదే విధంగా వుండిపోయినారు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌గా ప్రొమోషన్స్ యివ్వలేదు. డెప్యుటేషన్ మీద వి. యస్. సి. అగ్రికల్చర్ కోర్సుకు ఎక్కువ మందిని పంపించడానికి అవకాశము లేకుండా చేస్తున్నారు. వారిని ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా ప్రొమోట్ చేయడానికి పాలసీ డెసిషన్‌ని ప్రభుత్వము వెంటనే తీసుకొంటుందా? అదే కాకుండా డెప్యుటేషన్ మీద హయ్యర్ స్టడీస్‌కి పంపించడానికి కూడ ఏర్పాట్లు చేస్తారా?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు:— ప్రతి సం.రం 8 మందిని వి. యస్. సి. అగ్రికల్చర్‌కి ట్రైయినింగ్ కోసము పంపించడము జరుగుతున్నది. వచ్చే సం.రం నుంచి కనీసము 20 మందిని అయినా పంపించాలని కోరాము. అంగీకరిస్తామని చెప్పారు. వీరి ప్రొమోషన్స్ గురించి ఆలోచన చేస్తున్నాము. పంచాయతీ రాజ్‌లో ఒక సెపరేట్ కేడర్ సృష్టిస్తే తప్ప వీరికి ప్రొమోషన్స్ రావు అనేది పరిశీలించడము జరుగుతున్నది.

(శ్రీ) యన్. అమరనాధరెడ్డి:—వి. డి. ఓ. ల ప్రొమోషన్స్ సమస్య తేలే వరకు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లకు పంబంధించిన ఖాళీలను అట్లాగే వుంచి వీరిని ప్రమోట్ చేయడానికి త్వరగా చర్యలు తీసుకొంటారా?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు :—ఈ విషయములో ప్రభుత్వము చాల సీరియస్‌గా ఆలోచన చేస్తున్నది వేగముగా నిర్ణయము తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

(శ్రీ) యస్. జయపాల్ రెడ్డి :—వి. యల్. డబ్ల్యు. పోస్ట్స్ ని సృష్టించి 20 సం.లు అయినది. అప్పటినుంచి ప్రభుత్వము సీరియస్‌గా ఆలోచిస్తున్నది. ఇంకా ఎన్ని సం.లు పడుతుందో చెబుతారా ?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు :—మొదట కమ్యూనిటీ డెవలప్‌మెంటు స్కీము క్రింద ప్రారంభించడమువల్ల కొంతమంది గవర్నమెంటు ఉద్యోగులతో పర్వడడము జరిగింది. తరువాత పంచాయతీ రాజ్ వ్యవస్థ వర్ధాటు చేసినందువల్ల కొంత మందిని రిక్రూట్ చేసుకొనడము జరిగింది. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఉద్యోగులు గానే వున్నారు. వారిని గవర్నమెంటు సర్వెంట్సుగా తీసుకోవాలనే ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది.

(శ్రీ) డి. రామారావు:—వి.యల్.డబ్ల్యుల మినిమమ్ క్వాలిఫికేషను ఏమిటి ?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు :—ఎస్.ఎస్.ఎల్.సి. వారినే తీసుకొన్నారు.

(శ్రీ) సి.హెచ్. కాశయ్య (పాల్వంచ) :—పంచాయతీ రాజ్ వ్యవస్థలో 85 శాతము రెవెన్యూ డిపార్టుమెంటు వారు వి.డి.ఓ లుగా వున్నారు. వారిని విత్‌డ్రా చేస్తామని ఇటీవల ప్రభుత్వము చెబుతున్నది. వారిని విత్‌డ్రా చేస్తే దాదాపు 100 మంది కంటె ఎక్కువ మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ బి.డి.ఓ.లుగా ప్రొమోట్ కావడానికి అవకాశము వుంది. ఆ 100 ఖాళీలలో వి. డి. ఓ. ల ప్రొమోషన్‌కి అవకాశము ఏర్పడుతుంది. కాబట్టి మంత్రిగారు వెంటనే నిర్ణయము తీసుకొంటారా ? స్పాట్ డెసిషన్స్ చేస్తామని పదే పదే చెబుతున్న ఈ ప్రభుత్వము పది మందికి పనికివచ్చే మంచి నిర్ణయాన్ని వెంటనే తీసుకొంటారా ?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు :—పంచాయతీ రాజ్ డిపార్టుమెంటులో పని చేస్తున్నవారికి సరియైన ప్రొమోషన్స్ లేకపోవడానికి కారణము అనేక డిపార్టు మెంట్సునుంచి దీనిలోకి రావడము, దీనికి సెర్వీసెంటు కేడరు స్ట్రెంగ్త్ లేకపోవడము. దానివల్ల వీరికి అన్యాయము జరుగుతున్నది. దీనిని ప్రభుత్వము గుర్తించే పంచాయతీ రాజ్‌లో ప్రత్యేక కేడర్ ని స్థాపించడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది.

(శ్రీమతి కె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—మెట్రిక్యులేషన్ వారినే తీసుకొంటున్నామని చెప్పారు. చాలమంది గ్రాడ్యుయేట్స్ కూడ వున్నారు. నిర్ణయము తీసుకొనడానికి ఎన్ని సంవత్సరములు పడుతుంది ? గ్రాడ్యుయేట్స్‌కి తొందరగా ప్రొమోషన్ యిస్తారా ?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు :—మినిమమ్ క్వాలిఫికేషను ఏమి అంటే యస్.యస్.యల్.సి. అన్నాను. గ్రాడ్యుయేట్స్ వుండవచ్చు. చాల మందికి ట్రెయినింగ్ యివ్వడము జరిగింది. 1881 మందికి ట్రెయినింగ్ యివ్వడము జరిగింది. క్యాబినెట్ ముందుకు వచ్చివుంది కనుక ఎక్కువ టైము పట్టకుండా వేగముగానే నిర్ణయము జరుగుతుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ) బి. రామకర్మ (దేవరకొండ) :—గత సంవత్సరం వి.యల్.డబ్ల్యులు వారి కోర్కెల సాధనకు సెక్రటేరియట్ ముందు నిరాహార దీక్షను కూడ జరిపారు. త్వరగా పరిష్కారము చేస్తామని మంత్రిగారు హామీ యిచ్చారు. సంవత్సరం దాటినా వారి సమస్య పరిష్కారము కాలేదు. 1881 మందికి ట్రెయినింగ్ యిచ్చామని చెబుతున్నారు. ఈ శిక్షణ యిచ్చే సందర్భములో వి.యల్.డబ్ల్యులకు ఎక్సటెన్షన్ ఆఫీసర్లుగా, బి.డి.ఓ.లుగా ప్రోమోషన్స్ యివ్వాలనే ఉద్దేశ్యము ప్రభుత్వమునకు వున్నదా? వుంటే వెంటనే అమలు జరపడానికి ప్రయత్నము చేస్తారా?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు :—ప్రోమోషన్స్‌కి యిబ్బందిగా వుందనే ప్రత్యేక కేడరు తీసుకురావాలని ఆలోచిస్తున్నాము. రెవెన్యూ డిపార్టుమెంటుకు చెందిన బి.డి.ఓ. లను ఎంత పెర్సంటేజి వుంచాలి, లేక పూర్తిగా విత్‌డ్రా చేయాలా అనేది ఆలోచిస్తాము.

(శ్రీ) వి. బి. తిరుమలయ్య (వికారాబాద్) :—చేస్తామని చెప్పడమే జరుగుతున్నది. దీనికి ఎన్ని నెలలు పడుతుంది?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు :—వీలైనంత వేగముగా చేస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ) యమ్. నాగిరెడ్డి :—పంచాయతీ రాజ్ డిపార్టుమెంటులో రెవెన్యూ డిపార్టు మెంటునుంచి, యిరత డిపార్టుమెంట్సునుంచి తీసుకోబడినవారు వున్నారు. దానిని ఒక ప్రత్యేక డిపార్టుమెంటుగా పెడతామన్నపుడు ఇంతవరకు వున్న ఇతర డిపార్టుమెంట్సుకి చెందినవారిగతి ఏమిటి? స్టాఫ్ పేటరన్ని నిర్ణయించేటపుడు ఇప్పుడున్నవారిలో ఎవరెవరు వుంటారో వారి యాక్సెప్టెన్స్ తీసుకుని వన్స్ ఫర్ ఆల్ నిర్ణయము చేయడము మంచిది. డిపార్టుమెంటుకి, డిపార్టుమెంటుకి వైరుధ్యము లేకుండా వుండడానికిగాను వెనుకకు పంపించేటపుడైనా వారి యాక్సెప్టెన్స్ తీసుకొని చేస్తారా?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు :—గౌరవ సభ్యులు చెప్పినదాన్ని గురించే ఆలోచన చేస్తున్నారు. ఎవరికి అన్యాయము జరగకుండా చూడడానికి ఆలోచన జరుగుతున్నది. ఒక నిర్ణయానికి ప్రభుత్వము వస్తుందని మనవిచేస్తున్నాను.

*(శ్రీ) జె. దామోదరరావు :—వారు క్రియేట్ చేసే స్టాఫ్ పేటరన్ విధానము ఏమిటి? గత 20 సం.లుగా పని చేస్తున్నారు. కొందరు రిటైరయ్యే పరిస్థితి వచ్చినది. హయ్యర్ ట్రెయినింగ్ ఎన్ని మాసాలు యివ్వాలని అనుకొంటున్నారు?

(శ్రీ) యల్. లక్ష్మణదాసు :—1881 మంది వి.యల్.డబ్ల్యు లకు ట్రెయినింగ్ యివ్వడం జరిగింది. ఇప్పుడు ట్రెయినింగ్‌లో 200 మంది వున్నారు. ప్రతి సంవత్సరం ట్రెయినింగ్‌కి తీసుకొనడము జరుగుతున్నది.

Sri A. Sreeramulu:—This question mainly relates to the formulation of service rules and in February 1974, Secretary, Panchayat Raj

assured the employees that service rules will be framed and this is accepted. While answering (b) the Minister said 'no'. It is a highly vague and ambigous explanation. These highly dilatory and vague explanations have no use. What is the consideration? Who is doing it and what is the matter that is under consideration? Who is considering this I want to know. Unless this information is given, the very purpose of of this question is lost and the Minister is cleverly confusing the issue ignoring the main question. There is insecurity of service. There is nothing about the service conditions of these employees. What is it that is being done by the Secretary, Deputy Secretary and other army of officers in regards to this matter?

9-20 a. m.

(శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—ఇందులో మిస్ లీడింగ్ అనేది లేదు. ఫలానా క్లైమ్సు చేస్తానని చెప్పలేకపోతున్నాను, ఈసబ్జెక్ట్ క్యాబినెట్ ముందుకు వచ్చింది. కొద్ది రోజులోనే నిర్ణయం తీసుకుంటాము.

(శ్రీ ఎ. శ్రీరాములు :—కాబినెట్ దగ్గరకు వచ్చిందన్నారు. ఒక సంవత్సరం ఏ అధికారి దగ్గర ఫయిల్ వుండిపోయింది? ఏ ఏ లెవెల్‌లో ఎందుకు డిలే అయింది?

(శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—ఆ డిటైల్స్ నా దగ్గర లేవు.

Sri A. Sriramulu :—One year's time has been wasted. It is important question.

Mr. Speaker :—That is why it has come up finally. He is not in a position to state.

Sri C. V. K. Rao :—I would like to put him one thing, Sir. పంచాయితి రాజ్‌లో సెపరేట్ కేడర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పుడు ఏ కేడర్ లేదా? ఏ కేడర్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంటును తీసుకువస్తారు? డైరెక్టు రిక్రూట్‌మెంటా లేక క్రింది నుండి ప్రమోషన్స్ ఇస్తారా?

(శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—పంచాయితిరాజ్ వ్యవస్థలో సెపరేట్ కేడర్ లేకపోవడంవల్ల ప్రమోషన్స్ లేకుండా పోతున్నాయి. ఆ డిపార్టుమెంటు నుండి కొందరిని ఈ డిపార్టుమెంటు నుండి కొందరిని తీసుకుంటుంటే వారు మళ్ళీ తిరిగి వెళ్ళిపోవడంవల్ల ఈ డిపార్టుమెంటులో పని చేసేవారికి ప్రమోషన్స్ లేకుండా వున్నాయి. అందువల్ల సెపరేట్ కేడర్ తీసుకువస్తే తప్ప అక్కడ పని చేసే వారికి ప్రమోషన్స్ అవకాశం వుండదు. ఇంకా క్యాబినెట్ డెసిషన్ లేదు.

Aequisition of lands affected by the 1908 floods in Hyderabad city

116—

*4802 (F) Q.–Sarvasri Kasani Narayana, Chekuri Kasaiah and Santosh Chakravarthi (Mulug) :—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the then Nizam's Government by a special Firmana acquired the lands affected by the famous 1908 floods in Hyderabad City through the City Improvement Board after payment of compensation to the landlords and later transferred the lands to the Municipal Corporation of Hyderabad:

(b) if so, the particulars of lands thus acquired together with the names of the landlords from whom the same was acquired;

(c) whether the Government have received any information that some persons cheated the Municipal Corporation and got lakhs of rupees as compensation on the strength of forged documents. when the Municipal Corporation acquired its own property for pubiic purpose; and

(d) when and from whom the information and complaints were received and what is the action taken?

The Minister for Municipal Administration (Sri Challa Subbarayudu:—(a) it is reported by the Andhra Pradesh Housing Board that the Ex-City Improvement Board acquired certain lands affected by the floods occured in the year 1908 in Hyderabad City and subsequently handed over to the Municipal Corporation of Hyderabad.

(b) Both the A.P. Housing Board and the Municipal Corporation of Hyderabad have reported that the details of the lands acquired and the names of the land lords from whom they were acquired are not readily available and that however, they are taking all possible steps to trace out the records and send a further report as early as possible.

(c) Yes Sir.

(d) In November, 1973 one complaint from Sri Kasani Narayana, M L.A. was received by the Government alleging that one of the pieces of the lands so acquired called 'Imli Ban' belonged to the Corporation that the same land was being acquired and huge compensation paid. The matter was examined in consultation with the Special Officer, Municipal Corporation of Hyderabad and Collector, Hyderabad District. The Collector Hyderabad reported that the land belonged to the private individuals only for which compensation was paid. Hence further action was dropped in the matter.

(శ్రీ) కె. నారాయణ :—రికార్డు ప్రస్తుతం ఎవైలబుల్‌గా లేదన్నారు. రికార్డులను కొందరు ఇన్‌చెన్సనల్‌గా దాచడం జరిగింది. హైదరాబాదులో లక్షలు సంపాదించే స్కాండల్ వుంది. ఎమిలీబండ్ సమీపములో 6 లక్షల 50 వేలు నష్ట పరిహారంగా పే చేశారు, అది కూడా దీనికి సంబంధించిన భూమి అని నూర్ ఉద్దీన్ అన్సారి క్లెయిమ్ చేశారు. దేవీసింగ్ అనే ఆయన క్లెయిమ్ చేయబోతున్నారు. ఆఫీసులో ఇంపార్టెంటు పీపుల్‌ను పట్టుకొని డబ్బు సంపాదిస్తుంటే రికార్డు ఎవైల్ బుల్‌గా లేదనటం సరైన సమాధానం కాదు. ఈ విధంగా మోసం చేయబడుతున్న విషయం ఎ. సి. బి.కి ఫిర్యాదు చేయబడిందా ? ఆఫీసులోని ఫయిల్స్ సీజ్ చేయడం జరిగిందా ?

(శ్రీ) సి. హెచ్. సుబ్బారాయుడు :—ఎ. సి. బి. వారు ఫయిల్స్ సీజ్ చేశారనే విషయం ప్రభుత్వ దృష్టికిరాలేదు. నయాపూల్, పురానాపూల్ మధ్య స్థలం గురించి కోర్టులో విచారణ జరిగింది, ఎడ్వకేట్ జనరల్ కంటెస్ట్ చేయడం జరిగింది, ఇంకా తీర్పురావలసివుంది. మునిసిపల్ కార్పొరేషన్‌లోనూ, దేవీసింగ్ బోర్డులోనూ రికార్డులేవని నాకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు

కొంతమంది కార్పొరేషన్‌నుండి కొని, మిగిలిన అథారిటీస్ నుండి కొని డబ్బు రాబట్టటానికి ప్రయత్నం చేస్తూవుండవచ్చు. అది కాదనటానికి వీలులేదు. నా దగ్గరవున్న ఇన్ఫర్మేషన్ చెబుతున్నాను గౌరవ సభ్యులవద్ద ఇంకా ఇన్ఫర్మేషన్ వుంటే నాకు అందచేస్తే మేము చర్య తీసుకుంటాము

(శ్రీ) కె. నారాయణ :—నూర్ ఉద్దీన్ 20 లక్షలు క్లయిమ్ చేశారు. ఇది తేలేవరకూ అది ఆపుతారా? 3 నెలల క్రితం ఎ. సి. బి. సీజ్ చేసింది.

(శ్రీ) సి. హెచ్. సుబ్బారాయుడు :—నూర్ ఉద్దీన్‌పై చర్యతీసుకుంటాము.

(శ్రీ) సి. హెచ్. కాశయ్య :—50, 60 లక్షలతో కూడిన వ్యవహారంలో ఒక రాకెట్ పనిచేస్తున్నది కనక దీనిని ఎ. సి. బి కి పంపిస్తారా? విచారణ పూర్తి అయ్యేవరకూ క్లయిమ్స్ నిలుపుదల చేస్తారా? కమిషనర్ అధికారులతో, రెవెన్యూ వారితో లాలోచి పడి, ఈ పనులు చేస్తున్నారు.

(శ్రీ) సి. హెచ్ సుబ్బారాయుడు :—ఆ విషయం నాకు తెలియదు గౌరవ సభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకొని విచారణ జరించి తప్పు చేస్తే తీసుకుంటాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—యాంటి కరప్షన్ బ్యూరోకి అప్పగిస్తామన్నారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఎసంబ్లీలోనుండి పెడతారా?

(శ్రీ) సి. హెచ్. సుబ్బారాయుడు :— గౌరవ సభ్యులు చెప్పారు, యాంటి కరప్షన్ వారికి అప్పగించారు, సీజ్ చేశారు అని దానిని పూర్తి చేయించడానికి ప్రయత్నిస్తాము. ఎసంబ్లీలోనుండి పెట్టే స్టేజ్ ఎప్పుడూ రాదా అనేది తెలుసుకొని ఆలోచిస్తాము.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—మంత్రిగారు ఆఫ్ ద్యాండెడ్ ఇన్ఫర్మేషన్‌తో వస్తున్నారు. ఇది చిన్న మొత్తం ఏమీ కాదు. లక్షల కొలది ప్రజా ధనం ఇలా మోసం చేయబడుతూవుంటే ఎట్లా వూరుకుంటున్నారు? 1963లో డబ్బు ఇచ్చారు. అదే ల్యాండు రెండోసారి, మూడోసారి అమ్ముకుని డబ్బు తీసుకొనేటప్పుడు మంత్రిగా పూర్తి ఇన్ఫర్మేషన్ తెప్పించవచ్చా, అది వారి డ్యూటీ కాదా?

(శ్రీ) చల్లా సుబ్బారాయుడు.—అధ్యక్షా, యిమ్లిబన్ గురించి విచారణ చేయడం జరిగింది. కార్పొరేషన్ ల్యాండుగాదు. ప్రైవేటు ల్యాండు అని కలెక్టరు విచారించి పంపించిన రిపోర్టు వుంది. దానినిబట్టి చెప్పడం జరిగింది.

Sri Syed Hasan (Charminar).—Sir, this is a matter that has to be considered. It is a clear matter where in much of the amount has been utilised and corruption prevailed. It is a clear fact is the Government prepared to appoint a House Committee to get the matter fully examined.

Sri Challa Subba Rayudu :—I will not spare X,Y or Z. But there there is no necessity for a House Committee.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి :—ఈ స్కాండల్ విషయములో పేమెంట్స్ విషయములో ఎ సి బి. చేస్తుందని చెప్పారు. There was A.C.B. enquiry into the disappearance of the records. రికార్డు లేదన్నప్పుడు ఎందుకు లేదన్న విషయం మంత్రిగారు చెప్పాలి. దాని మీద హౌస్ కమిటీ వేసి ఎంక్వయిరీ జరుపాలి.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ఎ. సి బి. ఎంక్వయిరీ చేస్తున్న సంగతి ప్రభుత్వానికి తెలియదు; నారాయణగారు చెప్పింది, I am taking a note of it. గౌరవ సభ్యులు చెప్పింది రికార్డు ఎందుకు లేకుండా చేయడం జరిగింది దర్యాప్తు చేస్తాం.

Sri S. Jayapal Reddy.—The Minister has come here to answer our questions. If the Minister had not adequate information, that this matter has earlier been referred to the ACB, it is a very shocking affair. I think there is need for the Speaker to interfere.

Mr. Speaker :The Minister is not aware of that.

Sri S. Jayapal Reddy.–He is not aware; How is it ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అది ఎట్లా అవుతుంది. ప్రభుత్వానికి సిగ్గు వుండాలి, యిన్వెస్టిగేషన్ లేకుండా యిక్కడకి రావడానికి, మీరు చెబితే తెలుస్తున్నది లేకపోతే తెలియదు అంటే ఎట్లా ? What for this Minister is here?

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—తెలిసింది, తెలిసిందని చెబుతున్నాను.

Smt. J. Eswari Bai.—You are the concerned Minister. You should know each and everything.

(Interruption)

Mr. Speaker.—One at a time please.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—క్వశ్చన్ వచ్చిన తరువాత మినిస్టరు చేసిన పని ఏమిటి? క్వశ్చన్ ఎప్పుడు వచ్చింది? పూర్తి యిన్వెస్టిగేషన్ మాకు యివ్వడం ఆయన పని కాదా? ప్రభుత్వానికి తెలియదు అంటే అంతకంటే సిగ్గుచేటు ఏమి వుంది?

Sri S. Jayapal Reddy.—Sir, this particular question was put to the Government; and it came readily to answer the question. I do not know what is difficulty in supplying the relevant information ? What does the Minister say on this ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— గౌరవ సభ్యులు డిపార్టుమెంటు ఎందుకు యిన్వెస్టిగేషన్ అందజేయలేదని అడుగుతున్నారు, అందజేయనటువంటిది యథార్థము ఎందుకు అందజేయలేదనేది విచారణ చేస్తే తెలుస్తుంది. ఉద్దేశముతో అలా చేస్తే వారిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి :— అలా చేసిన అధికారుల మీద యాక్షన్ తీసుకుంటారా ?

మిస్టరు స్పీకర్ :— ఎప్పటుండా తీసుకుంటారు.

(శ్రీ ఎ. శ్రీరాములు :—ఇప్పుడు మంత్రిగారు యీ విషయాన్ని ఎ సి.బి.కి. అప్పజెప్పినట్లు తెలియదు అంటున్నారు. The question is very specific and if the Department has not furnished full information, the Minister will have to haul up the officers concerned. Otherwise, it will be slightening this House. The Minister must immediately institute an inquiry as to why the information is withheld and take immediate action against the officers concerned for concealing the information.

Sri Challa Subbarayudu :—Certainly I do it.

Sri C. V. K. Rao :—Let the question be postponed and full information be brought.

Mr. Speaker :—We will postpone this question.

Appointment of Director, Deputy Director and Research Officers in Telugu Academy

117—

* 4794 - (M) - Q.—Sarvasri Nallapareddi Sreenivasulreddi, B. Yella Reddy and M. Nagi Reddi :—Will the Minister for Education be pleased to state:

(a) whether the Director, Deputy Director and Research Officers of the Telugu Academy were appointed through any accepted mode of selection ;

(b) whether they were appointed before framing the rules ;

(c) whether their appointments were confirmed in contravention of the rules even after framing them ; and

(d) the exact measures adopted by the Telugu Academy for developing modern terminology?

The Minister for Education (Sri M. V. Krishna Rao):—Appointments to the posts of Director, Deputy Director and Research Officers are governed by the Telugu Academi Service (Recruitment) Rules —1969.

(b) Some appointments were made prior to the framing of the rules and some appointments were made subsequent to the issue of rules,

(c) Appointments made prior to issue of rules even-though not strictly in accordance with the rules would be deemed as though they were in accordance with rules by a special saving clause incorporated in the Bye-laws.

(d) A statement is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE.
VIDE ANSWER TO CLAUSE (D) OF L. A. Q. (STARRED) NO. 4794 (M.)

Measures adopted by Telugu Academi for developing modern terminology

(i) Telugu terms which are already in use in curriculam and common parlance are retained as far as possible.

(ii) The terminology evolved by the commissson for scientific and technical terminology are adopted as far as possible, if it agrees with the genesis of Telugu.

(iii) Inter-national Technical terms like names of elements, chemical compounds, physical constants, mathematical equations and formulations, Units of measures, weights etc., proper nouns binominal nomenclature obtaining in natural sciences, numerals, symbols, signs and formulae, common words like Radio, Telephone etc., were borrowed, transliterated into Telugu Syllabii and used ; and

(iv) Coining of new terms was not resorted to as far as possible.

(v) By the end of 1968, the staff of the Academi gathered and consolidated technical terms amounting to 1,25,000 entries. Provisional lists of standardized terms to be incorporated in the text books were also prepared by April, 1969. These terms were discussed with experts in Sciences and Humanities from the three Universities and the terms thus finalised were incorporated in the text books. In all about 80,000 technical terms are used in the text books.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, 6వ కి యివతల—నిబంధనావళి చేసిన తరువాత దానిని అనుసరించి జరిగినవా ? దానికి భిన్నంగా కొన్ని అయినా జరిగినవా ?

(శ్రీ యం. వి. కృష్ణారావు :— నిబంధనావళిని అనుసరించే సెలక్షన్ జరిగింది. కమిటీవారు కొంత ఎగ్జంప్షన్ యివ్వడం జరిగింది.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఎవరెవరి కేసుల్లో ఎగ్జంప్షన్ యిచ్చారు ? ఎందుకు యివ్వవలసి వచ్చింది ? రూల్సుకు భిన్నంగా ఎందుకు చేయవలసి వచ్చింది ?

(శ్రీ యం. వి. కృష్ణారావు :— రీసర్చ్ ఆఫీసర్సు ఎపాయింటుమెంటులో ఎకాడమిక్ కమిటీ అథరైజ్ చేసింది చైర్మన్‌కు కాంట్రాక్టు మీద తీసుకోడానికి.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఎవరెవరి వ్యవహారములో నిబంధనలకు వ్యతిరేకంగా యివ్వడం జరిగింది. ఎందువల్ల ఎగ్జంప్షన్ చేయవలసి వచ్చింది. వారిలో వున్న ప్రత్యేకమైన అర్హతలు ఏమిటి ? ఫేవరిటిజం దేనికి ?

(శ్రీ యం. వి. కృష్ణారావు :— వి. వెంకటేశ్వరరావును తీసుకున్నారు కాంట్రాక్టు బేసిస్ మీద టు యియర్స్‌కు, అడ్మినిస్ట్రేటివ్ కమిటీ, ఎకాడమిక్ కమిటీ యిద్దరు రికమండు చేశారు, తీసుకున్నారు ?

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీనివాసులరెడ్డి :—మొదట నిబంధనావళి తయారు చేయలేదు. తయారు చేసిన తరువాత దానికి భిన్నంగా ఎగ్జంప్షన్ చేస్తూ తీసుకుంటూ పోతే ఎట్లా? రూల్సుకు విరుద్ధంగా జరిగితే ఎట్లా?

(శ్రీ) యం. వి. కృష్ణారావు :— తెలుగు ఎకాడమీ భారత దేశములో అన్ని స్టేట్సులో వున్నటువంటి ఎకాడమీల కంటే బాగా పని చేస్తున్నది. దాదాపు 344 పైటిల్స్, పుస్తకాలు ప్రింటు చేయడం జరిగింది. ఇచ్చిన డబ్బు అంతా ఖర్చు పెట్టడం జరిగింది. అటువంటి ల్యాప్సెస్ వుంటవి, రెవ్యూ కమిటీని వేశాము. ఎకాడమీ ల్యాప్సెస్ చూడడానికి అడ్మినిస్ట్రేటివ్ ల్యాప్సెస్ రెక్టిఫై చేయడానికి వేశాము. అది పరిశీలిస్తున్నది. తరువాత కావాలంటే చూద్దాము

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :—తెలుగు ఎకాడమీవారు తెలుగు పదాలను చేస్తున్నారు. వేల సంఖ్యలో వున్నాయి. కొన్ని పదాలకు మాత్రం ట్రాన్స్‌లేషన్ చేసినా, తెలుగులో అర్థము కాని పరిస్థితులు వున్నవి. రైలును ధూమశకటం అన్నారు. అలాగే బస్ అని వుంటుంది, ఇలాంటివాటిని యితర భాషలకు సంబంధించినవి అని గాకుండా సులభంగా వుండేదానికి వాటిని అదేవిధంగా ఇన్సర్ట్ చేస్తే బాగుంటుంది. అలాంటివి సైన్స్‌లోకూడా చాలా అవసరం.

(శ్రీ) యం. వి. కృష్ణారావు :—గౌరవ సభ్యులు సూచనలు చేసినట్లు తీసుకుంటున్నారు. నేచురల్ సైన్సెస్, న్యూమరల్స్, సింబల్స్, సైన్స్ అండ్ ఫార్ములాస్, కామన్ వర్డ్స్ లైక్ రేడియోస్, టెలిఫోన్స్ యిటువంటివాటిని వాడుతున్నారు. టెక్నికల్ టర్మ్స్‌ను లక్షా 25 వేలవరకు కన్సాలిడేట్ చేయడం జరిగింది. ప్రొఫెసర్సును కూర్చోబెట్టి సెమినారు పెట్టి 80,000 టర్మ్స్‌ను ఫైనలైజ్ చేయడం జరిగింది.

9-40 a.m. (శ్రీ) యస్. జయపాల్ రెడ్డి :—ఎకు సమాధానంగా డైరెక్టరు డిప్యూటి డైరెక్టరు అపాయింటుమెంట్సు సర్వీసు రూల్సు గవరన్ అవుతున్నాయన్నారు. డైరెక్టరు, డిప్యూటి డైరెక్టరు సర్వీసు రూల్సు ప్రేమునకాకముందు అపాయింటు చేశారు. సర్వీసు రూల్సు ప్రేమునకు చేసిన తరువాత రూల్సుకు భిన్నంగా కన్‌ఫరము కూడ చేశారు. అకాడమి బాగా పని చేస్తోంది అన్నారు. డబ్బు ఖర్చు చేస్తున్నామంటే అది డబ్బు ఖర్చు చేయడం ఒకటే కాదు బాగా పని చేయడానికి. అపాయింటుమెంట్సు సరిగా జరగడం లేదు. కాబట్టి తెలుగు అకాడమి వర్కింగు గురించి ఒక హౌస్ కమిటి వేస్తారా?

(శ్రీ) యం. వి. కృష్ణారావు :—అపాయింటుమెంటులు రెగ్యులరుగానే చేశారు. కాంట్రాక్టు బేసిస్ మాత్రం రెండు మూడు సంవత్సరాలు టరము ఉంటుంది. అది కూడా కమిటి ద్వారానే చేశారు. రివ్యూ కమిటి ఉంది. ఏమైనా లోటుపాటులుంటే సర్దుకోవచ్చు.

(శ్రీ) యస్. జయపాల్ రెడ్డి :—సర్వీసు రూల్సు ప్రేమునకాకముందు అపాయింటు చేశారు. డైరెక్టరును డిప్యూటి డైరెక్టరును సర్వీసు రూల్సుకు భిన్నంగా అపాయింటు చేశారు. వారి సమాధానం నా ప్రశ్నకు సంబంధించి లేదు.

శ్రీ యం. వి. కృష్ణారావు :—డైరెక్టరును, డిప్యూటి డైరెక్టరును రూల్సు ప్రకారంగానే అపాయింటు చేశారు. ప్రొమోషన్సు పైన డిప్యుటేషను పైనా తీసుకున్నారు. ఒకటి, రెండు మాత్రం కాంట్రాక్టు పద్ధతి పైన తీసుకున్నారు. సర్వీసు రూల్సు తరువాత వచ్చాయి. ముందుగా అకాడమి వచ్చింది కనుక దానికి ఆఫీసరులు కావాలి కదా.

(శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, అసలు ఈ శాసనసభ చరిత్రలో ఎప్పుడూ పన్నులువేసే యిన్ని ఆర్డినెన్సులు రానేలేదని చెప్పవలసిఉంటుంది. అయితే బహుశా ఒక సంవత్సరములో చాలా బ్రహ్మాండమైన అభ్యుదయాన్ని సాధించామని చెప్పుకోవడంలో మచ్చుతునక కావచ్చు. ఇది ప్రజాస్వామ్య సూత్రానికి విరుద్ధముగానే కాకుండా ఎన్నుకున్న శాసనసభ్యుల ముందు పెట్టకుండానే ప్రజలపైన అదనముగా పన్ను వేయడానికి పూనుకున్నారనుకుంటాను. ఈ శాసనం కూడా గవర్నమెంటు యొక్క ఆర్డినెన్సు కాకుండా అదనంగా కూడా యిందులో చేర్చారు. బహుశ: 8 ఎ గవర్నరు ఆర్డినెన్సులో లేదు. బిల్లులో అదనంగా యిచ్చారు. ఆ రీతిగా గవర్నరు ఆర్డినెన్సు చాలా తొందరపాటుతో తీసుకువచ్చారని భావించారన్నమాట. ఈ సభలో సెక్షన్ 8 ఎ ను ఉపసంహరించుకుంటున్నామని కూడా మంత్రిగారు చెప్పినట్లు నిన్న విన్నాం. కనుక ఇప్పుడు తీసుకువచ్చినది కూడా తొందరగానే తీసుకువచ్చారు. అయ్యవారు ఏమిచేస్తున్నారంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారన్నట్లుంది. ప్రజలపైన చేసిన పన్నులను రద్దుచేయాలని కోరుతూ పన్నులను పూర్తిగా ప్రతిఘటించదలచుకున్నాము. బహుశా శాసనసభలో మాకు సంఖ్య తక్కువ ఉన్నది కనుక వారికి లెక్క లేదని అనుకోవచ్చు కాని బయట ప్రజానీకం యొక్క మనస్తత్వాన్ని అవగాహన చేసుకోవాలని కోరుతున్నాను. ఎక్కువ ధరలతో అలమటిస్తున్న పరిస్థితులలో, నిరుద్యోగానికి గురి అయిపోయే పరిస్థితులలో, ఆర్థిక యిబ్బందులకు గురి అయిపోయే పరిస్థితులలో, అదనముగా పన్నులు విధించడం అంటే, మూలిగే నక్కపైన తాటికాయ పడినట్లవుతుంది. చాల విపరీత పరిస్థితులను తెచ్చి పెడుతున్నది. ప్రభుత్వం పన్నుల విధానం మానుకొమ్మని కూడా హెచ్చరిస్తున్నాము. ఇప్పుడున్న ఒనరులను సద్వినియోగం చేసి ప్రజలకు సహాయపడే విధముగా కార్యాచరణకు పూనుకోవాలని అడుగుతున్నాను. కనుక యిప్పుడు ఎన్ని ఆర్డినెన్సులు తీసివా

ఎన్ని శాసనాలు చేసినా సులువుగా పాసై పోతాయనే ధోరణితో వ్యవహరిస్తున్నది ప్రభుత్వం. 29 మంది మంత్రులు ఉన్నారు. కనీసం శాసనసభలో కూర్చునే కొద్దిమంది ప్రతిపక్షంవారున్నారు. డిసిడెంట్సు ఉన్నారు. వారిని సంప్రదించి తద్వారా విధానాలను మార్చుకొనడానికి పూనుకోలేదు. అవలంభించే పద్ధతిఅంతా కూడా సాగిపోతుంది, రెండు సంవత్సరాలే కనుక ప్రజల పైన ఏభారం వేసినప్పటికి కూడా అది పూర్తిగా ఉన్న బలంపైన వ్యవహారం సాగించుకోవచ్చు. ఎలక్షన్సు రెండు సంవత్సరముల తరువాత వచ్చినప్పుడు కదా అనే ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఇది చాలా విచారకరమైన విషయం ఇదిఉపద్రవాన్ని తెచ్చిపెడుతుందని హెచ్చరిస్తున్నాను. కనుక యిక్కడ ఉన్న సభ్యులందరిని కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని బలపరచాలని కోరుతున్నాను.ఈ తీర్మానాన్ని బలపరచడం ద్వారా ప్రభుత్వానికి ఆలోచించడానికి అవకాశం కల్పించినవారవుతారు. వచ్చిన తీర్మానం వల్ల ఆర్డినెన్సు పోతుంది. శాసనం అయిన తరువాత ఆర్డినెన్సు పోతుంది ప్రభుత్వానికి చైతన్యం కలిగించడానికి ఈ తీర్మానం ఆమోదించాలని కోరుతున్నాను. కొద్ది మంది మిత్రులను కోరుతున్నాను. చాలమంది గైరుహాజరు ఐపోతున్నారు. ఉన్నవారైనా దినిపైన ఆలోచించి ఈతీర్మానాన్ని బలపరచాలని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ప్రజల పైన రుద్దే పన్నులను ఉపసంహరించాలి. అదనపు భారం వేసే ప్రయత్నం మానుకోవాలి. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్షా, నేను, శ్రీరాములు గారు, సి. వి. కె. రావు గారు ప్రవేశపెట్టిన తీర్మానాలను బలపరుస్తున్నాము ఇప్పుడు శాసనసభ సమావేశాలు ప్రారంభమయి 15 రోజులైనది. ఇంకొక 5 రోజుల పాటు ఈ ఆర్డినెన్సులను గురించి చర్చించుకుంటూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక పక్షం రోజులు గవర్నరు యిచ్చిన ఆర్డినెన్సుల మీదనే ఈ శాసనసభ కాలాన్ని వెచ్చిస్తూ ముద్ర వేయడానికి మాత్రమే శాసనసభ మనకు ఉందని బాధ్యత వున్న ప్రజానీకంలో ఆభిప్రాయం ఏర్పడడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజాస్వామ్యంలో ఆర్డినెన్సు జారీ చేయడం అనేది ప్రజాస్వామ్యం పార్లమెంటరీ వ్యవస్థ మీదనే ప్రభుత్వానికి నమ్మకం లేకుండా పోతున్నదా అనేటటువంటి సందేహం ప్రజలకు కలిగేటటువంటి పరిస్థితిని కలిగించింది. పక్షం రోజులు ఆర్డినెన్సు చర్చించుకుని ముద్రలు వేస్తున్నాం. దానికి మాత్రమే ఈ సభ ఉందనే పరిస్థితి ప్రజలలో కలుగుతూ ఉన్నది. ఇక్కమీదటనైనా యిటువంటి ఆర్డినెన్సు విచక్షణారహితంగా జారీ చేయకుండా చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవి చేస్తున్నాను. ఒక పని మీద టాక్సు వేయడం అనేది మంచి పద్ధతి అయిన టాక్సేషన్ కాదనిపిస్తున్నది. ఫలానా చెరువు నిర్మించాలంటే దాని ప్రజల మీద టాక్సు వేసి, డ్రెయినేజి సదుపాయం కలిగించాలంటే ప్రజల మీద ప్రత్యేకంగా పన్ను వేయాలనడం మంచి సాంప్రదాయం కాదనిపిస్తున్నది. బెటర్మెంట్ లెవీ ఉంది. ప్రభుత్వ ఆర్థిక ఒనరులు మొత్తం మొత్తంగా రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక ఒనరులు

సమకూర్చుకుని ఏ పనికి ఎంత ఖర్చు పెట్టాలనేది నిర్ణయించుకోకుండా ఏ పనికి మనం చేయాలనుకోకుండా పన్ను వేస్తే ఆటొమేటిక్‌గా పద్ధతి మంచి ప్రతిపాదన కాదేమోనని స్పష్టంగా అనిపిస్తున్నది.

మొదట్లో 80 నుంచి 85 కోట్ల వరకు అవుతుందని అనుకొన్నారు. 70 కోట్లు అవుతుందని యిప్పుడు ప్రభుత్వము మరల ఈ బిల్లును ప్రతిపాదిస్తున్నది. 6 సంవత్సరాలు వసూలు చేయాలనుకొన్న డ్రెయినేజి సెస్సుకు 11 సంవత్సరాల వరకు వసూలు చేయాలనే నిర్ణయానికి వచ్చి ఆర్డినెన్సును జారీ చేసి ఈ బిల్లును ప్రతిపాదించడము జరిగింది. అంటే ఎంత బ్యాడ్ ప్లానింగో తెలుస్తున్నది. దీనిని మొదట ఎందుకు ఊహించలేకపోయారు? ఇంత టైములో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలనే దూరదృష్టితో ప్రభుత్వం వ్యవహరించి వుంటే అనుకొన్న కాలములోనే పూర్తి అవుతుంది. ఆ నమ్మకముతోనే 6 సంవత్సరాలు కాలము పెట్టి వుంచారు. ఎస్టిమేట్సు రివైజ్ చేసుకొంటూ, సకాలములో పూర్తి చేయక, ఆ పని కోసము అదనపు పన్నులు వేసుకొంటూ పోతే ఎంతవరకు సమంజసముగా వుంటుంది, ఎక్కడకు దారి తీస్తుంది? అది కొంచెము కాని, ఎక్కువ కాని, భారము కాని, భారము కాకపోనీ ఈ విధంగా విధించే పద్ధతి గురించి ఆలోచించవలసిన అగత్యము వుంది. 80, 85 కోట్లు అనుకొన్నది ఒక్కుమ్మడిగా 70 కోట్లకు పెరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేటప్పటి ఈ 70 కోట్లు 100 కోట్లు వరకు పెరగదు అనే అస్యూరెన్సును ప్రభుత్వం యిచ్చే పరిస్థితిలో లేదు. ఎలక్ట్రిసిటీకి సంబంధించిన మెటీరియల్ సంవత్సరములో 85 శాతం పెరిగిందని ఎలక్ట్రిసిటీ బోర్డువారు చెబుతున్నారు. 70 కోట్లు డ్రెయినేజి నిర్మాణాలకు ఎట్లా సరిపోతుందనేది ప్రభుత్వము ఒకసారి ఆలోచించాలి ఈ విధంగా ఒక పర్టిక్యులర్ వర్క్ కోసము ఒన్నిసార్లు పన్నులు వేసుకొంటూ పోతే ప్రజలు ఏమి అనుకొంటారు? అది మంచి పద్ధతా? 20 కోట్లు వస్తుందని అనుకొంటే 17 కోట్లు వచ్చినవని అన్నారు ఆ 3 కోట్ల విషయమేమిటో వివరణ దీనిలో కన్పించలేదు. మెయిన్‌టెనెన్స్ ఫీజు అని ఎకరానికి రెండు రూపాయలు విధించినది ఉపసంహరించుకొనడము జరిగింది. ఆ ఉపసంహరణకు కారణాలు తెలుపలేదు. మెయిన్‌టెనెన్స్‌కి టాక్స్‌లు వేసుకొంటూ పోతే శాశ్వతముగా వుండదేమో ఆలోచించాలి. ఏ కారణముతో దానిని ప్రతిపాదించారు, ఏ కారణమువల్ల దానిని ఉపసంహరించుకొన్నారు మంత్రిగారు తమ ప్రకటనలో తెలియ చేయాలని కోరుతున్నాను.

11-00 a.m. శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, డ్రెయినేజి సెస్సు రూపములో ప్రభుత్వము వసూలు చేసిన డబ్బు కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత అదనముగా ఖర్చు చేసినదీ యివ్వలేదు. మిశ్రా కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత ఒక 6 సంవత్సరాలు వరకు 20 కోట్ల వరకు రైతులు చెల్లిస్తే 80, 85 కోట్లు ఖర్చు అయ్యే డ్రెయినేజి పథకాలు అన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల అదనపు సహాయముతో చేస్తామనే వాగ్దానముతో ఈ డ్రెయినేజి సెస్సును రైతులపైన

వేశారు. ఆ లాభమును పొందుదామని రైతులు 6 సంవత్సరాలు కట్టారు. మీరు కనుక యింత డబ్బు యిస్తే ఈ పనులు పూర్తి చేస్తామని రైతులనుంచి 20 కోట్ల రూపాయలకు 17 కోట్లు పుచ్చుకొన్న తరువాత ఇంకా అదనముగా యివ్వాలి మేము ఏమీ చేయము అంటే పరాన్న భుక్కులాగ చేసేది తప్ప మరొకటి కాదు నైతికముగా ఎంత మాత్రము సమర్థనీయము కాదు 17 కోట్లు వసూలు చేశారు. వారు చెప్పిన వాగ్దానము ప్రకారము ఆ పని చేయాలి. ధరలు పెరిగినవని 70 కోట్లకు పెంచుకొంటూ పోతే ఈ 70 కోట్ల రూ. లతో పూర్తి అవుతుందా? ఇంతటితో జరుగుతుందా అని ప్రజలు నమ్మలేకుండా వున్నారు ఇంత డబ్బు యిస్తే ఈపని చేస్తామని ప్రజలు యిచ్చిన వాగ్దానము పైన నమ్మకము పోయే పరిస్థితి పర్వడుతున్నది. డ్రెయినేజి పనులు చేయడంవల్ల మన రాష్ట్రంలో ఉత్పత్తి 20 కోట్ల రూ. ల వరకు వుంటుందని ఆంచనా వేశారు. ప్రభుత్వ సహాయముతో పూర్తి చేస్తామని 20 కోట్ల రూ.లు విలువగల అదనపు ఉత్పత్తి వస్తుందని చెప్పారు. కానీ స్కీము ఇంతవరకు పూర్తి కాలేదు. ఇప్పుడు 70 కోట్లకు పెరిగింది. ఇంకొక 6 సంలకు ఏమి అవుతుందో తెలియదు ప్రతిఫలము రాని విషయం వుంది. అనుకొన్న షెడ్యూల్ పైము ప్రకారము పూర్తి చేయనందువల్ల దీనికి బాధ్యులు ఎవరు అంటే ప్రభుత్వమే అని చెప్పవలసివస్తుంది. ధరలు పెరుగుతున్నవి అని కంపల్సరీ డిపాజిట్ స్కీము అని తీసుకువచ్చి డబ్బును డిపాజిట్ చేశారు. స్మాల్ సేవింగ్స్ స్కీము అని డబ్బు వసూలు చేశారు రూపాయి విలువ పడిపోయింది. ధరలు పెరిగాయి. రీపేమెంటులో ఆ మేరకు కాంపెన్సెషన్ యివ్వటానికి ప్రభుత్వము సిద్ధమవుతున్నదా? చెల్లించవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వము పైన వుంది. ఈ పెరిగే ధరలకు రైతులనుంచి వసూలుచేయవలసిన అవసరము ఎందుకు కల్గినది? ఇది ఏ విధంగాను ఆమోదించదగినదికాదు అందువల్ల దీనిని ఉపసంహరించుకోవడం మంచిదని మనవిచేస్తున్నాను చాల చోట్ల వున్న చిన్న చిన్న డ్రెయినేజి వర్కుని వెంటనే పూర్తి చేస్తే ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి చాల అవకాశములు వున్నాయి. ఆ వర్కులను ఎస్టిమేటు చేయించరు. సరిగా ఎగ్జామిన్ చేయించరు? ఆ వర్కుని పూర్తిచేయరు. డెల్టా ప్రాంతాలలో చాల డ్రెయిన్స్ మరమ్మతు చేయబడక రైతులు చాల యిబ్బంది పడుతున్నారు. పనులు చేయకుండా ఈ రకముగా డ్రెయినేజి సెస్సు వసూలు చేయడము సమర్థనీయము కాదు. దీనిని పొడిగిస్తున్నది ధరలు పెరుగుదలవల్ల అని అనుకొనడంలేదు. కొన్ని డ్రెయినేజి వర్క్స్ విషయముపైన పబ్లిక్ అకౌంట్సు కమిటీ యిచ్చిన రిపోర్టులను పరిశీలన చేయండి, దానిలో జరిగిన అవకతవకలు, కంట్రాక్టర్సు ఏ విధంగా తిన్నది, మంత్రులు, ఇతర ఆఫీసర్లు కలసి చేసిన కుట్ర ఏ విధంగా వున్నది రిపోర్టులు వున్నాయి రొంపేరు డ్రెయిన్‌కి సంబంధించి గాని, స్ట్రెయిట్ కట్‌కి సంబంధించి గాని అనేకము రిపోర్టులున్నాయి. దుబారాను, లంచగొండితనాన్ని అరికట్టకుండా ధరలు పెరిగాయని రైతులనుంచి వసూలు చేయడానికి పూనుకోవడాన్ని రైతులు ఎంత

మాత్రం ఒప్పుకొనరు. అందువల్ల దీనిని ఉపసంహరించుకొనడం మంచిది. ఈ రకముగా కంటిన్యూ చేయడం నైతికముగా సమర్థనీయము కాదు. అనుకొన్న ప్రకారం 20 కోట్లకు 17 కోట్లు యిచ్చారు. మిగతా 3 కోట్లు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వము చేసిన వాగ్దానము ప్రకారము కేంద్రంనుంచి సహాయము తీసుకొని వారి మాటను నిలబెట్టుకొని పని పూర్తి చేయాలి. చెల్లించినడబ్బుకు ప్రతిఫలము ప్రజలకు వస్తుంది అనే విశ్వాసమును కలుగచేయాలి. ఈ రకముగా పన్నులు పెంచుకొంటూపోతే ప్రభుత్వము ఏ పని చేయలేదు. తన వాగ్దానమును నిలబెట్టుకోవలేదు అనే అనుమానము కలుగుతుంది. అందువల్ల నైతికముగా కంటిన్యూ చేయడం న్యాయము కాదు కనుక ఉపసంహరించుకొనడము మంచిదని మనవి చేస్తున్నాను.

11-10 am

(శ్రీ) కె రామనాథం (ముదినేపల్లి) :—అధ్యక్షా, డ్రయినేజి సెస్ యాక్ట్ మొట్టమొదట పాస్ చేసిన టైమ్‌లో ఈ బాధ్యత అంతా ప్రభుత్వానిదే, రైతుల నుండి ఇది వసూలుచేయవలసిన అవసరంలేదు, అందువల్ల ఇదితీసివేయాలని అప్పుడు చాలామంది వాదించారు. ఈ బాధ్యత ప్రభుత్వానిదే అని పదే పదే మనం చెప్పినప్పటికీ దురదృష్టవశాత్తు మన ఆర్థికపరిస్థితిబట్టి సంవత్సరాల తరబడి, డికేడ్స్ తరబడి ప్రభుత్వం ఈ పనులు చేయకపోవటంవల్ల ముంపుకు గురిఅయిన రైతులు వందలాది రూపాయలు వ్యవసాయంపై ఖర్చుపెట్టి ఆ ఖర్చులు కూడా రాకుండా పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకుంటే సెస్‌క్టట్టిఅయిన సరే ఈ పనులు చేసుకుంటే రైతులకు ప్రయోజనం కలుగుతుందని అనిపిస్తుంది ముంపుకు గురి అయ్యేప్రాంతాల వారికి ముంపు ప్రమాదం, ముంపు నష్టం ఎంతో అర్థంఅవుతుంది. లోగడ తెలంగాణానుండి వచ్చిన మిత్రుడు నీరులేకపోవడం అనేది సమస్య కాని నీరు ఎక్కువ అయి ముంపు కావడంసమిటి, ఇదెక్కడి సమస్య అని తెలియకుండా అడిగిన సమయం వుంది ఇదంతా ప్రభుత్వమే భరించాలి, రైతులపై వేస్తే వారు సహించరుఅని ముంపుకు గురికాని ప్రాంతంవారు చెప్పేదానిలో నిజంలేదు. ముంపుపోవడం ముఖ్యంకాని ముంపుబాధ వుండదుఅంటే రైతు 20 రూపాయలు కట్టడానికి కూడబాధ పడడు. నేనిది పన్నులభారం తక్కువగా వుందనేదృష్టితో చెప్పడంలేదు. కానిముంపుకు గురి అయ్యేప్రాంతాలలో, వందలాది రుబ్బు ఖర్చు పెట్టి వ్యవసాయం చేసుకొని చివరకు ముంపుకు లోనై నష్టపడే ప్రాంతాల రైతులు 20 రూపాయలు కట్టవలసివచ్చినా మాకు బాధలేదు. మాపంట మాచేతికి రక్కి ఆ ప్రయోజనం మాకుదక్కితే చాలుఅనే వాదనతో ఈ డ్రయినేజ్ సెస్ తీసుకు రావడం జరిగింది ప్రభుత్వమే ఖర్చుపెట్టగల్గిన స్థితిలోవుంటే ఈభారం రైతులపై వేయవలసిన అవసరంలేదు. ఇదిప్రభుత్వం చేయాలి, కాని ప్రభుత్వం ఎప్పుడు చేస్తుంది. ఎప్పటికి చేయగలదు, ఎప్పటికైనా ఈ డ్రయిన్స్‌ను బాగుచేయడం జరుగుతుందా అనేది గౌరవసభ్యులు ఆలోచించాలి. మొట్టమొదట 80:85కోట్లు అవుతుందని మిత్రా కమిటి రిపోర్టును బేసిస్‌గా తీసుకొని లెక్కలు వేసినప్పుడు 30 కోట్లు రైతుల నుండి వసూలు చేసి మిగిలింది ప్రభుత్వం భరించాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్లిన మాట నిజమే, ప్రభుత్వం 15 కోట్లు ఇవ్వటానికి ముందుకు వచ్చిం

కనుక అందరం సంతోషంగా ఒప్పుకోవడం జరిగింది. కాని తరువాత చేయవలసిన పనులు మిశ్రా కమిటి రిపోర్టు పరిశీలించి ఆ రిపోర్టు ప్రకారం కాకుండా మైనర్ ఇరిగేషన్, డ్రెయిన్స్ అన్ని రకాల వాటి డిజైన్స్ మార్చి తీసుకురావడం రేట్స్ పెరగడంవల్ల దాని ఖరీదు 75 కోట్లకు వెళ్లటం వల్ల ఈ సెస్ కట్టగల్గిన పరిస్థితి వుంచేనే ముందుకుతీసుకువెళ్లే అవకాశం వుంటుంది లేకపోతే పనులు ఆపుచేయవలసి వుంటుంది. తిరిగి ప్రభుత్వం దగ్గర డబ్బు వున్నప్పుడు మాత్రమే చేయటానికి వీలువుంటుంది అని ప్రభుత్వం చెప్పినప్పుడు ఆ విధంగా అయితే ఇప్పుడు పెట్టిన కోట్ల రూపాయలు నిరుపయోగం అవుతుంది కనుక, మళ్లీ మురుగు కాల్వలు చెడి, ముంపుకు గురి అయి రైతులు ఇబ్బంది పడతారు కనుక అవసరమైతే 5 సంవత్సరములకు పెంచిఅయినా మిగిలిన భాగం ప్రభుత్వం భరిస్తుంది అని ప్రభుత్వం హామీ ఇస్తే సరిపోతుంది,కనుక 10,15 కోట్లు ఎక్కువ రైతుల నుండి వసూలు చేసినప్పుడు మిగిలిన భాగాన్ని ప్రభుత్వం భరిస్తుంది, పనులు ఆపకుండా పూర్తి చేస్తుందనే హామీ మంత్రిగారు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ పనులు పూర్తి చేయడం అవసరం, ఉప్పుటేరు కొల్లేరు, రాంపేరు, నల్లమడ మొదలైన చోట్ల ఈ పనులు చేసిన చోట్ల రైతులు బాగా పండించుకుంటూ ముంపు బాధ లేకుండా వుండటం చూసి డ్రెయినేజ్ సెస్ ఇవ్వని పార్టీల వారు మాకు ప్రయోజనంగా వున్నప్పుడు మేము రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో కూడా చెల్లిస్తామని ముందుకు వస్తున్నారు. కనుక ఇంతవరకు జరిగిన పనులను డబ్బు లేదని ఆపితే ఖర్చు పెట్టిన 20 కోట్లు మురుగుకాల్వలో పోసినట్లు అవుతుంది కనుక, పూర్తి పరియోజనం వుండదు కనుక ఈ సెస్ వల్ల వచ్చేది కాక మిగిలింది ప్రభుత్వం భరిస్తుందనే హామీ ఇచ్చి పనులు చేయించాలని కోరుతూ డ్రెయినేజ్ యాక్టును ఎమెండ్‌చేసే దీనిని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. మంగతాయారమ్మ (కైకలూరు):—అధ్యక్షా, ఈ డ్రెయినేజి బిల్లును బలపరుస్తూ రెండుమాటలు చెప్పదలిచాను. మా కైకలూరు తాలూకాలో మురుగుకాల్వలు త్రవ్వటానికి ముందు యేటా కొల్లేరు, ఉప్పుటేరు పొంగి నలభై వేల ఎకరాలలోని పంట మునిగిపోతూ వుండేది. రైతులు చాలా నష్టపడిపోయారు. మాకున్న సమస్యలలో మురుగు సమస్యయే పెద్దది. ఈ అయిదారు సంవత్సరాలలో చాలా మురుగుకాల్వలు త్రవ్వటంవలన ఈ ఇబ్బంది కొంతవరకు తీరింది. ఈరెండేళ్ల నుండి రెమిషన్స్ లేవు. పెదలంక మురుగుకాల్వ త్రవ్వినా గడ్డి, నాచు పేరుకొని నీటికి అడ్డుతగులుతూ వున్నవి. కొన్ని పొలాలలో నీరు కదలక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొల్లేటి ప్రాంతములోని మురుగు సరాసరి ఉప్పుటేరులోనికి పోయేటట్లుగా కాల్వలకు ఎస్టిమేట్స్ వేశారు. ఈ పనులన్నీ వెంటనే పూర్తి చేయించవలసిందిగా ప్రభుత్వాను ను కోరుచున్నాను. మా ప్రాంతము స్వయంగా చూసిన ఇరిగేషన్ మంత్రిగారిని కొల్లేటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపవలసినదిగా కోరుచున్నాను. డ్రెయినేజ్ సెస్ పొడిగించినా యీ పనులు చేస్తే రైతులు చాలా సంతోషిస్తారని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

11-20 a.m. (శ్రీ) పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :—అధ్యక్షా, మిత్రులు చెప్పినట్లు ఈ డ్రయినేజ్ సెస్‌ను విరమిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇది ఖ్యాడ్ ప్లానింగ్‌కు మంచి ఎగ్జాంపుల్ అని మనవి చేస్తున్నాను. దిస్ ఈజ్ ఎ బ్రీచ్ ఆఫ్ ఎగ్రిమెంట్. ఈ పని మేము చేస్తాం, మీరు ఇంత డబ్బు ఇవ్వండి అని ప్రభుత్వం రైతులను కోరింది. 20 కోట్లు మీరు చెల్లించండి, మొత్తం డ్రయిన్స్ పూర్తి చేస్తామని చెప్పింది. దానికి రైతులు ఒప్పుకున్నారు. దిస్ ఈజ్ ఎ పార్ట్ ఆఫ్ ఎగ్రిమెంట్. దానిని బ్రీచ్ చేసింది ప్రభుత్వం. దానికి కారణాలు ఎన్నయినా వుండవచ్చు. కనుక అదనంగా సెస్ విధించకుండా పనిచేసే బాధ్యత ప్రభుత్వంమీద వుంటుందని మనవిచేస్తున్నాను. 20 కోట్లు వసూలు చేస్తామని యిప్పుడు 70 కోట్లు కావాలంటే ఎక్కడినుండి ప్రజలు తెచ్చి యిస్తారనేది ప్రభుత్వం ఆలోచించాలి. కొంతమంది మిత్రులు మాట్లాడుతూ తెలంగాణావారికి యీ సమస్య తెలియదు అన్నారు. సమస్య పూర్తిగా తెలియకపోయినా దానిలో ఇన్‌సైట్ వుంటుంది. పెద్ద ప్రాబ్లం ఏమీ లేదు. సమయానికి పని చేసుకోకపోవడమువల్ల మనము పెట్టిన పెట్టుబడివల్ల సరయిన వుత్పత్తులు రావనేది అందరికి తెలుసు. ఆర్థికశాస్త్రం తెలియకున్నా తెలుసును. సైములో ఒక పనిని ప్రారంభిస్తే దాని రిజల్ట్సుకూడా సైంలో వస్తాయి. పెట్టుబడి ఎక్కువపెట్టి రిజల్టు తక్కువ అయితే ఉత్పత్తి తక్కువయితే దాని ప్రభావం ఎలా వుంటుందో ఇన్‌ప్లేషన్ చూస్తున్నాము. ప్రాపర్ ప్లానింగు వేసే దశలు మన నాయకత్వములో లేకపోతే యీ గతి యిలాగే వుంటుందని మనవి చేస్తున్నాను. దీనినుండి తప్పుకోవాలంటే ఇప్పటికయినా ఒక సైము ఫిక్స్ చేస్తే బాగుంటుంది. ఈ సైములో పూర్తిచేసే బాధ్యత మేము తీసుకుంటాము లేకపోతే ప్రభుత్వాన్ని శిక్షించండి ప్రజలు అని ప్రభుత్వం బాధ్యత తీసుకోవలసి వుంటుంది. బాధ్యతారహితంగా ప్రభుత్వం వ్యవహరించినవాడు ప్రజాస్వామ్యం కుంటుపడిపోయి హాని కలుగుతుందని మనవి చేస్తున్నాను. ఇటువంటి ప్లానింగుతో ఒక్క రైతుకేగాదు దేశానికి పెద్ద నష్టం వుంటుందని చెబుతున్నాను. రైతులమ సెస్సులతో బాధించడం మంచిదిగాదు. ముంపుదు కాల్వలలో చేసేదానిలో ఎస్టిమేట్స్ లేకుండా ఎక్కువభాగము కరప్షన్‌కింద పోతుందని వినికిడి. ప్రతి వర్షాకాలములో కాల్వలు మునిగిపోయి నష్టం జరుగుతున్నది. ఎస్టిమేట్స్ లేకుండా ప్రాపర్ మ్యాప్స్ లేకుండా చేయడం. సగానికి సగము కరప్షన్‌కింద పోతుందని ప్రజలలో వాడుకగా వుంది. ఏదయినా ప్లానింగు ఎస్టిమేట్స్ చేసినప్పుడు సరిగా చూచే బాధ్యత ప్రభుత్వానిది. అటువంటి దుబారా ఖర్చు గాకుండా, కరప్షన్‌కు తావు యివ్వకుండా ఇప్పటికయినా పని ప్రారంభం చేయాలి. దానిని ప్రభుత్వ పెట్టుబడితో పూర్తి చేయాలి. ఇందుకని యీ సెస్‌ను విరమించుకోవాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

* (శ్రీ) ఏ భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, పంట పొలాలకు నీరు అందించడము ఎంత అవసరమో పట్టిన మురుగును క్రిందకు పంపించడం కూడా అంతే అవసరం. ఈ వుద్దేశము నెరవేర్చడం కొరకు యీ డ్రైనేజ్ బిల్లు రావడం జరిగింది. ఈ బిల్లు వచ్చిన తరువాత ఒక సంవత్సరము, ఆ సంవత్సరము వచ్చి

నటువంటి తుఫాన్ వల్ల కలక్షన్ జరుగలేదు. రెండవది, యీ బిల్లు చేసినప్పుడు 35 కోట్ల అంచనాకు, 20 కోట్లు కంట్రిబ్యూషన్ ప్రజల నుండి వస్తుంది, మిగిలిన 15 కోట్లు ప్రభుత్వం భరిస్తుందని ఓరల్‌గా చెప్పడం జరిగింది. ఆ విషయం తరువాత హౌస్‌లో కూడా చెప్పడం జరిగింది. ఆ ప్రకారముగా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము ఎంత కలక్షన్ ప్రజల నుండి వచ్చిందో, అంతే ఎమౌంటు ప్రభుత్వం కేటాయించి సైమల్‌టేనియస్‌గా రెండింటిని కలపి ప్రభుత్వం చేయించి వుంటే ఆ 35 కోట్ల విలువ గలిగిన పనులు పూర్తి అయివుండేవి. దురదృష్టవశాత్తు ప్రభుత్వం ఆ పని చేయలేకపోయింది. మధ్యలో ఒక పర్యాయం రెండు కోట్లు నెస్ కలక్షన్స్ కానప్పుడు దానికి కొంత పెట్టుబడి పెట్టడం జరిగింది. అంతేగాకుండా కరువు నివారణ పనుల క్రింద కేంద్ర ప్రభుత్వం యిచ్చిన నిధులలో నుండి కోటి 25 లక్షలు ఖర్చుపెట్టడం జరిగింది. దానిని తిరిగి రీయింబర్స్ చేయించాలనే వాదన ప్రభుత్వములో వుంది. ప్రభుత్వం ప్రజలు యిచ్చిన పన్నులకు తోడుగా జతపరిచి యీ కార్యక్రమాలు నిర్వహించే దశలో ప్రభుత్వం పెట్టిన పెట్టుబడిని తిరిగి యిప్పించుమని చెప్పడం న్యాయసమ్మతమైనదిగాదు. అవి కేంద్ర ప్రభుత్వ నిధులు కానివ్వండి, రాష్ట్ర ప్రభుత్వ నిధులు కానివ్వండి, ఏవైతే డ్రైనేజ్ పనుల నిమిత్తం ఖర్చు పెట్టబడినవో వాటిని ప్రభుత్వం యొక్క వాటా క్రింద పరిగణించాలితప్ప ప్రజలు యిచ్చిన విరాళాల నుండి రీయంబర్స్ చేసే పద్ధతి వుంటే దానిని విరమించుకోవాలని మనవి చేస్తున్నాను. మిశ్రా కమిటీ రిపోర్టు ప్రకారము కేవలము కాలవలను తవ్వడమే గాకుండా అదనంగా వచ్చే ఫ్లడ్స్‌ను కంట్రోల్ చేయాలంటే మేజర్ డ్రైన్స్ మీద కొన్ని పాత్‌జక్టులు కట్టే పరిపాదనలు వున్నవి. అలా కడితే అదనంగా వచ్చే నీరును కంట్రోల్ చేసి యిరిగేషన్ ఫెసిలిటీస్ కొరకు వుపయోగించుకోవచ్చని మల్టీ పర్పస్‌గా వుంటుందని ఆ కమిటీ చేసిన సిఫారసులలో పరిపాదనలు వున్నవి. అయితే ఒక్క తమ్మిలేరు తప్ప, ఎర్ర కాలవ మీద గాని, బుడమేరు మీద గాని ఎక్కడా పారంభించబడలేదు. పరిజలు యిచ్చిన విరాళాలతో పాటు పరిభుత్వం తన వాటానము ప్రకారముగా ముందుకువచ్చి వున్నట్లయితే ఆ కార్యక్రమాలు ప్రారంభించబడి వుండేవి. ఈ బిల్లును సమర్థించడములో గల వుద్దేశము ఏమంటే, ప్రభుత్వానికి వున్న ఆర్థిక చిక్కుల దృష్ట్యా ఆ కార్యక్రమాలను గతములో నిర్వహించలేక పోయినా, మిశ్రా కమిటీ సిఫారసుల ప్రకారము అదనంగా వంట రాబట్టుకోడానికి మునిగిపోయే వంటను రక్షించుకోడానికి ఏ వుద్దేశముతో అయితే యీ స్కీము ప్రారంభించబడిందో, మిగిలిన కార్యక్రమాలు నిర్వహించాలంటే ప్రజలు దీనిని భరించవలసిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం అయినా ప్రజలు అయినా మనమే. అందుచేత కొంత బరువు ప్రజలు మోస్తున్నప్పుడు ప్రభుత్వం గుర్తించవలసిన ధర్మం వుందని నొక్కి చెప్పవలసిన అవసరం వచ్చింది. గతములో చేసిన తప్పిదమును యికముందు చేయవద్దు. దానికి ప్రత్యామ్నాయంగా ఏ సంవత్సరము ఎంత కలక్షన్ జరుగుతుందో అంతకంటే డబుల్ ఎమౌంట్, గత ఆరు సంవత్సరాలలో ఖర్చుపెట్టిన దానితో, ఆ ఎమౌంటుతో కలుపుకొని ముందుకు

చేయబోతున్నాము, 70 కోట్లకు ఆ మిగిలిన ఎమౌంటుతో కలిపి, ప్రతి సంవత్సరము ప్రజల విరాళాలకు డబుల్ ఎమౌంటును ప్రతి బడ్జెటులో చూపిస్తూ మిగిలిన కార్య క్రమాలు ప్రారంభం చేయాలి. అట్లు చేసినప్పుడు మాత్రమే యీ కార్య క్రమము దిగ్విజయం జరిగినట్లు అవుతుంది. దానివల్ల నేషనల్ ఎకానమీ, ప్రొడక్షన్ యింక్రీజ్ అవడానికి అవకాశం వుంది. ఈ కార్యక్రమాన్ని మాత్రం యిక ముందు అయినా తప్పనిసరిగా నెరవేర్చాలని, అది ప్రభుత్వ ధర్మమని, యిదివరకు ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం సబబు అయిన విషయం అని నొక్కి చెప్పవలసిన అవసరం వచ్చిందని కొంచెం బాధతో చెబుతున్నాను. అయినప్పటికి రైతులు కోరింది తమమీద భారం పడుతుంది అనిగాదు, తాము నాట్లు వేసిన తరువాత పంట సమయములో వచ్చిన పంట మునిగిపోతుంది అనే కారణముచేత యీ అదనపు భారాన్ని వాలంటరీగా ప్రజలు అంగీకరించారు. అంగీకరించడమే గాదు తుఫాను వచ్చిన సంవత్సరములో మినహాయింపు జరిగినప్పటికి, తరువాత మరింత ఎడిషనల్ బర్డన్ అయినప్పటికి వారి తృప్తికొరకు రెండు సంవత్సరాల వాయిదాలు ఒక్కొక్క సంవత్సరములో కట్టిన పరిస్థితులు వున్నవి. ఈ పరిస్థితు లలో మీరు అయిదు సంవత్సరాలకు పెంచుతున్నారు, దాని గురించి మేము క్వశ్చన్ చేయడంలేదు. ఇప్పటికే మనము వాటరు రేటును అదనంగా పెంచాము. సెసెస్ కూడా పెరిగినవి. రైతు పరిస్థితి దృష్టిలో పెట్టుకొని చూస్తే నిజంగా రైతుమీద అదనపు భారం పడింది. దాదాపు 100, 120 రూపాయలు కట్ట వలసి వస్తున్నది. కమర్షియల్ క్రాప్స్‌మీద 120 రూపాయలు కట్టవలసి వస్తున్నది. అదనపు భారము అయినప్పటి ముసిగే పంటను రక్షించుకోవా లంటున్నారు. వరదల ద్వారా పైనుండి అదనంగా వచ్చే వాటరును పంటల కొరకు వుపయోగించుకోవాలంటున్నారు. ఈ కార్యక్రమాలకొరకు ప్రజలు విరాళాలు యివ్వడానికి అంగీకరించారు. ఇప్పుడు పైక్రమును పొడిగిస్తున్నారు, కాని యిక్రమ్ముందు పొడిగించకూడదు. ఈ పైక్రమ్‌లో ప్రజల విరాళాలకు తోడుగా ప్రభుత్వం కూడా స్టేట్ బ్యాంక్ నుండో వరల్డ్ బ్యాంక్ నుండో మరెక్కడినుండి యైన తాము చేసిన వాగ్దానము నిలుపుకోడానికి డబ్బు తెచ్చి యీ కార్యక్రమా లను రానున్న అయిదు సంవత్సరాలలో పూర్తిచేయాలని మనవిచేస్తున్నాను. మురుగు కాలవల మీద ప్రాజక్టులను వెంటనే ప్రారంభించే మార్గాలను ఆలో చించాలి. అప్పుడు మాత్రమే యీ సమస్య పరిష్కారము జరుగుతుంది తప్ప ఏవో వున్న కాలవలను త్రవ్వుకుంటూ పోతే లాభములేదని ప్రభుత్వానికి మనవి చేస్తూ యీ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11-30 a. m. (శ్రీ ఎస్. వెంకటరత్నం (గుంటూరు-2):—అధ్యక్షా, యిప్పుడు యీ డ్రయినేజి సెస్ రైతులు యివ్వవద్దు అని ఎవరూ అనడం లేదు. కాని రైతులు యీ భారం వహించగలరా లేదా అనేది చూడాలి. 1968 లో 20 కోట్లు ప్రజలు యిస్తే ప్రభుత్వం 15 కోట్లు వేసుకుని 85 కోట్లతో పనులు చేయాలని అను కున్నారు. ఇప్పుడు ఖర్చులు పెరిగాయి కాబట్టి 70 కోట్లు రూపాయలు అవు తాయి ప్రజలను పన్నుల రూపంలో డబ్బు యిమ్మంటున్నారు. ఇది యింతటితో

ఆగుతుందా ఎప్పుడూ కూడా గురపుపందెంలాగున పరుగెడుతూనే ఉంటుందా? అరు సంవత్సరాలలో 20 కోట్లు ఉంటే 15 కోట్లు వసూలయింది. అయిదుసంవత్సరాలు అడుగుతున్నారు. రైతులు పన్నులులేని పైసాలో 15 కోట్లు రూపాయలు చెల్లించారు. ఈ సమయంలో రైతులు 10—13 కోట్ల కంటే ఎక్కువ చెల్లించలేరు. గతంలో 12 కోట్లు యిప్పుడు 15 కోట్లు మొత్తం 80 కోట్లు ప్రజలు యిస్తే 40 కోట్లు ప్రభుత్వం వేసి యీ పనులు పూర్తి చేయాలన్న మాట. ఎప్పటికప్పుడు యిలాగ అంటే ఎలాగ? అసలు ప్రజలు డబ్బు యిస్తే 40 కోట్లు ప్రభుత్వం యిచ్చే స్థితిలో వుందా లేదా అనే విషయం మంత్రిగారు కృష్ణమూర్తినాయుడు గారు చెప్పాలి. ఒక సమాధానం ప్రజలకు యివ్వాలి, ప్రభుత్వపు 5 కోట్ల రూపాయలు ప్రజల కంట్రిబ్యూషను కలిపి పనులు చేసే స్థితిలో ప్రభుత్వం వారు వున్నారా చెప్పాలి. అదనంగా పన్నులు వేసే ముందు ప్రజలను అదనపు పన్ను అడిగే ముందు యిదివరకు ప్రజలు యిచ్చిన డబ్బు ఏమి అయింది అని ప్రజలు అడుగుతారు. ప్రజలు 15 కోట్లు రూపాయలు యిచ్చారు. ప్రభుత్వము 15 కోట్లు వేశారు. అంటే 30 కోట్లు రూపాయలకు ఏమి పనులు ప్రభుత్వము వారు చేశారు అనేది ముందు చెప్పాలి. ప్రభుత్వం ఒకటి రెండు వేజీల బిల్లు యిచ్చి అది చూపించి కంట్రిబ్యూషను చేయాలని ప్రజలను అడిగే ముందు వెనుక ప్రజలు యిచ్చిన 15 కోట్లు ప్రభుత్వం వేసిన 15 కోట్లు మొత్తం 80 కోట్ల రూపాయలకు ఎన్ని స్కీమ్సు వేశారు, ఎంత ఖర్చు చేశారు ఎంత డబ్బు మిగిలి వుంది యింకా ఎంత అవసరం అవుతుంది అనే ప్లాను యిందులో ఎక్కడా లేదు. ఆ ప్లాను చూపించకుండా యిదివరకు యిచ్చిన డబ్బు చాలదు మాకు ఇంకా మీరు డబ్బు యివ్వాలని ప్రభుత్వం అడగడం బాధ్యతా రహితమయిన విషయం. ఇది వరకూ 15 కోట్లు యిచ్చారు. ఏమీ పనులు కాలేదు. ఆరు సంవత్సరాలనుంచి యింకా అయిదు సంవత్సరాలు పొడిగించారు. మరొక అయిదు సంవత్సరములు తిరిగి పొడిగిస్తారు. నిత్యం యిది జరుగుతూనే వుంటుంది. ప్రభుత్వమునకు ప్రజల పయిన పన్ను వేయడానికి భయంగా వుండినందువలన యేమో ఒకేసారి పన్నులు వేస్తే ఆందోళన వస్తుంది ప్రజలనుంచి అని డైలేటరీ టాక్టిక్స్ అవలంబిస్తున్నారు. మొదట అయిదు సంవత్సరాల తరువాత అయిదు సం.లు పొడిగించడం తిరిగి మరల పొడిగించడం నిత్యం రైతులపయి పన్నులు వేసే విధానం ప్రభుత్వం అనుసరిస్తూంది. ముందుగా ఉన్న 80 కోట్ల రూ.లు ఏమి చేశారో ప్రభుత్వం చెప్పాలి; తరువాత ప్రజలను అడగాలి. తరువాత యీ ముంపు వలన కలిగే నష్టాలు అందరకూ తెలుసు. కృష్ణా, గోదావరి డెల్టా ముంపు సంగతి తెలుసు. అలాగే మాగాణి భూములకువచ్చే ముంపు సంగతి తెలుసు. ఇప్పుడు నీరు నష్టయిచేస్తే బెటర్‌మెంట్ లెవీ అని వసూలు చేస్తున్నారు. వాటర్ సెస్ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు సెంట్ పరసెంటు పెంచారు. నీటి పయిన టాక్సు వసూలు చేస్తున్నప్పుడు ఆ నీరు వలన రైతుకు నష్టం రాకుండా చూసే బాధ్యత ప్రభుత్వంపయిన వుంది. దీనికి ఒక స్కీము ప్రభుత్వం పరిశీలించాలి. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. ఏ రకంగా యీ ప్రాజెక్టు పూర్తి చేయాలని

అడగవచ్చు. మిత్రులు ప్రభుత్వముకు ఒక ప్లాను లేదు అన్నారు. అంచె దేనికి ఎంత ఖర్చు చేయాలి, అవసరంగా ముందుగా దేనికి ఎంత ఖర్చు చేయాలి అనే ప్లాను లేదు. ప్రభుత్వం డబ్బు లేదు అనడం పరిపాటి అయిపోయింది. ఏవి అవసరమో వాటిపయిన ఖర్చు చేయాలి. ముందుగా చెప్పాలంటే దుబారా ఖర్చు ఆపు చేయాలి. ప్రభుత్వం అనేక విషయాలలో చాలా దుర్వినియోగం చేస్తున్నారు. వేస్ట్ ఆఫ్ ఫండ్స్ కొన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఆ దుబారా ఆపి ముఖ్యమయిన అవసరమయిన పనులకు ఆ డబ్బు డైవర్టు చేయాలి. ఏ ఖర్చు ఆపుచేయాలో చెప్పడమంటే మేము చెప్పగలము. దుబారా ఖర్చు పార్టీ పేరుతో ఖర్చు చేస్తున్నది మిగిలినవి ఆపి యీ అవసరమయిన పనులు పూర్తిచేసే బాధ్యత ప్రభుత్వం పయిన ఉంది. ఎక్కడనుంచి తెస్తాం అంటే ముందుగా దుబారా ఆపాలి. కేంద్ర ప్రభుత్వం కరువు క్రింద డబ్బు ఇస్తున్నారు. దేనిక్రింద స్పెండ్ చేస్తున్నారో తెలియదు ఇప్పుడు కూడ డబ్బు ఎక్కడనుంచి తెస్తాము ప్రజలు ఇవ్వాలంటే కుటుంబం ఉంది తండ్రిబిడ్డలను కని పోషించాలి. పిల్లలను ఎక్కడనుంచి డబ్బుతెచ్చి పోషించను అని అడిగే హక్కు తండ్రికిలేదు, అలాగే ప్రభుత్వం ప్రజలకు తండ్రిలాంటిది. ప్రజలను మీరే డబ్బు మాకు ఇవ్వాలంటే ఇక ప్రభుత్వం ఎందుకు? దుబారా తగ్గించాలి. డబ్బు సద్వినియోగం చేస్తుంటే ప్రజలు డబ్బు ఇస్తారు. ఇప్పుడయినా ప్రభుత్వం ఒక ప్రకటన యీ విషయంలో చేయాలని ప్రార్థిస్తూ యీ స్టాట్యుటరి రిజల్యూషనును సపోర్టు చేస్తున్నాను. యీ బిల్లు ప్రస్తుతానికి ఉపసంహరించుకుని కొంత కాలం ఆపుచేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— అధ్యక్షా, యీ మురుగు కాలవలపని ఏ కారణాలవలన ప్రారంభించారు, ఎందుకు యీ సెస్ వేశారు అనే విషయం సభ్యులకందరకూ తెలుసు. 22 లక్షల ఎకరాల భూమి ఉన్న ప్రాంతాలలో యీ ముంపువలన సంవత్సరానికి 11 కోట్ల రూ.లు నష్టం కలుగుతోంది. యీ సంవత్సరం 22 కోట్ల రూ.ల నష్టం వచ్చింది. ఇంతేకాకుండా దినదిన గండంగా ఉన్న ప్రాంతాలలో వ్యవసాయం చేసుకునే ప్రజల బ్రతుకు చాలా కష్టంగా ఉంది. ఇవన్ని దృష్టిలో ఉంచుకునే కేంద్ర ప్రభుత్వంవారు మిశ్రా కమిటిని పంపించారు. వారు 1965లో రికమెండేషన్లు చేశారు. వాటి ప్రకారంగా రెండు స్టేజెస్‌లో చేసి 27 కోట్ల రూ.లు అంచనావేసి ఫస్టు స్టేజిలో 10 కోట్ల రూపాయలు పనులు చేయాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వమునకు మన ఆర్థిక వనరులు చాలడంలేదు, మాకు ఉన్న యీ ఇబ్బందులను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వ సహాయం చేయాలని పదేపదే విజ్ఞప్తి చేశాము. ఇది స్టేట్ ప్లానులో కాని స్టేట్ వాల్ ప్లానులో కాని చేయాలని, కేంద్ర ప్రభుత్వం సహాయంచేసే స్థితిలో లేదని వ్యక్తంచేసిన తరువాత ఈ స్కీమ్ముమ ఫైనలైజు చేయడం. సి. డబ్ల్యు. పి. సి: వారి దగ్గరనుంచి మొట్టమొదట ఈ 3 స్కీమ్స్‌కు 30 కోట్ల రూపాయలకు క్లియరెన్సు రావడం జరిగింది. ఈ రెండింటిని ఆధారం

చేసుకొని 86 కోట్ల రూపాయలు ఫస్టు స్టేజిలోను, 8½ కోట్ల రూపాయలు సెకండు స్టేజిలోను ప్రారంభించాలని అంచనాలువేసి క్లియరెన్సు ఇచ్చిన తరువాత వారు ఎప్రూవ్ చేసినటువంటి స్కీమ్సు.

Improvements to Uppteru flood detention Rs. 426 lakhs. 11-40 a.m.

Flood Detention Reservoir at Tammileru Rs. 270 lakhs.

Improvements to drains in Krishna and Godavari Details Rs. 27,31,00,000/-.

Raising and strengthening of Budameri Flood Banks Rs.25 lakhs

Widening of Biccavolu from 12/3 to 14/2 Rs. 11 lakhs.

Excavation of Romperu Straight cut at Vetapalem Rs. 51 lakhs.

Excavation of Romperu Straight cut at Epurupallem—Rs. 72 lakhs.

Investigation of Schems for reservoirs Rs. 4 lakhs.

In this way, there are Schemes, Sir.

మొత్తం 86 కోట్లు 90 లక్షలకు వచ్చిన దానిని మళ్ళీ స్టేట్ గవర్నమెంటు ఆ క్లియరెన్సులో ఏదో తగ్గించుకొని 29 కోట్ల రూపాయలకు పైగా శాంక్షను చేసుకొని ఈ కార్యక్రమం ప్రారంభించడానికి డ్రెయినేజి సెస్ ఒక ప్రాంతంలో 10 రూ. లు, ఒక ప్రాంతంలో 15 రూ. లు ఒక ప్రాంతంలో 20 రూ. లు కలెక్టు చేయాలని అనుకున్నది. అలాగ 4 డివిజనుల క్రింద విభజించి అలాగ డ్రెయినేజి సెస్ విధించటం జరిగింది. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేయడానికి అవకాశం లేదు. ఇవి చేయకుండా ఆపడానికి కూడా అవకాశంలేదు. పంపత్సరానికి ఇన్ని కోట్ల రూపాయలు నష్టం వస్తూ ఉన్నప్పుడు, ఎంతోమంది ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నప్పుడు ఈ మురుగు నివారణ ఎంతో త్వరగా చేయడం అవసరమని ప్రభుత్వం గుర్తించి ప్రజలకు కొంత ఇబ్బంది కలిగినా పరవాలేదని చేయడం జరిగింది. ఎకరానికి 10, 15 రు.లు పెద్ద ఇబ్బందికాదు. శాశ్వత నివారణ చేయాలనేటటువంటి సదుద్దేశంతో ఈ సెస్ వేయడం ఆ నాడు దాని ప్రకారంగా 6 సంవత్సరాలకు 20 కోట్ల రూపాయలు వస్తుందని అంచనా వేయడం జరిగింది. ఈ పనులు ప్రారంభించిన వెంటనే డ్రౌట్ రావడం, సైక్లోన్ రావడం వల్ల 1, 2 సంవత్సరాలు కలెక్షను ఆపివేయడం జరిగింది. మిశ్రా సంఘం రిపోర్టును ఆధారం చేసుకొని పనులు ప్రారంభించాలని సెంట్రల్ గవర్నమెంటు 8 కోట్ల రూపాయలు అప్పు ఇవ్వడం జరిగింది. ఆ 8 కోట్ల రూపాయలే కాకుండా కొన్ని సంవత్సరాలలో కలెక్షను చేయడానికి అవకాశం లేనప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2.75 లక్షలు కలిపి మొత్తం 5.75 లక్షలు పెట్టి 1970-71లో పని చేయడంజరిగింది. ఈ రకంగా ప్రభుత్వం ఆపకుండా పనులు చేస్తూ ఉన్నది. ఈ సెస్ కలెక్షనుకు ఒక డ్రయివ్ ఇచ్చి తొందరగా చేసివందువల్ల ఇప్పటికి వసూలుఅయిన సెస్ 17 కోట్ల 85 లక్షలు. 10, 15 రోజులలో కొంత వసూలు క్కాబోతున్నది. 20 కోట్లకు అంచనా వేసినది 17 కోట్లు రావడానికి కారణమేమిటని గౌరవ

సభ్యులు అన్నారు వసూలు అవుతున్నది 20 కోట్లు వసూలు అవుతుందని మాకు పూర్తి విశ్వాసం ఉంది. శ్రీ శ్రీకృష్ణగారు, వెంకటరత్నంగారు దీనిలో ఏదో దుర్వినియోగం అవుతున్నదని, దీనిని అరికడితే ఇంత పోయి ఉండేది కాదనే మాట అన్నారు. నూటికి నూరు పాళ్లు అబద్ధమని నేను చెప్పలేం పోయినా నాకు తెలిసి నంతవరకు ఇది దుర్వినియోగం కావడం లేదు. మిత్రుల దగ్గరనుంచి ఆరోపణ చేసిన దానికి ఇది దురదృష్టం అని నేను వ్యక్తం చేయవలసి వస్తున్నది. ఏదో స్వీపింగు రిమార్కు వేయడం పెద్దలకు మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఎక్కడైనా దుర్వినియోగం అవుతున్నదని మా దృష్టికి తీసుకొని వస్తే వారి సమక్షంలో పరిశీలన చేయించి సరైనటువంటి యాక్షను తీసుకొంటానని హృదయ పూర్వకంగా మనవిచేస్తున్నాను. ఈ 85 కోట్లకు అంచనా వేసినటువంటిది 75 కోట్లకు ఎందుకు పోయిందని అంటే డిజైన్సు మార్చినందువల్ల, తమ్మిలేరు రిజర్వాయరు మొదట 2 ½ కోట్లు అనుకున్నది 5 కోట్ల వరకు పోవడంవల్ల, ఈ పనులుకొన్ని అనుకొన్న వాటికన్న కొంత మీదికి పోయినందువల్ల, లేబర్ కాస్టు పెరిగినందువల్ల, ధరలు అధికంగా పెరిగినందువల్ల. ఇది దుర్వినియోగంవల్ల అంత అయిందనే మాట వాస్తవం కాదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— నేను అయనకు అర్థం అయ్యేట్లు చెప్పలేక పోయానను కొంటున్నాను. ఇతర్రాతా డబ్బు దుర్వినియోగం అవుతున్నది, అది ఈ స్కీమ్సు క్రింద ఎందుకు పెట్టకూడదని చెప్పాను.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—చాలా సంతోషం.

శ్రీ ఎ. శ్రీరాములు:—పి.డబ్ల్యు.డి లో డబ్బు దుర్వినియోగం అవుతున్నదని చాలా కాలంనుంచి ప్రజలలో గట్టిగా ఉన్నది. మీరు బాధ పడనక్కరలేదు. మీరు దానిని గురించి పెద్దగా ఆలోచన చేయవలసిన అవసరం లేదు. పి.డబ్ల్యు.డి. అంటే పబ్లిక్ మనీ వేస్టు డిపార్టుమెంటు. దుర్వినియోగం తప్పకుండా అవుతుంది. దానిని ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితులలో ఉన్నాము. ఇటీవల చాలా ఎక్కువ అయిందని అంటున్నారు. దానిని గురించి ఎక్కువ ఆలోచన చేయకండి.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—నేను జనరల్‌గా లేదని చెబుతున్నాను. ఇది కాదని చెప్పే ధైర్యం నాకు లేకపోయినా నా దృష్టికి తీసుకొనివస్తే తగిన యాక్షను తీసుకుంటానని చెబుతున్నాను. ఎక్కడాలేదని చెప్పే ధైర్యం నాకు లేదని మనవి చేస్తున్నాను ఒకేపారి మార్చె శక్తి నాకు లేదు, ప్రభుత్వానికి ఇప్పుడు లేదు. అందరూ కలసికట్టుగా చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఈ సెస్ కలెక్షను చేసినటువంటి మొత్తం కాకుండా అంతకుముందు ఏదైతే ఖర్చు పెట్టిందో ఆ ఖర్చును మళ్లీ తీసుకోకుండా ఉంటే, ఆ నిష్పత్తిలో ప్రభుత్వం డబ్బు ఖర్చు పెడితే, మొదట చేసిన వాగ్దానం నిలబెట్టు కొని ఉంటే ప్రజలకు ఈ ఇబ్బంది కలిగేది కాదని శ్రీ అక్కినేని కాశ్కరరావుగారు చెప్పారు. అది వాస్తవమే. 28 కోట్ల చిల్లర కుదింపు చేసినటువంటి మొత్తంలో

20 కోట్ల వరకు సెస్ కలెక్షను వస్తుంది. మిగిలిన 9 కోట్ల రూపాయలు ప్రభుత్వం భరిస్తుందని చేసిన వాగ్దానం నిజం. అప్పటో రన్ సరెండు మినిష్టరు చేసిన వాగ్దానం. ప్రెసిడెంటు రూలులో శ్రీ శరీన్‌గారి అధ్వర్యంలో డ్రెయినేజి బోర్డు మీటింగులో సభ్యులందరూ ఉండగా ఆయన చెప్పిన మాట కూడా ఇదే. 80 కోట్లు ఉండే టప్పుడు ప్రభుత్వం భరిస్తుందన్నప్పుడు—70 కోట్లకు పెరిగితే అదే నిష్పత్తిలో భరించగలదు కాని అంతకంటె ఎక్కువ భరించలేదు ఇప్పుడు ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం ఎక్కువ డబ్బు కేటాయించడానికి అవకాశం లేదు కాబట్టి దీనిని 6 సంవత్సరాలనుంచి 11 సంవత్సరాలకు పొడిగించవలసిన అవసరం ఉందని ఆనాడు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయాన్ని మేము పరిశీలన చేసాము. ఈ పన్ను వేయడం అనేది మాకు కూడా బాధాకరంగానే ఉన్నది. కాని ప్రజలకు ఇబ్బంది ఉన్నా ఫలితం చాలా వరకు ఉంటుంది. ఆర్థిక వనరులు లేవని దీనితో ఆపివేస్తే నష్టం చాలా ఉంటుంది. కొంత కాలం ఆపితే మళ్లి ఏప్పుడైనా చేసేటప్పుడు 2, 3 ఇంతలు కావచ్చు. ఈ మురుగు నివారణ చేసే అవకాశం లేకుండా పోతుంది. కాబట్టి సదుద్దేశంతో పొడిగించి తీరాలని ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది. శ్రీకృష్ణగారు, గుంటూరునుండి వచ్చిన ఇతర సభ్యులు చాలా మంది—నక్కవాగు డ్రయిన్ చేసిపెట్టండి, మేము డెల్టాలో లేక పోయినా అది చేసిపెట్టండి, ఇందువల్ల పనులు బాగా జరుగుతున్నాయి, ఇబ్బందులు తొలగిపోతున్నాయి, ఫలితాలు మాకు అందుతున్నాయి, మాకుకూడ చేసినట్లయితే మేము యీ 11 సం. ల కాలూకు డ్రయినేజ్ సెస్సు అదే రేటున మేము ఇస్తాము అని మహజరులు ఇవ్వటం జరిగింది. వి. బి. రాజుగారు వెళినప్పుడు వారి ద్వారా ఇవ్వటం జరిగింది. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావటం జరిగింది. వారు యీ 19 లక్షలుపైగా ఉన్న పనిని మేము బోర్డ్‌లో ఎప్రూవ్ చేసి వచ్చే నెలలో పని ప్రారంభం చేస్తామని—చెప్పటం జరిగింది. ప్రజలలో వ్యతిరేకత పూర్తిగా ఉన్నది అనే మాటకంటె ఫలితం ఎక్కువగా ఉన్నది అనే విశ్వాసం ప్రజలకు ఉన్నది అని మనవి చేస్తున్నాను. మంగతాయారమ్మగారు కూడ ఇదే మాట చెప్పారు. వారి ప్రాంతంలో ఎన్నో భూములు మునిగిపోయి మొదటి పంట కూడ లేకుండాపోయిన పరిస్థితి ఉండినది. ఇప్పుడు రెండు మూడు సంవత్సరాల నుండి యీ డ్రయినేజ్ పనులు జరుగుతున్నాయి, మాకు పంటలు పండుతున్నాయి మేము తిండి తింటున్నాము—అని చెబుతున్నారు. కాబట్టి యీ రోజు 10, 15 రూ. లు సెస్సు చెల్లించటానికి వారు బాధపడకుండా వాటి మెయిన్‌టెనెన్స్ జాగ్రత్తగా చూడమని, శాశ్వతంగా మురుగు నీటిపారుదల పథకాలు చేయమనే సదుద్దేశాన్ని వ్యక్తపరుస్తున్నారు తప్ప—ఎవరూ దీనిని వ్యతిరేకించటం లేదు. ఎక్కెడెక్కడ ఎంత ఖర్చు పెట్టారు ఆ వివరాలు తెలపమని అడిగారు. తూర్పు గోదావరి జిల్లాలో 226 లక్షల రూ. లు ఖర్చు పెట్టాము. వెస్ట్ గోదావరి 11.50 a.m.
జిల్లాలో 429 లక్షల రూ. లు ఖర్చు పెట్టాము. కృష్ణా జిల్లాలో 797 లక్షలు గుంటూరు ప్రకాశం జిల్లాలలో 691 లక్షలు ఖర్చు పెట్టాము. ఇప్పటికి మొత్తం 1 కోట్ల 42 లక్షలు ఖర్చు పెట్టటం జరిగింది. వసూలు చేసినది 17 కోట్ల 85

లతులు అని చెప్పి ఉన్నాను. ఆ పైన ఉన్న డబ్బు ప్రభుత్వం పెట్టినటువంటిది. ఇపుడు చేస్తున్న పద్ధతిని మాత్రం మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఏదైనా డబ్బు పెట్టినపుడు దానిని మొట్టమొదట ఉంచి, డ్రయినేజ్ సెస్ ఫండ్ ఎప్పుడైతే వచ్చిందో, దానిలో మినహాయించి, మళ్లీ అవసరం వస్తే పెడుతున్నటువంటి పరిస్థితియే తప్ప ఇంకొకటి కాదు. ఇది ప్రభుత్వం ఎప్పుడైనా చేయవలసినదే. అది చేస్తుంది. చివర ఇచ్చి చేసుకోవచ్చుననే ఉద్దేశంతో అపుడు పెట్టిన డబ్బు మినహాయించటం జరుగుతున్నది తప్ప మరి ఎప్పటూ పెట్టదు అని కాదు. భాస్కర రావుగారు ఒక కోటి 25 లతులు డ్రాట్ ఫండ్ పెట్టి ఉన్నారు. దాని సంగతి ఏమిటి అని అడిగినారు. డ్రాట్ ఫండ్ దీంట్లో మినహాయించడం లేదు అని చెబుతున్నాను. 70 కోట్లు పెరిగినటువంటి ఎస్టిమేట్స్ ధరల పెరుగుదలవల్ల సంవత్సరానికి కనీసం 100 కి 10 వరకు పెరుగుతుంది. మాకు మాత్రము ఇప్పుడు ఉన్నటువంటి అంచనా లెక్క వేసుకొని తొందరగా పూర్తి చేయాలనే ఉద్దేశ్యముఉన్నది. ఆ విధంగా పోచ్చు కాకుండా దానిని ఏ విధంగా కుదింపు చేయాలనే ఆలోచన ఉన్నది. నా గార్జున సాగర్ ప్రాజెక్టుకు మనం ఇవాళ 100 కోట్ల రులు ఇస్తేగాని అవి పూర్తికాదు. అది పూర్తిచేయకుండా వదలిపెడితే—20 లతుల ఎకరాల ఆయకట్టు రావలసినది 10 లతుల ఎకరాల అయకట్టే వచ్చి మిగిలిన 10 లతుల ఎకరాలు ఆయకట్టు రాకుండా మిగిలిపోతుంది. 100 కోట్లు ఇచ్చి ఆ 10 లతుల ఎకరాలు ఆయకట్టు తీసుకు రావటం అవసరమా? లేక అది ఆపి ఇంకొక పని చేయటము అవసరమా? అన్ని రాష్ట్రాలలో మూడాడు విద్యుచ్ఛక్తి కొరత ఉన్న పరిస్థితిలో మన రాష్ట్రం విద్యుచ్ఛక్తి కొరతను అధిగమించి సెల్ఫ్‌సఫిషియన్సీ సాధించుకొన్నాము. ఇంకా సర్ప్లస్ రావటానికి నిధులు కేటాయిస్తున్నాము ఒక్క అనకట్ట కూడ ఒక్క రిజర్వాయర్ కూడ లేని ప్రాంతాలలో—ప్రజలు కాచుకొని వేచియుండి—మాకు ఒక్క ఆనకట్ట అయినా, ఒక రిజర్వాయర్ అయినా కట్టకపోతే మా కష్టాలు ఎవరు నివృత్తి చేస్తారు, మా గురించి ఏమి ఆలోచిస్తున్నారు—అని ప్రశ్నించిన వారికి-ఆయా ప్రాంతాలలో వర్క్స్ తీసుకొనటానికి కొంత నిధులు కేటాయించటం అవసరమా, కాదా? మనం గోదావరి బేసేజ్ నాలుగు సంవత్సరాలలో పూర్తిచేయకపోతే ఎప్పటినుండో మనకు ఉన్నటువంటి ఎసెట్ పూర్తిగా దెబ్బతింటుంది, దానిని ఆదుకోవలసిన పరిస్థితి లేదా? దానిని ఆదుకోవటం జరుగుతున్నది. తమ ప్రాంతంలో ఏ ప్రాజెక్టులు లేవని నిరాశాజనకంగా ఉన్న ప్రజలు ఆశాజనకంగా ఉండటానికి ఆ ప్రాంతంలో కొన్ని ప్రాజెక్టులు కంప్లీట్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇపుడు మేము ఎకరానికి 10, 20 రు.లు వసూలు చేయవలసి వస్తుంది కాబట్టి మురుగు నీటి పథకాలు చేపట్టాము-అని చెప్పటము సమంజసము కాదు. భాస్కరరావుగారు అడిగారు. 70 కోట్ల రులు మీరు అంచనా వేసుకొన్నప్పుడు-ఇప్పుడు 20 కోట్ల రు. కాక యీ ఐదు సంవత్సరాలలో 16 కోట్ల 75 లతులు అంచనా వేసుకొన్నాము. కనీసం 15 కోట్లు అయినా వస్తుంది. మొత్తం 85 కోట్ల రు.లు ప్రజల దగ్గర నుండి వస్తే మిగతా డబ్బు సంగతి ఏమిటి, మళ్లీ అప్పుడు

మీరు పెంచుతారా—అని అడిగినారు. డ్రయినేజ్ బోర్డుకు ముఖ్యమంత్రిగారు అధ్యక్షత వహించినపుడు-ఒక నిర్ణయం తీసుకొన్నాము. డ్రయినేజ్ సెస్సు యీ ఐదు సంవత్సరాలు పొడిగిస్తాము కాని, మెయిన్ టెనెన్స్ విషయంలో ఆ తలంపు పెట్టుకోవద్దు, మనం ఏదో తంటాలు పడదామని నిర్ణయం తీసుకోవటమే కాకుండా యీ 15 కోట్లు వసూలు చేసిన తర్వాత మళ్లీ పన్ను వేసే ఉద్దేశము ప్రభుత్వానికి లేదని ఆనాడే చెప్పటం జరిగింది ప్రభుత్వానికి ఎప్పుడూ కష్టాలు నివృత్తి చేయాలనే ఆలోచన తప్ప ప్రజలను ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశ్యము లేదు. తప్పకుండా ఎంతవరకు వీలుంటే అంతవరకు మన పరిస్థితులను బట్టి ఏ జిల్లాలో వసూలు చేసిన డబ్బు ఆ జిల్లాలోనే పనులకు మేము ఖర్చు పెడతాము. ఆ జిల్లాలో పనులు పూర్తి అయితే ఇక, అక్కడ నుండి పన్ను వసూలు చేయము, ఆపివేస్తాము అని మనవి చేస్తున్నాను. సదుద్దేశ్యముతో యీ బిల్లు తీసుకు వస్తున్నాము. కొన్ని సంవత్సరాలనుండి ఇబ్బందులకు గురౌతున్న ప్రాంతాలలో వారి కష్టాలు నివృత్తిచేసి, వారికి ఇకముందు మంచి ఫలితాలు ఇవ్వాలనే సదుద్దేశ్యంతో యీ పనులు ప్రారంభించాము. సభ్యులందరు దయచేసి దీనిని సదుద్దేశ్యంగా భావించి యీ బిల్లును పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) కె. రామనాధం :—మంత్రిగారు మరల దీనిని పోడిగించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని చెప్పారు. కాని ముఖ్యమంత్రిగారు ఇచ్చినటువంటి హామీ మిగతా మొత్తం అంతా ప్రభుత్వమే భరిస్తుంపనే కేటగారికల్ హామీ ఉంది. ఆ హామీ గురించి కూడ మంత్రిగారు చెప్పటము అవసరము. మిగతా పని పూర్తిచేయ వలసిన అవసరం ఉంది. అదంతా ప్రభుత్వమే పెట్టుకొంటుందా?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—తప్పకుండా. 15 కోట్ల రు. లు వసూలు అయిన తర్వాత మిగతాది ప్రభుత్వమే భరిస్తుందికాని, మళ్ళీ పన్ను వేసే ఉద్దేశ్యం లేదని మనవి చేస్తున్నాను.

* (శ్రీ) ఎ. భాస్కరరావు :—15 కోట్ల రు. లు ప్రజలు ఇచ్చిన తర్వాత అనే మాటకు ఇది అయినతర్వాత, యీ కలక్షన్ అయిన తర్వాత ప్రభుత్వం చూస్తాను అన్న అర్థం వస్తున్నట్లు నాకు అనిపిస్తున్నది. నేను మనవిచేసేది ఏ సంవత్సరానికీ ఆ సంవత్సరం ఎంత ప్రజల నుండి కలెక్షన్ అయినదో అంతకంటె డబుల్ మొత్తాన్ని సైమల్టేనియస్‌గా ప్రభుత్వం కూడ ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఆ ప్రోగ్రామ్‌లో చేర్చినట్లయితే యీ కార్యక్రమాలన్నీ పూర్తికావటానికి అవకాశం ఉంటుంది. మీరు ఎట్లాగూ ప్రజల నుండి వసూలు చేస్తున్నారు. మొత్తం డ్రయినేజ్ కార్యక్రమాలన్నింటిని మళ్లీ ఫర్దర్‌గా ఎక్స్‌టెన్సన్ లేకుండా ప్రభుత్వం డబ్బుతో పూర్తి చేస్తారా ?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—ఏదైనా ఒకటే. మనకు ప్లాన్ లో వచ్చిన ప్రావిజన్ చూసుకోవాలి. వీటన్నింటికి మనం ఎలా కేట్ చేసుకోవాలి.

ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వసూలు అయిన డబ్బు కంచె ఆదనంగా అవకాశం ఉన్నప్పుడు చేయాలనే సదుద్దేశ్యము, ఎంత తొందరలో పిల్లై తే అంత తొందరలో చేయాలనే సదుద్దేశ్యం ఉన్నది తప్ప ఇపుడు కేటగారికల్ గా కమిట్ అయి సంవత్స రానికి ఇంత ప్లానులో ఇస్తామని, యీ డబ్బు ఇంత ఇస్తామని చెప్పే అవకాశం లేదు. ఏమైనప్పటికీ వారు ఇవ్వవలసినటువంటి ఐదు సంవత్సరాల పన్ను వారు ఇవ్వటము వారి పని పూర్తి చేయటము మా పని.

Sri A. Sreeramulu :—I find the inherent contradiction in the Minister's statement. In this Bill we are told that the estimated cost will be Rs.70 crores. This is to—day's estimate and in five years whether this will continue to be Rs.70 crores or it may go to Rs.75 or 100 crores; that we cannot say with any precision. The Government says that it will not exceed another Rs. 20 crores.

Sri V. Krishnamurty Naidu:—Rs. 20 crores for five years i.e., Rs. 16 crores and odd. Only Rs. 16 crores for the coming years.

Sri. A. Sreeramulu:—The estimated cost is Rs. 70 crores. It is likely to increase. Nobody can say about it No estimate is stationary. Then, I don't know how does the Government propose to complete this work without levying this particular tax. That I am not able to reconcile and the Minister is promising and giving information that the scheme costs only Rs. 70 crores.

12.00noon (శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—కాంట్రవర్సి ఏమి యున్నది. 70 కోట్ల రూపాయలవరకు అంచనాలు జరిగినాయి. రూ. 70 కోట్ల కంచె పెరగదు అనేది ధరలను బట్టి పరిస్థితులను బట్టి ఉంటుంది. ధరలు బాగా తగ్గి—అదృష్టం బాగా ఉంటే తగ్గవచ్చు. దానికి ఏమి చెప్పలేము. ఇప్పుడున్నటువంటి రేట్స్‌బట్టి చెపుతున్నాము.

(శ్రీ) ఎ. (శ్రీ)రాములు :—తగ్గవచ్చు అంటున్నారు. చాల మంచి అభిప్రాయాన్ని...

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—మంచి కోరవచ్చు. We will anticipate it.

(శ్రీ) ఎ. (శ్రీ)రాములు :—ప్రెడిక్షన్ అక్కర లేదు. మళ్లీ పన్ను వేయము అని ఖచ్చితంగా చెప్పగలిగితే చాల సంతోషం. పని ఆపము. ప్రభుత్వంయొక్క డబ్బుతోగాని యితర మార్గాలద్వారాగాని ఈ పనులు జరిపించుకొంటాము, మళ్ళీ పన్ను వేయము అనేది ఖచ్చితంగా కావాలి.

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—ఇప్పుడు వేసిన పన్నులు మినహా యింకా దీనిపై పన్నులు వేయము, యింకా పొడిగించము. ఈ పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వం సదుద్దేశ్యంతో యున్నది.

(శ్రీ) ఎన్. వెంకటరత్నం :—ప్రజల దగ్గర నుంచి డబ్బు వచ్చేటట్లయితే మేము పూర్తి చేస్తాము, ఇక పన్నులు వేయము, పొడిగించము అని హామి యిస్తున్నారు. ప్రభుత్వం తను పెట్టవలసిన డబ్బు పెట్టి పూర్తి చేయకపోతే పనులు ఈ ఆలస్యంవల్ల జరిగిన ప్రమాదం-ఏమంటే-ఈ ఆరు మాసాలలో 35 కోట్ల రూపాయలు ఉన్నది 70 కోట్ల రూపాయలు అయింది. ఇంకో 5 సంవత్సరాలు ఎక్స్టెండ్ చేస్తున్నాము. అంటే ఇంకో రూ. 40 కోట్లు పెరుగుతుంది. అప్పుడు 110 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. అప్పుడు పన్నులు వేయక తప్పదు. ప్రభుత్వం ఖర్చు పెట్టవలసిన డబ్బు పెట్టి ముందు పూర్తి చేయకపోతే ఈ రూ 70 కోట్లు రూ. 110 కోట్లు అయ్యే ప్రమాదం యున్నది అందువలన ప్రభుత్వం పెట్టవలసిన డబ్బు పెట్టి పనులు పూర్తి చేస్తారా? ప్రజల దగ్గర వసూలు అయ్యేది కంటిన్యూయస్‌గా కలెక్ట్ అవుతూ ఉంటుంది.

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—ప్రభుత్వం యిప్పుడే డబ్బు ఖర్చు పెట్టే పరిస్థితిలో ఉంటే పన్నులు వసూలు చేయము. ప్రస్తుతానికి పెట్టే స్థితిలో లేదు కాబట్టి ఆపకుండా పన్నులు వసూలు చేస్తున్నాము. ఈ పన్ను వేసిన దానికంటె అదనంగా వసూలు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ప్రతి దానికి శంకించుకుంటె చాల వస్తాయి.

(శ్రీ) సి. వి. కె. రావు :—ప్రభుత్వాన్ని నమ్మడం కష్టంగానే యున్నది. ఆరు సంవత్సరాలలో డ్రెయినేజ్ ప్రాజెక్ట్ అంతా కంప్లీట్ చేయాలి. ఆరు సంవత్సరాలలో ఏమి చేయలేదు. ఆరు సంవత్సరాలలో చేయకుండా 5 సంవత్సరాలు, అంతే కాలాన్ని కోరుతున్నది. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వాన్ని ఎట్లా అనే అనుమానం వేసినది. ఇంకో 5 సంవత్సరాలు ఈగవర్నమెంట్ ఉంటుందని ఎక్కడ యున్నది? ఇంకో 5 సంవత్సరాలు ఈ గవర్నమెంట్ ఉంటుంది, (యింటరప్షన్) ఎవరో ఉంటే వీరు ఎలా హామి యిస్తారు? ఇంతకంటె పాడు గవర్నమెంట్ వస్తుందేమో. ఎవరో ఉంటే వీరు ఎలా హామి యిస్తారు? ఇదంతా చూస్తే మురికి కూపంగా యున్నది. ఈ మురికి కూపం బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి:—ప్రజల దగ్గర నుంచి పన్నులు వసూలు చేసి ప్రభుత్వం తన వాటా నాలుగవ వంతు పెట్టలేదు. ప్రజల దగ్గర వచ్చినది ఖర్చు చేయడం జరిగింది. ఇప్పుడు మళ్లీ అదే చేస్తారా అని అనుమానం.

మిస్టర్ స్పీకర్ :—చేయరని.

The question is :

"That this House disapproves the Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Ordinance, 1974 (Andhra Predesh Ordinance of 1974) promulgated by the Governor on the 10th December, 1974."

Sri A. Sreeramulu :—Sir I press for a division.

The House divided thus :

Ayes—16

Noes—52

Neutral—1

The resolution was negatived.

Mr. Speaker :—In view of the resolution given notice of by Sri A. Sriramulu, having been negatived, the second Resolution given notice of by Sri C V. K. Rao stands lapsed s.7. rnm.

Mr. Speaker: —The question is:

"That the Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Bill, 1974 be taken into consideration."

The motion was adopted.

CLAUSES 2 & 3

Mr. Speaker :—The question is :

"That Clauses 2 and 3 do stand part of the Bill. "

The motion was adopted.

Clauses 2 and 3 were added to the Bill.

CLAUSES 4 & 5

Sri V. Krishnamurthy Naidu :—Sir, I beg to move:

"For Clauses 4 and 5 substitute the following :

"Repeal of Andhra Pradesh Ordinance 7 of 1974.	4. The Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Ordinance, 1974, is hereby repealed."

Mr. Speaker :—The question is:

"For Clauses 4 and 5 substitute the following :

"Repal of Andhra Pradesh Ordinance 7 of 1974.	4. The Andhra Pradech (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Ordinance, 1974, is hereby repealed."

The motion was adopted.

Mr. Speaker:—The question is that 4 as amended do stand part of the Bill. The motion was adopted clause 4 as amended was added to the Bill.

ENACTING FORMULA

Sri V. Krishnamurthy Naidu :—Sir, I beg to move:

"In the enacting formula, for the words " Twenty-fifth year " substitute the words "Twenty-sixth year"

Mr. Speaker :—The question is :

"In the enacting formula, for the words "Twenty-fifth year" substitute the words "Twenty-sixth year",

The Amendment was adopted.

Mr. Speaker :—The question is :

"That the Enacting Formula as amended, do stand part of the Bill."

The motion was adopted.

The Enacting Formula was added to the Bill.

CLAUSE 1

Sri V. Krtshnamurihy Naidu : —Sir I beg to move:

"For Clause 1 substitute the following :

"Short Tilte and commencement. 1. (1) This Act may be called the Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Act, 1975.

(2) It shall be deemed to have come into force on the 10th December, 1974.

Mr. Speaker :—The question is:

"For Clause 1 substitute the following :

Short Title and commencement. 1. (1) This Act may be called the Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Act, 1975.

(2) It shall be deemed to have come into force on the 10th December, 1974.'

The motion was adopted.

Mr. Speaker :—The Question is that clause I do stand part of the Bill. The Motion was adopted and clause I as amended was added to the Bill.

LONG TITLE

Mr. Speaker :—The question is :

'The Long Title do stand part of the Bill. '

The motion was adopted and Long Title was added to the Bill.

Sri V. Krishnamurthy Naidu :—Sir, I beg to move:

"That the Andhra Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Bill, 1974 be passed."

Mr. Speaker :—The question is :

"That the Andhrr Pradesh (Krishna and Godavari Delta Area) Drainage Cess (Amendment) Bill, 1974 be passed."

The motion was Adopted.

(3) THE ANDHRA PRADESH MUNICIPALITIES (SECOND AMENDMENT BILL, 1975.

Sri Challa Subbaraydu :—Sir, I beg to move :

" That the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1974 be taken into consideration. "

Mr. Speaker :—Motion moved.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—అధ్యక్షా, సెక్షన్ 865, 874 ప్రకారం మునిసిపాలిటీ పన్నులు వసూలు చేయడంలో వచ్చే నష్టాన్ని దానికి సంబంధించిన ఉద్యోగుల అజాగ్రత్త వల్ల నైతే నేమి, నష్టం వచ్చినప్పుడు దానిని వారిపైన వసూలు చేసేది ఈ సెక్షన్స్ డీల్ చేస్తాయి. సెక్షన్ 865, 874లో మునిసిపల్ కమీషనర్ మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, మునిసిపల్ యింజనీర్, ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వీరికి మాత్రమే పరిమితం అయింది. బిల్ కలెక్టర్స్, రెవెన్యూ యిన స్పెక్టర్స్ మిగతా కాటగరీ ఈ పన్నులు వసూలు చేయడంలో భాగస్వాములుగా ఉండే వారికి ఈ సెక్షన్స్ అన్వయించవు అనే కారణం చేత ఈ మధ్య చిత్తూరు ప్రొద్దుటూరులో వారిపైన చర్య తీసుకుంటే వారు కోర్టుకు పోవడం అది కోర్టు యందు రద్దు పరచడం జరిగింది.

12-10 p.m. ఎడ్మినిస్ట్రేటివ్‌గా 790 జి. ఓ. ప్రకారం బిల్లు కలెక్టర్సు పైన చర్య తీసుకోవడం జరిగింది. యాక్టులో 865. 874 సెక్షనుల ప్రకారం ప్రభుత్వానికి అథారిటీ లేదనే కారణంతో కోర్టు దానిని స్ట్రక్ డౌన్ చేసింది. ఇంతకుముందు కనబరచిన ఉద్యోగస్తులనే కాకుండా పన్నులు వసూలు చేయడంలో నిమగ్నులయ్యే యితర ఉద్యోగులమీద కూడా బాధ్యత పెట్టడానికి యీ సెక్షను సవరణ చేయడం జరుగుతోంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :— అధ్యక్షా, మునిసిపాలిటీలలో పన్నుల వసూళ్లకు సంబంధించి మూడు సంవత్సరాలలో వసూలు చేయ పోతే క్రైమ్ ఛార్ అవుతుందని పెట్టుతున్నారు. క్రైము ఛారు ఎందుకు పెట్టాలో నాకు అర్థం కావడం లేదు. మునిసిపల్ ఎంప్లాయిస్ మూడు సంవత్సరాలలోపల మొండి బాకీలతో సహా వసూలు చేయ పోతే వారిమీద కేసులు పెడతాము, వారిని శిక్షిస్తాము, రికవరీ చేస్తాము అనే పద్ధతి మంచిది కాదు. మంత్రిగారు పోజిటీవ్ ఎప్రోచ్ కంటే నెగిటీవ్ ఎప్రోచ్ తీసుకొంటున్నారు. కలెక్టు చేయనివారిని శిక్షిస్తాము అంటున్నారు. ఏ విధంగా కలెక్టు చేయాలనేది ఆలోచించ కుండా యీ విధంగా బిల్లు కలెక్టర్సుతో సహా అందరినీ యిన్వాల్వు చేసి కోర్టులపాలు చేసి డబ్బు రికవర్ చేస్తాము, మొండి బాకీలు ఉద్యోగుల నెత్తిమీద వేస్తామనేది మంచి సాంప్రదాయం కాదు. ఇది మంచి ఉద్దేశం కూడా కాదు. అసలు టాక్సులకు

కాలనిబంధన పెట్టే లెజస్లేషను ఎందుకు ? ప్రోనోటు అయితే మూడు సంవత్సరాల కాలపరిమితి వుంటుంది, తిరిగి వ్రాయించుకోవాలి అనుకోవచ్చు. మూడు సంవత్సరాలు కాదు, ఎంత కాలమైనా వసూలు చేసే అధికారం మునిసిపాలిటీకి, ప్రభుత్వానికీ. ఉండాలి కానీ పైము బారు ఉండకూడదు. కాబట్టి ఆ విధంగా బిల్లు తేవాలని కోరుతున్నాను. అనవసరంగా ఉద్యోగులందరినీ శిక్షించడానికి పూనుకునే యీ బిల్లు సదుద్దేశంతో కూడినది కాదని నేను ఆరోపణ చేస్తున్నాను. దీనిని ఉపసంహరించుకుంటే బాగుంటుంది. కేవలం శిక్షించేందుకు బిల్లులు తేవడం మంచిది కాదు. ప్రజోపయోగమైన బిల్లులు తేవాలి. దీని పరిధిలోకి చిన్నచిన్న ఉద్యోగులను కూడా తెచ్చి కోర్టులపాలు చేయడం మంచిది కాదు.

(శ్రీ) సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఈ పన్నులు వేదవారినుంచి విపరీతంగా వసూలు చేస్తున్నారు. వేదవారు యివ్వలేని పరిస్థితులలో ఇంట్లోవుండె ముంత, ముల్లె తీసుకువచ్చి బయట పడేస్తున్నారు. వారి కొంపలకు వున్న ద్వార బంధాలను పీకుతున్నాడు. మునిసిపల్ పరిపాలనా విధానం పన్నులు వేసే యంత్రాంగంగా తయారైంది. ప్రజలకు సివిక్ ఎమినిటీస్—నీరు, వెలుతురు మున్నగు సదుపాయాలు కలిగించేది కాకుండా యీ మునిసిపల్ పరిపాలనా విధానమంతా కూడా వేద ప్రజలపైన పన్నులు విధించే యంత్రాంగంగానే తయారైంది. అందుకు యీ ఉద్యోగ బృందాన్ని తయారు చేస్తున్నారు కానీ ప్రజలకు ఏవిధమైన సౌకర్యాలూ లేనేలేవు. మునిసిపాలిటీల నుంచి ప్రజలనుంచి విపరీతంగా వసూలు చేసిన ధనం కూడా సద్వినియోగం కావడంలేదు. కొన్ని పరిస్థితులలో కొన్ని పన్నులు వసూలుకాని పరిస్థితులలో ఉద్యోగులపైన శిక్షాచర్యలు తీసుకొంటున్నారు. శిక్షాచర్యలు తీసుకుంటే హైకోర్టు కొట్టేసింది అంటున్నారు. 790 జి. ఓ. ప్రకారం సర్టన్ పర్సంటేజస్ ఆఫ్ రికవరీ ఫిక్స్ చేశారు. దానిని హైకోర్టు కొట్టెసింది. అయితే, దానిని బిల్లు కలెక్టర్సు. కమిషనర్సు—ఎవ్వరూ యివ్వడంలేదు. వారు దానిని ఏ కాంట్రాక్టర్సు దగ్గరనుంచో, ఎవరినుంచో వసూలుచేసి సంపాదిస్తారు. తమ సిబ్బంది ప్రజలనుంచి విపరీతంగా పన్నులు గుంజడానికి తమ శక్తినీ, సామర్థ్యాన్ని ఉపయోగించేందుకు ఒక భయాన్ని కలుగ చేసేదిగా యిది వున్నది కానీ యిది సదుద్దేశంతో కూడినది కాదు.

((శ్రీ) బి. ఎల్లారెడ్డి యిన్ ది చైర్)

మునిసిపల్ సిబ్బంది డ్యూటీ అంతా ప్రజల నుండి పన్నులు వసూలు చేయడమే అన్నట్లుగా ఉంది. కానీ ప్రజలకు సదుపాయాలు చేసే బాధ్యత మునిసిపల్ సిబ్బందిపైన ఉన్నదనే విషయం ప్రభుత్వం గుర్తించలేదు. బ్రిటిషు వారి పైములో మునిసీపాలిటీలు నిర్వహించినట్లే ఇప్పుడు చల్లా సుబ్బారాయుడిగారి కాలంలో కూడా జరుగుతున్నది కానీ మరేమీలేదని చెప్పవలసివుంటుంది. పన్నులు వసూలు కాక నష్టం వస్తే కమిషనరు నుంచి బిల్లు కలెక్టరు వరకూ బాధ్యులు అన్నారు యిందులో. అయితే స్పెషల్ ఆఫీసరు వున్నప్పుడు ఎట్లా. దానికి ఇంక్రిమెంటు బిల్లు తెస్తారా ? కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు అయినప్పుడు ఆయన బాధ్యుడవుతాడు కదా, దానికి అప్పుడు యింక్రిమెంటు బిల్లు తెస్తారన్నమాట?

ఈ విధంగా ఆలోచించకుండా బిల్లులు తెచ్చి యిక్కడ పెట్టడం మంచిది కాదు. పన్నులు నూటికినూరుపాళ్లు వసూలు చేస్తున్నారు. వసూలు కాకపోతే వారి మీద చర్య అన్నారు. మరి, హెల్తు ఆఫీసరు, టౌను ప్లానరు, ఇంజనీరు వంటి వారు వారివారి పనులు చేయనప్పుడు చర్య తీసుకొంటున్నారా? ఏ బ్లాకులో నైనా లైట్లు లేనప్పుడు, లేక రోడ్డు సరిగాలేనప్పుడు నీరు సరిగా లేనప్పుడు వారి మీద చర్యలు తీసుకోవాలని శాసనంచేస్తే బాగుండేదికదా. డబ్బులువసూలుచేయడం, ఖర్చు చేయడమే మన పని అనుకొని—హిట్లరు శిష్యులుగా తయారై పోయారు. ఇంగ్లీషు సామ్రాజ్య వాదుల శిష్యులుగా తయారై పోయారు కానీ ప్రజాస్వామ్య విధానంలో బాధ్యతాయుతంగా వ్యవహారం చేయడం లేనేలేదు. ఈ నాటి మునిసిపాలిటీలలో ప్రజలకు కనీస సదుపాయాలు లేనేలేవు. కనీస సదుపాయాలు లేనందువల్ల పరిపాలనా యింత్రాంగానికి చెడ్డపేరు వస్తుంది. ప్రజల సౌకర్యాల కోసం బిల్లు సవరణ కాకుండా, డబ్బు వసూలుకే ప్రధానంగా బిల్లు సవరించడాన్ని మేము ఆమోదించడానికి లేదు. దీనిని తోసిపారేయ వలసివుంటుంది. దీని ఉద్దేశం సదుద్దేశంకాదు, దురుద్దేశంతో కూడినది కనుక దీనిని తోసేయవలసి వుంటుంది. టౌనులు స్లం ఏరియాల క్రింద తయారైనాయి. వేదలు నివసించే పాంత్రమే కాకుండామొత్తం స్లం ఏరియా క్రిందవుంటున్నది. మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ ఖేయాటిక్ అడ్మినిస్ట్రేషనుగా ఉన్నది పిల్ల జమీందారీ వ్యవహారంగా వుంది.పౌర సదుపాయాలు కలుగచేయడంలేదు. ఆ విధంగానే వుండేటట్లయితే మన రాష్ట్రానికి ఒక్కమునిసిపల్ మంత్రి చాలు, యీ మునిసిపల్ కౌన్సిల్సు, ఇదీ వ్యవహారం ఏమీ అక్కరలేదు. సుబ్బారాయుడు గారి వంటి సమర్థుడు ఎక్కడాలేరు. మునిసిపాలిటీలను పూర్తిగా రద్దుచేసి సెంట్రలైజ్డు స్కీము పెట్టుకొని మేనేజి చేయడం మంచిది. ఈ సెకండు ఎమెండుమెంటు హాస్యాస్పదంగా వున్నది. దీనిని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

12-20 p.m.

(శ్రీ) కె. రంగదాసు (కొల్లాపూర్):—అధ్యక్షా, చల్లా సుబ్బారాయుడు గారి దురదృష్టమో, శాసనసభ దురదృష్టమో కాని ఏది తెచ్చినా ఇట్లాగే ఉంటున్నాయి. చిన్న ఉద్యోగులు కలెక్షన్స్ సరిగా చేయలేదనే కారణంచేత వారిమీద పెనాల్టీలు వేసి వసూలు చేయాలంటే విధిగా వారు కొంత డబ్బు మొదట్లోనే సంపాదించి పెట్టుకోవాలని మంత్రిగారు పెచ్చరిక చేస్తున్నట్లు ఉంది. ఏదోరూపంగా కొంత డబ్బు సంపాదించి పెట్టుకుంటే తరువాత వసూలు చేయలేదనే కారణంచేత పెనాల్టీలు వగైరాలు వేసి చెల్లించవలసి వస్తే చెల్లించడానికి ఉపయోగపడుతుంది, మీరు ఎట్లా సంపాదించుకున్నా మేము అడుగము కాని సక్రమంగా పనిచేయలేదు కనుక మునిసిపాలిటీలకు నష్టం వచ్చిందికనుక పెనాల్టీలు వేసినప్పుడు వారు చెల్లించుకోడానికి వీలుగా ఈ సవరణ తెచ్చామని చెప్పుకోడానికి తోడ్పడుతుంది తప్ప అంతకు మించి ప్రయోజనం ఉంటుంది అనుకోను. ఇటువంటి చిన్నవిషయాలు కూడా కోర్టుకు వెడితే వీగిపోతున్నాయవే కారణంచేత కోర్టులలో ఛాలెంజి చేసే అవకాశం లేకుండా ప్రభుత్వం చేస్తున్నదంటే అసలు కోర్టులు మాత్రం ఎందుకు, వాటిని రద్దుచేస్తే పీడపోతుందికదా అంటున్నాము. ఏ విషయ వచ్చినా, భూ సంస్కరణలు వచ్చినా, పన్నుల వసూలు వచ్చినా, ఏది వచ్చినా

కోర్టులకు వెళ్ల రాదని శాసనసభ చేత తప్పుడు శాసనాలు చేయించే ఈ ప్రభుత్వం శాసనసభ్యులకు అగౌరవం, అప్రతిష్ట కలిగించే ఈ శాసనం చేయడం కంటె ఒక్క కలంపోటుతో కోర్టులనే తీసివేస్తే బాగుంటుంది. అప్పుడు మీరు ఏమి చేసినా అడ్డు ఉండదు. హత్యలు చేసినా అడ్డం లేకుండా పోతున్నది. అసలు పట్టుకోడమే కష్టం. పట్టుకున్నా కోర్టులలో వీగిపోతున్నాయి. చిన్న విషయాలలో కూడా కోర్టులకు అధికారంలేకుండా చేస్తున్నారంటే ఇంతకంటె అన్యాయంఏమిటో ఆలోచించాలి కడపలో జరిగిన వ్యవహారం సుబ్బారాయుడుగారు మరచిపోయినట్లు ఉంది. జడ్జినివేసి విచారణ చేసిన తరువాత వ్యవహారం ఒయటపడింది. కొద్దిగా ప్రాణాపాయం నుండి బైటపడి ఇక్కడ కూర్చున్న మంత్రివర్యులు ఇటువంటి బిల్లును ఎందుకు తెచ్చిపెట్టారో తెలియదు. సుబ్బారాయుడుగారిని సూటిగా ఒకటి ప్రశ్నిస్తున్నాను — మీరు మీ విద్యుక్తధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించనప్పుడు మీరు ఇక్కడ మంత్రిగా ఉండడానికి అర్హత ఉందా అని అడుగుతున్నాను. మంత్రిగా ఉంటూ ప్రజా సేవకార్యాలు సరిగా చేయలేనప్పుడు విద్యుక్త ధర్మం సరిగా నిర్వర్తించలేనప్పుడు చేయవలసిన పనులు చేయలేనప్పుడు ఆటువంటివారు కులుకుతూ మంత్రిగా ఉండడానికి ఏమి అధికారాలున్నాయని అడుగుతున్నాను. చిన్న ఉద్యోగులు వసూలు సరిగా చేయకపోతే పెనాల్టీలు వేస్తారా? అవి కట్టకపోతే శిక్ష విధిస్తారా? వారు కోర్టుకుపోయినా తప్పు లేదండి, వారంతా పెద్దమనుష్యులు, మంత్రుల బంధువులు, వారి వద్దకు వెళ్ళి నేను అడిగినా వారు ఇవ్వకపోతే నేను ఏమి చేయాలని మొత్తుకుని చెప్పుకుందామంటే కోర్టుకు అధికారం లేదంటారా? ఇంతకంటె ఘోరమైన చట్టం మరొకటి ఉంటుందా అని అడుగుతున్నాను కేబినెట్ కూర్చుని ఇక్కడ 90 శాతం కాంగ్రెసు మెజార్టీ ఉన్న రాష్ట్రం కనుక ఇక్కడ మాకు కోర్టులు అక్కర లేదని నిర్ణయంచేసి ఇందిరాగాంధి గారిని అడిగితే ఆమెకూడా ఒప్పుకుంటుంది. కోర్టులనే వాటిని పూర్తిగా తీసివేస్తే ఈ నిరంకుశత్వానికి హద్దు ఉండదు అడిగే వారుండరు. ఏమి కావాలంటే అది చేయవచ్చును. సామాన్య ఉద్యోగుల హక్కులను ఈ విధంగా భుక్తం చేస్తున్న మీ రాజనీతిజ్ఞత ఏమిటో అర్థం కావడం లేదు. మంత్రిగారు పునరాలోచించుకోడానికైనా ఈ బిల్లును ఉపసంహరించుకోడం అవసరం. పట్టణంలో దోమల బాధకు ఆరోగ్య శాఖా మంత్రిగారిమీద పడుతున్నారు. నిజానికి సుబ్బారాయుడిగారిమీద పడాలి. మూసీ నది ప్రవహిస్తుంటే వ్యవసాయానికి అవకాశం ఏర్పాటుచేసి మురిగినీరు పోకుండా కట్టలు కట్టి నీటిని నిలపడంద్వారా సుబ్బారాయుడిగారికంటె శక్తి కలిగిన దోమలను సృష్టించి ప్రజలను బాధపెడుతున్నారు. ఎంత గెమాక్సిన్, డి. డి. టి. చల్లినా చావని దోమలను సృష్టించిన మునిసిపల్ శాఖామంత్రి సుబ్బారాయుడిగారిని అనాలా, వైద్య ఆరోగ్య శాఖా మంత్రిగారిని అనాలా? రేడియో, గ్రామఫోను కంటె మ్రోత మోగించే దోమలను సృష్టించిన సుబ్బారాయుడుగారు తన విద్యుక్త ధర్మం నిర్వర్తించలేదు కనుక వారు మంత్రిపదవినుంచి ఉపసంహరించుకుంటే మంచిది. చిన్న ఉద్యోగులకు రక్షణ లేకుండా చేసే ఈ బిల్లు ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చి ఉండదు. వస్తే నిరాకరించేవారేమో.

(శ్రీ) జె. వెంగళరావు :— వారికి ప్రొసీజరు తెలియదేమో. కేబినెట్ అప్రూవల్ లేకుండా ఏ బిల్లు ఇక్కడకు రాదు. కేబినెట్ దృష్టికి రాకుండా ఏదీ జరగదు.

(శ్రీ) కె. రంగదాసు :—ముఖ్యమంత్రిగారు కూడా ఇంత చిన్న విషయంలో ఇంత కఠినమైన చర్య తీసుకోవాలనుకుంటే అది శోచనీయమైన విషయం. ఈ బిల్లును ఉపసంహరించుకుని మరొకసారి పునరాలోచించుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*(శ్రీ) వి. చక్రధరరావు (నిజామాబాద్) :—అధ్యక్షా, మునిసిపాలిటీల చట్టం 1965 లో వచ్చింది. ఈ చట్టం 1967 లో పురపాలక సంఘాలకు ఎన్నిక లైన తరువాత అమలులోనికి వచ్చింది. అందులో మునిసిపల్ రెవిన్యూలకు సంబంధించి అధికారం సెక్రటరీకి ఇవ్వబడింది. కౌన్సిలుకు ఏ మాత్రం బాధ్యత లేదు. 1965 కి పూర్వం కౌన్సిల్సు అడ్డం రావడం, టాక్సులు కలెక్ట్ కాకపోవడం, 60 శాతం కంటె కలెక్షన్స్ లేకపోవడం చూసి ప్రభుత్వం కౌన్సిలు నుంచి ఆ బాధ్యతను తీసివేసారు. దానితో కలెక్షన్స్ 80-85 శాతం వరకు పెరిగాయి. నిజామాబాదు వంటి చోట 97 శాతం వరకు కూడా వచ్చింది. కొన్ని పురపాలక సంఘాలలో సరిగా టాక్స్ కలెక్ట్ కాక టాక్స్ కలెక్టు చేసే సిబ్బందిపై చర్య తీసుకోవాలని ప్రభుత్వం పదే పదే వ్రాయడం జరిగింది. వసూలు చేయడానికి బిల్లు కలెక్టర్లు మీద బాధ్యత పెట్టకపోతే వసూలు కాదు. సరైన కలెక్షన్స్ లేకపోతే పురపాలక సంఘాలు ఎట్లా పనిచేస్తాయి? పురపాలక సంఘాలు అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాయని ఎవరికి బాధ్యత లేకుండా ఉందని సభ్యులు విమర్శ చేస్తూనే ఉన్నారు. అది నిజమైన మాట. సరిగా చేయకపోతే ఇంకా పాడై పోతాయి. నేను పురపాలక సంఘ అధ్యక్షునిగా ఉన్నప్పుడు ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ఈ రకమైన చట్టం తీసుకురావాలని నేను వ్రాసాను. మూడు సంవత్సరాల వరకు ఏ చర్యా తీసుకోకుండా నోటీసులు ఇస్తూ ఊరుకో వచ్చును. పైకి పోతే కోర్టులలో చర్య తీసుకోడానికి కూడా లేదు. ఆరు సంవత్సరాలకు ఒకటి రెండు మాసాలున్నది అనగా కౌన్సిలు ముందుకు రిజల్యూషన్స్ తెచ్చి కోర్టులో చర్య తీసుకోవాలని పెడతారు. కొంచెం ఆలస్యం అతే కేసు గెల్వకుండా పోతుంది. కలెక్టర్లుగా ఉన్నవారు కూడా ప్రొఫెషన్ టాక్స్ కట్టకుండా పోయారు. వారు బదిలీ అన తరువాత మూడు సంవత్సరాల తరువాత కలెక్టర్లమీద ఏమి చర్య తీసుకుంటామని ఊరుకోవలసి వచ్చింది. కలెక్షన్స్‌కు కౌన్సిలుపై బాధ్యత పెట్టకుండా సిబ్బందిపైన కమీషనరుపైన బాధ్యత పెడితే
12 30 p.m. బాగుంటుంది. కౌన్సిలుకు రిజల్యూషన్ లిస్టుతో సహా వచ్చేసరికి నా మనుష్యులు ఎవరున్నారు అని కౌన్సిలర్లు వెతుక్కోడం ప్రారంభం అవుతుంది. కౌన్సిలులో అభిప్రాయ భేదాలు వస్తాయి. అందువల్ల కౌన్సిలుకు బాధ్యత లేకుండా ప్రభుత్వమే చర్య తీసుకుంటే, బాగుంటుందని మనవి చేస్తున్నాను. ప్రొఫెషన్ టాక్స్ వేసేటప్పుడు ఇన్ కంటాక్సు లెక్కలను బట్టి కాక ఇష్టం వచ్చినట్లు వేస్తే కోర్టులకు పోవడం, అక్కడ మునిసిపాలిటీలకే నష్టం జరగడం జరుగుతోంది. కౌన్సిలుమీద

బాధ్యత పెట్టకుండా, ఇన్‌కంటాక్స్ లెక్కలను బట్టి టాక్స్ వేసే పద్ధతి, వసూలు చేసే బాధ్యత కమిషనరుపై పెట్టాలని కోరుతున్నాను. అప్పుడే పురపాలక సంఘాలను రావలసిన టాక్స్‌లు మొత్తాలు సరిగా వసూలు అవుతాయని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, మన పురపాలక సంఘాలు ఏ రకంగా పని చేస్తున్నాయనే విషయమై ఎంత తక్కువగా చెబితే అంత మంచిది. చాలా బాగా పని చేస్తున్నాయని సుబ్బారాయుడుగారు అన్నా ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు, ప్రజలు కాని ప్రజాప్రతినిధులు కాని. మునిసిపల్ ఉద్యోగుల జీతాల సంగతి తమకు తెలుసును. వారు చాలా తక్కువ జీతం వచ్చేవారు. వారికి సరైన రక్షణ లేదు. వచ్చినవారు బఱిలంచే వారే. వారిపై అదనంగా భారం పెట్టబోతున్నాం. ఇది సాధ్యమా కాదా అనేది ప్రభుత్వం ఆలోచించలేదు. గ్రామ పంచాయతీలలో పర్సెంటేజ్‌పై సర్‌ఛార్జి వేయడం అనేది ఉంది. దానికి ఎనాలజీగా మునిసిపాలిటీలలో కమిషనరుపై వేయాలని అంటే అందులో న్యాయం లేకపోయినా కొంతైనా అర్థం ఉంది. ఎనాలజీ కోసం కమిషనరు బాధ్యతగా చెపితే చెప్పవచ్చును. అట్లా కాకుండా Bill Collector or any other employee అన్నారు. చీనిబట్టి చిన్న వారిపై దాడి చేయబోతున్నట్లు కనబడుతోంది. బిల్లు కలెక్టరు అనే వానిని ఒక వార్డుకు వేస్తారు. అతనిని అక్కడే ఉంచుతారనే నమ్మకం లేదు. కమిషనరుగారి దృష్టిలో ఇతర పెద్దల దృష్టిలో కాని వచ్చే కలెక్షన్స్‌లో కొంత సర్దుబాటు చేసే మనిషి ఐతే ఒక వార్డులోనే ఉంచవచ్చును. లేకపోతే ఒక వార్డునుంచి మరొక వార్డుకు మార్చవచ్చును. ఆ అధికారం కమిషనరుకు ఉంది. అట్లా మారిపోతున్న సందర్భంలో బిల్లు కలెక్టరుపై ఏ రకంగా బాధ్యత ఫిక్స్ చేస్తారు? సరైన పద్ధతులలో టాక్స్ వసూలు చేయడం అనేది ఎక్కడా లేదు. మూడు సంవత్సరాలలోపల చేయవచ్చును. ఇష్టంలేని సందర్భాలలో మూడు సంవత్సరాల లోపలే తలుపులు పీకవచ్చును. కమిషనరుకు కాని కౌన్సిలుకు కాని చేర్మెన్‌కుకాని అనుకూలుడైతే మూడు సంవత్సరాలైనా కేసులు పెట్టని పరిస్థితులున్నాయి. బిల్లు కలెక్టర్లకు బాధ్యత ఇవ్వడంలో ఒక పద్ధతి లేదు. ఏ-అనే బిల్లు కలెక్టరుకు ఒకటవ వార్డు అప్పగించారు అనుకోండి. అక్కడ నెలరోజులు ఉంచుతారు. తరువాత 2వ వార్డుకు పంపుతారు. మూడు సంవత్సరాలలో అన్ని వార్డులు తిరుగుతాడు. చివర ఉన్నాడు కదా అని చివర వానిపై బాధ్యత వేయడం న్యాయం కాదు. ఈ సమస్య ఎట్లా పరిష్కారంచేస్తారు? ఇక అదర్ ఎంప్లాయీ అన్నారు. Who is that other employee? రికార్డుతయారు చేసేవాడా? బుక్ మెయిన్‌టెయిన్ చేసేవాడా? కమిషనరుకు సహాయం చేసే వాడా? కమిషనరు ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఎవరిపై కావాలంటే వారిపై ఈ బాధ్యత వేయవచ్చును. ఏ ఉద్యోగిపైన ఐనా సర్ ఛార్జివేసి వసూలు చేసేటప్పుడు, క్రిమినల్ లయబిలిటీ వేసేటప్పుడు ఒకటి చూడవలసి ఉంది. న్యాయసమ్మతమైన కృషి చేయవలసింది చేసి వసూలు చేయకపోతే వానిపై బాధ్యత ఫిక్స్ చేయవచ్చును. ఇప్పుడే మిత్రులు చెప్పినట్లు, కొంతమందినుంచి టాక్స్ వసూలు చేయడానికేకాదు,

పూర్వకాలపు మహారాజులు పోయినా ఆధునాతన కాలంలో రాజులు వచ్చారు కదా. వారి వద్దకు బిల్లు కలెక్టరు వెళ్ళి అడిగే స్థోమతు లేదు. రాజకీయ బలమో ధన బలమో కల వారి వద్దకు వెళ్ళి అడిగితే కొట్టే వారుకూడా ఉన్నారు. నీవు వచ్చి నన్ను టాక్స్ అడిగే వాడివా అని వాకిలలోనికి రానివ్వనివారున్నారు. అటువంటి పరిస్థితులలో బాధ్యత నిర్ణయించడం ఎట్లా? పైగా ఇక్కడ ఒక ప్రిజంప్షన్ కూడా ఇచ్చారు. సివిల్ కోర్టులలో ఇటువంటి బాధ్యతలు నిర్ణయించే టప్పుడు మెన్స్‌రియా, ఇన్‌టెన్షన్ అనేది చూస్తారు. తన విధిని మనస్ఫూర్తిగా చేసిన తరువాత వసూలు చేయలేకపోతే బాధ్యత ఎట్లా అతనిపై వేస్తారు? ఇక్కడ ఒక ప్రిజంప్షన్ ఇచ్చారు: The commissioner or such bill collector shall be deemed to be negligent for which action may be taken u/s 374(1). This is all presumption. వాడు వసూలు చేయనంత మాత్రం చేత నెగ్లిజెంట్ అని ప్రిజంప్షన్. ఆటోమేటిక్‌గా ఈ ప్రిజంప్షన్ ఎప్పుడు ఇచ్చారో ఉద్యోగికి డిఫెన్స్ లేదు. సర్‌చార్జి వేసి వసూలు చేసే కోర్టుకు అతడు వెళితే డిఫెన్స్‌లేదు. నీవు వసూలు చేయలేదు కాబట్టి There is presumption in the Act itself. ఈ రకంగా అతనిని బైండ్ చేయడం చాలా దారుణమైన విషయం. ఈ ప్రిజెంప్షన్ లేకుండా మెరిట్స్‌పై కోర్టు నిర్ణయించే అవకాశం ఉండాలి. ఇంటెన్షనల్‌గా వసూలు చేయలేకపోయాడా, వసూలు చేయడానికి చేయవలసిన ప్రయత్నాలు చేసి వసూలు చేయలేకపోయాడా అనేది సివిల్ కోర్టులు నిర్ణయించే అవకాశం ఉండాలి. మునిసిపల్ శాఖామంత్రిగారు అందరికీ చాలా దగ్గరలో ఉండే మనిషి. ఆయనకు ఈ విషయం ఎందుకు తెలియ లేదో, తెలిస్తే ఎందుకు పెట్టారో అర్థం కాకుండా ఉంది. కేబినెట్‌లో ఒప్పుకున్న తరువాతనే దీనిని తెచ్చాం అంటున్నారు అంతాకలిసి ఈ కష్టం ఎందుకు తెచ్చారో ఊహకు అందకుండా వుంది. అంతా కలిసి కావాలని పెట్టారో తెలియక పెట్టారో తెలియడం లేదు. దీనిని తీసివేయడం చాలా అవసరం అసలు ఈ బిల్లు అవసరం
12.40 p m లేదు. ఇప్పటికే ఎన్నో ప్రొవిజన్స్ ఉన్నాయి. పన్ను కట్టక పోతే ఇంట్లో ఉన్న వానినుంచి వసూలు చేయవచ్చును. మనకు నోటీసులు వస్తాయి. ఆది కాక జప్తు చేసి వసూలు చేయడం ఉంది. దాని మీద కోర్టుకు వెళ్ళే వద్దతి ఉంది. అందుచేత ఈ బిల్లును విత్‌డ్రా చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, మునిసిపల్ మంత్రి గారు మునిసిపాలిటీల యొక్క బాధ్యతను మరచిపోయినారనుకుంటాను. టాక్సు యిచ్చేవారికి రోడ్సు ఉన్నాయా? డ్రెయినేజి ఉందా? వారికి ప్రకాశడానికి సరిగా వీళ్లు వస్తున్నాయా? స్ట్రీట్ లైట్స్ సరిగా ఉన్నాయా? ఈ విషయాలు మంత్రి గారికి అవసరం లేదు. బిల్ కలెక్టర్స్ గురించి ఎందుకు ఈ బిల్లు తీసుకురావలసి వచ్చింది? దోమల విషయం ఎవరూ పట్టించుకోవడం లేదు. మునిసిపల్ మంత్రి గారికి యివన్నీ అవసరం లేదు. బిల్లు కలక్టర్స్ మీద యాక్షను తీసుకోవడానికి ఈ బిల్లు తేవడంతో మాత్రం తొందర వచ్చింది. మినిస్టర్స్ క్వశ్చన్స్‌కి సరిగా ఆన్సర్స్ చెప్పడం లేదు. వారి పైన ఏమి యాక్షన్ తీసుకున్నారు? తప్పుడు లెక్కలు యిస్తే చర్య తీసుకోవచ్చును. టయము లోపల కలెక్టు చేయకపోతే ప్రొమోషన్ యివ్వము, యింక్రిమెంట్స్ యివ్వము అనవచ్చును కాని అతని

దగ్గర నుంచి కలెక్టు చేయాలంటే ఎక్కడ నుంచి తెచ్చి యివ్వగలదు? కోర్టుకు పోయే హక్కును కాదనడం మంచిది కాదు. తమకు బాగా తెలుసును. తెలంగాణా విషయంలో సుప్రీంకోర్టు జడ్జిమెంటుని కాదని వ్యతిరేకంగా చేశారు. తమకు అవసరం వున్నప్పుడు సుప్రీంకోర్టు పనికి వస్తుంది. లేనప్పుడు సుప్రీంకోర్టు అవసరం లేదు. ఇటువంటి చిన్న విషయాలు తీసుకువచ్చి హౌస్ టయము వేస్టు చేయకుండా చాలా మర్యాదగా చెబుతున్నాను. ఈ బిల్లును విత్ డ్రా చేసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

*(శ్రీ బి. రామశర్మ :—అధ్యక్షా, మునిసిపాలిటీలకు సంబంధించిన బిల్లు సందర్భంలో యింతకుముందు కోర్టు వారు బిల్లు కలెక్టర్స్ గురించి తీర్పు కూడా యిచ్చారు. పన్నులు చెల్లించడానికి ప్రజలు సిద్ధముగానే ఉంటారు గాని వసూళ్ల సందర్భంలో చైర్మన్‌లు తమకు యిష్టం వచ్చిన వారికి పన్నుల నుంచి మినహాయింపులు చేస్తూ మిగతా వారి మీద పన్నులు వసూలు చేయాలనే పద్ధతి అవలంబిస్తున్నారు. పన్నులు వసూలు కాకుండా పోతున్నమాట వాస్తవం. వసూలు కాకపోవడానికి కారణం బిల్లు కలెక్టర్సేనని అనుకుంటే పొరపాటు. అశ్రద్ధకు కారకులైన పెద్ద వారి మీద ఏమీ చర్య తీసుకోకుండా చిన్న వారి మీద అమలు చేయాలని ఈ బిల్లు సంకల్పిస్తున్నది. బాధ్యులైన కమిషనరు మీద చర్య తీసుకోకుండా బిల్లు కలెక్టర్ మీద తీసుకోవడం మంచిది కాదు. మునిసిపల్ పరిపాలనకు సంబంధించినంతవరకు చూస్తే మనకు ప్రధానమైన నగరాలలో హైదరాబాదు ఒకటి. మనం హైదరాబాదు నుంచి నాగార్జునసాగర్ వెళ్ళే రోడ్డు చూస్తే పి. డబ్ల్యూ. డి. వారు యిది మా రోడ్డు కాదంటారు. మునిసిపాలిటీ వారు తమ రోడ్డు కాదంటారు. అది చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉంది. కల్వకుర్తికి వెళ్ళే రోడ్డు అదే విధముగా ఉంది. డిపార్టుమెంటుల బాధ్యతా రహితమైన ప్రవర్తన వల్ల ప్రజలు యిబ్బందిపడుతున్నారు. ఇది సహించరాని విషయం. ఈ మధ్య రాష్ట్ర మహాసభ సందర్భంలో విశాఖపట్టణం వెళ్లాను. అక్కడ రోడ్లమీద ముక్కు మూసుకుని నడవాల్సినదే తప్ప గాలి పీల్చే పరిస్థితి లేదు. విశాఖపట్టణం చాలా పెద్ద పారిశ్రామిక నగరంగా కాబోతున్న తరుణంలో అక్కడ ప్రజలకు కనీస పారిశుద్ధ్యవసతి కూడా లేకపోవడం శోచనీయం. మునిసిపల్ పరిపాలనలో ఆదాయం పెంపొందించుకుని సరియైన పద్ధతిలో నిర్వహించాలి. ప్రధానముగా ఎం. ఎల్. ఏ. హాస్టల్స్‌లో దోమల బాధ విపరీతముగా ఉంది. అక్కడ పరిస్థితి ఆ విధముగా ఉంటే వేద ప్రజలు నివశించే వాడలు ఎంత అధ్వాన్నంగా ఉంటాయో మంత్రి గారు ఒక్కసారి అక్కడికి పోయి నివాసం చేస్తే పరిస్థితి అర్థం అవుతుంది. దోమల బాధ తప్పించడానికి తెలుగు పట్టణాలలో మురికి వేటలను దూరం చేయడానికి పట్టణాలలో మంచి నీటి సరఫరాకు, స్ట్రీట్ లైటింగ్ సమకూర్చడానికి మునిసిపాలిటీలు శ్రద్ధ తీసుకొనే స్థోమతు కల్పించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

(శ్రీ యస్. పాపిరెడ్డి:— అధ్యక్షా, చిన్న ఉద్యోగుల మీద యాక్షన్ తీసుకొనడానికి తెచ్చిన సవరణ బిల్లు చాలా ధారుణంగా ఉంది. ఎందువల్లనంటే

దేశంలో కోట్లాది రూపాయలు ఇన్కంటాక్సు సేల్సుటాక్సు ఎగగొడ్తూఉంటే వాటిని వసూలుచేయలేని అధికారుల మీద చర్య తీసుకునే చట్టం లేదు. చిన్న ఉద్యోగుల మీద కఠినమైన చర్య తీసుకుంటామని బిల్లులో పొందుపరచడం అక్రమం ఏ డిపార్టుమెంటులోనూ అటువంటి చర్య తీసుకోలేదు. మునిసిపాలిటీలోని చిన్న ఉద్యోగుల మీద ఎందుకు చర్య తీసుకుంటారు? ఈ ఐడియా మంత్రిగారికి ఎట్లా వచ్చిందో అర్థంకావడం లేదు. మునిసిపల్ పన్నులను వసూలుచేయడంలో సాధకబాధకాలున్నాయి. పెద్దవారిదగ్గరకు పోయి వసూలు చేయాలంటే భయపడతారు. శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పినట్లు రివిన్యూ రికవరీ ఆక్టు ప్రకారం వసూలు చేసేటట్లు చట్టం మార్చాలి తప్ప చిన్న ఉద్యోగుల మీద కఠిన చర్య తీసుకోవాలనడం సరియైనది కాదు ఈ సవరణను ఉపసంహరించుకోవాని కోరుతున్నాను.

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ బిల్లును గురించి మాట్లాడడంలో చాలమందికి పెద్ద అపోహలే ఉన్నట్లుగా కనిపిస్తున్నది. నాకు అర్థం అయినంతవరకు చెప్పాను. దీనిలో మునిసిపాలిటీకి సంబంధించినంత వరకు పట్టణాలను గురించి కౌన్సిలు కావచ్చు, చైర్మను కావచ్చు, కమీషనరు కావచ్చు, హెల్తు ఆఫీసరు కావచ్చు వారికి ఏ బాధ్యతలు అప్పచెప్పారో వాటం రావడంలో డైరెక్టు కాన్సీక్వెన్స్ ఆఫ్ హిజ్ నెగ్లెక్టు ఆర్ మిస్ కాండక్టు అని ఖచ్చితంగా ఉంది. అయినప్పుడు వీరందరు చైర్మను దగ్గర నుంచి కౌన్సిలర్సు దగ్గర నుంచి కమిషనరు దగ్గర నుంచి అందరు ఉద్యోగస్థులకు కూడా యిది అన్వయిస్తుందన్నప్పుడు బిల్లు కలెక్టరు కావచ్చు, యింకా ఎవరైనా ఏ ఉద్యోగస్థుడైనా ఆ పని అప్పచెప్పినప్పుడు దానికి బాధ్యత వహించే మనిషి యొక్క కాండక్టు లేక నెగ్లిజెన్సువల్ల నష్టం కలిగినప్పుడు ఎవరు చేసినా తప్పు తప్పే. చిన్నవాడు చేసినా పెద్దవాడు చేసినా తప్పు తప్పే అౌతుంది.

12-50 p.m. ఎవరు ఎంతవరకు బాధ్యత అయితే అంతవరకు వారిని బాధ్యులుగా చేయడం జరుగుతున్నది. చిన్నవారు ఏమి చేసినా మాఫీ చేయవచ్చునని ఈశ్వరీబాయిగారు అనేటట్లుగా వుంటే, అరకమయిన సవరణను చేస్తే నాకు ఆక్షేపణ లేదు. తప్పు చిన్నవారు చేసినా. పెద్దవారు చేసినా తప్పు తప్పే. మునిసిపాలిటీకి ప్రజలనుంచి రావలసిన డబ్బును వసూలుచేయకుండా నష్టమును కల్గించేటపుడు శిక్షకు అర్హులు కాకూడదు అనడము న్యాయము, సబబుకాదు. పెద్ద ఉద్యోగస్థులు చేసిన తప్పును కప్పిపుచ్చుకొని చిన్న వారిపైన ఈ నేరము వేస్తారేమో అనే భయసందేహాలతో చెప్పినట్లుగా అర్థము చేసుకొంటాను. అటువంటిది ఏమీ జరుగదు. నిర్ణయము చేసిన తరువాత బాధ్యత వుంటుంది. విరిమీద అప్పుడే వుంది. 2, 3 కేటగిరీల బిల్లు కలెక్టర్ను రావచ్చును, సెక్షన్సు 865, 874 వారికి అన్వయించలేదు. వారికి సంబంధించి అడ్మినిస్ట్రేటివ్‌గా జి.ఓ. యిస్యూ చేస్తే అది కోర్టులో ఛాలెంజి చేయబడినది. ఆ జి. ఓ. లో యిచ్చినవి వారికి అన్వయించదు అన్న కారణమువల్ల ఈ చట్టానికి సవరణ చేయడము జరిగింది. వారు సకాలములో పన్నుల వసూలుకు చర్య తీసుకొనని కారణముచేత న్యాయముగా మునిసిపాలిటీకి

రావలసిన పన్ను రాకుండాపోయే పరిస్థితి వుంది. అటువంటి వారిపైన చర్య తీసుకొంటే తప్ప మునిసిపాలిటీల ఆదాయం పెరిగే అవకాశములేదు. ఈ రోజున మునిసిపాలిటీలు మరికికూపాలుగా తయారైనవి రంగదాసుగారు, ఈశ్వరీబాయి గారు, వెంకటరత్నంగారు చెప్పారు. ఆదాయము పరిమితముగా వుంటున్నది. మంచి నీటి వసతి, రోడ్స్, శానిటేషను ఇవన్నీ చూడవలసిన బాధ్యత వాటిపైన వుంది. పట్టణాల జనాభా పెరుగుతున్నది. మునిసిపాలిటీలకు ప్రాపర్టీ టాక్స్, ఎంటర్ టెయిన్ మెంట్ టాక్స్ తప్ప యితర ఆదాయాలులేవు. ఆరోగ్య విషయాలను చూడవలసివుంది. హాస్టల్స్‌లో దోమల బాధ ఎక్కువగా వున్నట్లు గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఆరోగ్య శాఖామంత్రిగారితో పాటు మునిసిపల్ శాఖా మంత్రి అయన నాకుకూడ బాధ్యత వుందని అంగీకరిస్తున్నాను. ఉస్మాన్ సాగర్‌కి ఎదురుగావున్న నన్ను చూసుకొనే ఆ దోమలు హాస్టల్ పైపుకు పోతున్నవని మనవిచేస్తున్నాను. గవర్నమెంటు ఆఫ్ ఇండియా ౬ కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన తరువాత కెమికల్స్ వల్ల నిర్మూలన చేయలేము అనేది తేలినది. వాటి నిర్మూలనకు నేనుకూడ ప్రయత్నము చేస్తాను. రోడ్స్ గురించి శర్మగారు చెప్పారు. మునిసిపల్ ప్రాంతాలలోపోయే ఆర్ అండ్ బి రోడ్స్ బాధ్యత మునిసిపాలిటీలపైన వేయడము జరిగింది. వాటిని తిరిగి ఆర్ అండ్ బి కి అప్పగించడము జరిగింది. మునిసిపల్ కౌన్సిల్‌పైన బాధ్యత పెడితే వారినుంచి కూడ రికవరీ చేయడానికి చర్యలు తీసుకొంటాము. అన్యాయము జరిగితే ఎవరైనా సరే కోర్టుకు పోయే అవకాశము వుందని మనవిచేస్తూ దీనిని అంగీకరించాలని కోరుతున్నాను.

(శ్రీ) యమ్. నాగిరెడ్డి :—ఏ కేటగిరీ బాధ్యులు అనేది ఎవరు నిర్ణయిస్తారు? కమీషనరుగారు, మునిసిపల్ చైర్మన్ బిల్లు కలెక్టరు మీదకు నెట్టివేసే ప్రమాదము లేదా? డబ్బును రాబట్టుకోడానికి కోర్టుకు వెళ్ళే అవకాశము వున్నవుడు బిల్లు కలెక్టర్సును బాధ్యులుగా ఎందుకు పెట్టవలసి వస్తున్నది?

(శ్రీ) చల్లాసుబ్బారాయుడు :— నెగ్లిజెన్స్ వున్నపుడు, మిస్ కాండక్ట్ వున్నపుడు తీసుకొనవలసిన చర్యలు తీసుకొనకుండ స్థానిక సంస్థకు నష్టం కల్గించినపుడు ఏ కేటగిరీ ఎంప్లాయీకి అయినా ఇది వర్తిస్తుంది.

(శ్రీ) యమ్. వాగిరెడ్డి :—అది ఎట్లా డిసైడ్ చేస్తారు, నెగ్లిజెన్స్ అని మిస్ కాండక్ట్ అని ఎవరు డిసైడ్ చేస్తారు?

Sri Ch. Subbarayudu :—Council is the competent authority to initiate action. గవర్నమెంటు పెర్మిషన్‌తో చేయవలసిన అవసరము వుంది.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :—అధికారులను బాధ్యులుగా పెట్టారు. కౌన్సిల్‌ని చైర్మన్‌ని రెస్పాన్సిబుల్ ఎందుకు చేయలేదు? మాష్టర్స్ బాగా వుంటే పర్వెంట్సు బాగా పని చేస్తారు. పంచాయతీ రాజ్‌లో సర్పంచ్ పైన సర్చార్జి పడుతుంది. ఇట్లా వసూలు కాని డిపార్టుమెంట్సు చాల వున్నాయి. తహశీల్దారు ఆఫీసు వుంది. ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసువుంది. వారు వసూలుచేయలేకపోతే వారి

పైన బాధ్యత లేదే ఇతర డిపార్టుమెంట్సులోనిది ఈ మునిసిపల్ సిబ్బందిని ఎందుకు బాధ్యులు చేశారు? అలు బాధ్యత వహించవలసినది కౌన్సిల్ ఁదా

(శ్రీ చల్లా సుబ్బారాయుడు —సర్పంచ్ పంచాయతీ రాజ్ వ్యవస్థలో బాధ్యున్ని చేసి వసూలు చేస్తున్నారు

Mr: Speaker :—I shall now put the motion to Vote.

The question is,

"The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill. 1975 be taken into consideration."

The motion was adopted.

Mr Speaker :—I shall now put the clauses to vote

The question is

That clauses 2 and 3 do stand part of the Bill"

The motion was adopted and clauses 2 and 3 were added to the Bill.

Mr Speaker :— The question is

"That clause 1, enacting formula and long title do stand part of the Bill"

The motion was adopted and clause 1 enacting formula and title of the Bill were added to the Bill

The Minister For Municipal Administration :—Sir, I beg to move

"That the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1975 be passed"

Mr Speaker Motion moved

The question is,

'That the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill 1975, be passed"

The motion was adopted

(4) THE A P ENTERTAINMENTS TAX (AMENDMENT) BILL, 1975

1-00 p m

(శ్రీ వి కె రావు — ఈ స్టాట్యూటరీ రిజల్యూషన్ని నేను ప్రతిపాదిస్తున్నాను.

"This House disapproves the Horse Racing and Betting and as such opposes the ordinance No 5 of 1974 and the Original Act.

Mr. Speaker: Motion moved.

(శ్రీ సి వి కె రావు —ఇంత చిన్న విషయం మీద కూడా గవర్నరు ఆర్డినెన్స్ జారీ చేశారంటే ఎంత నిరంకుశాధికారులు రాష్ట్రానికి తయారయినారో స్పష్టమవుతుంది ముఖ్యమంత్రుల చేతుల్లో కీలుబొమ్మలుగా తయారైనారో తెలుస్తుంది.

(శ్రీ) జె. వెంగళరావు:— అధ్యక్షా, చౌకబారు గవర్నరు అనే పదం ఎక్స్‌పంజ్ చేయాలి.

(శ్రీ) సి వి. కె. రావు: — నా అభిప్రాయం నేను చెబుతున్నాను. ఎందుకు ఎక్స్‌పంజ్ చేయాలి

(శ్రీ) జె. వెంగళరావు:— గౌరవసభ్యులు అట్లా మాట్లాడకూడదు. అధ్యక్షా, తమరు రూలింగు ఇవ్వాలి.

(శ్రీ) సి. వి. కె. రావు:— పోనీ ఖరీదైన గవర్నర అని అనాలా? ముఖ్యమంత్రిగారికి అంత కోపం వస్తే ఎట్లా?

(శ్రీ) జె వెంగళరావు:— మనం గౌరవించాలి.

(శ్రీ) సి.వి.కె. రావు:— గౌరవం తక్కువ వ్యక్తి అని నేను అనలేదు. సంస్థను అన్నాను.

(శ్రీ) జె. వెంగళరావు:—చౌకబారు గవర్నరు అని అన్నారు.

(శ్రీ) సి. వి. కె. రావు:—ఇంత పేచీకోరు ముఖ్యమంత్రి దొరికితే ఎట్లా?

(శ్రీ) జె వెంగళరావు:—నన్ను అనవచ్చు, కాని గవర్నరును అనకూడదు.

(శ్రీ) సి, వి. కె. రావు:— గవర్నరును అనలేదు గవర్నరు స్థానాన్ని అన్నాను.

(శ్రీ) జె. వెంగళరావు :— సి. వి. కె. రావుగారు నన్ను అనవచ్చు కాని గవర్నరుగారిని అలా అనకూడదు. కొన్ని సాంప్రదాయాలు వున్నాయి. గవర్నమెంటును విమర్శించండి. మీకు ఆ రైట్ వుంది, మీరు విమర్శించవచ్చు. కాని గవర్నరును అట్లా అనడం మంచిది కాదు. ఆ సాంప్రదాయం మంచిది కాదని నేను అప్పీలు చేస్తున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—గవర్నరు సంస్థ మంచిది కాదు, తీసి వేయాలని నా ఉద్దేశం. ఈ ఆంధ్ర ప్రదేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆర్డినెన్స్ వారు స్వంతంగా తీసుకువచ్చారా, ముఖ్యమంత్రిగారు చెప్ప లేదా? ఇంత చిన్న విషయంలో ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుంటే అంత హుందాస్థానంలో వున్న వెంగళరావుగారి పేరు ప్రతిష్ఠలు ఎలా నిలబడతాయని నా బాధ.

(శ్రీ) జె. వెంగళరావు :—మీకు వున్న హక్కు మమ్మల్ని అనటమే. అనండి. కాని గవర్నరుగారిని అనకండి.

(శ్రీ) సి. వి. కె. రావు :—లోకల్ అథారిటీస్‌కు ఇచ్చిన 10 పర్సంట్ టాక్సులో 5 పర్సంటు తీసి సినిమాలకు ఇచ్చారు చేసిన ఆ ఘన కార్యం కోసం ఆర్డినెన్స్ తీసుకువచ్చారు. ఇంత తొందర ఎందుకు వచ్చింది? దానికి కారణం బహుళా ప్రెజరి బెంచెస్‌లో వున్న పెద్ద మనుష్యులు సినిమా రంగానికి

పోవాలనుకుంటున్నారేమో, ముఖ్యమంత్రిగారి చేతుల్లో వారి పని ఏమవుతుందో చెప్పలేము. సినిమా రంగం అనేది వెల్తురుతోకూడిన రంగం అందచందాల అమ్మాయి లతోకూడిన రంగం. దానికోసం సోకాలంటే పోవచ్చు కాని లోకల్ అథారిటీస్ ఏమి చేశాయి? లోకల్ అథారిటీస్‌కు వున్న ఆదాయం సరిపోవడంలేదు, కేంద్ర ప్రభుత్వం పన్నులు వేస్తున్నది, రాష్ట్ర ప్రభుత్వం పన్నులు వేస్తున్నది. అవి పోనూ కొద్దో గొప్పో వ్యాపారం చేసుకుంటుంటే దానిపై వేసే పన్నులు లోకల్ అథారిటీస్‌కు వస్తున్నాయి. మిగిలితే ఎక్కువ ఆదాయం వచ్చేది సినిమా ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ ఇందులో మూడు పర్సంటు స్టేటు గవర్నమెంటు ఖర్చులకింద అన్నారు. అందులో 2 పర్సంటు సినిమాటోగ్రాఫ్, ఆర్ట్‌కు వినియోగించాలని వుంది. అలా 5 పర్సంటు చేసి ఇవ్వాలనే విధానం ఆక్షేపణీయమైనది. సినిమాలమీద ప్రేమ వుండవచ్చు. నేను సినిమాలకు వ్యతిరేకిని కాను వాటిలో చాలా భాగం విజ్ఞాన పూరితమైనవి వున్నాయి. వాస్తవంగా చూస్తే సినిమా రంగానికి వచ్చే డబ్బు అంతా బ్లాక్‌మనీ నుండి ఎక్కువగా వస్తున్నది. సినిమా రంగం బహ్మాండమైన జూదపుశాలగా —డబ్బు వున్నవారు ఆడుకునే జూదపుశాలగా వుంది. దానికి కావలసిన డబ్బు వస్తూనే వుంది. వారికి డబ్బు కొరత లేదు. సినిమా రంగాన్ని ప్రోత్సహించాలంటే వేరే పద్ధతులు అవలంబించాలి. ఇక్కడి ఆదాయం మాత్రం, ప్రజలు ఉపయోగం కొరకు వుండే ఆదాయం నుండి ఇవ్వడం మంచిది కాదు. అందుచేత నేను ఈ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తున్నాను. 3 పర్సంటు కూడా ప్రభుత్వం తీసుకోకూడదని నేను కోరుతున్నాను మూటికి మూరుపాళ్లు లోకల్ అథారిటీస్ అభివృద్ధికి వినియోగించాలి. ఆర్డినెన్స్‌లో వున్న సూత్రాలు ప్రజలకు విరుద్ధమైనవి కాబట్టి నేను ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తున్నాను కనుక ప్రభుత్వం వారు నా తీర్మానాన్ని బలపరచవలసినదిగా కోరుచున్నాను.

* Sri P. Ranga Reddy :—I beg to move :

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1975, be taken into Consideration".

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. రంగారెడ్డి :—అధ్యక్షా, ఈ విషయం గురించి సభ్యులకు ఎక్కువగా వివరించవలసిన అవసరం లేదనుకుంటున్నాను. కారణం ఏమంటే మొన్న శుక్రవారం నాడు అనధికార తీర్మానం సందర్భంలో స్టూడియోల నిర్మాణం, ఫిలిం పరిశ్రమాభివృద్ధి మన రాష్ట్రంలో కావలసిన అవసరం గురించి గౌరవ సభ్యులు సుదీర్ఘమైన చర్చలు జరిపారు. అంతేగాక నా జవాబు విన్న తరువాత వారు తమ తీర్మానాన్ని కూడా ఉపసంహరించుకున్నారు. అందువలన నేను మళ్లీ వాటిని పునశ్చరణ చేయవలసిన అవసరం లేదు. సినిమా పరిశ్రమ అభివృద్ధికి, దానికి సంబంధించిన కళ అభివృద్ధికి ఇదివరకు వున్న ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్‌లో రెండు పర్సంటు వస్తూ వుండేది. 95 పర్సంట్ లోకల్ బాడీస్‌కు వెడుతూ వుండేది, మూడు పర్సంటు ప్రభుత్వానికి వస్తూ వుండేది.

ఆ విధంగా లెక్క వేసి చూచినట్లయితే చాలా తక్కువ 2 శాతం ఎంటర్‌టేన్ 1-10 p.m.
మెంటులో తీసినటువంటి ధనముతో ప్రభుత్వం తలపెట్టినటువంటి కార్యక్రమానికి, సభ్యుల మనస్సులలో వుండేది మొన్నటి దినము వారు వెలిబుచ్చినటువంటి అభిప్రాయాల ప్రకారము యీ పరిశ్రమను మన రాష్ట్రములో చురుకుగా అభివృద్ధి చేయాలంటే కష్టం. పెచ్చు ధనము కావలసిన అవసరం వుంది. అందుచేత ఎంటర్‌టేన్‌మెంటులో 95 శాతం లోకల్ బాడీస్‌కు యిచ్చినటువంటి దానిలో నుండి 5 శాతం తీసి యిదివరకు వున్నటువంటి 2 శాతముకు మరొక 5 శాతం కలిపి 7 శాతం వచ్చే ధనముతో యీ పరిశ్రమను అభివృద్ధి చేయాలనే ప్రయత్నము కొరకు యీ సవరణను తీసుకురావడం జరిగింది. అందువల్ల మొన్న జరిగినటువంటి చర్చలను మరొకసారి జ్ఞాపకం చేసుకుంటే సభ్యులు ఎవరు ఎటువంటి ఆటంకం లేకుండా చేస్తారని అనుకుంటున్నాను. ఇంకొక విషయం చెప్పాలి. ఇదివరకు లోకల్ బాడీస్‌కు 95 శాతం వల్ల ఎంత అయితే ధనం వస్తుందో యిప్పుడు యీ 90 శాతము వల్ల కూడా అంతే ధనం వస్తుంది, ఎందుకంటే యిటీవలనే యీ సభ వారు కొంత అదనంగా ఎంటర్‌టేన్‌మెంటు పెంచడానికి ఆమోదించారు. అది దృష్టిలో పెట్టుకున్నప్పుడు లోకల్ బాడీస్‌కు పెద్దగా నష్టం జరుగుతుందనే సమస్య వుదయించదు. గౌరవ సభ్యులు సి.వి.కె. రావు గారు సినిమాలు అంటే ఆడేపణ లేదు అన్నారు. సినిమా పరిశ్రమ అభివృద్ధి కావాలన్నారు, దానివల్ల వుపయోగం వుంది అన్నారు, అంటూనే దీనిని వ్యతిరేకించారు, ఆఖరున వుపసంహరించుకుంటారని ఆశిస్తూ వుపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అధ్యక్షా, మంత్రిగారు దీనిని ప్రవేశపెడుతూ యీ మెజర్ వల్ల రెండు నుండి 7 శాతం చేసినందువల్ల యింత ఎమౌంటు వస్తుందని ఖచ్చితంగా చెప్పలేకపోయారు. బహుశ వారు తమ అంతోపన్యాసములో చెబుతారేమో. మూటికి 95 పాళ్లు స్థానిక సంస్థలకు, 2 శాతం సినిమాటోగ్రాఫ్ ఫిల్మ్స్ మరి ఆర్ట్సుకు 5 శాతం ప్రభుత్వానికి వుంటూ వచ్చింది. ఈ 5 శాతం త్యాగం చేసి వుంటే బాగుండేది. సినిమాటోగ్రాఫ్ ఫిల్మ్స్ మరి ఆర్ట్సును ప్రోత్సహించాలని ప్రతి ఒక్కరికి వుద్దేశం వుంది. గత వారం జరిగిన చర్చలో ప్రతి సభ్యుడూ అనుకూలతను వ్యక్తపరిచాడు. కాని స్థానిక సంస్థలు కూడా చాలా దుస్థితిలో వున్నవి, ఆర్థిక దుస్థితిలో వున్నవి. వాటికి ప్రోత్సాహం యివ్వాలనే దృష్టితో ఎంటర్‌టేన్‌మెంట్ టాక్స్ పెంచాము. అలా పెంచిన తరువాత యింకొకవైపు మళ్లించినా వచ్చే డబ్బుకు లోటు వుండదని మంత్రిగారు అన్నారు. కాని మనము పెంచింది మాత్రం పంచాయతి రాజ్ వ్యవస్థ మున్సిపాలిటీల యీ సాంఘిక సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చాలని, ఆ వుద్దేశంతో ఆనాడు పెంచాము, ఆ దృక్పథముతో శాసనసభ ఆమోదించింది. మరి ఆ డబ్బును యీంకొకవైపు మళ్లించడం అంటే సాంఘిం సంస్థల యొక్క ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోవాలి. ఏ పరిస్థితులలో గూడా నేను మాత్రం సినిమా పరిశ్రమ ఆర్ట్సు అభివృద్ధి కావాలని కోరుకునేవాడిని, ప్రభుత్వం ఎక్కువ పెట్టుబడి పెట్టాలని కోరేవాడిని బడ్జెట్టులో ఎక్కువ కేటాయించాలని

కోరేవాడిని, స్థానిక సంస్థలకు ఎలాంటిలోటు రాకుండా చూడాలని కోరేవాడిని, యివి దృష్టిలో పెట్టుకొని ఏదైనా చేస్తే బాగుంటుందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri A. Sreeramulu:—Despite the argument advanced by the Finance Minister I am unable to agree with this measure. I feel this is something like installing a Television in a thatched hut. Television is very much welcome. All of us want television. But today, we are living in a thatched hut, exposed to sun and rain. Then the question would be above the allotment of priorities. Film Industry will have to be encouraged. There is no doubt about it. Than what about the Municipal ties which are in doldrums. Streets are stinking. There is no sanitation worth the name. The Municipalities are unable to pay salaries to their staff. This is the pathetic plight of the Municipalities. There is a report of Mr. Narasimham in regard to the improvement of the Municipalities' finance Why the Government failed to take the recomendations of Narasimham's Report into account before coming up with this Bill, to divert 5% of the revenue, which should legally accrue to the Municipality, to the film industry. This is my question. This only reflects a sort of compartmental thinking on the part of our Government. There is no integrated approach and this compartmentalisation is going to do the greatest damage and harm for our growth. This is a point which our Finance Minister has to explain. Secondly if 5% is to be diverted the Minister was arguing 'we have increased the rate of tax and there is not going to be changed in the net amount that flows to the Municipalities.' We increase the tax not to maintain the STATUS QUO but improve the finances of the Municipalities. We supported that particular Bill with the hope that Municipalities would get a little more amount so that the salaries can be paid. And if the Minister should argue that STATUS QUO can be maintained even after this increase, I am sorry the Bill was not intended to maintain Status Quo and this House did not give its approval for maintaining status quo. Considering these two things I suggest that this Bill can be defferred. Kindly examine the recommendations of the Narasimham Committee and provide a share of Sales Tax. Excise Tax and also Land Revenue. This is absolutely essential if the Municipalities should survive and discharge their responsibilities to the people. Otherwise, take over all the Municipalities and let the Government take the full responsibility for civic amenities. This is a fundamental issue. Unless we are prepared to solve the fundamental issue, there is no point intinkering and window dressing and trying to divert the funds from the entertainment tax for promotion of film industry. That is why I am opposing that measure and fully supporting my friend's Resolution.

*డాక్టరు చక్రధరరావు:—అధ్యక్షా, ఇంతవరకు 95 శాతం వున్న టాక్స్ యిప్పుడు 90 శాతం పురపాలక సంఘాలకు యివ్వాలని ఎంటర్‌టేన్‌మెంటు టాక్సు యాక్టుకు సవరణ ప్రవేశపెట్టడము వల్ల ఒక విధంగా వాటికి నష్టం కన్పించవచ్చు. కాని చిత్ర పరిశ్రమము అభివృద్ధి పరచవలసిన అవసరము వుంది. మద్రాసు నుండి స్టూడియోస్ యిక్కడికి తరలించాలంటే వారికి కొన్ని ఆకర్ష

అవకాశాలు చూపించాలి. 50 పేలు యిస్తుంటే లక్ష యిస్తామని మద్రాసు నుండి బొంబాయి నుండి యిక్కడికి తరలించాలి. ఫిలిం స్టూడియోస్ పట్టణాల అభివృద్ధి ఎంతో అవసరం. ఇప్పుడున్నదాని ప్రకారముగా ఎంటర్ టేన్ మెంటు టాక్స్ పైన అధికారం కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లకు వుంది. పురపాలక సంఘాలకు ఎటువంటి అధికారం లేదు, వారు చెక్ చేయడం లేదు. చెక్ చేసినా అక్కడి పురవాసులు తిరిగి కమర్షియల్ టాక్స్ వారికి అప్పగించాలి. వారు యాక్షన్ తీసుకుంటారో లేదో తెలియదు. రెండింటికి డిపార్టుమెంటులకు యీ బాధ్యతను అప్పగిస్తే గాని లాభం లేదు. మా నిజామాబాదులో చిన్న థియేటర్ లో వచ్చే ఆదాయం యిక్కడ పెద్ద థియేటర్లలో కూడా రావడం లేదు. దాని మీద చెక్ లేదు. పురపాలక శాఖ మంత్రిగారికి తెలుసు, కన్సల్టేటివ్ కమిటీలో చర్చ జరుగుతున్నది. ఫైనాన్స్ మినిస్టరుగారు కూడా సహకరించి యీ అధికారం మున్సిపాలిటీలకు కూడా యిప్పించినట్లయితే కాంపిటేషన్స్ మీద బాగా చెక్ చేసి బాగా డబ్బు రాబట్టడానికి అవకాశాలున్నవి. పురపాలక సంఘాల కమీషనరులకు దీని గురించి బాధ్యత పెడితే యిప్పుడున్న దానికంటే 1/3 ఆదాయం ఎక్కువ వెసగుతుందని మనవి చేస్తున్నాను. చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే 7 శాతం యివ్వవలసిందే, యిదివరకు 2.1 శాతం ఎస్టాబ్లిష్ మెంటు గురించి కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటుకు యిస్తామన్నారు, అందులో తగ్గించి 2 శాతం కమర్షియల్ టాక్స్ కు యిందులో నుండి యివ్వాలని వద్దు, ఉంటే చెప్పాలని అనని చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

1-20 p.m.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, మనం గత కొద్ది కాలం యీ విషయాలు మాట్లాడాము చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని అన్నాము. మన మంత్రిగారు కళా ప్రియులు యీ విషయంలో అన్ని సాల్యంగా విని ఆలశ్యం కాకుండా త్వరలో డబ్బు ఆ చలన చిత్ర పరిశ్రమకు సహకారార్థం యీ బిల్లు తెచ్చారు. ఒక అర్డినెన్సు ద్వారా తెచ్చినా మంత్రిగారు యీ బిల్లు తెచ్చారు. ఉన్నదానిలో కొంత తగ్గించి 5 శాతం ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేశారు. కొత్తగా పన్ను వేయనందుకు సంతోషంగా ఉంది. ఏమయినప్పటికి ప్రభుత్వం యీ చర్యద్వారా చలన చిత్ర పరిశ్రమకు కళలకు కొంత దోహదం చేస్తున్నందుకు నేను కూడా దీనిని సమర్థిస్తున్నాను. ముఖ్యంగా ఇప్పుడు ఎన్నికలలోటీలకు 90 శాతం ఇస్తున్నారు తగ్గించిన 5 శాతం గురించి ఉన్న బాధ కూడా ప్రభుత్వం తొలగించవచ్చు. ఇప్పుడు మొదటి ఆట సినిమా టిక్కట్లు రెండవ ఆట సినిమాకు ఉపయోగిస్తున్నారు. టాక్సు ఎగవేయాలని డుప్లికేటు టిక్కట్లుకూడా అమ్ముతున్నారు. యీ ఫ్రాడ్ చెక్ చేసే అధికారులకు కూడా తెలుసు. ఆ అధికారులు వారి భాగం వారు తీసుకుని యీ ఫ్రాడ్ కు అవకాశం ఇస్తున్నారు. ఇటువంటి ఫ్రాడ్ తొలగిస్తే ఇంకొక పదిశాతం కంటె ఎక్కువగాకూడా మునిసిపాలిటీలకు ఆదాయం వస్తుంది. కాబట్టి సీరియస్ చర్య తీసుకుని యీ ఫ్రాడ్ తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కేవలం చలన చిత్ర రంగంలో కంటె కళల విషయంలో కూడా మన మంత్రిగారు శ్రద్ధ తీసుకుంటారు. కాంగ్రెసు పార్టిలో ఉన్న చాలా మంది నాటకాలలో పాత్రలు వేసి అభినయిస్తారు, బాగా పాడతారు కూడా, యీ

సెషమలో ఒక డ్రామా వేయించి మాకు అప్లోదం కలుగచేస్తారని మా పుల్లారెడ్డి గారికి అందులో శకుని పాత్రగాని, సైంధవుని పాత్రగాని, దుశ్శాసనుడి పాత్రగాని ఇస్తే వారు బాగా చేస్తారని ఇది మాత్రం మరచిపోవద్దని యీ అవకాశం వారికి కలుగచేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, మేము 2 శాతం ఎంటర్‌టయిన్‌మెంట్ టాక్సు పెంచినపుడు మునిసిపాలిటీ వారి ఆదాయం పెరుగుతుందని అప్పుడు వారు ప్రజలకు ఎమినిటీస్ కలుగచేయుదురని అన్నారు యీ నాడు ఆర్థికమంత్రి గారు 7 శాతం తీసుకోవాలని అంటున్నారు సేల్సుటాక్సు కూడా వారిచేతిలోనె ఉంది. ఆ టాక్సు ఇక్కడకూ అక్కడకూ పోకుండా ఒక పైసా కూడా పోకుండా చూస్తే యీ పరసెంటేజి మునిసిపాలిటీల నుంచి తీసుకోవలసిన అవసరం లేదు సి. వి. కె రావు గారి రిజల్యూషనును సపోర్టు చేస్తూ యీ మునిసిపాలిటిలనుంచి తీసుకోకుండ సేల్సు టాక్సును టాప్ చెస్తే డబుల్ ది ఎమౌంట్ వస్తుందని చెబుతున్నాను. రంగ దాసుగారుచెప్పినట్లుగా దుప్లికేట్ టికట్లు అమ్ముతున్నారు అది ఆపుచేయ్యాలి. మునిసిపాలిటి వారికి డబ్బు లేనందువలన వారు ప్రజలకు నీరు, లైట్లు, రోడ్ల సౌకర్యాలు చేయలేకపొతున్నారు ప్రజలకు మునిసిపాలటి అధారం కాబట్టి వారికి కొరత చూపించకుండ వేరే సోర్సెస్ నుంచి టాప్ చేయాలని కోరుతున్నాను

శ్రీ యం. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఈ బిల్లు సందర్భంలో ఇది అమలు జరిగే తీరు ప్రభుత్వం తెలుసుకోవాలి. ఇప్పుడున్న ప్రకారంగా లోకల్ బాడిస్‌కు అధికారం ఉన్నప్పటికి ముద్రలు వేసి చీటీలుఇచ్చే పద్ధతి కమర్షియల్ టాక్సెస్ డిపార్టుమెంటుకు ఉంది. సక్రమంగా టికట్లు ఇస్తున్నారా లేదా అనేది చూచే అధికారం లోకల్ బాడిస్‌కు లేదు ఎందుకుప్రభుత్వం 3 శాతం తీసుకుంటుంది అంటె ప్రభుత్వం వసూలుచేసే బాధ్యత మాకు ఉన్నది కనుక అంటున్నారు మీరే ఎందుకు వసూలుచేయాలి? లోకల్ బాడీసుకు ఈ వసూలుచేసే బాధ్యత వారి కెందుకని ఇవ్వరాదు? వారికి కనుక ఆ అధికారం ఇస్తే ప్రభుత్వంకు గుండు సున్నచుట్టి వారే తీసెసుకుంటారు అనే అనుమానంఉంది. లోకల్ బాడీసుకు ఎంటర్ టేయిన్‌మెంటు టాక్సు రావాలంటే వారే ప్రింటెడ్ పుస్తకాలు ఎందుకు పెట్టుకుని చేయలేదు? మునిసిపాలిటీలు లోకల్ బాడీస్ వారి ఆదాయం వృద్ధి చేయాలన్నప్పుడు వారే ఎందుకు వసూలుచేసుకోలేరు? కావాలంటే ఇంకొక డిపార్టుమెంటును వారిని చెక్ చేయడానికి పెట్టవచ్చుకదా. ఈ మూడు శాతం వసూలు చేయడం కమర్షియల్ డిపార్టుమెంటును మేపడానికే కాని వేరుగాకాదు. ఈమూడుశాతం మునిసిపాలిటీలకు వచ్చేట్లుగా ఎందుకుచేయకూడదు? ఈ మూడు శాతం కమర్షియల్ డిపార్టుమెంటును మేపడానికే కాని అందువలన లోకల్ బాడీసుకు ఏమిరాదు. బంగ్లాదేశ్‌కు అదనంగా పన్ను వేశారు. ఎంత పచ్చింది? అదంతా సినిమావారు కమర్షియల్ డిపార్టుమెంటు ఎక్కువగా తినడానికే సరిపోయింది కాబట్టి ఒక మార్పుతెచ్చి ఈ 3 శాతం కలహను ఆపాలని ప్రతిపాదన ఉంది. ఈ నాడు ఫిలింపరిశ్రమ అభివృద్ధి కావాలి అంటున్నారు కాబట్టి కాకులను

కొట్టి గ్రద్దలకు వేస్తున్నట్లుగా మునిసిపాలిటి నుంచి తీసుకొని కమర్షియల్ డిపార్టు మెంటుకు ఇస్తున్నారు. చాలా మునిసిపాలిటీలు గుమస్తానుకూడా వేసుకోలేని స్థితిలో ఉన్నాయి. వారినుంచి ఈ పరసెంటేజి వసూలుచేయడం మంచిదికాదు. ఎమినిటిను పెరిగాయి ధరలు పెరిగాయి రోడ్లు బావులు వేయాలంటే లోకల్ బాడీసుకు డబ్బులేక పోతుంటే ఇస్తినమ్మవాయినం పుచ్చుకుంటినమ్మ అన్నట్లుగా ఇచ్చినట్లేఇచ్చి వారినుంచి తీసుకుంటున్నారు. మునిసిపాలిటీసుకు ఈ వసూలు చేసుకునే అధికారంఇచ్చి వారుసరిగా చేస్తున్నారా లేదా చూసే అధికారం మనకు ఉండాలి అంతేగాని వారినుంచి తీసుకోవడం న్యాయంకాదు మంత్రిగారు తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. లక్ష్మినారాయణ (మహారాజు గంజ్):-అధ్యక్షా, ఎంటర్ టెయిన్ 1-30 a. m
మెంటు టాక్సుకు ఇప్పుడు తీసుకుని వస్తున్నటువంటి అమెండుమెంటు సందర్భంలో నేను 2, 3 విషయాలు మనవి చేస్తాను. కార్పొరేషనుకు లోకల్ బాడీసుకు ముఖ్యంగా రెండు రకాల ఆదాయాలు వున్నాయి. ఒకటి ప్రాపర్టీ టాక్సు, 2 ఎంటర్ టెయిన్ మెంటు టాక్సు. ఇప్పుడు ఈ అమెండుమెంటు ప్రకారం 95% బదులు 90% లోకల్ బాడీసుకు ఇవ్వడం మిగిలిన 10% ఫిలిమ్ ఇండస్ట్రీస్ డెవలప్ చేయడానికి ఉపయోగపడుతుంది. యింతకుముందు సినిమా ఇండస్ట్రీని డెవలప్ చేయాలని అనుకున్నాము. దానిని ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. యిప్పుడు 7 పర్సంట్ ప్రపోజు చెశారు దానికి. మెగిలిన 8 పర్సంట్ ఏదైతే ఉన్నదో అది గవర్నమెంటుకు చెందాలనే ప్రిపోజులు ఉన్నది. కార్పొరేషనుకు, లోకల్ బాడీసుకు ఇంతకుముందే ఆదాయం పెంచాలని అనేకసార్లు గవర్నమెంటుకు రిప్రజంటేషన్సు యివ్వడం జరిగింది. యిదివరకు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషనుకు అక్ట్రాయి అని ఉండేది. అది కూడా పోయింది. హైదరాబాద్ సిటీలో వస్తున్నటువంటి కమర్షియల్ టాక్సులో కొంత పర్సంటేజి కార్పొరేషనుకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని గవర్నమెంటుకు కొన్ని యిబ్బందులు ఉండడంవల్ల అది చేయలేకపోయారు. ఇప్పుడు యీ ఎంటర్ టెయిన్ మెంటు టాక్సు క్రింద వచ్చేదానిలో 7 పర్సంట్ ఫిలిమ్ ఇండస్ట్రీ డెవలప్ మెంటుకు ఇచ్చినా కొంత ప్రభుత్వం బాధ్యత వహించాలని మనవి చేస్తున్నాను. మిగిలిన 8 పర్సంట్ లోకల్ బాడీసుకు యిస్తే బాగుంటుంది. గవర్నమెంటుకు ఎన్నో రకాలుగా రెవిన్యూను వస్తూ ఉంటాయి. కాబట్టి ఆ 8 పర్సంట్ లోకల్ బాడీసుకు యిస్తే కొంత కొరత పూర్తి అవుతుంది. ఫిలిమ్ ఇండస్ట్రీ కూడా డెవలప్ అవుతుంది. కాబట్టి ప్రభుత్వంవారు ఇది కన్సిడర్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

*Sri Syed Hasan :— Sir, the Bill which is here for our consideration is absurd. It has no meaning at all. Government which is collecting the entertainment tax, are the custodians of the Local Bodies. They are receiving 3% of the total collection of entertainment tax and the balance should go to the Corporation, Municipalities and local bodies and they are receiving also. This is not a charity nor is it Government

money that the Government could spend in whatever manner they like to spend. It is a very clear point This is the money which is being collected on behalf of the local bodies, municipalities the Corporation. But it is decided that the entertainment tax or the Sales Tax Department could collect the tax better than anybody else. So 3% of the collection must be given to them. You know Sir, especially, the Corporation is in a very horrible position. All the time, they need the money. A deputation, consisting of M.Ps., M. L. As. and M. L. Cs. met the Chief Minister and emphasised that the Corporation needed continued assistance in place of octroi duty oblished earlier has given assurance to find ways means. But as long as the financial position of the State remained as it is, to-day it is impossible for the Chief Minister or any other Minister are any successor Government to make financial assistance to the local bodies, so entertainment tax collected by Sales Tax Department is not our money nor of the Government. It is of the local bodies, muncipalities and the Corporation. The Minister for Municipal Administration is fully aware of the financial position of the municipalities and he should have opposed this Bill itself. I am still urging that if cinema industry has to flourish, some other avenues have to be tapped but not this. I hope the Minister would take a rational view of this entire problem.

(శ్రీ పి. జనార్దన రెడ్డి:—అధ్యక్ష మహోళయా, దీనిలో 2.8 బేసిక్ ఇస్యూను ఇన్ వాల్వు అయి ఉన్నాయి. సినిమా ఇండస్ట్రీ బిజినెస్ వారు ప్రభుత్వం యొక్క సహాయానికి వేచి ఉండలేదు. వారి దగ్గర బ్లాక్ మని ఉన్నది. కొంత మందిని పట్టుకొనడం కూడా జరిగింది. అసలు ప్రభుత్వంవారు ఆలోచించకుండా ఈ బిల్లును తెస్తున్నారు. మనిషికి తినడానికితిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకొనడానికి బట్టి సమకూర్చలేని పరిస్థితులలో మీరు లగ్జరీసుకు పోతున్నారు. ఇది కాంగ్రెస్ పతనానికి దారి తీస్తుందని మనవిచేస్తున్నాను. దేశంయొక్క పరిస్థితి బాగుండలేదు చీఫ్ మినిస్టరుగారి ఒత్తిడికి (శ్రీ రంగారెడ్డిగారు ఒప్పుకున్నట్లుగా ఉన్నారు-ఈ బిల్లు తేవడానికి. ఇప్పుడు ఏ మునిసిపాలిటీలో చూచినా జీతాలు లేకుండా అవస్థ పడు తున్నారు. వరంగల్ లో త్రాగడానికి నీళ్ళు కూడా దొరకని పరిస్థితులున్నాయి హైదరాబాదులో రోడ్సు లేని ప్రాంతాలున్నాయి, చీకటి వాడలు ఎన్నో ఉన్నాయి, మురికి వాడలు ఎన్నో ఉన్నాయి. ప్రజలకు బేసిక్ నీడ్సు ఏమీతీరలేదు. పట్టణాలలో, గ్రామాలలోను సినిమాలకు ఎన్నో ఎమినిటీసును, కలుగజేసి వారు సంపాదించుకుంటే ఇది సినిమా రంగానికి చెందాలని అనడం చాలా శోచనీయమైన విషయం. బేసిక్ గా సినిమాకు కావలసిన మెటీరియల్ నటుడు, నటి.అట్టినటి, నటుడుకు, డ్రామాలకు, లలితకళలకు వేరే కళలకు కేటాయించక, కేవలం ఈ సినిమాఇండస్ట్రీ కొరకు కేటాయించటం అంటే—వారినుండి ఎలక్షన్ చందాలు తీసుకొనే ధోరణి తప్ప ఇందులో ఏమీ కనబడటంలేదు. మనం యాక్టరును ఎంకరేజ్ చేయాలి. లలిత కళలను ఎంకరేజ్ చేయాలి. అందుకు కేటాయించకుండా కేవలము సినిమాలకు

ఇవ్వాలని పెట్టటం అది పొరపాటు. సి. వి. కె. రావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని మనమందరం ఆమోదించాలని కోరుతున్నాను.

(శ్రీ) మహమ్మద్ రఫీ ఆలీ :—అధ్యక్షా, పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటి 1-40 p. m.
నామినేషన్స్ విత్ డ్రావల్ కు ఇవాళ ఆఖరుతేదీ. చాలామంది బయటకు వెళ్లారు, ఇక్కడ లేరు కాబట్టి—అందుకు కొంత సైము పొడిగించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—Now that House agrees, time is extended upto 20th of this month.

(శ్రీ) పి. రంగారెడ్డి :—అధ్యక్షా, ప్రధానంగా యీ చర్చ చూస్తే నేను ప్రతిపాదించిన సవరణకు అందరు ఆమోదము తెలపటమే కాకుండా-యీ పరిశ్రమ అభివృద్ధియే అందరి ఆశయముగా కనబడుతున్నది. అయితే లోకల్ అథారిటీస్ కు, మునిసిపాలిటీస్ కు చాలా నష్టం వస్తుంది అని-దీనిని మున్సిపల్ సమస్యగా చర్చించటం జరిగింది. మునిసిపాలిటీలయొక్క ఆదాయం కూడ పెరగాలి. ఈ సవరణ తీసుకు వచ్చినందువల్ల సంవత్సరానికి ఎంత నష్టం వచ్చిందనే లెక్క చూడండి. ఇది 1-1-75 నుండి ఆమలులో పెట్టటం జరిగింది. ఈ ఫైనాన్సియల్ ఇయర్-మార్చి ఆఖరువరకు లెక్కచూస్తే ఇదివరకు వస్తున్నటువంటి 95 పర్సెంటునుండి 90 పర్సెంటుకు తగ్గించి నందువల్ల 12న్నర లక్షల రు. లు మాత్రం తగ్గుతుంది. దీనివల్ల ఎంత ఆదాయం వస్తుందని అడిగారు. ఎంటర్ టెయిన్ మెంటు టాక్సులో కరెక్టుగా ఇంత ఆదాయం వస్తుందని చెప్పలేనుగాని స్థూలంగా చెప్పాలంటే—2 పర్సెంటు అయినపుడు 20 లక్షలు వస్తూవుండేది. దానిని 7 పర్సెంటు చేసినపుడు-ఎంటర్ టెయిన్ మెంటు టాక్సు మొత్తం 10 కోట్లు వస్తుందని లెక్క తీసుకుంటే—70 లక్షలు, 75 లక్షల వరకు యీ సవరణవల్ల యీ ఆర్జను, యీ ఫిలిమ్ ఇండస్ట్రీని డెవలప్ చేయటానికి చేకూరుతుంది. మునిసిపాలిటీలను నష్టపెట్టామనే మాట అనుకోకూడదు. ఇదివరకు మునిసిపాలిటీస్ రన్ చేస్తున్న స్కూల్సుకు ఇచ్చే గ్రాంట్ 50 పర్సెంటు ఉంటే వాటికి ఫుల్ గ్రాంటు ఇవ్వాలనే వాదన యీ సభలో గౌ॥సభ్యులు చేస్తూ వచ్చారు. ఇకముందు వాటికి ఫుల్ గ్రాంట్ ఇవ్వాలనే నిర్ణయాన్ని ప్రభుత్వము కేబినేట్ తీసుకొని ప్రకటించటం జరిగింది. ఆ ఒక మార్పును తీసుకవచ్చి ఆమోదించటంవల్ల ఒక కోటి 75 లక్షల రూపాయలు అదనంగా యీ మునిసిపాలిటీలకు ఇవ్వటము జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. అందుచేత యిక్కడ ఉన్న సొమ్ము అంతా యీ సినిమా కొరకు తీసుకువెళుతున్నారు అనే మాట న్యాయం కాదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ ఫిలిమ్ పరిశ్రమ అభివృద్ధి జరగటంవల్ల మునిసిపాలిటీలకుగాని, పంచాయితీలకుగాని అదనంగా ఆదాయం వచ్చేది కూడ యిందులో ఉన్నదని మనవి చేస్తున్నాము. ఏ విధంగా ఆదాయం వస్తుంది అంటే స్టూడియోలు పెంచటము, ఆర్టిస్టులకు ట్రయినింగు ఇవ్వటము, లోకల్ టేలంట్ కు కావలసిన సహాయం చేయటము, దీనివల్ల ఆదాయం వస్తుంది. మిని థియేటర్స్, సెమీ-పర్మినెంట్ థియేటర్స్ పెంచుగా అభివృద్ధి చేయాలనే కోరిక ఉంది యునెస్కో వారు ఎంత పాపులేషన్ కు ఎన్ని థియేటర్సు ఉండాలనేది లెక్క తీశారు. మన ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న థియేటర్సు-మొత్తం టూరింగ్ టాకీస్ లు,

పర్మినెంటు థియేటర్సు 1150 మాత్రం వున్నవి. ఇపుడు కొత్తగా కడుతున్నవి కూడ కలుపుకొంటే-మొత్తం థియేటర్సు 1200 వరకు ఉండవచ్చును. 20 వేల జనాభాకు ఒక థియేటర్—సెమీ పర్మినెంటు థియేటర్, చిన్న థియేటర్, ఉండాలని లెక్క తీసుకొన్నప్పటికీ-ఐదు వేల థియేటర్స్ మన ఆంధ్ర దేశంలో ఉండేదానికి అవకాశం ఉంది. కొంతమంది గౌరవ సభ్యులు బ్లాక్ మనీ-అనే మాట ప్రస్తావించారు. పెద్ద పెద్ద పట్టణాలలో కొంతమందికి బ్లాక్ మనీ ఉండ వచ్చును 20, 30 లక్షలతో ఎయిర్ కండిషన్ థియేటర్స్ కడుతూ ఉండవచ్చును. అది వేరే విషయము. నా ఉద్దేశము అది కాదు. నా ఉద్దేశము 5 వేలు జనాభా ఉన్నటువంటి ఒక పెద్ద గ్రామంలో-ఆ చుట్టు ప్రక్కల 15 వేలు, 20 వేలు జనాభా ఉన్నటువంటి ప్రాంతంలో సెమీ పర్మినెంటు థియేటర్ రావాలి. ఈ ధనము ద్వారా, ఏర్పాటు చేయబోయే కార్పొరేషన్ ద్వారా వారికి కూడ సహాయం చేయాలి అనేటటువంటిది. ఇప్పటికీ—మారుమూల ఉన్నటువంటి గ్రామాలలో చాలామంది సినిమా అన్నది చూడకుండా ఉన్నటువంటివారు ఉంటారు.

(శ్రీ ఎ. శ్రీరాములు:—బస్సు, ట్రయిన్ కూడ చూడని వారు చాలామంది ఉన్నారు.

(శ్రీ సి. వి. కె. రావు:—సినిమా స్టార్‌ను చూడనివారు చాలా మంది ఉన్నారు.

(శ్రీ పి. రంగారెడ్డి:—అందుచేత అటువంటి వారికి చీఫ్ ఎంటర్‌టెయిన్‌మెంటుకు తక్కువ రేటుకు చూసేవిధంగా స్మాల్ సెమీ పర్మినెంటు థియేటర్సు నిర్మించటానికి ఎంకరేజ్ చేసి, అటువంటి థియేటర్‌కు 3 లక్షలు రూ. లు అయ్యే టట్లుగా ఉంటే-దానిలో ఒక భాగము-ఒక లక్ష రూ. లు సహాయం ఇచ్చి, మిగతా రెండు లక్షలు వారు పెట్టుకొనేటట్లు-యీ విధంగా మద్రాసులో చేయటం జరిగింది. ఆ విధంగా మనం కూడ ఎంకరేజ్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది ఆ విధంగా థియేటర్సు సంఖ్య పెరుగుతుంది పెచ్చు మంది సినిమాలకు వెడతారు. మనకు పెచ్చు ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్స్ వస్తుంది అప్పుడు ఈ 90 పర్సెంట్ భాగం పెరిగి, యీ రోజు మునిసిపాలిటీలకు వచ్చే 50 లక్షల నష్టం అప్పుడు ఉండదు అని మనవి చేస్తున్నాను. కాబట్టి దీనివల్ల మునిసిపాలిటీలను నష్టం పెట్టటం అన్నది లేదు. అందువల్ల దోమలబాధ ఎక్కువ అవుతుందనే మాటకాని, తక్కువ అవుతుందనే మాటగాని లేదు. ఈ మీడియా అన్నది పాపులర్ మీడియా. భవిష్యత్‌లో మంచి సినిమాలు రావాలి. ఇక్కడ స్టూడియోలు పెట్టాలి. ఈ పరిశ్రమను ప్రోత్సహించటంలో—మద్రాసులో ఉన్నటువంటి స్టూడియోలన్నీ ఇక్కడకు రావాలి. మద్రాసులో ఉన్న యాక్టర్సు అందరూ ఇక్కడకు రావాలని కాదు. ఆంధ్రదేశంలో ప్రత్యేకంగా కాంపొజిట్ అండ్ మిక్స్‌డ్ కల్చర్ ఉన్నటు వంటి యీ హైదరాబాదులో ఉర్దూ వారు ఉన్నారు, హిందీ వారు ఉన్నారు స్వచ్ఛమైన తెలుగు భాష ఉన్నది. ఈ రాజధాని పట్టణంలో ఎంతో చేలంటు ఉంది. ఇపుడు వారికి అవకాశంలేకుండా పోతున్నది. తెర పై ఎప్పుడూ పాత

ముఖాలేనా, కొత్త ముఖాలు రావా-అని ఇపుడే గౌరవ సభ్యులు అడిగారు. ఆ కొత్త ముఖాలను తీసుకురావాలంటే ఇక్కడ స్టూడియోలు పెరగాలి. దాంతో పాటు ట్రయినింగు ఫెసిలిటీస్ పెరగాలి. మ్యూసిక్‌లో, ఫొటోగ్రాఫీలో చాలా మంది టేలెంటెడ్ పీపుల్ యిక్కడ ఉన్నారు. టేలెంట్ ఉన్న యువకులు, ప్రజ్ఞగలిగిన టేలెంటెడ్ పీపుల్ ఉన్నారు. ఈ పరిశ్రమ ఇక్కడ పెరిగితే వారందరికి అవకాశం కలుగుతుంది. నాట్య నృత్య సంగీతములకు, డ్రామాలకు మన ఆంధ్రదేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు ఉండినవి. అవి ఇప్పుడు తగ్గిపోతున్నవి, వాటిని పునరుద్ధరించి పెంపొందింపజేయాలనే ఆశయంతో-అందుకు ధనముయొక్క అత్యావసరదృష్ట్యా ఈ సవరణ తీసుకురావటము జరిగింది. అనేక విషయాలు చెప్పాలని నాకు ఉన్నది గాని సమయం తక్కువ వుంది. మునిసిపాలిటీలకు ఆదాయం పెంచటానికి వివిధంగా పన్నులు పెంచాలి అనేది గౌరవ సభ్యులు చెబితే సుబ్బారాయుడు గారు పెంచుతారు. కాబట్టి సి. వి. కె. రావు గారు వారి తీర్మానమును ఉపసంహరించుకొని ఈ సవరణలను సభ వారందరూ ఆమోదించాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

Sri A. Sriramulu :—The Minister has made such a deep study of the film industry. I congratulate him because he has given a thorough picture of the entire industry. At the same time I am sorry that my suggestion was not received in the correct perspective. The Municipal Administration Minister must have fought his own case in the Government. I charge him that his case is going by default and our Finance Minister is taking advantage of the weakness of the Municipal Administration Minister. I request the Finance Minister because he is in charge of the finances of the State to make an equally through study of our municipalities. Because you are capable of doing so much for the film industry, I request you to make a study of the financial position of the municipalities also. Life is the pre-requisite of good life; I am not talking about good life; I am talking of the life itself. Even now I am not convinced. This money should not be diverted from the municipalities; it must go to the municipalities.

శ్రీ సి. వి. కె. రావు :—మంత్రిగారు విత్‌డ్రా చేసుకోమని కోరారు. అంతటితో ఊరుకుంటే బాగా ఉండేది. కాని బ్రహ్మాండమైన ఆర్గ్యుమెంట్ లేవదీశారు. విత్‌డ్రా చేసుకోవడం మంచిది కానేకాదు. ఆయనకు ఫైనాన్స్ మినిస్ట్రీ ఎందుకు యిచ్చారని ఆలోచిస్తాను. ప్రత్యేకంగా సినిమా గ్రాఫ్ పోర్ట్‌ఫోలియో యిస్తే ఆయన వాదనకు తిరుగుడు లేదు. ఎక్కడైనా ఆయన వాదిస్తారు అనుకోండి. కర్మకాలి ఒకప్పుడు మునిసిపల్ చైర్మన్‌ను అయ్యాము. మునిసిపాలిటీ, స్థితిగతులు నాకు తెలుసు. ఇప్పటికి 28 సంవత్సరాల నుంచి మునిసిపాలిటి స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయి. దొరకక దొరకక మునిసిపాలిటీలే దొరికినాయా? ఇంకేమి దొరకలేదా? సినిమాలకు రకరకాల

హైకోర్టు వారి చేతిలో ఉన్నది. ప్రభుత్వం అంతా వారి చేతిలో యున్నది. ఎలా ఖర్చుపెడతారో ఏమో ? దయయుంచి, నేను ప్రార్థన చేస్తున్నాను.

Mr. Speaker :—The question is:

"This House disapproves the Andhra Pradesh Entertainment Tax Ordinance promulgated by the Governor on 10th December, 1974."

The motion was negatived.

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill 1975, be taken into consideration."

The motion was adopted.

CLAUSES

Mr. Speaker :—The question is:

"That Clauses 2 and 3 do stand part of the Bill."

The motion was adopted and clauses 2 and 3 were added to the Bill.

Mr. Speaker :—The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and clause 1, enacting formula and long title were added to the Bill.

Sri P. Ranga Reddy :—Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1975 be passed."

Mr. Speaker :—Motion moved.

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1975 be passed."

The motion was adopted.

ANNOUNCEMENT

re: TIME FOR RECEIPT OF AMENDMENTS TO A. P. RECOGNIZED PRIVATE EDUCATIONAL INSTITUTIONS BILL, 1975.

Mr. Speaker :—I am to announce to the House that amendments to the Andhra Pradesh Recognised Private Educational Institutions Bill, 1975 will be received up to 12 noon on 13-2-1975.

The House now stands adjourned to meet again at 8-30 a. m. tomorrow (13-2-1975).

(The House then adjourned, to meet again at 8-30 a. m. on Thursday, the 13th February 1975.)

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fourteenth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 13th February, 1975.

The House met at Half past Eight of the Clock.

(Mr. Speaker Sri R. Dasaratha Rami Reddy in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Completion of Nagarjunasagar Project

121—

*5508 Q.—Sri Ch. Parasurama Naidu (Parvathipuram) :— Will the Chief Minister be pleased to state:

(a) whether the Government sent a request to the Central Government for 100 crores of rupees to complete the Nagarjunasagar project and offered 10 lakhs of tons of paddy towards the Central pool of paddy in case of such provision;

(b) whether the Government received any response; and

(c) if so, what are the contents of the reply ?

Sri V.Krishnamurthi Naidu (duputising for the Chief Minister):— (a) The State Government have recently sent concrete proposals requesting an additional Central assistance of Rs. 100 crores for completion of N.S.P. by 1979-80 to bring in an a additional extent of 10 lakhs acres under irrigation which would enable the State Government to contribute an estimated total of 9 (nine) lakh tons of rice to the Central pool by 1981-82.

(b) Not yet, Sir.

(c) Does not arise.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు) :—అధ్యక్షా, ఈ సంవత్సరము కూడా 6 లక్షల ఎకరాలలో అధికంగా పంటలు సెకెండ్ క్రాప్‌గా పండించి దేశానికి యితర రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేస్తున్నాము. ఈ పరిస్థితిలో సెంట్రల్ అసిస్టెన్స్ బొత్తిగా రావడం లేదు. గత సంవత్సరము బడ్జెటులో 10 కోట్ల రూపాయలు స్పెషల్ అసిస్టెన్స్ నాగార్జునసాగర్‌కు యిచ్చి ఉన్నారన్నారు. అది వచ్చినదీ లేనిదీ యిప్పటికీ శాసనసభ్యులను మభ్యపరచారని

*An asterisk before the name indicates confirmation by the Member.

అనుకుంటున్నాము. కష్టపడి పండించి సరఫరాచేస్తే కేంద్రప్రభుత్వం ఈప్రాజెక్టు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నది. ఆ పది కోట్ల విషయం ఏమైనది? గత సంవత్సరం వాగ్దానం చేసినట్లు వోట్ ఆన్ ఎక్కౌంట్‌లో పొందుపరచి చూపించారు. దాని విషయం ఏమైనది?

(శ్రీ) జె వెంగళరావు :—వోట్ ఆన్ ఎక్కౌంట్‌లో వస్తుందని చెప్పాము. 10 కోట్లు వారు యివ్వకపోయినా కూడా దానిలో యిచ్చిన 5 కోట్లు కాక యింకొక 5 కోట్లు మన డబ్బుతో తెచ్చి పని ప్రారంభము చేస్తున్నాము. మార్చి లోపల డబ్బు రిలీజ్ చేయాలని అడిగినాము. మిగిలినవి గవర్నరు ప్రసంగం మీద అభినందన తీర్మానానికి జవాబు చెప్పినప్పుడు చెప్పాను. దానిలో మనం వారికి విశ్వాసం కలిగించాము వంద కోట్ల రూపాయలు వారు యివ్వడానికి అవకాశం ఉంది

(శ్రీ) ఎన్. (శ్రీ)నివాసుల్ రెడ్డి :—వోట్ ఆన్ ఎక్కౌంట్‌లో పది కోట్లు అని ఎట్లా వారు? ఇస్తారనుకుని ఊహాగానాలు చేసి వ్రాశారా?

(శ్రీ) జె. వెంగళరావు :—5 కోట్ల రూపాయలు అసిస్టెన్స్ వస్తుందని చెప్పాము. వోట్ ఆన్ ఎక్కౌంట్‌లో చూపించలేదు చూడండి.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ (మంగళగిరి) :—గవర్నమెంట్ రిక్వెస్టు పంపించిన తేదీ ఏమిటో చెబుతారా? రిప్లయ్ ఎక్స్‌పెడైట్ చేయడానికి ఎంత కాలం పడుతుంది?

(శ్రీ) జె. వెంగళరావు :—నేను రిప్లయ్ చెప్పినప్పుడే వారు అడిగారు. ప్లానింగ్ కమీషన్ ఆఫీసర్స్ యిక్కడికి వచ్చినప్పుడు డిస్కస్ చేశాను. రిప్లయ్ చెప్పిన రోజుననే లెటరు వ్రాసి పంపించాను.

(శ్రీ) ఎం. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా. పోయినసారి వోట్ ఆన్ అక్కౌంట్ సందర్భంలో తెలిసిన లెక్క ఏ ఆధారం మీద 10 కోట్లు వస్తాయని చెప్పారు? మాకు యిచ్చిన లెక్కలలో 190 కోట్లు అయితేగాని నాగార్జునసాగర్ పూర్తి కాదంటున్నారు. ఇప్పుడు 100 కోట్లు అంటున్నారు. మిగిలిన డబ్బు ఎక్కడనుంచి తెద్దామనుకుంటున్నారు?

(శ్రీ) జె. వెంగళరావు :—190 కోట్లని చూపించలేదు. గత సంవత్సరం 5 వ ప్లాను ఫైనలైజు చేసేటప్పుడు 80 కోట్లు కావాలనుకున్నాం. రెండు సంవత్సరాలలో కాస్టు పెరిగింది. వంద కోట్లు అయింది.

(శ్రీ) ఎ. (శ్రీ)రాములు (ఏలూరు) :—వోట్ ఆన్ అక్కౌంట్‌లో చూపించలేదని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. It is an incorrect statement. I shall just quote a sentence from his speech. "I am glad to inform the hon. Members of this House that the Centre has agreed to give us outside the plan a sum of Rs. 10 crores."

(శ్రీ) జె. వెంగళరావు :—10 కోట్లు యిస్తారని ప్రామిస్ చేశారని చెప్పిన మాట కరెక్టే. మన బడ్జెటులో అది పెట్టలేదు. 5 కోట్లు పెట్టివాము.

Sri A. Sreeramulu:—"I am glad to inform the hon. Members that the Centre has agreed to give an additional grant outside the Plan to the tune of Rs. 10 crores." అని చాలా క్లియరుగా స్పెసిఫిక్‌గా చెప్పారు.

(శ్రీ) జె. వెంగళరావు :—చెప్పిన మాట యథార్థం. ఒప్పుకుంటున్నాను.

(శ్రీ) ఎ. (శ్రీ)రాములు :—రెగ్యులర్ బడ్జెటు ప్రొపోజల్సు పెట్టినప్పుడు పాయింట్ ఔట్ చేశాము. బడ్జెట్ స్పీచెస్ తయారు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా వర్డింగ్ పెట్టడం చాలా అవసరం. రిగ్రెట్ కూడా చెప్పలేదని పాయింట్ ఔట్ చేశాము. According to the Chief Minister we are agreeing to supply 9 lakh tons of rice if the Centre gives Rs. 100 crores, I have already given calculations that for every lakh of tons the loss to the Government at the existing market rates is Rs. 5 crores, So if our Government is so magnanimously supplying 9 lakh tons it means we are incurring a loss of 45 crores per annum; calculate it for 4 years, it comes to 180 crores. Incurring Rs. 180 crores loss why should we beg of this wonderful Central Government for Rs. 100 crores is my question. Why the Chief Minister is not asserting and telling the Centre that it is not a charity but it is a right the State should get.

(శ్రీ) జె. వెంగళరావు:—అట్లా చెప్పబట్టే, మేము యింత యిస్తున్నాం మీరు యివ్వాలని వారి మీద ప్రభావం తేబట్టే ఈ నాడు అసిస్టెన్సు రావడానికి అవకాశం దొరికింది. ఇంకొకటి నేను తమరు చెప్పినట్లు 40 రూపాయలని బేరం పెట్ట లేదు. కాని మనం యిచ్చిన దానిలో స్పెషల్ బోనస్ కూడా కావాలని ప్రెస్ చేస్తున్నాం.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి (గురజాల) :—ప్రాజెక్టు పూర్తయినది. కాని వెనుక బడిన ప్రకాశం జిల్లాకు నీటి సరఫరా కాలేదు. ఆ జిల్లాకు నీళ్లు యివ్వడానికి ఎన్నేళ్లు పడుతుంది?

(శ్రీ) జె. వెంగళరావు:—దాని కోసమే కదా ఈ కృషి అంతా. వాస్తవానికి వారందరికి నీరు సరఫరా చేయాలి. నీరు పూర్తిగా సద్వినియోగం కావడానికి 4 సంవత్సరాలు వంద కోట్లు ఖర్చు ఔతుంది అంతవరకు వెళ్లగలిగితే.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి:—సంవత్సరానికి 10 కోట్లు చొప్పున, అయినా 10 సంవత్సరాలు పడుతుంది కదా ప్రకాశం జిల్లాకు నీరు ఎప్పుడు యిస్తారు?

(శ్రీ) జె. వెంగళరావు:—వందకోట్లు ఔతుంది నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయడానికి 81లో పూర్తి చేయడానికి ఉద్దేశ్యం. వారు యివ్వకపోతే యిది కాదు.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి:—నాలుగు సంవత్సరాలలోనా?

మిస్టర్ స్పీకర్:—వారు అడుగుతున్నారు.

(శ్రీ) సి.వి.కె. రావు (కాకినాడ) :—వందకోట్లు యివ్వమని అడిగినారు. ఆడగడం, వాగ్దానాలు యిష్టం వచ్చినట్లు చేయడం.....

(శ్రీ) జె. వెంగళరావు:—దేశ అవసరం కోసం వారు యిచ్చితీరాలి.

(శ్రీ) సి వి కె. రావు:—మన దగ్గరనుంచి అంతా ధాన్యం తీసుకునిపోతారు. మన ప్రజలను మాడ్చి యిస్తున్నాం. వారు యిస్తారో లేదో దేవునికెరుక. 10 లక్షల ఎకరాలలో పండిస్తాం, 9 లక్షల టన్నులు ధాన్యం పండితే యిస్తామని కల్లబొల్లి కబుర్లు మానేసి రైతాంగానికి రక్షణ కలుగ చేయాలి. దానిగురించి కమిటీ వేసి సెంట్రల్ గవర్నమెంటుతో ఏమి డిస్కస్ చేయాలో నిర్ణయించుకుంటారా?

(శ్రీ) జె. వెంగళరావు:—మావి కల్లబొల్లి మాటలు కావు.

(శ్రీ) సి.వి.కె. రావు:—10 లక్షల ఎకరాలలో 9 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని ఏ లెక్కన వేసి చెప్పారు.

(శ్రీ) జె. వెంగళరావు:—సి.వి.కె.రావుగారంత తెలివితేటలు ఉన్నవారము కాము.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ :—ఇప్పుడు వేసిన అంచనాలు ఎప్పుడు తయారైనాయి ఫైనల్ ఎస్కలేషన్‌ను దృష్టిలో పెట్టుకుని చేసినవేనా? లేబెస్ట్ ఫిగర్స్ ఇస్తారా?

8-40 a.m.

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 10 కోట్లు చొప్పున ఖర్చుచేస్తే అదనంగా 100 కోట్లు కావాలని అన్నారు. 1975-76లో 20 కోట్లు ఖర్చు చేయాలి. 10 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తే 10 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి. 1976-77 లో 38 కోట్ల చిల్లరకు రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్లు ఖర్చు చేస్తే కేంద్ర ప్రభుత్వం 28 కోట్లు ఇవ్వాలి. ఈ విధంగా ఇవ్వవలసి ఉంటుంది. ఈ రకంగా కానప్పుడు ఫైనల్ ఎస్కలేషన్ వల్ల 148 24 కోట్లు వరకు పోతుంది. 1984 వరకు చేసుకుంటూపోతే ఆ విధంగా పెరుగుతుంది. ముఖ్యమంత్రిగారు వ్రాసిన లెటర్‌లో కేటగారికల్‌గా చెప్పారు. ప్రతి సంవత్సరం 20 కోట్లు చొప్పున ఇస్తే 1977 మార్చి నాటికి 0.88 లక్షల టన్నులు అదనంగా ఇవ్వగలుగుతామని అదే విధంగా 1980 నాటికి 9.84 లక్షల టన్నులు ఇవ్వగలుగుతాం.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ :—100 కోట్లు కాదు, 148 కోట్లు అని ఒప్పుకున్నారు. 1981 వరకు ప్రొజెక్ట్ అయేటప్పుడు ప్రపోర్షనేటుగా ఫైనల్ ఎస్కలేషన్ దృష్టిలో పెట్టుకున్నారా, లేక స్టాటిక్‌గానే పెట్టారా?

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—అది కూడా ఇంక్లూడ్ చేసుకునే పెట్టారు.

Diversion of waters of Krishna River to river Penna from Srisailam

122—

* 5371 Q.—Sri Nallapareddi Sreenivasul Reddy :—Will the Chief Minister be pleased to state:

(a) whether in view of the award of the Krishna Water Tribunal there is any possibility to divert the waters of Krishna river from

Srisailam to the river Penna across the river Kundu and to supply to all the non-delta taluks of Nellore district from Somasila Project; and

(b) if so, whether the Government will get this scheme examined ?

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurthi Naidu) :—(a) & (b) : The award on Krishna Water Dispute has not become final, as it has not been published by the Central Government. It is, therefore, not possible at this stage to make any definite statements about these matters.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఒక వైపు కర్నాటక ప్రభుత్వం గందరగోళంగా అరుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం వద్ద గుడ్ బాయెస్ అనిపించుకోవాలని మన ప్రభుత్వం మూగగా ఉంది మనకు అన్యాయం జరుగుతున్నదని అర్థం అవుతూనే ఉంది. మనం బెయిల్ ఎండ్‌లో ఉన్నాం. పైన ఉన్న రాష్ట్రాలు నీళ్లు ఉపయోగించుకుంటుంటే చూస్తూ ఊరుకోవలసిందే తప్ప రిగ్యులేషన్ స్టిక్టం ట్రిబ్యునల్ ఎవార్డులో లేదు. ఈ అన్యాయం ప్రభుత్వం చూస్తూ ఎందుకు ఊరుకున్నారు?

(శ్రీ కె. వెంగళరావు :— ఈ మధ్యనే ప్రతిపక్ష నాయకులను పిలిచి మాట్లాడినాను. ఎందువల్లనో శ్రీనివాసులురెడ్డి గారు వచ్చినట్లు లేదు. ఉన్న యదార్థాన్ని వారి దృష్టికి తెచ్చాం. మన కేసును స్ట్రాంగ్‌గా డిఫెండ్ చేస్తున్నాము.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మనం ఎందుకు ఊరుకోవాలి ? ఏదో చేస్తున్నాం అంటున్నారు. ఏమి చేస్తున్నారో స్పష్టంగా చెప్పండి. రాయలసీమ, నెల్లూరు జిల్లాలవారు కృష్ణాజలాలు కావాలని దశాబ్దాలుగా ఆందోళనచేస్తున్నారు. దీని విషయం ఏమి ఆలోచిస్తున్నారు. కృష్ణా ట్రిబ్యునల్ ఎవార్డు వచ్చిన తరువాత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది. స్తబ్ధతగా ఉంది. ప్రజల తరఫున పోరాడడం లేదు. ఢిల్లీలో అన్యాయం జరుగుతున్నదని ప్రజలలో ఉండే అపోహ ఏ విధంగా తొలగించ దలచుకున్నారు ?

(శ్రీ కె. వెంగళరావు :— కర్నాటక ప్రభుత్వం అరిచినట్లు మన ప్రభుత్వం అరవలేదు. అంతే కాదా, ట్రిబ్యునల్ ఎవార్డు వచ్చింది. క్లారిఫికేషన్స్ 60 రోజుల లోపల వేయాలి అన్నారు. మనం అడిగాము. ఎవార్డు ఎంతవరకు ఫైనల్ కాదో గోదావరి, కృష్ణా నదుల క్రింద ఎక్స్‌ట్రాగా ఏవీ తీసుకోడానికి తయ్యారుగాలేము. ఆ విషయం వ్రాయడం జరిగింది. అందులో వెనుకకు వెళ్లడం లేదు. ఎవార్డుతో సంబంధం లేకుండా సర్వే చేసి సిద్ధంగా ఉంటున్నాం. అందుకు స్టాఫ్‌ను వేయడం జరిగింది.

(శ్రీ ఓ. వెంకటసుబ్బయ్య (వెంకటగిరి—ఎస్. సి.) :—సోమశిల ప్రాజెక్టులో ఒరిజినల్‌గా ఏర్పాటు చేసిన దానిలో ఏమైనా మార్పు వచ్చిందా ? వస్తే అందుకు కారణం ఏమిటి ? సోమశిల ప్రాజెక్టు ఆయకట్టుకు నిర్ణయించిన చెరువులు నిండిన తరువాత మిగిలిన నీటిని నాన్—డెల్టా పరియాలకు ఇవ్వడానికి ఏర్పాటు ఉందా?

(శ్రీ) జె. వెంగళరావు :—అది వేరే ప్రశ్న.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీనివాసులురెడ్డి :—కృష్ణమూర్తి నాయుడుగారు చెబుతారు.

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి ఏమీ మార్పులేదు. ఐదవ ప్రణాళికలో చేరి ఉన్నది. ఈ సంవత్సరం ప్లానులో ప్రొవైడ్ చేయకపోయినా ప్రారంభించాలనే ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ) ఎ. వెంకటరెడ్డి :—కృష్ణా పెన్నారు ప్రాజెక్టు రిపోర్టు ప్రకారం కృష్ణా జలాలు రాయలసీమలో 7 లక్షల ఎకరాలకు నెల్లూరులో 4.5 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు కలుగుతాయని ఉంది. దానిని ప్లాన్‌లో ఇంక్లూడ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—దీనికి సంబంధించిన ప్రశ్న కాదు. అటువంటి ప్రపోజల్ ఇప్పుడు లేదు.

(శ్రీ) సుబ్బారెడ్డి :—రాయలసీమ ప్రాంతం చాలా కాలంగా క్షామానికి గురి అవుతున్న ప్రాంతం. సోమశిల ప్రాజెక్టు వల్ల రాయలసీమ ప్రాంతం, నెల్లూరు జిల్లా అభివృద్ధి అవుతాయి. దానిని అమలు చేయిస్తారా ?

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—ఇప్పుడు ఇన్వెస్టిగేషన్ డివిజన్ ఒకటి శాంక్షన్ ఐనది. ఫిజిబిలిటీని ఆధారం చేసుకుని కృష్ణా జలాల ఎవార్డు, ఫైనలైజ్ ఐన తరువాత దీనిని ఫైనలైజ్ చేస్తాము.

(శ్రీ) ఎస్. పి. నాగిరెడ్డి (మైదుకూరు) :—రాయలసీమ కరువు ప్రాంతం. కృష్ణా నదీ జలాలను పెన్నారుకు తరలిస్తే నిరంతరం రాయలసీమ వారు ముఖ్యమంత్రిగారిని తలచుకుంటారు. ఆ విషయం ఆలోచిస్తారా ?

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—ముఖ్య మంత్రిగారు రాయలసీమకు వెళ్ళినప్పుడు వాగ్దానం చేసిన ప్రకారం, ఆ సదుద్దేశంతోనే ఇన్వెస్టిగేషన్ డివిజన్ వేయడం జరిగింది. ఎవార్డు వచ్చిన తరువాత ఫ్లడ్ వాటర్ వినియోగం చేయాలనే ఉద్దేశం ఉంది.

Sri A. Sriramulu :—Sir, if we accept the Award in its present form, it is impossible for the Government to supply water to the farmers. Because, according to the existing intention of the award in Krishna Delta and the ayacut of K. C. canal there is a possibility of these lands not getting adequate waters. That is the great injustice being done by both the awards. The Chief Minister is not taking the House into confidence by giving proper information and it is not doing justice to the people of the State and will do permanent damages if the Government withholds the report of the Tribunal from the House. When the Government of Karnataka distributed copies to the Member and thousands of people and also there has been discussion in the Assembly and passed a resolution, why should not the Government of

Andhra Pradesh take the House into confidence and supply copies of the Award so that the Members of the State can study and try to say something ? Why is the Government with-holding this document ?

8-50 a. m.

(శ్రీ) కె. వెంగళరావు :—(శ్రీ)రాములుగారు చెప్పినట్లుగా యాజ్ ఇట్ ఈజ్ గా ఇప్పుడు అవార్డును మనము అంగీకరిస్తే కె. సి. కెనాలుకు నష్టము కలుగుతుంది. మనము క్లారిఫికేషన్సును అడిగాము. ట్రిబ్యునల్ ముందు వున్నది. దానికోసము ఫైట్ బౌట్ చేస్తున్నాము. అవార్డును పబ్లిష్ చేయడములో కర్నాటక ఇర్రెగ్యులారిటీని కమిట్ చేసినదని మనము కూడ చేయడము మంచిది కాదు. పార్లమెంటులో టేబుల్ పైన పెట్టేవరకు అది పబ్లిక్ డాక్యుమెంటు కాదు. ట్రిబ్యునల్ పెర్మిషన్ తీసుకొనకుండా చేసే అథారిటీ లేదు. కాని ఇర్రెగ్యులారిటీ కమిట్ చేస్తే ఎవరూ ఏమీ అనరు. కాని అది మంచిది కాదు.

Sri A. Sreeramulu :—One State has done it. This is the black-mailing policy of the State. Just because we are adoping right methods, nothing is going to come. These are days when we have to resort to some sort of tacticks and pressures. Why should you be guided by established principles ?

(శ్రీ) కె. వెంగళరావు :—మనము వారి ప్రెషర్స్‌కి లోను కావడము లేదు. ట్రిబ్యునల్ అవార్డుపైన క్లారిఫికేషన్సును అడిగాము. అది ఫైనలైజ్ అయ్యే వరకు ఈ ఇస్యూ పైన ఎవరు పిలిచినా మాట్లాడడానికి తయారుగా లేమని చెప్పాము. ఆ స్టాండ్ పైనే మనము వున్నాము. మన స్టేటుకు నష్టము వచ్చే విషయాన్ని దేన్ని మన ప్రభుత్వము ఒప్పుకోదు. ఈ విషయములో హాన్ని కాన్ఫిడెన్సులోకి తీసుకొనలేదు అనే మాట కాదు. అప్రాప్రియేట్ టైములో ఈ సభలో చెప్పకుండా ప్రభుత్వము ఏమీ చేయదు అని మనవి చేస్తున్నాను.

(శ్రీ) సైపుల్లాబేగ్ (పీలేరు) :—చిత్తూరు జిల్లా సంగతి మరచిపోయినట్లు వుంది. అక్కడ ఏ విధమైన జలాధారములు లేవు. కృష్ణా జలాలు చిత్తూరు జిల్లాకు కూడ వచ్చే విధంగా సర్వే చేయిస్తారా ?

(శ్రీ) కె. వెంగళరావు :—సర్వే చేయాలన్నాము. ఈ నీరు కర్నూలు, కడప జిల్లాలకే పోయేటట్లు వుంది.

(శ్రీ) ఎమ్. వి. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):—రాయలసీమ శాశ్వత కరువు ప్రాంతముగా గుర్తించి కృష్ణా జలాలను ఆ ప్రాంతానికి అందించవలసి వుంది. బచావత్ అవార్డువల్ల కృష్ణా జలాలనుంచి మనకు కేటాయించబడిన 800 టి. యమ్ సి. వాటరు నుంచి (శ్రీ)శైలం ప్రాజెక్టును నీటి పారుదల ప్రాజెక్టుగా మార్చి తూర్పు, పడమర కాలువలను నిర్మించేదానికి పూనుకొంటారా ? రాయలసీమకు ఎన్ని ళ. కో. ఘ. అడుగుల వాటరును కేటాయించవలసి వస్తుంది ?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—సర్వే చేయిస్తున్నాము. ఇప్పుడున్న హోల్డింగ్ కెపాసిటీ పవరు ప్రాజక్టుకు సరిపోతుంది. దాని హోల్డింగ్ కెపాసిటీని

అట్లాగే వుంచి ఫ్లడ్స్ వచ్చినప్పుడు డైవర్షన్ చేయడానికి అవకాశము వుంది తప్ప ఇప్పుడున్న వాటరులో నుంచి యివ్వడానికి వీలు లేదు There is no possibility to increase the holding capacity, ఇవాళ మనకు వచ్చిన వాటాలో 88 టి.యమ్.సి. ఫీట్ వాటరు ఎవాపరేషను లాస్ క్రింద పోతుంది అవార్డు ఫైనలైజ్ అయిన వెంటనే సర్ ప్లస్ వాటరును అప్ స్ట్రీమ్ దగ్గరనుంచి రాయలసీమకు డైవర్ట్ చేసి అక్కడ స్టోరేజీ చేయడానికి అవకాశము వుంటుంది అనే ఆలోచన వుంది. ఆ అవార్డు ఫైనలైజ్ అయిన తరువాత కృష్ణా నీటిని రాయలసీమకు నెల్లూరుకు డైవర్ట్ చేసి ఎట్లా మంచిగా ఉపయోగించుకోవాలనేదే ఆలోచన.

(శ్రీ సిహెచ్. కాళయ్య (పాల్వంచ) :—ఎంత కృష్ణా నీరు రాయలసీమకు కేటాయించడానికి అవకాశం వుంటుందో ఏమైనా అంచనా వున్నదా? అంచనా లేకుండా కేవలము అడుగుతున్నారు కనుక వారి కళ్ల నీళ్లు తుడిస్తే సరిపోతుందని ఇన్వెస్టిగేషను డివిజను పెట్టడము జరిగినదా? ఇన్వెస్టిగేషను డివిజను పెట్టి వారికి రావలసిన న్యాయమైన నీరు ఇవ్వకపోతే వారిలో మరీ అసంతృప్తికి దారి తీయదా?

(శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— ఇప్పుడే ముఖ్యమంత్రిగారు చెప్పిన ప్రకారం అవార్డు పైన డీటేయిల్డ్ గా డిస్కస్ చేయడము మంచిది కాదు.

(శ్రీ జె. వెంగళరావు :— సర్ ప్లస్ వున్నదో లేదో తెలియకుండా మనము ఇప్పుడే కమిట్ కాకూడదు. అది మనకు నష్టము. అంతకంటె ఎక్కువ ఇన్ఫర్మేషను యిస్తే మనకే నష్టము వస్తుంది.

(శ్రీ యన్. వెంకటరత్నం :— ఈ అవార్డుపైన అప్పీల్ లేదనేది అందరికి తెలుసు. క్లారిఫికేషన్సు అడిగినంతమాత్రాన అవార్డు ఏమీ మారదు. It is not an appealable award, కర్నాటక ప్రభుత్వము యాజిటేషనల్ ఫారమ్ తీసుకొన్నది. మన ప్రభుత్వము క్లారిఫికేషన్సును అడిగినట్లు చెబుతున్నారు అవార్డు ఫైనలైజ్ కాలేదని అన్నారు ఈ అవార్డు మరల మారుతుందా?

(శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— మార్పును మనము కోరడము లేదు. క్లారిఫికేషన్సును అన్ని స్టేట్సు అడిగినవి. మనము కూడ అడిగాము. క్లారిఫికేషన్సు ఫైనలైజ్ అవలేదు. అవార్డు ఫైనలైజ్ అయ్యేవరకు దానిమీద డిస్కస్ చేయడము మంచిదికాదని ముఖ్యమంత్రిగారు చెప్పారు కదా. దానితో సహకరించాలని కోరుతున్నాను.

(శ్రీ యం. ఓంకార్ :—అవార్డును ట్రిబ్యునల్ యిచ్చినదా లేదా అనేది క్లియర్ కావాలి. లేక కన్సిడరేషను స్టేజిలో వున్నదా? కర్నాటక గవర్నమెంటు ఆ అవార్డు కాపీలను హౌస్‌లో డిస్ట్రిబ్యూట్ చేసినపుడు అది కంక్లూషన్ ఆఫ్ ది ట్రిబ్యునల్ కానపుడు మనము కూడ డిస్ట్రిబ్యూట్ చేయడములో వున్న యిబ్బంది ఏమిటి?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—ఏదైతే మంచిదని మనము అనుకున్నామో దానిని మనము అనుసరిస్తున్నాము. ఇతర రాష్ట్రాలవారు చేసినదానిపైన కామెంట్ చేసే హక్కు మనకు లేదు. అవార్డు ఇక్కడ యివ్వడము ప్రాపర్ కాదని అనుకొన్నాము కనుక సభ్యులను రిక్వెస్టు చేశాము.

(శ్రీ) సి. వి. కె. రావు :—వారు రెండు మాటలు చెబుతున్నారు. అవార్డు ఇచ్చారు అంటున్నారు అవార్డు ఫైనలైజ్ కాలేదని అంటున్నారు. అవార్డు మీద క్లారిఫికేషన్సును కోరామంటున్నారు. అవార్డు యిచ్చిన మీదట క్లారిఫికేషన్సుకు ఏమి అధికారము వుంది ? ఒక తగాదా వుంది. దానిపైన ఈనాడు మనము వూరుకుంటే, తీర్పు మనకు అనుకూలముగానే వస్తుందని మమ్ములను బుజ్జగిస్తే మన ప్రజలకు రక్షణ అక్కర్లేదా ? కేంద్ర ప్రభుత్వముతో చర్చించడానికి ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేస్తారా ?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—ఏ విధంగాను డ్రాగ్ చేసి కమిట్ అవడము మంచిది కాదు. ప్రతిపక్షము ప్రభుత్వపక్షమని కాదు. మన రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా మనము తీసుకున్న స్టాండ్ మంచిదనుకొన్నాము. సదుద్దేశముతోనే సభ్యులను కోరడము జరిగింది. ఇంకా చర్చించడము మంచిది కాదు. అవార్డు ఫైనలైజ్ అయినది. క్లారిఫికేషన్సును అడిగాము. వారు చూస్తున్నారు. మనము దానిపైన కామెంట్ చేయకూడదు. మనకు మంచి జరుగుతుందనే అభిప్రాయము వుంది. దాని ఆధారముగా నడుచుకొనే దానికి సభ్యులు సహకరించాలని అన్నాము.

(శ్రీ) అనంత వెంకటరెడ్డి (ఆనంతపూర్) :—ఇన్వెస్టిగేషన్‌కు ఆర్డరు చేశామన్నారు. ఇదివరకే ఇన్వెస్టిగేషన్ జరిగింది. ఎస్టిమేట్స్ చేయడము అవసరమయి వుంది. ఫర్దర్ ఇన్వెస్టిగేషన్‌కు అవసరము ఏమి కల్గినది ?

(శ్రీ) వి. కృష్ణమూర్తి నాయుడు :—ఇన్వెస్టిగేషన్ జరిగిన తరువాత డీటెయిల్డు ఎస్టిమేషన్ తయారు చేస్తారు. అప్పుడు కరెక్టు ఫిగర్ యివ్వగలను.

(శ్రీ) ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణము జరిగేటపుడు కృష్ణా నదీజలాల పాత ఆయకట్టుకు కొన్ని హామీలు యిచ్చారు. రెండవ పంటకు హామీలు యిచ్చారు. దానిని దృష్టిలో పెట్టుకొని కొత్త ప్రతిపాదనలు పరిశీలిస్తున్నారా ?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—రైట్ బేరియన్ కెనాల్‌ని ప్రాజెక్టు చేయడం జరిగింది. పాత ఆయకట్టు, రెండవ పంట స్టెబిలైజ్ చేయాలని మాడరనైజేషన్ ఆఫ్ కెనాల్స్ ప్రతిపాదనలో వుంది. ఎగ్జామిన్ చేస్తున్నాము. సర్కిల్ పని చేస్తున్నది. కెనాల్సు లైనింగ్ చేసి మాడరనైజేషన్ చేసిన తరువాత ఎక్కువ ఆయకట్టు రావడానికి, స్టేబిలైజేషన్‌కి పరిశీలన జరుగుతుంది.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ:—కృష్ణా పెన్నార్ క్రింద రిలతుల ఎకరాల ఆయకట్టు చేరే వీలు అక్కడ వుంది. దానిని ఆంధ్రప్రదేశ్ ఇంటరెస్ట్ కోసం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అనుకూలంగా త్యాగం చేశారు. ఎవార్డ్ వచ్చింది. ఆ ఎవార్డ్ 9-00 a.m.

ప్రకారం ఎగ్జిస్టింగ్ ఆయకట్టు పోనూ సర్ప్లస్ ఎంత మిగిలింది, జ్యూరాల కింద 30 టి.యం.సి. ఆఫ్ వాటర్ ఎవైలబుల్‌గా వున్నప్పుడు కె.సి.పి. ఈస్ట్ అండ్ వెస్ట్ కెనాల్స్‌ను వెనుకటి డిజైన్స్ ప్రకారం త్రవ్వడానికి అవకాశంవుంటే, ఇప్పుడువున్న డిజైన్స్ ప్రకారం అది ఎలక్ట్రిఫికేషన్‌కు సరిపోతుంది, ఇరిగేషన్‌కు సరిపోదు అంటున్నారు. మనం ఎటామిక్ ఎనర్జీ కల్పిస్తున్నాము, థర్మల్ స్టేషన్స్ కట్టుకుంటున్నాము. ఇతర సోర్సెస్ ఆఫ్ ఎనర్జి వుంటున్నది. కనుక రాయలసీమకు నీరు ఇవ్వటానికి ప్రయత్నం ఎందుకు చేయరు?

శ్రీ కె. వెంగళరావు:—అవన్నీ పరిశీలనలో వున్నాయి. వాటర్ వచ్చింది కాబట్టి మనదగ్గర ఎక్కువ వుందని చెప్పమంటారా? ఇప్పుడు వున్నదానికి సరిపోవటం లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ:—శ్రీశైలం డామ్ కెపాసిటి పవర్‌కు వస్తుంది. నో క్వశ్చన్ ఆఫ్ ఇరిగేషన్ అని నెగిటివ్‌గా చెప్పడం...

శ్రీ కె. వెంగళరావు:—ఇప్పుడు దానిలో ఎక్కువ వుందని చెప్పడం మంచిదికాదు. ఇప్పుడు ఎక్కువ వుందని అంటే మన కేసు పోతుంది. ఇదిప్పుడు డిస్కస్ చేయడం మంచిది కాదు.

Sri A. Sreeramulu:—ఇది డిస్కస్ చేయడం మంచిది కాదని అంటున్నారు. Our request would be to allow us to explain our views. You may take our view-point. People have many doubts. So we shall be dispelling numerous doubts.

శ్రీ కె. వెంగళరావు:—నేను ఒప్పుకున్నాను. మీరు రిజల్యూషన్ మూవ్ చేస్తామంటే, మీరు మాట్లాడటానికి అభ్యంతరం లేదన్నాను.

Allegations against the Executive Engineer, Nagarjunasagar Right Canal, Macherla

123—

* 4800 (F) Q.—Sarvasri B. Ramasarma (Devarakonda) P. Sanyasi Rao (Visakhapatnam II) B. Yella Reddy (Indurthi) and Mohd. Ralab Ali (Khammam):—Will the Chief Minister be Pleased to state :

(a) whether the Government are in receipt of the petition sent by the villagers of Machavaram, Kothapalem etc. Palnad taluk in the month of April, 1974 and also the letter sent by Sri Vemulapalli Srikrishna, MLA and the leader of apposition in the Legislative Assembly alleging that the Executive Engineer. Nagarjunasagar Right Canal, Macherla has taken thousands of rupees from Ryots for releasing water into canals for second crop during the last summer ; and

(b) if so, the action taken by the Government ?

Sri V. Krishna Murthy Naidu :—The letter of Sri V. Srikrishna. M L.A. and a copy of the petition of the villagers of Machavaram

and Kothapalem etc. Palnad Taluk were received. Some preliminary departmental enquiries were made and the Government have subsequently referred the matter to the Anti Corruption Bureau for enquiry.

(శ్రీ) బి. రామశర్మ :—యాంటి కరప్షన్‌కు ఈ కేసు ఇచ్చి ఎంత కాలమైంది, రిపోర్టు వచ్చిందా ?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—ఈ నెలలోనే ఇవ్వడం జరిగింది, ఇంకా రిపోర్టు రాలేదు.

(శ్రీ) యం. ఓంకార్ :—ప్రిలిమ్‌నరీ ఎంక్వయిరి జరిపామని అన్నారు. దానిలో ఎంత డబ్బు తీసుకున్నాడని తెలింది ? డబ్బు తీసుకున్నాడని తెలిన తరువాత, ఎ. సి. బి. కి పంపే లోపు ఆయనను సస్పెండ్ చేశారా ?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—డిపార్టుమెంటు ఎంక్వయిరి చేస్తే ఫాక్ట్స్ సరిగా రావడం లేదు, ఎస్. ఇ. సరిగా విచారణ చెయడం లేదు కనుక ఎ. సి బి. కి పంపటం మంచిదని సి. ఇ. చెప్పారు. దానిలో యథార్థం వుందని చెబుతున్నాను.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ :—ఓంకార్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. పీపుల్ రిప్రజెంట్ చేసుకున్న మీదట నాగార్జునసాగర్ నీరు వదిలారు. ఈ వాటర్ గవర్నమెంటు ఇచ్చిందనే వార్త తెలుసుకోటానికి అవకాశం లేని పరిస్థితిలో నీరు ఇస్తామని చెప్పి ఎకరానికి పది రూపాయలు వసూలు చేసుకొన్నాడు. తరువాత వారు తెలుసుకొని ఆ గ్రామస్థులు గవర్నమెంటుకు రిప్రజెంటేషన్ ఇస్తే అది ఎంక్వయిరికి వచ్చింది. ప్రిలిమినరి ఎంక్వయిరి జరిగి ఎ. సి. బి. కి కేసును అప్పగించే లోగా ప్రైమఫేసి కేస్ వుందని అతనిని ఎందుకు సస్పెండ్ చేయలేదు ?

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—విచారణ డిఫెక్టివ్‌గా వుంది. సూపరెంటెండింగ్ ఇంజనీర్ ఎంక్వయిరి చేస్తున్నప్పుడు ఈ ఇద్దరు ఆఫీసర్స్ ఎబ్‌స్కాండ్ అయ్యారు. ఒకాయన సెలవు పెట్టాడని, ఇంకో ఆయన ఇన్‌క్రెమెన్టల్‌గా ఎవాయిడ్ చేశాడని, దానిని బట్టి యథార్థం వుందని తెలుస్తోంది. విచారణ చేసినప్పుడు నలుగురు సాక్ష్యం ఇవ్వటం కూడా సరిగా లేదు. వారు ప్రశ్నలు తెలుగులో అడిగితే వీరు రిప్లయి ఇంగ్లీషులో వ్రాశారు, దానితో సర్దుబాటు వుందని, దానిపై డిపార్టుమెంటల్ ఎంక్వయిరి లాభం లేదని యాంటి కరప్షన్ వారికి పంపటం జరిగింది. ప్రైమఫేసి కేస్ లేకుండా సస్పెండ్ చేయడం మంచిది కాదు. పుయ్ ఆర్ కేకింగ్ సెనసరి యూషన్.

(శ్రీ) ఎ. (శ్రీ)రాములు :—ఎస్. ఇ. విచారణకు వెడితే వారు హాజరు కాలేదు, ఎబ్‌స్కాండ్ అయ్యారని చెప్పారు. అది ఇన్‌డిసిప్లైన్. సూపీరియర్ ఆఫీసర్ నోటీసు ఇచ్చినప్పుడు సబార్డినేట్ ఆఫీసర్స్ ఎబ్‌స్కాండ్ కావడం గ్రేవ్ ఇన్‌డిసిప్లైన్. Even for that indiscipline they should have been punished. మినిష్టర్ ఇంజనీర్స్‌కు షెల్టర్ ఇస్తున్నట్లు, సపోర్ట్ చేస్తున్నట్లు కన్పిస్తున్నది.

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు :—మేము షెల్టర్ ఇవ్వటం కాదు. వారు ఎంక్వయిరికి వెళ్ళినప్పుడు.....

Sri A. Sreeramulu :—Is it not an indiscipline on the part of the Subordinate officer to be not present when the superior officer goes. On that what action has been taken ?

Sri V. Krishnamurthy Naidu :—We will take proper action. Very recently we received the report and we are not satisfied and therefore we referred it to Anti-corruption. If any action is to be taken. we will certainly take.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఒక ఆఫీసరు ఎబ్సెంట్ అయి అర్జంటు పని మీద వెళ్లినట్లు ప్రవాసుకున్నాడు. ఎంక్వయిరీకి వెళ్లినప్పుడు ఆయన ముందురాకుండా ఎవాయిడ్ చేయటానికి వేరే కార్యక్రమం వేసుకోవడం సరయినది కాదు. దానిలో లోపం వుందని అంగీకరించినప్పుడు ఇది జరిగి చాలారోజులు అయినప్పుడు ఇప్పటికీ ఎందుకు సస్పెండ్ చేయలేదు.

(శ్రీ) వి. కృష్ణమూర్తినాయుడు:— మాకు వచ్చింది లేటెస్టు రిపోర్టు. యాక్షన్ తీసుకుంటాము.

DISTRIBUTION OF FERTILISERS IN NALLAPAD SAMITHI, GUNTUR DISTRICT

124—

* 4726 Q.—Sri Nissankara Rao Venkataratnam(Guntur-II) :—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether the Agriculture E.O. of Nallapad Samithi, Guntur District has issued anti dated permits for distribution of fertilisers, in the names of fictitious persons and misappropriated a sum of about 20 to 30 thousands rupees, within a span of 2 or 3 days, from 16-4-74 to 18-4-74 ;

(b) whether any representations dated 18-4-74 & 9-5-74 have been received from Sri N. Venkataratnam. MLA ; and

(c) if so, what is the action taken ?

The Minister for Agriculture & Transport :—(Sri J. Chokka Rao) :—(a) There is no proof of issue of anti dated permits by the Assistant Agricultural Officer, Nallapadu Samithi in the name of fictitious persons and misappropriation as alleged.

(b) Yes.

(c) On receipt of representation, the permit books and other relevant records were seized and detailed enquiry was conducted. As it was found during enquiry that the departmental procedure was not scurpulously followed by the Assistant Agricultural Officer in issuing permits, departmental action is initiated against him. A reply was sent to the Honourable Member in letter No. 2762/F.P.I/74-3, dated 27-9-74 intimating the facts revealed in the enquiry.

ఎ. నల్లపాడు సమితి అసిస్టెంటు అగ్రికల్చర్ ఆఫీసర్ కల్పితవ్యక్తుల పేరుతో వెనుకటి తేదీలతో ఎరువుల పర్మిట్స్ జారీచేసినట్లుకాని, ధనం దుర్వినియోగపరచినట్లు కాని రుజువు లేదు.

వి. అవును.

సి. గౌరవ సభ్యుల నుండి విజ్ఞప్తి అందిన వెంటనే ఆ విషయానికి సంబంధించిన రికార్డులు సీజ్ చేసి స్వాధీనపరచుకోవడం జరిగింది. పర్మిట్ ఇచ్చుటలో డిపార్టుమెంటు నిర్వహించిన విధానం తు.చా. తప్పక అనుసరించినందువల్ల ఎ.ఎ.వో పై డిపార్ట్‌మెంటల్ చర్య తీసుకొనబడుచున్నది. ఈ స్వాధీనంలో తెలిసిన విషయాలను తెలియచేస్తూ గౌరవ సభ్యులకు గవర్నమెంటు నుండి 27-9-74 నాడు సమాధానం పంపబడింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం:— వేంకటేశ్వరరావు అనే డిమాన్‌స్ట్రేటర్ ప్రజలను పీడిస్తున్నాడు అని 28-1-74 న పిటిషన్ పెడితే దానిపై విచారణ జరగలేదు. 13-4-74 న విచారణ జరిపిన ఆఫీసర్ ట్రాన్స్‌ఫర్ అయి రెండో ఆయన జాయిన్ అయేలోపు యాంటీ డేట్ వేసి పర్మిట్ ఇచ్చి 20, 30 వేలు సంపాదించాడు. ఫలానా ఫలానా డిపోలకు అమ్మాడని లక్ష్మీ ఫెర్టిలైజర్స్, వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్, కోల్ సొసైటీ ద్వారా అమ్మారని బిల్లు రసీదు నెంబరుతో సహా ఇచ్చాను మరిపూడి మారేడుకాయ చేసట్లుగా ఫాల్స్ రిపోర్టు ఇచ్చారు. అదే విషయం కాలెక్షన్ 703లో ఆగస్టులో డిస్కషన్‌కు వచ్చింది. మూడురోజులలో 9 లక్షల ఎరువులు అమ్మారన్నారు. మేము రసీదులతో సహా ఇచ్చాము. ప్రూవ్ కాలేదనడం ధారుణంగా వుంది. వి.ఎల్. డబ్లియు నుండి పైవరకూ పంచుకొనే డిపార్టుమెంటు కనుక దీనిని డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ కాక పోలీసుల చేత ఎంక్వయిరీ చేయిస్తారా?

(శ్రీ) జె. చొక్కారావు:—అధ్యక్షా, అతనిని 15 నాడు ట్రాన్స్‌ఫర్ చేయగా 19 10 a.m, డము అయింది, 16 నాడు చార్జి యిచ్చాడు. అదివరకు వున్న డేట్స్‌లో వున్న రికార్డును కూడా సీజ్ చేసి కలెక్టరు గారు డిస్ట్రిక్టువైడ్ సాక్ష్యం తీసుకోవడము జరిగింది. యాంటి డేట్స్ మీద యిచ్చినట్లు లేదు. ప్రొసీజరు సరిగా ఫాలో కాలేదని డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ వేసి అతనిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేశారు. అతని యింక్రిమెంటు ఆపాలని కలెక్టరు నిర్ణయం తీసుకున్నారు. ఈ విచారణయే గాకుండా గౌరవసభ్యులతో మాట్లాడి అతని మీద యాక్షన్ తీసుకోడానికి వుంటే లేకపోతే ప్రభుత్వం ఏదైనా ఎంక్వయిరీ చేయవలసి వుంటే చూస్తాను.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ:—ఆదివరకు యీ హౌస్‌లో యిలాంటి చర్చ వచ్చినప్పుడు ఏదైనా గౌరవసభ్యులు పిటిషన్ పంపిస్తే ఎంక్వయిరీ ఆఫీసర్ ఆ గౌరవ సభ్యులను పిలిచి వారి ఎవిడెన్స్ తీసుకోవాలని చెప్పారు. ఈ కేసులో గౌరవ సభ్యుల ఎవిడెన్స్ తీసుకున్నారా? వారు యిచ్చినటువంటి స్పెసిఫిక్ కేసు ఎంక్వయిరీతో రుజువు కాలేదా? వారిని పిలువాలి అనేది అబ్జర్వ్ చేశారా?

(శ్రీ) జె. చొక్కారావు:—గౌరవ సభ్యులకు తెలిపినట్లు నావద్ద రికార్డు లేదు. బహుశః తెలుపకపోతే ముందు మాత్రం గౌరవ సభ్యులు యిచ్చినప్పుడు తు.చ. తప్పకుండా అమలు చేయాలని ఆదేశాలు యిస్తాము.

(శ్రీ) ఎన్. వెంకటరత్నం:—ఏదో చర్చ చేసి ఏదో చేస్తామని తాపీగా మంత్రి గారు సమాధానము చెబుతున్నారు. ప్రొసీజర్ ఫాలో కాలేదని స్పష్టంగా చెబుతున్నారు. డీటేల్స్ డేట్స్‌తో వారి పంపాను. స్టాక్ రిజిస్టర్స్‌ను సీజ్

చేయడము గాని పరిశీలన చేయడము గాని జరుగలేదు. ఏ రోజు ఎంత వచ్చింది డీటేల్స్ తెలిసిపోతాయి రిజిస్టర్స్ సీజ్ చేయమని చెప్పడం జరిగింది. మాకు తెలియకుండా ఎంక్వయిరీ జరిగింది. ఆ ప్రొసీజరల్ డిఫెక్ట్స్ ఏమిటో చెప్ప మనండి.

శ్రీ జె చొక్కారావు :—ప్రివియస్ డేట్స్‌లో కూడా ఎప్పుడు ఎప్పుడు పర్మిట్స్ యిచ్చారో డీటేల్స్ చూచినట్లు కలెక్టర్ గారి రిపోర్టు వల్ల తెలుస్తున్నది. డిపార్టుమెంటల్ పద్ధతినే చేశారనీ గాదు, కలెక్టర్ గారి రిపోర్టు ప్రతి పేరగ్రాఫ్ చదివితే రికార్డు చూడడం ఎవరెవరికి ఎప్పుడు పర్మిట్ యిచ్చారో ఆ రైతుల వాజ్మూలం తీసుకున్నట్లు కూడా వుంది. సాక్ష్యాలు తీసుకోవడములో ఏమైనా గోల్‌మాల్ జరిగి ఎంక్వయిరీలో ఏమైనా డిఫెక్టు వుండవచ్చు. గౌరవసభ్యులతో చర్చిస్తాను, యింకేమైనా యిర్రెగ్యులారిటీస్ వుంటే ఫర్దర్ ఎంక్వయిరీ అవసర ముంటే చేయిస్తాననే వుద్దేశ్యముతో మనవి చేయడము జరిగింది. ప్రొసీజర్‌కు వ్యతిరేకం అంటే యీ పర్మిట్స్ యిచ్చేటప్పుడు కలెక్టర్ యొక్క ఆదేశాలు, డిస్ట్రిబ్యూటింగ్ అథారిటీ ఎప్రూవల్ పొంది పర్మిట్ యివ్వాలనే ఆదేశాన్ని ఆయన వుల్లంఘించాడు ఆయన డిపార్టుమెంటల్ ప్రొసీజర్‌కు విరుద్ధంగా పోయాడని యీ ఎంక్వయిరీలో తేలింది.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—మంత్రులు ఎప్పుడు ఏదైనా స్పెసిఫిక్‌గా చెప్పునుంటారు ఈ కేసులో స్పెసిఫిక్‌గా యిట్లా యిచ్చాడని తేదీలు అవి అన్ని యిస్తే కూడా అదేదో చేయబోతున్నామని చెబుతున్నారు. వేగ్‌గా మినిస్టర్స్ వస్తే స్పెసిఫిక్‌గా వారి ఏమి లాభము వుంది? ఇకముందు అలా చేయమని ఒప్పుకుంటారా?

శ్రీ జె చొక్కారావు :—స్పెసిఫిక్‌గా చెప్పాను, సీజ్ చేసి ప్రతి డేట్‌లో ఎలా పర్మిట్ యిచ్చింది చూశారని అయినా గౌరవసభ్యులు అలా రిమార్క్ చేస్తే మాకు రక్షణ ఎట్లా చెప్పండి.

శ్రీ సి. వి కె. రావు :—అధ్యక్షా, గుంటూరులో ఫర్టిలైజర్స్ డిస్ట్రిబ్యూషన్ ఎంత అవకతవకలుగా వుందో మంత్రి గారికి యీ వుదాహరణలు చాలు అనుకుంటాను. మంత్రి గారు గుంటూరులో ప్రత్తి వుత్పత్తిదారుల సభలో వుపన్యసించే సమయములో స్వయంగా విన్నారు; ఏ విధంగా వారు యిబ్బందులు పడుతున్నారో. దానికి సుస్పష్టమైన కార్యక్రమం లేకుండా మమ్ములను తృప్తిపరచడానికి ప్రొసీజరల్ ర్యాంగిల్ ఏదో చెప్పారు, ప్రజలు అడిగితే మీటింగుల నుండి పారిపోతున్నారు, మేము అడిగితే మెత్తగా చెబుతున్నారు, ఫర్టిలైజర్స్ గురించి ఒక సుస్పష్టమైన కార్యక్రమం చేయాలని వుందా?

శ్రీ జె చొక్కారావు :—పారిపోయే సమస్య లేదు. రైతులను కన్విన్స్ చేయడం జరిగింది. గుంటూరులో సెకెండ్ క్రాప్‌కు ప్రతి రైతు తృప్తికరంగా వున్నాడు. గౌరవ సభ్యులు వ్యవహారాలు తెలుసుకోడానికి ఏదైనా జిల్లాకు పోయి అక్కడి వారిని సంప్రదించి అటువంటి అభిప్రాయానికి రావాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—గుంటూరు జిల్లాలో ఎరువుల డిస్ట్రిబ్యూషన్‌లో అవకతవకలు వున్నాయని మంత్రి గారి దృష్టికి వచ్చినప్పుడు విచారణ పూర్తి కాక ముందే అక్కడ ఎన్‌మాస్‌గా డిమాన్‌స్ట్రేటర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. రిసర్చ్‌లో వున్న వారిని కూడా చేస్తున్నారు. యీ అక్రమాలు అన్నిటికి పైన వున్న డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏమీ నేరం చేయలేదా ? వీరిని మాత్రమే వైజాగ్, (శ్రీ)కాకుళముకు ఎందుకు ఎన్‌మాస్‌గా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు ?

(శ్రీ) జె చొక్కారావు :—ఫర్టిలైజర్స్ విషయములో గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎక్కడైనా లోపాలు వుంటే సవరించబడతాయి. కాని డిపార్టుమెంటువారు అడ్మినిస్ట్రేటివ్ అవసరాల దృష్ట్యా ఎక్కడ ఎవరిని ట్రాన్స్‌ఫర్ చేయాలనేది నిర్ణయం చేయడం జరిగింది.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—విచారణ పెట్టకుండా ఏమి నేరము చేశారనేది తెలియకుండా ఎన్‌మాస్‌గా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. దానికి హెడ్‌గా వున్నతను బాధ్యుడు అయినప్పుడు అతనిని ఎందుకు చేయడం లేదు.

(జవాబు లేదు)

DISTRIBUTION OF FERTILISERS TO THE RYOTS THROUGH AGRICULTURAL FARMERS CO-OPERATIVE SOCIETIES

125—

* 5725 Q.—Sri Peter Paul Chukka (Prathipadu) :—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether the system of distributing fertilisers to ryots though Agricultural Farmers' Co-operative Societies is in vogue in our State ;

(b) if so, the number of Agricultural Farmers' Co-operative Societies in our State to which fertilisers were given ; and

(c) the number of members of those Co-operative Societies who had been provided with fertilisers ?

(a) The distribution of pool fertilizers is done by the Agriculture Department through Agricultural Depots. The non-pool fertilizers are distributed by the private dealers and Co-operatives. The non-pool fertilizers procured by the Andhra Pradesh State Co-operative Marketing Federation, are distributed to farmers though Agricultural Co-operative Credit Societies.

(b) The number of Primary Agricultural Co-operative Societies which have obtained allotments of non-pool fertilizers from the Federation during October, November and December, 1974 are the following:

October, 1974	125
November, 1974	33
Decembe 1974	131

(c) The Agricultural Co-operative Societies which are allotted fertilizers for distribution by the Andhra Pradesh State Co operative Marketing Federation are acting as retailers at the village level. According to the procedure in vogue these societies distribute fertilisers, to all card/permit holders in villages, irrespective of the fact whether they are members or not. Hence, the actual number of members of Co operatives who have received fertilizers is not available.

(ఎ) పూల్ రసాయనిక ఎరువుల పంపిణీని వ్యవసాయ శాఖ, వ్యవసాయ డిపోల ద్వారా నిర్వహిస్తున్నది. నాన్-పూల్ రసాయనిక ఎరువులను ప్రైవేటు డీలర్లు, సహకార సంఘాలు పంపిణీ చేస్తున్నాయి అంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు ఫెడరేషను నేకరించిన నాన్-పూల్ రసాయనిక ఎరువులు వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు పంపిణి చేయబడుతున్నాయి.

(బి) 1974 ఆక్టోబరు, నవంబరు, డిశంబరు మాసాలలో ఫెడరేషను నుండి నాన్-పూల్ రసాయనిక ఎరువుల కేటాయింపులు పొందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సంఖ్య యీ దిగువ విధంగా వున్నది. ఆక్టోబరు 1974-125, నవంబరు, 1974-88, డిశండిరు, 1974-121.

(సి) అంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు ఫెడరేషనుచే పంపిణి చేయ రసాయనిక ఎరువులు కేటాయింపు పొందే వ్యవసాయ సహకార సంఘాలు గ్రామ స్థాయిలో చిల్లరవర్తకులుగా వ్యవహరిస్తున్నాయి. అమలువందున్న విధానం ప్రకారం, యీ సంఘాలు గ్రామాలలో కార్డు హోల్డులగల వారందరికి, వారు సభ్యులా కారా అనే విషయముతో నిమిత్తం లేకుండా రసాయనిక ఎరువులు పంపిణి చేస్తాయి. అందుచేత రసాయనిక ఎరువులు తీసికొన్న సహకార సంఘాల సభ్యుల వాస్తవ సంఖ్య లభ్యం కాలేదు.

(శ్రీ) సి పీటర్ పాల్ :—అధ్యక్ష, ప్రజాస్వామ్యములో సహకార సంఘాల ప్రాముఖ్యం చాలా వుంది. ఆగ్రికల్చరల్ సహకార సంఘాలు రైతులకు ఎంతో ఉపకారంగా వుంటాయి. ఫెడరేషన్ నుండి సహకార సంఘాలకు ఎరువులు యిచ్చారు, ఆ సహకార సంఘాల నుండి కావలసిన విధంగా అధికారులు రైతులకు వెంటనే డిస్ట్రిబ్యూట్ చేసి ఆ గ్రామాలలో ఉపయోగించకుండా చేస్తున్నారు. ప్రభుత్వ దృష్టికి వస్తే యిటువంటి వాటి విషయములో ఎటువంటి యాక్షన్ తీసుకున్నారు ?

(శ్రీ) జె. చొక్కారావు :—సహకార సంఘాలలో స్టాకు వున్నప్పుడు రైతులకు తొందరగా డిస్ట్రిబ్యూట్ చేయాలని ఆదేశాలు వున్నవి, ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అ విషయం చెబుతూ పరిశీలిస్తూ వుంది

(శ్రీ) సి. పీటర్ పాల్ :—నేను పర్సనల్‌గా టెలిగ్రాం యిచ్చాను అగ్రికల్చర్ మినిస్టరుగారికి. ప్రతిపాడు తాలూకాలో అన్నవరపు సహకార సంఘమురైతులకు డిస్ట్రిబ్యూట్ చేయనందువల్ల ఆ వూరులో వున్న రైతులు వేరే పక్కడికో వెళ్ళి దూరము నుండి తెచ్చుకొనే పరిస్థితులు వున్నవి. దాని గురించి ఏమి చర్య తీసుకున్నారు ?

(శ్రీ జె. చొక్కారావు:—దానికి సంబంధించి ప్రత్యేక ప్రశ్న వేస్తే సమాధానము చెబుతాను.

(శ్రీ యం. ఓంకార్:—గ్రామ సహకార సంఘాలు ఎరువులు సప్లయి చేసే దాని గురించి ఏమి ప్రొసీజరు వుంది? నా నియోజకవర్గములో దుగ్గంటి అనే గ్రామానికి సంబంధించి అప్లయి చేస్తే యీనాటి వరకు లైసెన్సు రాలేదు. దాని మార్గము ఏమిటో చెబుతారా?

(శ్రీ జె. చొక్కారావు:—అది ఈ ప్రశ్నకు సంబంధం లేదు. ఎక్కడైనా 9-20 a.m.
లైసెన్సు కావాలని అంటే డిప్యూటి డైరెక్టరును అడిగే ప్రొసీజరు ఉంటుంది.

(శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ):— ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ ఫెడరేషనువారు ఫెర్టిలైజర్సు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీలకు ఇస్తున్నారు. వారు ముఖా తగాదాలతోను, ఆశ్రిత పక్షపాతంతోను, బంధు ప్రీతితోను వ్యవహరిస్తున్నారు. ఇటువంటివి అనేక కంప్లయింట్సు వచ్చిన దృష్ట్యా అటువంటి వాటిద్వారా ఇవ్వకుండానే వేరే రంగంలో ఇచ్చేదానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ జె. చొక్కారావు:—ఎక్కడైనా కంప్లయింట్సు ఉంటే విచారణ చేయిస్తాము. జనరల్‌గా చెప్పడం కష్టం.

(శ్రీ సుబ్బారెడ్డి:—సహకార రంగాల ద్వారా ఎరువుల పంపకం అంటే అవినీతిని మనం ప్రోత్సహించడం అవుతున్నది. ఇవి ముఖా తత్వాలతో నడుస్తున్నాయి. కాబట్టి సహకార రంగాల ద్వారా కాకుండా డీలర్సు ద్వారా పంపకం జరిగేట్లు చూస్తారా?

(శ్రీ జె. చొక్కారావు:— సహకార రంగాలను ప్రోత్సహించాలనే మన ఉద్దేశం. ఎక్కడైనా లోపాలు ఉంటే కఠినమైన చర్యలు తీసుకుంటాము. ఏమైనా కంప్లయింట్సు ఉంటే అది సహకార శాఖకు సంబంధించినది కాబట్టి— ఆ శాఖ చూస్తుంది.

* (శ్రీ జి. కోటయ్య (చీరాల):—పూల్ ద్వారా పంపిణీ చేస్తున్నటువంటి ఎరువుల పేర్లు ఏమిటి? నాన్‌పూల్ ద్వారా పంపిణీ చేస్తున్నటువంటి ఎరువుల పేర్లు ఏమిటి?

(శ్రీ జె. చొక్కారావు:— పూల్ ద్వారా అంటే మనకు బయటనుంచి వచ్చేటటువంటి ఎరువులు నాన్‌పూల్ అంటే మన దేశంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు.

* (శ్రీ జి. కోటయ్య:— వాటి పేర్లు ఏమిటి?

మిస్టర్ స్పీకర్:— ఆ ఇన్‌ఫర్మేషను లేదు.

(శ్రీ మహమ్మద్ రజాబలీ:— ఇప్పటివరకు సహకార రంగాల ద్వారా ఇచ్చినటువంటి ఎరువులు సక్రమంగా డిస్ట్రిబ్యూషను అయినవా? కాజేసిన సంఘాల పేర్లు ఏమిటి? అలాగ కాజేసిన సంఘాలెన్ని?

(శ్రీ) జె. చొక్కారావు:— సహకార సంఘాల గురించి ఆ మంత్రిగారిని అడిగితే బాగుంటుంది. ఎక్కడైనా కంప్లయింటు వస్తే చర్య తీసుకుంటాము.

(శ్రీ) మహమ్మద్ రజాబలీ:— ఎక్కడైనా ఫ్రాడ్ జరిగిందా ?

మిస్టర్ స్పీకర్:— అది వారికి తెలియదు

SAROJINI MEMORIAL COMMITTEE FOR SAROJINI DEVI HOSPITAL, HYDERABAD

126—

*4800-(L) Q.— Sarvasri B. Ramasarma, M. Nagi Reddy, and Mohd Rajab Ali:—Will the Minister for Health and Medical be pleased to state·

(a) whether it is a fact that Sarojini Memorial Committee was set up in 1968 in the Sarojini Devi Hospital, Hyderabad;

(b) whether it is also a fact that the construction of a children's ward under the management of the said Memorial committee was proposed;

(c) the amount of donations collected from the public for the construction of the said ward and the Bank in which the said amount was deposited;

(d) the amount spent for the construction of this ward;

(e) whether it is a fact that money was misappropriated during the construction of this ward;

(f) the action taken against the officer responsible therefor; and

(g) whether the particulars relating to this be placed on the Table of the House ?

The Minister for Health and Medical (Sri K. Rajamallu):

(a) A non-Government Sarojini Naidu Commemoration Committee was formed in May, 1967 but not in 1968.

(b) Yes Sir.

(c) Rs. 2,04,962.56. The amount was kept in Andhra Bank and Syndicate Bank.

(d) Rs. 1.95,868.34 excluding centage charges. Out of this Rs. 1 5 lakhs was from the donation and the balance from Government funds.

(e) No case of misappropriation of funds has come to the notice of the Government,

(f) and (g) Do not arise.

(శ్రీ) బి. రామశర్మ:— సుమారు 2 లక్షలపైన విరాళాలు వసూలు అయినాయని చెప్పారు. 1,95,000 రూ.లు ఖర్చు అయిందని చెప్పారు. మిగిలిన డబ్బు బ్యాంకులలో ఉన్నదా ?

*శ్రీ కె. రాజమల్లు:—ఇంకో 12 వేల రూ.లు వార్డుకు కాట్సు కొనడానికి ఇచ్చారు. మిగతా 12 వేలు సరోజినీనాయుడుగారి స్టాట్యూ కొనడానికి ఇచ్చారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇవ్వడమేమిటి ? కాని బిల్లు పే చేస్తారు. ఇచ్చామంటున్నారు - ఎవరికి ఇచ్చారు ?

*శ్రీ కె. రాజమల్లు:— ఇవ్వడం కాదు డబ్బు అయింది అని చెబుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:— కొనడానికి ఇచ్చారని చెబుతున్నారు ?

*శ్రీ కె. రాజమల్లు:— వాటి ఖరీదు ఇచ్చారు.

శ్రీ సి. వి. కె. రావు:—ఇంకొక వెయ్యి ఉండాలి. అది ఎక్కడ పెట్టారు ?

*శ్రీ కె. రాజమల్లు:— ఏమీ లేదు.

RIGHT SIDE DRAIN OF RAIVUS CANAL IN KRISHNA DISTRICT

127—

*5116 Q.— Sri A. Bhaskara Rao:— Will the Minister for Medium Irrigation be pleased to state:

(a) whether the work of digging the right side drain of raivus Canal in Krishna district has been commenced;

(b) the estimated expenditure for the said drain;

(c) the extent of work done so far;

(d) the reasons for not completing the work within the Scheduled time;

(e) whether it is not a fact that the ayacut lands of Kolavennu Neppalle, Kunderu and other villages have been submerged in the flood waters of raivus canal; and

(f) the time by which the digging work will be completed?

Sri V. Krishnamurthy Naidu:— (a) Yes Sir.

(b) The estimated cost of works is Rs. 10.52 lakhs.

(c) The value of work done so far is Rs. I.57 lakhs;

(d) The work could not be completed within the scheduled time, due to land acquisition difficulties from the ryots of Kunderu and Kolavennu villages.

(e) Yes Sir.

(f) The work is expected to be completed by end of 6/75.

శ్రీ ఎ. భాస్కరరావు :—కంపల్సరీ ఎక్విజిషను నోటీసులు ఇవ్వకపోవడమే ప్రధాన కారణం. షెడ్యూల్సు ప్రైములో పూర్తి కాకపోవడానికి. ఇలాంటి ప్రాజెయిన్సు ప్రారంభించేప్పుడు మనం కంపన్సేషను ఇవ్వాలని అనుకుంటే ముందు కంపల్సరీ ఎక్విజిషను ఇవ్వకుండా మధ్యలో ఆపివేస్తే దానివల్ల వచ్చే నష్టాన్ని ప్రభుత్వం భరించవలసి ఉంటుంది. ఇకముందైనా ఇలాంటివి జరుగకుండా

చూస్తారా? ఇంతవరకు నోటీసులు జారీ చేయబడలేదు. ఈ సంవత్సరం మే నాటికి కంప్లీటు చేసే ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—జూన్ కు కంప్లీటు చేస్తాము. ప్రొసీజరల్ డిలేతప్ప ఎవరిలోపంకాదు. లాండు రిక్విజిషనుకు వచ్చాము. ఇప్పుడు రిక్విషను ఇవ్వాలి. నోటీసులు ఇచ్చిన తరువాత డాకుమెంట్సు తయారు చేయాలి. పబ్లిష్ చేయాలి. ఎక్విజిషను కూడాతొందరగా జరుగుతుంది. దీనికి ఈ సంవత్సరం డబ్బు కేటాయించడం జరిగింది. మొత్తం డబ్బులో లాండు ఎక్విజిషనుకు 7.10 లక్షలు. cost of work is 2 lakhs అందులో 50% వర్కు అయిపోయింది. మిగతా వర్కు జరుగుతున్నది కంపన్‌సేషను కూడా తొందరగా ఇవ్వడానికి చూస్తాము

9-30 a.m.

* శ్రీ కె. సోమేశ్వరరావు (నిడుమోలు) :—కంపల్సరీ ఎక్విజిషను నోటీసులు ఇస్తేనే కాని పని ప్రారంభించరని అంటున్నారు. ఇంతకు ముందు కంపల్సరీ ఎక్విజిషను నోటీసులు లేకుండా పని ప్రారంభించారు. అటువంటి వారికి అసలు నష్టపరిహారం ఇవ్వలేదు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—మొత్తంపైన ప్రొసీజరల్ డిలే జరిగింది. తొందరగా జరిగేట్లు చూస్తాము.

re : Question No. 128.

శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి:-అధ్యక్షా, అసలు క్వశ్చన్ వేసిన మెంబరు నేను అడగను అంటున్నాడు. ఇంకొక మెంబరు నేను అడుగుతాను అంటున్నాడు. దానిమీద మీరు ఏమి నిర్ణయిస్తారు?

Mr. Speaker:— The Member is here and he is not pressing.

Sri Kudipudi Prabhakar Rao:— If the Member is present and even if he did not press, it must be answered. There may not be any supplementaries.

Sri V.Sri Krishna :— There is a rule on this.

Mr. Speaker;— when the Member is in the House, he has got the right to withdraw it.

Sri Kudipudi Prabhakar Rao:—After the question is printed it becomes the property of the House.

Srl C.V.K.Rao:— Why did the Member put the question and he is not pressing now. How is he satisfied before the Minister replied?

Sri V.Srikrihna:—Let the Hon'ble Member sit on the other side and put the question.

Sri B. Yella Reddy:— Sir, I do notput this Question. I request that next Question may be taken up.

(శ్రీ సి దాస్ (సత్యవేడు):— అధ్యక్షా, పార్లమెంట్‌లో ఏ సభ్యుడైతే ప్రశ్న అడుగుతాడో అతడు హాజరు కాకపోయిన ఎలా చేయరు ఆ పద్ధతి అవలంబిస్తారా?

Mr. Speaker:—I will read out Rule 46; it will make the matter clear:

"When the time for asking questions arrives, the Speaker shall call successively each member in whose name a questions appears on the list of questions,

(2) The member so called shall rise in his place unless he states that it is not his intention to ask the question standing his name, he shall ask the question by reference to its number on the list of questions.

Again;

" If a member in whose name it stands is absent, the Speaker. at the request of any member, may.....direct that the answer to it be given".

But, here, the member is present, and it is not his intention to ask the question.

Therefore, no other member, present, is allowed to put this Question.

Sri K. Prabhaker Rao:— when once a question is put it is a public document, it is the property of the House. Even if the Member is not going to put supplementaries, the Minister has got to reply to the main question. There are precedents.

Mr. Speaker:— I am not very much concerned with precedents when the Rule is so clear. I cannot allow any other member to put this question.

Sri K. Prabhakar Rao:— The Hon'ble Minister has got to answer.

Mr. Speaker :—I have made it clear. I do not allow this Question. We shall take up next question No. 129.

Royalty for 'AVRO' Patent

129—

* 5036 Q.—Sri Nallapareddi Sreenivasulreddi;—Will the Minister for Power be pleased to state :

(a) whether it is a fact that the A. P. State Electricity Board has approved the payment of Royalty to Sri A. Venkateswara Rao for his 'AVRO' Patent in the manufacture of prestressed concrete poles and if so the amount involved.

(b) whether the APSE Board has been manufacturing the said poles according to universally accepted engineering designs and specification;

(c) whether it is a fact that the 'AVRO" patent is a ditto copy of the concrete development company for the manufacture of pre-stressed structures and if so, how the Royalty is proposed to be paid ; and

(d) whether it is a fact that due to defective design of poles the Board has suffered a loss of more than Rs. 15 lakhs by way of breakage of thousands of poles during the past eight years and if so whether investigation has been made in the matter ?

Sri G. Rajaram ;— (The Minister for Power) (a) the Board resolved to pay the following amounts as an incentive but not as royalty to Sri A. Venkateswara Rao, Superintending to Enginere, Electrical, for utilising some of the features of his patent in the manufacture of Pre-stressed Cement Concrete Poles :

(i) A lumpsum amount of Rs. 10,000 as an incentive award for the initiative shown in developing a cheap design successfully for the manufacture of pre-stressed cement concrete poles.

(ii) A lumpsum amount of Rs. 16,950 in three equal annual instalments commencing from the current financial year, i. e. 1974-75, subject to the following conditions :

(a) No further claim should be put up to the Board by Sri A. Venkateswara Rao ; and

(b) The Board should be free to utilise his patent without any limitation regarding number and time ;

(b) The Pre-Stressed Cement-Concrete Poles are being manufactured by the Board based on certain features of the Design & patent evolved by Sri A. Venkateswara Rao.

(c) Yes, Sir. But as the patent evolved by Sri A. Venkateswara Rao has been approved by the Controller of Patents & Designs, calcutta, the board is not in a position to question it. The amount proposed to be paid is not in the shape of royalty but it is in the shape of an incentive to the Board's employee who has made a lot of studies in pre stressed concrete and evolved a patent for the manufacture of the pre Strassed Cement Concrete Poles.

(d) No, Sir,The Board has only adopted certain features of the design and patent evolved by Sri A. Venkateswara Rao apart from the usual technique followed by the Board and as such, there is no loss on account of and defective design. But, however, may be some breakes in the process of manufacture, say about 1 whatever design is adopted.

10-50 a.m. పడుతున్నాడు కనుక రైతుకు గిట్టుబాటు అయేవిధంగా రేటుపెంచాలని కోరడం జరిగింది. గత సంవత్సరములో ఈ రకంగా ముఖ్య మంత్రిగారికి వ్యవసాయ శాఖ మంత్రిగారికి మేము మెమొరాండం యివ్వడం జరిగింది. వారు కూర్చుని గర్భ

నేలల్లో పండే పొగాకుకు క్వింటాలుకు 950 రూపాయలు నల్లరేగడిలో దానికి 650 రూపాయలు నిర్ణయించడం జరిగింది. కంపెనీ యార్డుకు తీసుకువెళ్ళిన తరువాత రైతుకు ఆ రకమైన ధర చెల్లించడం లేదు ఏడవ తేదీన కూర్చుని మళ్ళీ యీ రేట్సును మొదటి గ్రేడ్‌కు 1,125 రూపాయలు నల్లరేగడి భూములు అయితే ఫస్ట్ గ్రేడ్‌కు 800 రూపాయలు నిర్ణయించినట్లు పేపర్సులో చూడడం జరిగింది. ఈ పొగాకులో 1, 2, 3 గ్రేడ్సు అని వుంటవి. కంపెనీవారు ఒక బేల్‌కు మాత్రం ఆ రేటు వేసి మిగతా వాటికి వారి యిష్టం వచ్చినట్లు వేస్తూ రైతుకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారు రైతు క్షేమము కోరి మొన్న ఏడవ తేదీనాడు చేసిన నిర్ణయాన్నీ విడనాడి రెడ్ సాయిల్‌లో క్వింటాలుకు 1,500, బ్లాక్ సాయిల్‌లో వేయి రూపాయలు గ్రేడువారీగా తప్పనిసరిగా కొనే ఏర్పాటు చేయాలని కంపెనీ వారికి మరొకసారి హెచ్చరిక చేయాలని కోరుతున్నాను దీని మీద ముఖ్యమంత్రిగారు గాని వ్యవసాయ శాఖ మంత్రి గారు గాని ఒక స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, ఉభయ గోదావరి జిల్లాలలో రెడ్ సాయిల్స్‌లో ఎక్కువగా పొగాకు వేస్తూ వుంటారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో బ్లాకు సాయిల్ ఎక్కువగా వుంటుంది. దానికి అయ్యే ఖర్చుల గురించి వెంకటరావుగారు చెప్పారు, వారు స్వయంగా రైతు, రైతులు పడుతున్న బాధ వారికి తెలుసు. ఆ ఫిగర్స్ గురించి మంత్రిగారు కాంట్రడిక్ట్ చేయడానికి వీలు లేదు. ప్రత్యేకంగా పొగాకు పండించడానికి రైతులు ఎంత బాధపడుతున్నారనేది తమకు తెలియనిది గాదు. ఎరువులు దొరకడం లేదు. నీరు దొరకడం లేదు, ఎలక్ట్రిక్ మోటారు పెట్టి నీరు తీసుకుందామంటే రోస్టర్ సిస్టం అని పెట్టారు దానివల్ల ఫిక్స్‌డ్ అవర్సులోనే నీరు తీసుకోడానికి వీలుంది. లైటు సాయిల్స్‌కు, రెడ్ సాయిల్స్‌కు కంటిన్యుయస్‌గా 24 అవర్సు నీరు పెట్టుకుంటే తప్ప లాభము లేదు. యిన్ని బాధలు పడి మొక్కలు పెంచుతుంటే రెడీ సాయిల్‌లో 1/3 గజం, బ్లాకు సాయిల్‌లో అడుగు కంటే పెరగడం లేదు దానిని బట్టి యీల్డు ఎంత వస్తుందో ఆలోచించండి 150 కే. జీ. లు వచ్చేవి వున్నవి. అంత కష్టపడి ఖర్చు పెట్టి పండించిన దానికి మార్కెట్ చూపించవలసిన బాధ్యత మన మీద వుంది. దాని గురించి ప్రభుత్వం ఆలోచించాలి. టుబాకో గ్రోవర్స్ మొనాపలి సిస్టము క్రింద వుంది. రాష్ట్రము మొత్తం మీద నాలుగైదు కంపెనీలు మొనాపలైజ్ చేస్తున్నాయి. ఐ ఎల్.టి.డి. నవభారత్ కంపెనీ లాంటివి మొనాపలిస్టుగా వుంటున్నాయి. వారందరు కలసి మార్కెట్‌లో పొగాకు ఎంత రేటు అనుకుంటే అంతే వుంటుంది. గ్రేడ్ వన్‌కు వంద రూపాయలు చేయాలంటే చేయగలరు, వేయి చేయాలన్నా చేయగలరు. ఆ రకంగా వారు మార్కెట్‌ను కంట్రోలు చేస్తూ వుంటే ప్రభుత్వము చూస్తూ వూరుకోవలసిందేనా? ఈ గ్రోయర్స్‌తో ఈనాడు ఒక ఒప్పందం జరిగిందని పేపరులో చూశాము, అది రియాలిస్టిక్ ఒప్పందం గాదు. ఖర్చులు చూపించాము. యిప్పటికి కూడా రైతు నష్టపోయేది వుంది. ప్రభుత్వం

కంపెనీ వారిని పిలిచి రేట్సును పెంచవలసిన అవసరం వుంది. బ్లాకు సాయిల్ కనీసం వేయి రూపాయలు రేటు యివ్వకపోతే రైతుకు గిట్టుబాటు గాదు. ప్రతి సంవత్సరం రైతులు గొడవ పెట్టడం, ప్రభుత్వం ఏదో చెప్పడం ఆ సంవత్సరం అట్లా గడిచిపోవడం జరుగుతున్నది. పోతే టుబాకో బోర్డు పెడతామని గత పది సంవత్సరాల నుండి చెబుతున్నారు. రఘురామయ్య గారు మా ప్రాంతం వచ్చినప్పుడల్లా చెబుతారు, ఢిల్లీకి పోయిన తరువాత ఆలోచించినట్లు కన్పించదు. బోర్డు నిర్మాణం చేయడానికి ఎందుకు ఆలస్యం జరుగుతున్నదో తెలియడం లేదు. దానివల్ల ప్రభుత్వానికి లాభమే గాని నష్టం ఏమీలేదు. దానివల్ల ధరల స్థిరీకరణ జరుగుతుంది ఆ పాలసీకి స్టేట్ గవర్నమెంట్ అంగీకరించింది అనుకుంటాను. అటువంటప్పుడు దాని కానిస్టిట్యూట్ చేయడానికి ఎందుకు ఆలస్యం జరుగుతున్నదో తెలియడం లేదు. ఇంతవరకు నిర్ణయించినటువంటి ధరలు న్యాయమైనవి కావు. పొగాకు కంపెనీలను పిలిచి ధరలు పెంచవలసిన అవసరం వుంది. టుబాకో బోర్డును వెంటనే కానిస్టిట్యూట్ చేయవలసిన అవసరం వుంది. దీని మీద మంత్రిగారు స్టేట్ మెంట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు:—అధ్యక్షా, నారుల విషయములో మొదట బావులలో నీరు లేకపోవడం తరువాత సెప్టెంబరు అక్టోబరులలో అధిక వర్షాలు పడడం, నారుమళ్లకు తెగుళ్లు రావడం, రక్షణ కార్యక్రమాలు చేపట్టినప్పటికి వర్షం వల్ల, ఫలితం యివ్వనందువల్ల, నారుమళ్లు పూర్తిగా రక్షింపబడలేదు. అందువల్ల నారుకు ధర విపరీతంగా పెరిగిన మాట వాస్తవం. ఈ సంవత్సరం వుత్పత్తి ధర కూడా పెరిగిన మాట యదార్థం. రైతుకు గిట్టుబాటు ధర సక్రమంగా వుండాలనే వుద్దేశముతో 7 వ తేదీ నాడు వర్తకుల ప్రతినిధులను రైతు ప్రతినిధులను పిలిచి నేను ఫైనాన్స్ మినిస్టరు గారు చాలా దీర్ఘంగా చర్చించిన తరువాత రైతు ప్రతినిధులు వర్తక ప్రతినిధులు ఒక అంగీకారానికి వచ్చారు అని గౌరవ సభ్యులకు చెబుతున్నాను. పోతే గౌరవసభ్యులు చెప్పినట్లు టుబాకో బోర్డు కావాలని చాలా కాలం నుండి రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము మీద వత్తిడి తెస్తున్నది. ఈ సంవత్సరం కూడా పార్లమెంటులో వెంటనే శాసనం తెచ్చి యీ బోర్డు నిర్మాణం చేయాలని అందులో మన ఆంధ్రప్రదేశ్ కు చెందిన వుత్పత్తిదారులకు ఎక్కువ ప్రాతినిధ్యం వుండాలని రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మొన్ననే కేంద్ర ప్రభుత్వము కూడా త్వరలోనే పార్లమెంటులో శాసనం చేస్తామని వుత్తరం కూడా వ్రాసింది. త్వరగా పార్లమెంటులో ఆ శాసనం చేసే దానికి రాష్ట్ర ప్రభుత్వము ప్రయత్నం చేస్తూ వుంది. అంతే గాకుండా దీనిని ప్రైవేటు వర్తకులు కొనుగోలు చేయడం కన్నా ఎస్.టి.సి. వారు కూడా కొనాలని రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము మీద వత్తిడి చేస్తూ వుంది. ఇంకా నిర్ణయం జరగలేదు. ఎస్.టి.సి. కొంటే వారికి కొంత నష్టం వస్తుందని చెబుతున్నారు. శాశ్వత పరిష్కారము కొరకు ప్రయివేటు వర్తకులకన్నా ఎస్. టి. సి. కొనాలని రాష్ట్ర ప్రభుత్వము వత్తిడి తెస్తున్నది

ఈసంవత్సరం మొన్న ఈనాడు రైతుల వర్తకుల సమావేశంలో నిర్ణయానికి వచ్చి నటువంటిది వన్-వి పొగాకుకు 850 రూ.లు ధర ఇవ్వడానికి నిర్ణయించబడింది. తక్కువ రకాల పొగాకుకు గిట్టుబాటు ధర యివ్వడానికి గతం సంవత్సరం కన్నా ఎక్కువగానే గిట్టుబాటు వుండేట్లు నిర్ణయించబడింది. ఫస్ట్ గ్రేడుకు మాత్రము ధర నిర్ణయించి 2, 3, 4 గ్రేడులకు కూడా ఎక్కువ ధర వుండాలని చేయడము జరిగింది. దీనికేమో గత సంవత్సరం కన్నా 22 శాతము పెరిగింది. క్రింది గ్రేడ్సుకు అంతకన్నా ఎక్కువ పర్సంటేజ్ పెంచాలని ఆ సమావేశములో నేను ఆర్థిక మంత్రి గారు ప్రతిపాదించడం, ఒక గ్రేడు నిర్ణయం అయి వుంటే మిగతా గ్రేడ్సుకు గిట్టుబాటు ధర యిస్తామని, దానికి వర్తకులు, రైతు ప్రతినిధులు నిర్ణయించుకోవడం, క్రింది గ్రేడ్సుకు ఎక్కువ గిట్టుబాటు ధర యిస్తామనడం, ఎంత పెంచాలి అనేది గాకుండా వదిలి వేయడం జరిగింది. ఏ రకంగా అయితే 22 శాతము వన్-వి కి పెంచామో అదే విధంగా పెంచాలని—క్వింటాల్‌కు 1120 చొప్పున వుండాలని—దానికన్నా తక్కువ రకం అయిన వాటికి క్రిందటి సంవత్సరము కన్నా ఎక్కువ ధర చెల్లించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

A price of Rs 850/-will be payable for lower quality, reasonable price will be paid which will be higher than that is paid last year and it will be remunerative to the grower. (2) In regard to levy an increased price of 22% over that paid last year, that similar levy will be payable on Tobacco. A similar percentage of increase has been allowed in the previous paragraph regarding the graded levy of cheap grade and an increase of price Rs. 1125 will be payable; for lower grade reasonably higher priee will be paid compared to the last year which will be remunerative to the grower. (3) If tobacco is a scheme in West Godavari, East Godavari area, a price of Rs. 820/- will be payable (4) for graded levy for West Godavari Rs. 20 extra is payable over Rs. 1125 as per the higher rate paid last year.

ఈ రకంగా 7 వ తేదీన జరిగిన సమావేశంలో ఒక నిర్ణయం జరిగింది. ఆ నిర్ణయం ప్రకారంగా ఉత్పత్తి చేసినటువంటి రైతులకు లాభం కలుగుతుందని ఆశిస్తున్నాము. గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం సేద్యపు విస్తీర్ణం కొంత తగ్గింది. ఉత్పత్తి కూడా తగ్గింది. నా వ్యక్తిగత అభిప్రాయమేమంటే-మార్కెట్ ధర పెరగకుండా ఉండదని అనుకొంటున్నాను. మొదట్లో కొంత ఇబ్బంది ఉన్నా రైతులు ధైర్యంగా అమ్మకుండా ఉండాలని కోరుతున్నాను. వర్తకులు ఇక్కడ ఇచ్చిన హామీలు అమలుచేస్తారని ఆశిస్తున్నాను. గౌరవసభ్యులు మొదటి గ్రేడుది తీసుకొని వెళితే వారు మరొక గ్రేడుకు ధర నిర్ణయిస్తున్నారని చెప్పారు. నేను, ఆర్థిక మంత్రిగారు ముఖ్యంగా ఈ గ్రేడ్సును గురించి రైతులకు చెప్పడం జరిగింది. వారు తక్కువధర ఇవ్వము అని వాగ్దానం చేయడం జరిగింది. ఇకముందు ఎట్లాగ ఉంటుందో ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తగు సహాయం చేయడంలో లోపం ఉండదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాము.

(శ్రీ) ఎన్. వెంకటరావు:—గత సంవత్సరం కూడా ఈ రకంగానే సమావేశం జరిపి రేట్లు పెంచడం జరిగింది. కాని ఆ కంపెనీలవారు మాత్రం ఏ రైతుకూ గిట్టుబాటు ధర ఇవ్వలేదు. రైతులకు వారు సక్రమమైన ధర ఇవ్వడం లేదు. మొదటి గ్రేడుది తీసుకొని వెళితే రెండవ గ్రేడుగా నిర్ణయిస్తున్నారు. దీనితో రైతు కష్టపడుతున్నాడు. కాబట్టి గ్రేడును నిర్ణయించడానికి ఒక ఆఫీసరును వేస్తే ఫలానా గ్రేడు వచ్చిందని రైతులకు కూడా తెలుస్తుంది. అది కంపెనీవారు రిజక్టు చేయడానికి అవకాశం ఉండదు. కాబట్టి ప్రభుత్వం అటువంటి ఆలోచన చేస్తుందా?

(శ్రీ) ఎన్. వెంకటరత్నం:—వర్తకులకు, రైతులకు అగ్రిమెంటు జరిగిందని మంత్రిగారు చెబుతున్నారు. ఆ రేటు చాలదు, అధికం చేయవలసిందిగా మేము కోరుతున్నాము. ఇప్పుడు జరిగినటువంటి అగ్రిమెంటు ప్రకారం వారు చేస్తారని గ్యారంటీ లేదు. వారు ఆ రేటు ఇవ్వడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది. ఇట్లాగ చేస్తారని ఆశించడం తప్ప చేస్తారని గ్యారంటీ లేదు. వారు బైండింగు అయ్యేట్లు ఒక శాసనం చేస్తే బాగుంటుంది. లాస్టు ఇయర్ కూడా అమలుపరచలేదు. అలాగే ఈ సంవత్సరంకూడా చేయకపోతే రైతులు ఏమీ చేయలేరు. ఇప్పుడు కరెంటు ఒక ఫిక్సెడ్ హవర్సులో ఉపయోగించుకోవాలని రోస్టర్ సిస్టమ్ పెట్టారు. దానివల్ల రెడ్ సాయిల్సుకు నష్టం జరుగుతుంది. రేటు తక్కువగా ఉంటే రైతులు అమ్మకుండా ఉండాలని మంత్రిగారు విజ్ఞాపన చేస్తున్నారు. అది ప్రాక్టికల్‌గా జరిగేది కాదు. అతను ఎంతో ఖర్చు పెట్టి చేసి తన దగ్గర ఉంచుకోలేడు. ఎక్కడో బాకీలు తెచ్చి చేస్తాడు కనుక అవి తీర్చవలసి ఉంటుంది, ఆ బాకీలు తీర్చుకొనడానికి రైతులు ఇచ్చి వేస్తున్నారు. లోయర్ రేటుకు అమ్మినా వెంటనే డబ్బు ఇప్పించడానికి, బకాయిలు ఇప్పించడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా?

(శ్రీ) జె. చొక్కారావు:—గ్రేడ్సులో పొరపాట్లు జరుగుతున్నాయని తెలిసి దాని విలువను బట్టి సరైన ధర ఇవ్వాలని ఆ సమావేశంలో సూచించాము. కాని ఈ సంవత్సరం అటువంటిది జరుగదని వారు హామీ ఇచ్చారు. ఒకవేళ ముందు అట్లాగే ఉంటే దానిమీద చర్చించాలనే విషయం ఆ సమావేశంలో వదిలి వేయడం జరిగింది. అది జాగ్రత్తగా చూడవలసి ఉంది. ఎక్కడైనా ఇటువంటి కంప్లయింట్సు వస్తే వ్యవసాయాధికారులను, జిల్లా కలెక్టరులను చూడమని ప్రభుత్వం నుంచి కోరుతున్నాము. గౌరవసభ్యులు (శ్రీ) వెంకటరత్నంగారు చెప్పినట్లు దీనికి శాసనం చేయడానికి మనకు అధికారాలు లేవు. అది స్పష్టంగా కనిపిస్తున్నది. అందుచేత కేంద్ర ప్రభుత్వం దీనికి బోర్డు అనేది ఏర్పాటుచేయడమే కాకుండా ఆ శాసనంలో ఇటువంటి కొన్ని నిబంధనలు పెట్టాలని మనం కోరుతున్నాము. ఈ సంవత్సరం వన్ వి హయ్యర్ గ్రేడుకు బయటదేశాల నుంచి ఆర్డర్సు లేవని, మార్కెట్ చాలా గందరగోళంగా ఉందని వర్తకులు చిత్రీకరిస్తున్నారు. నాకు తెలిసినంతవరకు అంత గందరగోళం ఏమీ లేదు

కొంత ప్రొడక్షను తగ్గింది కనుక రేటు బాగుంటుందని నా అభిప్రాయం. మీరు స్పెసిఫిక్ గా చెబితే దానిని తప్పకుండా చేద్దాము. రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము మీరు ఎస్ టి సి. తో కొనాలి అని వత్తిడి చేస్తున్నాముగాని యీ సీజన్ లో సాధిస్తామనే విశ్వాసం నాకు లేదు, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం యీ విషయంలో కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి చేయాలని నిర్ణయం తీసుకొన్నది.

(శ్రీ ఎన్. వెంకటకృష్ణం :- ఈ ప్రభుత్వానికి అధికారం లేదని మనకు తెలుసు. ప్రభుత్వానికి తెలుసు. బోర్డు పెడతామని పది సంవత్సరాలనుండి చెబుతున్నారుగాని,ఇంతవరకు ఏమీ జరగలేదు. ఎస్.టి.సి యీసీజన్ లో మార్కెట్ లోకి రాదని చెబుతున్నారు, ఈ లోపల జరిగిన అగ్రిమెంట్ అమలు జరపటానికి తాత్కాలికంగా ఒక శాసనం అయినా చేస్తారా ? చాలుగైదు సంవత్సరాల నుండి బకాయిలు నిలబడిన కంపెనీల దగ్గరనుండి-అవి ఇప్పించటానికి మంచిమాటల ద్వారా గాని, ఒక శాసనం ద్వారా గాని ఏదైనా ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

(శ్రీ జె.చొక్కారావు:—శాసనం చేసే అధికారం మనకు లేదు, గౌ.సభ్యులు చెప్పినదానికి సమాధానం ప్రభుత్వం పక్షాన ఎంత చెప్పాలో అంతా చెప్పాను. ప్రభుత్వం మాత్రం రైతుల పక్షాన, రైతులకు మేలు చేయటానికి ఎంత వరకు వీలుంటే అంతవరకు నిర్లక్ష్యం లేకుండా కృషిచేస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎన్. వెంకటరావు:—గత సంవత్సరం కన్నా యీ సంవత్సరం 22 న్నర రెట్లు పెంచారు అని సెలవిచ్చారు రైతుల యొక్క ఉత్పత్తి ఖర్చులు మాత్రం 60 పర్సెంట్ పెరిగాయి. గర్భంసాయిల్ లో 1125రు. బ్లాక్ సాయిల్ లో 800 రులు ఇచ్చారు అంటున్నారు రైతులకు ఫస్ట్ గ్రేడ్ కన్నా, మూడు, నాలుగు గ్రేడ్స్ ఎక్కువగా పండుతూ ఉంటాయి. ఫస్టుగ్రేడ్ కన్నా మిగతా గ్రేడ్స్ కు రేట్ పెంచేటు నికి ఏర్పాటు చేస్తారా? రేపు కంపెనీలు తెరవటానికి సిద్ధంగా ఉన్నారు. రైతులకు పెంచు ధర ఇవ్వకపోతే – ఏ రకంగా మేము బ్రతకాలి- అని రైతులందరు ఆందోళన పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం పరిశీలనచేసి కనీసం 1500 రులు లైట్ సాయిల్ కు వెయ్యి రు.లు బ్లాక్ సాయిల్ కు ఇవ్వకపోతే రైతు బాగుపడడు రైతులకు మేలు జరగదు

(శ్రీ జె. చొక్కారావు :—ఆ సమావేశములో సెకండ్ గ్రేడ్ తర్డు గ్రేడ్ 4వ గ్రేడ్ 40 పర్సంట్, 50 పర్సెంట్ పెంచాలని మేము సూచన చేయటం జరిగింది. వారు మాత్రం ఎక్కువగా పెంచుతామని మేము సూచించిన దానిని ఒప్పుకొంటూ రైతు ప్రతినిధులు వారు ఏదో సంప్రతించుకొని, గత సంవత్సరం కన్నా పెచ్చుగా 22 పర్సెంట్ కన్నా పెచ్చుగానే పెంచుతామని సూత్రప్రాయంగా ఒప్పుకొన్నారు. అక్కడ పర్సంటేజ్ ఇంత అని ఫిక్స్ కాలేదు

re: Damage to crops in Vemulavadalakshmi Samithi hailstorm.

(శ్రీ జె. నరసింగరావు (సిరిసిల్ల):—అధ్యక్షా, జనవరి 22వ తేదీన వేములవాడ సమితి ప్రాంతములో పెద్ద గాలివాన వచ్చి వడగండ్ల వర్షంకురిసి

పెద్దతుఫాన్ వచ్చి అక్కడ పంటలు దెబ్బతిన్నవి. మొక్కజొన్న, జొన్న, గోధుమ పంట దెబ్బతిన్నది. గాలి విపరీతంగా ఉండటంవల్ల వేములవాడలో పూరిగుడిసెలు కొట్టుకుపోయాయి, చిన్నచిన్న దుకాణాలు కొట్టుకుపోయాయి. చాలా నష్టం జరిగింది. పంటలకు చాలా నష్టము జరిగింది. కాబట్టి ప్రభుత్వం తగిన సహాయం చేయాలని కోరుతున్నాను.

Sri P. Narsa Reddy;—On 22-1-1975, there was a hailstorm in certain parts of Karimnagar district proceeded by heavy rain and hailstorm in which the following villages of Sricilla taluk were affected :—

1. Vemulawada; 2. Thippapur; 3. Sankepalli; 4. Vardavelli 5. Kodurpak and 6. Shabashpalli.

The Collector has reported that 39 huts and 10 tiled roofs were blown away and the loss is estimated at Rs. 25,770/-. Besides a rice mill, the roofs of Panchayat Samithi building Zilla Parishad temporary cenema theatre aHigh School buildings and a mosque were damaged in the hailstorm.

An amount of Rs 4.900/-has been distributed as exgratia relief to 49 eligible victims. There was no loss of human life or cattle.

Regarding damage to the standing crops the Collector has reported that Commercial crops like chillies, tobacco, cotton, maize, castor, and bengal gram in an extent of 680.38 acres were affected. The Collector is taking action to sanction takkavi loans to the needy ryots of the affected villages and the Board of Revenue is being requested to allot funds. Liberal issue of fertilizers to the farmers in the affected villages has also been sanctioned. Remission of land revenue will also be granted in all cases which qualify for remission as per the orders issued in G.O.Ms. No. 492, Revenue, dated 8-5-1963.

(శ్రీ జె నరసింగరావు :—ఆ గుడిసెలు కూలి పోయినవారికి ఏమైన సహాయం చేస్తున్నారా ?

(శ్రీ పి. నరసారెడ్డి :—49 మంది ఎలిజుబుల్ పర్సన్స్‌కు ఇవ్వటానికి 4900 రు.లు సరఫరా చేశాము.

PAPERS LAID ON THE TABLE

AMENDMENT TO A·P. PUBLIC SERVICE COMMISSION REGULATIONS 1963.

Sri P. Narasa Reddy :—Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table in compliance with the requirements of Clause (5) of Article 320 of the Constitution of India, the amendment made to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 under the proviso to Clause (3) of that article and published in the Notification issued in G.O. Ms. No. 566. General Administration (Ser. A) Department, dated 19-8-1974.

NOTIFICATION ISSUED IN G.O.Rt. No. 1592, HOME (TR. II) DEPARTMENT, DATED 4-12-1974, UNDER SUB-SECTION (2) OF SECTION 9 OF A.P. MOTOR VEHICLES TAXATION ACT, 1963.

Sri P. Narasa Reddy :—Sir, on behalf of the Minister for Agriculture, I beg to lay on the Table under sub-section (2) of Section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963, a copy of the Notification issued in G.O. Rt. No. 1592, Home (Transport II) dated 4-12-1974 and published in the Andhra Pradesh Gazette dated 9-1-1975, under sub-section (1) of Section 9 of the said Act.

AMENDMENT TO A.P. MOTOR VEHICLES RULES, 1964.

Sri P. Narasa Reddy :— Sir, on behalf of the Minister for Agriculture, I beg to lay on the Table a copy of the Notification issued under G. O. Ms No. 1493, Home (Transport -I) Department, dated 11-11-1974 containing an amendment to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 under sub-section (3) of Section 133 of the Motor Vehicles Act, 1939.

AMENDMENT ISSUED UNDER SEC. 3 OF A.P. DISTRICT COLLECTOR'S POWERS (DELEGATION) ACT, 1961.

Sri P. Narsa Reddy :—Sir, I beg to lay on the Table a copy of the amendment issued under Section 3 of the Andhra Pradesh District Collector's Powers (Delegation) Act 1961 issued in Government Memorandum No. 879 W2/70-5, Revenue dated 14-10-1974 and published at page 1352 of Part-I of the Andhra Pradesh Gazette dated 14-11-1974 as required under Section 5 of said Act.

THIRD ANNUAL REPORT AND ACCOUNTS OF A.P. STATE AGRO-INDUSTRIES CORPORATION LIMITED FOR THE YEAR ENDED 30-6-1971

Sri V. Purshotham Reddy:—Sir, I beg to lay on the Table a copy of the 3rd Annual Report and accounts of the Andhra Pradesh State Agro-Industries Corporation Limited for the year ended 30 6-1971 in pursuance of section 619-A of the Companies Act, 1956.

AMENDMENT TO A.P. FOREIGN LIQUOR AND INDIAN LIQUOR RULES, 1970 ISSUED UNDER A.P. EXCISE ACT, 1968.

Sri V. Purshotham Reddy :— Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970 issued under the Andhra Pradesh Excise Act, 1968 and published in the Rules Supplement to Part II of Andhra Pradesh Gazette on 4 7-1974 at pages 246-247, as required under sub-section (4) of section 72 of the said Act.

AMENDMENT TO A. P EXCISE (ARRACK AND TODDY LICENCE GENERAL CONDITIONS) RULES, 1969.

Sri V. Purshotham Reddy:—Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Excise (Arrack and Toddy Licences General Conditions) Rules, 1969 published in the Rules Supplement to Part II, Extraordinary of the Andhra Pradesh Gazette No. 33 dated the 30th September, 1974 as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act 1968.

AMENDMENT TO RULE 23 OF A.P. WEIGHTS AND MEASURES (ENFORCEMENT) RULES, 1958.

Sri V. Purshotham Reddy:—Sir on behalf of the Minister for Fisheries, I beg to lay on the Table in compliance with Section 45(4) of the Andhra Pradesh Weights and Measures (Enforcement) Act, 1958, a copy of the amendment to rule 23 of the Andhra pradesh Weihgt and Measures (Enforcement Rules 1958 relating to qualifications of Inspectors issued in G O.Ms. No. 664. Industries and Commerce dated 28-6-1974 and published at page 903 of the Andhra Pradesh Gazette dated 11-7-1974.

Speaker:—Papers laid on the Table.

PAPERS PLACED ON THE TABLE.

re: NOTE ON DECONTROL OF CEMENT IN PURSUANCE OF ASSURANCE GIVEN IN ANSWER TO L.A.Q. No. 5574 ON 1 2-75.

Sri V. Purshotham Reddy :—On behalf of the Minister for Industries, (Sri P. Basi Reddy,) I beg to place on the Table a note on the De-control of cement in pursuance of an assurance given on 1-2-75 while answering the L. A. Q. No. 5574.

Mr. Speaker :—Paper placed on the Table.

11-20 a m. (శ్రీ) వంక సత్యనారాయణ :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, డికంట్రోల్ ఆఫ్ సిమెంట్ విషయంలో మంత్రిగారు మీ పర్మిషన్‌తో పెట్టిని ఆ రూల్‌ను మన అసెంబ్లీలో సభ్యులకు తెలియపరచకుండానే కృష్ణా జిల్లా కలెక్టరు ఒక ప్రకటన చేయడం జరిగింది. దానికి బేసిస్ ఏమిటి? ప్రైవేటు యజమానులు ముందే గవర్నమెంట్ యొక్క నిర్ణయాన్ని బైటపెట్టడం జరిగింది అది ఏ సందర్భంలో జరిగిందో మంత్రిగారు వివరించకపోతే_It will come under privilege. The Minister has to explain. The private companies are circulating the order.

(శ్రీ) వి పురుషోత్తమరెడ్డి :—క్వశ్చన్ సందర్భంలో ఉదహరించింది. అప్పుడు 15 రోజుల లోపల డికంట్రోల్ చేస్తున్నామని అస్యూర్ చేశారు కాబట్టి యిది చేయడం జరిగింది. తరువాత యిన్‌ఫర్మేషన్ యిక్కడ ప్లేస్ చేశారు.

GOVERNMENT BILLS

A.P (Telangana Area) Horse Racing and Betting Tax and Gaming (Amendment) Bill. 1975

Sri C. V. K- Rao :—I beg to move :

"This House disapproves the Horce Racing and Betting and as such I oppose the Ordinance No. 5 of 1974 and the Qriginal Act."

Mr. Speaker :—Resoultion was moved.

(శ్రీ) సి.వి. కె. రావు :—అధ్యక్షా, ఇక్కడ మా పని అంతా గవర్నరుగారి చేత నిరంకుశంగా ప్రవేశ పెట్టబడిన ఆర్డినెన్స్‌ను ఎదిరించడమే అయిపోయింది. ఈ

నియమావళిని, ఆర్డినెన్స్‌లను ఎదిరించడమే కాకుండా గుట్టుపు పందాలు, జూదాలకు సంబంధించినది కూడ ఎదిరిస్తూ నా తీర్మానాన్ని ప్రవేశ పెడుతున్నాను. ఇప్పుడు ప్రభుత్వం ఈ ఆర్డినెన్‌సెప్ తీసుకురావడానికి చెప్పిన కారణం 8-11-1974 న హైదరాబాద్‌లో మద్రాసులో గుట్టుపు పందాలు యింటర్ వెన్యూ బెట్టింగ్స్ జరుగుతున్నాయని. అది ఏమిటో నాకు అర్థం కాదు. మంత్రిగారు చెపుతారు అనుకుంటాను. చాల విషయాలు అర్థంచేసుకుంటున్నాను. హార్స్ బెట్టింగ్స్, జూదాలు నాకు అర్థం కాదు. ఇంటర్ వెన్యూ బెట్టింగ్ అంటే యిక్కడ వాళ్లు అక్కడ దానిమీద బెట్ చేయడం అనుకుంటాను. పూర్వం మన రాష్ట్రంలో గుట్టుపు పందాలమీద బెట్ చేసేవారు. ఇప్పుడు చంద్రలోకంలో గుట్టుపు పందాలు జరిగినా బెట్ చేయడానికి నాగరికతా అవకాశాన్ని మన ప్రభుత్వం కలుగ జేస్తున్నది అన్నమాట. ఇంటర్ బెట్టింగ్ చేయడానికి జూదగాళ్లకు చాల సదుపాయం కలుగజేయడానికి ప్రభుత్వం చాల తొందరగా తీసుకువచ్చినది. ఇంత కంటె పని ఏమిలేదా అని అడుగుతున్నాను. జూదగాళ్ళ గురించే ప్రభుత్వం యున్నదా అని అడుగుతున్నాను ఈ ఆర్డినెన్స్ తీసుకురాకపోతే పోయేది ఏమిటి? ప్రజలు ఎన్నుకొన్నటువంటి సభ్యులం ప్రజలు సృష్టించినటువంటి ఈ ప్రజా ప్రాతినిధ్య సంస్థల యొక్క గౌరవాన్ని అధికారాన్ని కించపరచడానికి గదా చేసినది? ఈ ప్రభుత్వానికి బాధ్యత అనేది ఏమి ఉన్నదో నాకు తెలియదు. కాని సాగినంతకాలం సాగుతుంది అనుకోవచ్చు. కాని ఈ నాడు ప్రభుత్వం తరపున బాధ్యత వహించేది శాసనసభే గదా? ప్రభుత్వ మనిషిని కాకపోయినా, పార్టీ మనిషిని కాక పోయినా శాసన సభ్యుడిగా యిటువంటి జూదాల గురించి ప్రత్యేకంగా ఈనాడు రాష్ట్రప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చినది అంటే ఎందుకు ఊరుకున్నారని అడిగితే ఏమి సమాధానం చెప్పవలసి ఉంటుంది? ఇక్కడ విమర్శలు, చర్చలు జరపడం, కనీసం ప్రభుత్వం హేతుబద్ధమైన వాదనలో ఉంటుందని జరుపుతున్నాము. అది పోయింది. నవంబరు మూడవ తారీఖున మద్రాసులో జూదం జరుగుతున్నది కాబట్టి, గుట్టుపు పందాలు జరుగుతున్నవి కాబట్టి నవంబరు రెండవ తారీఖున ఈఆర్డినెన్స్ తీసుకురావలసి వచ్చిందని ప్రభుత్వం చెప్పడానికి సాహసించింది అంచేనిజానికి యిదిచాల సిగ్గుపడవలసిన విషయం అని భావిస్తున్నాను. ప్రతిపక్షం ఏదో అడ్డు పడుతోంది అనే ధోరణిలో ప్రభుత్వ పక్షం ఉంటోంది. ప్రతిపక్షం ప్రశ్నించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. ప్రతిపక్షం ఎందుకు ప్రశ్నిస్తుంది. పరిపాలనా యంత్రాంగానికి అపఖ్యాతి వస్తుందని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంది. ప్రజలయొక్క సమస్యలను విడనాడి చిల్లరమల్లర వ్యవహారాలు తీసుకోవడం ఏ నిజాయితి కలిగిన శాసనసభ్యుడు అయినప్పటికి అడగక తప్పదు. ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ తెలివి తక్కువగా పరివర్తించినట్లయితే, ప్రజల అంశాలను విడిచిపెట్టి స్వపరియోజనంతో స్వపరియోజన పరులకు అనుకూలమైనవి తీసుకువచ్చేటప్పుడు అందరికి బాధ్యత కలిగినటువంటిది కాదా? అటువంటి సందర్భంలో ఈనాడు ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు యున్నది. ప్రశ్నించడానికి పూనుకుంటోంది అంటే అది గర్హించదగిన

విషయంగా చెపుతున్నాను, మంత్రిగారు గాని, ముఖ్యమంత్రిగారు గాని ఇందులో ఈ కారణాన్ని సరిగా చదివారా అని అడుగుతున్నాను. ఇంకొకసారి చదువుతున్నాను. "As the inter-venue bettings between Madras and Hyderabad commenced from 3rd November 1974 and as the Legislative Assembly was not in sessions then, the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax and Gaming (Amendment) Ordinance, 1974, was promulgated by the Governor on the 2nd November, 1974." ఇది యిక్కడ ఈ విధంగా బహిర్గతం అయిపోయింది అంటే ఏ మాత్రం యింగితజ్ఞానం కలిగిన పరిపాలనా దక్షుడు అయినా సిగ్గుపడవలసి ఉంటుంది. మూడవ తారీఖునాడు అక్కడ హార్స్ రేసెస్ జరుగుతున్నాయి కాబట్టి రెండవ తారీఖున ఆర్డినెన్స్ గవర్నరు చేత తెచ్చిపెట్టారు. లక్షల కొలది ప్రజలు తిండిలేకుండా మాడిపోతున్నారు, లక్షల కొలది ప్రజలు పని పాటలులేకుండా మాడిపోతున్నారు. లక్షల కోట్ల మంది ప్రజలు పనిచేసినప్పటికిజీవితాన్నిగడుపుటో లేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. ప్రజలు ఓట్లు వేసి మనలను యిక్కడ కూర్చో పెట్టినప్పటికి ఆ పరిపాలన యంత్రాంగంలో నలిగిపోతున్నారు, ఆ ప్రజల గోడు వినేవారు లేరు. ఇవన్నీ పట్టించుకోకుండా ప్రధానంగా జూదాల గురించి గవర్నరు చేత ఆర్డినెన్స్ జారీ చేయించారు అంటే యిది చాల విషాదకరమైన పరిస్థితిగా భావిస్తున్నాను. ఈ పరిపాలనా యంత్రాంగంలో బాధ్యత కలిగిన మంత్రులకు ఎప్పుడు జ్ఞానోదయం కలుగుతుందని అడుగుతున్నాను ప్రజలకు తిండి లేదు; ధరలు పెరిగిపోయినాయి. లంచగొండితనం ఎక్కువ అయింది. నిరుద్యోగం ఎక్కువ అయింది. దానిని పట్టించుకోరు. దానిని గురించి ఆర్డినెన్స్ చేయలేరు. కోరింది చేయలేరు కాని గుఱ్ఱపు పందాలకు ఆర్డినెన్స్ చేయదలచుకొన్నారు. ఈ ఆర్డినెన్స్ కూడ ఒక రోజు ఆలస్యం అయితే గుఱ్ఱపు పందాలు మద్రాసులో జరిగిపోతుందని తీసుకువచ్చారు. ఇది చాల లజ్జాకరమైన విషయంగా నేను భావిస్తున్నాను. మనం సోషలిజం వైపు పరుగులు తీస్తున్నాము అంటున్నాము వెల్‌ఫేర్ స్టేటు అమలు చెడుతున్నాము అంటున్నాము. ఈ సందర్భంలో గుర్రపు పందాలను శాసనం చేసి దాని మీద బ్రతకాలి అనే అంశం ఎందుకు రావలసివచ్చింది? దీని వల్ల ఏమి డబ్బు వస్తుంది? జూదగాడి దగ్గర డబ్బు సంపాదిద్దాము అంటే రిజిష్టర్డు గాంబ్లింగ్ డెన్‌సెస్ పెట్టుకోండి. కావలసిన డబ్బు వస్తుంది. రిజిష్టర్డు గాంబ్లింగు డెన్స్ దేశం అంతా పెట్టుకొన్నట్లయితే కావలసిన డబ్బు వస్తుంది. ఈ పద్ధతిలో పరిపాలన విధానంయొక్క నైతిక విలువను దెబ్బగొట్టేటటువంటి ఈ
11-30 a. m. గాంబ్లింగు యాక్టును తీసుకురావడం అర్థం లేనటువంటిది కనుక దీనిని వ్యతిరేకిస్తున్నాను. పోతే, యిది ఇంటర్ వెన్యూ బెట్టింగ్ పై అదాయం సంపాదించడానికి తీసుకొచ్చాము అంటున్నారు. చాలా ఎనాక్టి మెంట్సు సవరించి దీనిని తీసుకొచ్చాము అంటున్నారు.ఆంధ్ర ప్రదేష్ గేమింగ్ యాక్టును సవరించేశారు; ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ఏరియా) హార్స్ రేసింగ్ టాక్స్ రెగ్యులేషన్స్‌ను సవరించేశారు; ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ఏరియా) గేమింగ్ యాక్టును సవరించేశారు. ఇంత కష్ట

పడింది ప్రభుత్వం. ఇంత కష్టపడి యీ నాడు యీ బిల్లును తీసుకొచ్చారు. గవర్నరుగారిని యీ విధంగా వుపయోగించుకున్నందుకు నేనేమైనా ఆంటే ముఖ్య మంత్రిగారికి కోపం వస్తుంది. ఏమంటాను నేను ? సవ్యంగా ప్రవర్తించమంటాను. మన ఇన్‌స్టిట్యూషన్స్‌గాని, మన ఇన్‌స్టిట్యూషన్స్‌లో బాధ్యతా యుతమైన స్థానా లలోనున్న మనుషులుగాని సక్రమంగా తమ బాధ్యతలను నెరవేర్చనప్పుడు నేను అడగకపోతే, ప్రజలు అడుగుతారు. కాబట్టి, ఎందుచేత దీనికి గవర్నరుగారిని వుప యోగించుకొనవలసివచ్చింది ? దీని యొక్క ఎమర్జెన్సీ ఎమిటో వాకు అర్థం కావడం లేదు. ఇది ఒక జూదపు ప్రభుత్వం అయిపోయింది. రాజకీయాలలో చూస్తున్నాం, రాజకీయాలలో ఎంత కళ్మలము ఎంత కల్మషము, ఎంత అరాచ కము వున్నవో చూస్తున్నాం. అబాల గోపాలం చూస్తూనే వున్నారు. దీనిని సరిదిద్ది, సరియైన మార్గంలో పెట్టవలసిన బాధ్యత రాజకీయ నాయకత్వంపై వుండగా, యీ జూదపు వ్యవహారాలలో మన పరిపాలనా యంత్రాంగాన్ని వుప యోగించుకొనడానికి పూనుకుంటున్నామంటే ఇది చాలా సిగ్గుపడవలసిన విషయమని నేను భావిస్తున్నాను. కాబట్టి నేను యీ ఆర్డినెన్సును వ్యతిరేకించడమేగాక, యీ బ్రొవిజన్స్ కింద, యీ రిజల్యూషన్ కింద, యీ యాక్టును అన్నింటినీ నేను వ్యతిరేకిస్తున్నాను. ప్రభుత్వం కనీసం యీ దశలోనయినా కొంచెం ఆలోచించి వీటినన్నింటినీ కూడా స్టాట్యూట్‌బుక్ నుంచి తొలగిస్తుందని ఆశిస్తున్నాను. తొల గించడానికి పూనుకోకపోతే-కనీసం సభ్యులపైన ప్రత్యేకమైన బాధ్యత వుంది; అందుచేత వారికి కూడా నేను అపీల్ చేస్తున్నాను. దీనిని పూర్తిగా అపోజ్ చెయ్య మని, ఆ విధంగా తమ బాధ్యతను నెరవేరుస్తారని ఆశిస్తున్నాను.

Sri P. Ranga Reddy:— Sir, I beg to move. "That the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax and Gaming (Amendment) Bill, 1975, be taken into consideration."

Mr. Speaker:— Motion moved.

Sri A. Sriramulu:— Sir, I raise a Point of Order. Just two or three days ago, ruling has been given by the Chair that whenever an amending bill is moved for consideration extracts of the sections for which amendments are proposed should be supplied to us.

Sri P. Ranga Reddy:— They have been supplied.

Sri A. Sriramulu:— I have received it for Jawaharlal Nehru Technological University (Amendment) Bill.

Sri P. Ranga Reddy:— Not to-day, they have been circulated earlier.

Sri A. Sriramulu:— Then, I am sorry.

శ్రీ పి. రంగారెడ్డి:— అధ్యక్షా, గౌరవనీయులైన కాకినాడ సభ్యులు వారు ప్రతిపాదించిన రిజల్యూషన్ ద్వారా రెండు ప్రధానమైన విషయాలను....

Sri C. V. K. Rao :—I raise a point of order, Sir.

Mr. Deputy Speaker :—What is it?

Sri C. V. K. Rao :— The hon, Minister Mr. Ranga Reddy has earnto s ue new technique, Sir. I wish he adopts a proper technique

Sri P. Ranga Reddy :— What are these techniques ? వారు రెండు విషయాలు చెప్పారు. ప్రధానంగా యీ హార్స్ రేసెస్— యిదొక గాంబ్లింగ్. యిది ఒక జూదం యీ జూదం పైన ఆధారపడేవిధంగా మన ప్రభుత్వం ఎందుకు వుండాలి? దీనిని సంపూర్తిగా రద్దు చేస్తే మంచిదికాదా? అన్నది ఒక విషయం. తరువాత ఇప్పుడు యీ సవరణ ద్వారా నేను తీసుకొచ్చినది. ఇంటర్ వెన్యూ అంటే—అది ఏమిటి? అది ఎందుకు? అనేది ఈ రెండు విషయాలు. అసలు ఈ హార్స్ రేసెస్ విషయం గురించి— గాంబ్లింగ్ యాక్టును ఎమాల్గమేట్ చేస్తూ గత సెషన్‌లోనే కొంత సుదీర్ఘమైన చర్చ ఈ సభలోనే జరిగింది. అనేకమైన గేమ్స్‌ను, వాటిని నిషేధిస్తూ కూడా ఆ యాక్టులో మనం చేసుకున్నాం. ఆ సందర్భంలో కూడా యీ హార్స్ రేసింగ్ పైన కొంత చర్చ వచ్చింది. వచ్చిన తరువాతనే సభవారు ఈ హార్స్ రేస్ వుండవచ్చునని ఎగ్జంప్షన్ కూడా యివ్వడం జరిగింది. ఇది మంచిదా, చెడా? అనేది—సంఘంలో యింకా అనేకమైనవి వున్నాయి; నేను కూడా యీ హార్స్ రేసెస్ అత్యుత్తమైనది, యిది వుండితీరాలని దీనిని నేను ఆమోదించడం లేదు. కాని, ఇప్పుడు యిది వున్నది. ఒక్క మన రాష్ట్రంలో కాదు, మన రాష్ట్రంలో వున్నది; బెంగుళూరులో వున్నది; ఢిల్లీలో వున్నది. మద్రాసులో వుండినది, దానిని రద్దు చెయ్యాలనే ప్రతిపాదన వారికి వున్నది అందుచేత, ప్రత్యేకంగా, దీనిని రద్దు చేసే విషయం వచ్చినప్పుడు ఆ సమయం, సందర్భం వచ్చినప్పుడు మనకువుండే అనేక రిసోర్సెస్ పూర్తి చేసుకోవడానికి, యితర విధానాలను మనం ఆలోచించి అమలుజరిపినప్పుడు, బహుశా కొంతకాలం అయిన తరువాత, మనం కూడా దానిని రద్దు చేస్తాం అనే దానికి సభవారు రాగలిగినట్లయితే— నేను చెబుతున్నాను.—అందుకు సంతోషించేవారిలో నేనొకడిని, పోతే యీ ఇంటర్ వెన్యూ రేసెస్ అనేది కూడా—ఇప్పుడు '74 గేమింగ్ యాక్టు ప్రకారమే—మలక్‌పేటలో రేస్ కోర్సులో యీ రేసింగ్ నడవవచ్చునన్నది మనం అనుమతించాము. ఆ విధంగా వారు అక్కడ రేసెస్ నడుపుతున్నారు. ఆ రెగ్యులేషన్స్ ప్రకారంగా, వారు ఎడ్మిషన్ టాక్సు, బెట్టింగ్ టాక్సు వసూలు చేస్తూ యిక్కడ రేసెస్ జరుగుతున్నవి. ఇంటర్ వెన్యూ అన్నదేమిటంటే—రేసేస్ ఆగస్టులోనే ప్రారంభమవుతాయి, రెండు మాసాలో, రెండున్నర మాసాలో జరిగిన తరువాత; ఇక్కడ జరిగిన తరువాత, మద్రాసులో కూడ యీ రేసెస్ నవంబరులో ప్రారంభమై అక్కడ కూడా రెండు మాసాలో, రెండున్నర మాసాలో జరుగుతూవుంటాయి. ఈ ఇంటర్ వెన్యూ బెట్టింగ్ అనేదేమిటంటే-ఇక్కడ జరిగేటప్పుడు గుర్రాలను చూస్తూ వుంటాము. పరుగెత్తుతూవుంటాయి. ఇక్కడికి వెళ్ళిన వారు గుర్రాలపైన బెట్ చేస్తూ వుంటారు. ఈ ఇంటర్ వెన్యూ ఏమిటంటే-ఇక్కడ గుర్రాలు పరుగెత్తకపోయినప్పటికి, మద్రాసు రేస్ క్లబ్‌లో పరుగెత్తుతూవుంటాయి - అక్కడ ఏ ఏ గుర్రాలు పరుగెత్తుతూన్నాయో, వాటియొక్క వివరాలతోసహా, అక్కడ బెట్టింగ్ ఏ విధంగా జరుగుతున్నదో ఆ వివరాలతో కూడ-ఒక్క గుర్రాన్ను

చూడడం అనేది యిక్కడ లేకపోయినప్పటికి, మిగతా సమాచారన్నంతాకూడా ఇక్కడ మన మలక పేట రేస్ కోర్స్‌లో చేరిన స్త్రీలు, పురుషులు .. ....

(శ్రీమతి కె.ఈశ్వరీబాయి:—మీరు ఇక్కడనుంచి ఎప్పుడయినా గుర్రాలపై కట్టి అడతారా ?

(శ్రీ పి. రంగారెడ్డి :—నేను ఆడే ఆటలు చాలా వున్నాయి. అవన్నీ 11-40 a.m.
ఇక్కడ చెప్పడమెందుకమ్మా ? అక్కడ గుర్రాలు నడుస్తున్న సమాచారమంతా యిక్కడ రిలే చేస్తుంటారు. ఇక్కడనుంచే రేస్ కోర్సులో వున్నవారుకూడా బెట్ చేసే అవకాశమున్నది. మనం 74 లో పాస్‌చేసుకున్న గాంబ్లింగు యాక్టులో యిట్టి అవకాశం లేదు. కనుక ఆ అవకాశం కల్పించడానికి యిప్పుడు యీ సవరణ జరిగింది.

(శ్రీ సి.వి.కె.రావు :—ఇది చూడని గుర్రాలపైన అన్నమాట.

(శ్రీ పి. రంగారెడ్డి :—ఈ విధంగా దీనిని అనుమతించినందువల్ల వచ్చే ప్రయోజనమేమిటనేది సభవారికి తెలియజేస్తున్నాను. మలకపేటలో జరుగుతున్న గుర్రపు పందాలవల్ల వచ్చే టాక్సువల్ల ప్రభుత్వానికి 50 లక్షల రూపాయల ఆదాయం వస్తున్నది. ఇప్పుడు యింటర్ వెన్యూ పర్మిట్ చేసినందువల్ల మనకు 80 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని తెలియజేస్తున్నాను. ఇక్కడ మనం రద్దు చేయలేదు, నడుపుకొంటున్నారు. 80 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది కాబట్టి—పేదవారున్నారు, వారి విషయంలో చేయవలసిన పనులు అనేకం వున్నాయి.....

(శ్రీ సి.వి.కె.రావు :—నా తీర్మానంలో నేను అన్నీకూడా అపోజుచేశాను...

(శ్రీ పి రంగారెడ్డి :—ఆ బాధకూడా వారికంటే నాకు ఎక్కువగా వున్నది కనుక వచ్చే 80 లక్షల రూపాయల ఆదాయం రాబట్టుకోవడంలో తప్పులేదని యీ సవరణ తేవడం జరిగింది. ఇతర ఆర్డినెన్సుల విషయంలో సభను త్వరలో పిలిచే ఉద్దేశం వున్నప్పుడు ఆర్డినెన్సులు ఎందుకు తెచ్చారనే ఆక్షేపణను గౌరవ ప్రతిపక్షసభ్యులు, నాయకులు వెలిబుచ్చారు. దానిని వ్యతిరేకించినప్పటికీ, వ్యతిరేకించవలసిన అవసరం వున్నప్పటికీ అందులో న్యాయం వున్నప్పటికీ, ప్రతిపక్షంవారు చెప్పినదాంట్లో కూడా కాస్తో కూస్తో న్యాయం వున్నదేమో అని పించినదని నేనుకూడా ఒప్పుకొంటున్నాను. అయితే; దీని విషయంలో రెండవ తేదీన యీ ఆర్డినెన్సు తేకపోతే, మూడవతేదీనుంచి అక్కడ రేసెస్ ప్రారంభమవుతున్నప్పుడు, నాకు వచ్చే 80 లక్షల రూపాయల ఆదాయం పోగొట్టుకున్నవాడవుతాను. ఒకవేళ యీ ఆర్డినెన్సు తేకపోతే ఎందుకు తేలేదు. పై నాన్సు మిన్నీరు గారు నిద్రపోతున్నారా అని వారు అడిగివుండేవారు.

(శ్రీ వంకా సత్యనారాయణ :—గుర్రాలమీద యింటరెస్టు వున్నవాళ్ళు నిద్రపోరు. వారు నిద్రపోతారని మేము అనుకోవడంలేదు.

శ్రీ పి. రంగారెడ్డి :—శాసనసభ జనవరి 27 వతేదీన సమావేశమయ్యే వరకూ ఊరుకుంటే, నవంబరు మూడవ తేదీనుంచి మదరాసులో గుర్రపుపందాలు జరుగుతున్నప్పుడు 2 వ తేదీనే ఆర్డినెన్సు తేకపోయినట్లయితే యీవాడు వస్తుందనుకున్న 30 లక్షల రూపాయలు పోగొట్టుకున్నవారమయ్యే వారం. అందువల్ల అవసరంగా దీనిని తీసుకురావలసివచ్చింది. ఇవి చాలా చిన్న సవరణలు. దీనిపైన సుదీర్ఘమైన చర్చకూడా అనవసరమని నేను భావిస్తున్నాను. గౌరవ సభ్యులు చర్చలలో చెప్పబోయే విషయాలకు నా జవాబు సందర్భంలో చెబుతాను. సి. వి. కె. రావుగారు ఓటింగు ఉండాలని పట్టు బట్టవలసిన అవసరం లేదు. రంగా రెడ్డిగారు నా శిష్యులని వారు అంటూవుంటారు, నేనూ అంగీకరిస్తున్నాను. నేను ఆ శిష్యత్వం చేసినప్పుడు వారిలో గురూత్వం, జ్ఞానోదయం చాలా వుందని భావించాను. కానీ ఇప్పుడది కొద్దిగా తగ్గుతున్న దేమోననిపిస్తోంది. అట్లా తగ్గకూడదని ప్రార్థిస్తున్నాను...

శ్రీ సి. వి. కె. రావు :—ఇది ఉపసంహరించుకుంటే ప్రత్యేకంగా అభినందిస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, మంత్రివర్యులు రంగారెడ్డి గారు రావుగారికి కూడా తైరుకొట్టి, కాకాపట్టేస్తే మేముయిక్కడ అన్యాయమై పోతాము. ప్రతిపక్షంలో మిగిలివుండేది చాలా తక్కువ సంఖ్య అటువంటప్పుడు రావు గారిని కూడా వారు కక్కేస్తే చాలా ప్రమాదం ఏర్పడుతుంది. ఈ బిల్లు కన్సిడరేషనుకు ప్రతిపాదిస్తూ మంత్రిగారు చాలా చాకచక్యంగా చెప్పారు. రాష్ట్రానికి వచ్చే డబ్బు పోతుంది కాబట్టి యీ చర్య తీసుకోకపోతే చాలా ప్రమాదంలో పడివుందుము, ప్రతిపక్షాలవారుకూడా నిందించివుండేవారు అని మహా చాకచక్యంగా వారు చెప్పారు. అది వారికున్న విజ్ఞానాన్ని ప్రదర్శిస్తుంది. కానీ వారు చెప్పిన విషయం మాత్రం సమర్థనీయంకాదని నా మనవి. సూక్ష్మంగా ఒక విషయం ఆలోచిస్తే తెలుస్తుంది. ఆబ్జక్ట్స్ అండ్ రీజన్సులో ఒక విషయమున్నది. రేసు క్లబ్ వారు మమ్ములను కోరినారు కాబట్టి యీ ఆర్డినెన్సు యిస్యూ చేశామన్నారు. రేసు క్లబ్బువారు కోరారు కాబట్టి ఈ ఆర్డినెన్సును ఇస్యూ చేశారు కానీ ప్రజలుగానీ, ప్రజాప్రతినిధులుగాని కోరితే యిస్యూ చేయబడిన ఆర్డినెన్సు కాదిది. రేసు క్లబ్బు వారికి ఋణపడివున్నామని ఆబ్జక్ట్సు అండ్ రీజన్సులో అంగీకరించారు. ఇది సిగ్గుతో తలవంచుకోవలసిన విషయమని మనవి చేస్తున్నాను. ఒక రేసు క్లబ్బు అంటే —యీ ప్రభుత్వాన్ని నిర్వచనం చేయాలంటే—This is a Government of the gamblers, by the gamblers and for the gamblers. అనే పరిస్థితి వున్నట్లు ఈ ఆర్డినెన్సును చూస్తే తెలుస్తుంది. ప్రజలకు సంబంధించిన సమస్యలు అనేకం ఉండవచ్చు. ఎవరో ఒకాయన—రేస్ క్లబ్బు ఓనరు ఒకాయనవచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం, వెంటనే ఆర్డినెన్సు యిస్యూ చేయడం అంటే—మన రాష్ట్ర చరిత్రలోగానీ, యితర

రాష్ట్రాల చరిత్రలోగానీ ఒక జూద గృహ యజమాని వచ్చి అడిగితే ఆర్డినెన్సు యిస్యూ చేసిన సంఘటన ఉన్నదా? ఇంతకంటే ఘోరమైన విషయం ఉన్నదా? ఇందులో పొందుపరచిన విషయాలేమిటి? ఇక్కడవుండి యిక్కడవుండే గుర్రాల మీద ఆడుతూ వెళ్లాల మంగళసూత్రాలు అమ్ముకువచ్చి జూదగృహాలలో పెడుతూ వుంటే అది చాలక ఇక్కడ కూర్చొని మదరాసులో వుండే గుర్రాల ఆటమీద బెట్ చేయమంటోంది యీ ప్రభుత్వం. ఆ గుర్రాలు ఎంత నున్నగా వున్నాయో. ఎంత పొడుగు వున్నాయో తెలియదు. ఫోటోలు చూచో, పేర్లుచెప్పో, బుక్ లెట్ను చూచో డబ్బు వెచ్చించాలి. ఈ పరిధిని ఒక్క మదరాసువరకే ఎందుకు ఎక్స్టెండు చేశారు? అఖిల భారతావనికి ఎక్స్టెండుచేస్తే బాగుండేది కదా. లేకపోతే ఆ జూదగృహంవారికి ఒక టెలివిజను సెట్టుకొనియిచ్చి, దేశంలో ఎక్కడ ఆడినా కంటికి కనబడేటట్లు ఏర్పాటుచేసి యింకా దీనిని ప్రోత్సహిస్తే కుటుంబాలకు కుటుంబాలు తగలబడి నాశనమవ్వడానికి పోత్సహిస్తే చాలా సంతోషిస్తాము. మంత్రిగారు విజ్ఞానవంతులు—ఇందులో ముఖ్యమంత్రిగారి పొరపాటు వుండవచ్చు, వారు సమర్థించారు, జాయింటు రెస్పాన్సిబిలిటీ అనుకోవచ్చు. వారు విజ్ఞానవేత్త కాబట్టి ఎంత సమర్థవంతంగా చెప్పినా—యిది ప్రజలను హింసించి, కుటుంబాలను దివాళా తీయించే వ్యవహారం శాసన సభను కూడా పిలవకుండా, విర్లక్ష్యంచేసి, యీ సభకంటే జూదగృహయజమాని మాటకే ఎక్కువ విలువ యిచ్చామని వారు ఒప్పుకుంటే సమంజసంగా వుంటుంది ఇంత ఘోరమైన ఆర్డినెన్సు యిక్కముందు యిస్యూ చేయమనికూడా రంగారెడ్డిగారు హామీ యివ్వగలిగితే బాగుంటుందని మనవి చేస్తున్నాను ఇది మంచిది కానేకాదు. ఇప్పటికైనా దీనిని ఉపసంహరించుకోవడం మేలు. దీని పరిధిని పెంచుకోకుండా కుదించుకుంటే బాగుంటుంది. ఈ రాష్ట్రానికే పరిమితమైన యీ జూదాలను దేశవ్యాప్తంగా పెంచి యీ రాష్ట్రి వాసులను ఖూనీ చేయకండి అని ప్రార్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వి. (శ్రీ) కృష్ణ :—పాపులర్ గవర్నమెంటు కనుక గాంబ్లింగ్ అనే మాట అన్ పార్లమెంటరీ అవుతుందనే అర్గ్యుమెంటు టెనబుల్ కాదు. Because it is a popular Government, people have a right to critise it. It is for the Government to defend it. ఆ మాట అన్ పార్లమెంటరీ కాదు. గౌరవ సభ్యులు చేసిన ఆరోపణకు ప్రభుత్వం సమాధానం చెప్పుకోవలసి ఉంది 11-50 a.m.

Sri C. V. K. Rao :—It it is a popular Government, it will not be a gamblers, Government.

Sri N. Srinivasul Reddy :—If any such ruling is given, we will walk out.

Sri C. V. K. Rao :—We will also walk out,

Smt. J. Eswari Bai ;—Yes, Sir, we will also.

(శ్రీ) ఎ. వీరప్ప (నల్లమడ) :—గాంబ్లర్స్ గవర్నమెంటు అని అనడం పొరపాటు అని వారే ఒప్పుకున్నట్లు ఉంది (శ్రీ)కృష్ణగారు చెప్పిన దానిని బట్టి.

శ్రీ ఎమ్. ఓంకార్ :—పాపులర్ గవర్నమెంటును ఏ పేరుతోనైనా పిలిచే హక్కు ఉందని అన్నారు.

శ్రీ జె. వెంగళరావు :—ఇక్కడ మీరు ఏమి మాట్లాడినా వినవలసి ఉంటుంది కదా.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ప్రభుత్వమే గాంబ్లిర్స్‌ను ఎంకరేజి చేస్తున్నదని చెప్పి ప్రభుత్వాన్ని గాంబ్లర్స్ గవర్నమెంటుగా గౌరవ సభ్యులు కారక్టరైజ్ చేసి ఉన్నారు. అది కాదని చెప్పుకోవలసిన విధి ప్రభుత్వానిది. ఇందులో అన్‌పార్లమెంటరీ ఏమి ఉంది?

శ్రీ జె. వెంగళరావు :—మేము ఎంకరేజి చేయడం లేదు. ఈ మధ్య శ్రీనివాసులురెడ్డి గారు సూళూరుపేటలో పెట్టాలంటే నేను లేదని చెప్పాను మేము ఎంకరేజి చేసిన చేయకపోయినా గాంబ్లింగ్ నడుస్తున్నది. దానిపై టాక్స్ వసూలు చేసుకోవాలి కదా. మాట్లాడే హక్కును వారు వినియోగించుకున్నారు. మేము వింటూ కూర్చోవాలి.

x x x

Sri C. V. K. Rao :—In that case, as a protest we walk out.
Sri N. Srinivasul Reddy :—I walk out.
(Sri S. Srinivasul Reddy walked out).
Sri A. Sriramulu :—I also walk out.
(Sri A. Sreeramulu walked out).
Sri C. V. K. Rao :—I also walk out
(Sri C. V. K. Rao walked out).

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ఇటువంటి సవరణ తీసుకురావడం కోసం ఆర్డినెన్సు తీసుకురాకూడదు. చాలా అత్యవసర పరిస్థితులలో రాష్ట్రానికి అవసరమైనప్పుడు శాసన సభను పిలవడానికి అవకాశం లేనప్పుడు ఆర్డినెన్సు తీసుకురావడం న్యాయ సమ్మతమే కాని చీటికి మాటికి ఆర్డినెన్సులు ఇస్తే అటువంటి రాజ్యం ఆర్డినెన్సుల రాజ్యం అవుతుంది. మవలాంకర్ గారు చేసిన నిర్ణయం మీరు చూస్తే ఎంత సీరియస్ విషయంగా వారు తీసుకున్నారో అర్థం అవుతుంది. ఆర్డినెన్సు యొడల ప్రభుత్వ దృక్పథం ఇకముందైన మారుతుందని నేను ఆశిస్తున్నాను. మేము కూడా ప్రభుత్వం ఆర్డినెన్సులు తెస్తుందని ఆశించాము. కాని ఈ విషయంలో కాదు. చక్కెర ఫ్యాక్టరీ యజమానులు కోఆపరేటివ్ రంగంలో ఉన్న ఫ్యాక్టరీ ఇచ్చే రీతిగానైనా చెరుకు రైతులకు ఇవ్వకపోవడమే కాకుండా ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా సవాలు చేసారు. మీరు నిర్ణయం చేయడమేమిటి, మేము అమలు చేయడం ఏమిటి? దిక్కు ఉన్న చోట చెప్పుకో అన్నారు, దానిపై ప్రభుత్వం ఆర్డినెన్సు తెస్తుందని ఆశించాము. ఆ విధంగా తెస్తే మేము హర్షించే వారం కూడా.

---

x x x Expunged as ordered by the Chair.

అన్ని చక్కెర ఫ్యాక్టరీలను మేము టేకోవర్ చేస్తున్నామని ఆర్డినెన్సు తెస్తే యూనానిమస్‌గా పాస్ చేసే వారం. అటువంటిది రాలేదు. ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోతున్న సమయంలో మిల్లర్లు ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నప్పుడు మొత్తం ప్రేడ్ టేకోవర్ చేస్తామని ఆర్డినెన్సు వస్తుందేమో అని అనుకున్నాం. అది రాలేదు. అటువంటి సందర్భాలలో ప్రభుత్వం ఆర్డినెన్సు అధికారం ప్రయోగించాలి తప్ప ఈ విధంగా ప్రభుత్వం ప్రకటించిన పాలసీలకు విరుద్ధంగా కాదు. ఇప్పటికే ఆలస్యమైనది, ఇంకా ఆలస్యమైతే 30 లక్షల రాబడి పోయింది. అనేవారు, అందుచేత తెచ్చాము అని రంగారెడ్డిగారు అన్నారు. జూదాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఒక పాలసీ స్టేటుమెంటు చేశారు. ఏది ఏమైనా గ్రామాలలో ప్రాకెటు కంపెనీలు, పేకాట, జూదాలు వంటివి సాగనివ్వను, వాటిని అరికడతాను, తగిన చర్య తీసుకుంటాను అని వారు ప్రకటన చేసారు దానికి ఇప్పుడు రంగారెడ్డిగారి ప్రారంభ ఉపన్యాసానికి ఏమైనా పొంతన ఉందా అని అడుగుతున్నాను. ప్రాకెటు కంపెనీలకు, పేకాటలకు గుర్రపు పందాలకు ఉండే తేడా ఏమిటి? తేడా ఏమీ లేదు, అంతా గాంబ్లింగే. ఒక దానిని అణచి వేయడం, మరొక దానిని ఎంకరేజి చేయడం ప్రభుత్వ పాలసీయా? కాదు కదా. ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనపై నిలబడాలని కోరుతున్నాను.

(శ్రీ) జె. వెంగళరావు :—నేను నిలబడ్డాను. ఆ పాలసీ మీదనే నిలబడ్డాను. 12-00Noon
అవి ఉండాలని కాదు మంచి సుముహూర్తం చూసి వాటిని తీసివేద్దాం. అంత వరకు ఓపిక పట్టంటి. అది కాస్త లో క్లాస్‌కు చెందినది. ఇది బలసినవారి గాంబ్లింగ్.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—బలసినవారి గాంబ్లింగ్ ఐతే ఉండవలసిందే అదికాదు. 90 శాతం పేదవారే ఆడుతున్నారు. బ్లాక్ మనీని వైట్ మనీ చేసుకోవడం కోసం బాగా ఉపయోగపడుతుంది. సెంట్రల్ గవర్నమెంటు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కండక్టు చేస్తున్నారు? వీటి యజమానులు తమకున్న బ్లాక్ మనీని గెలిచిన వారికి యివ్వడం ద్వారా వైట్ మనీ చేసుకోవడంకోసం గాంబ్లింగ్ ఉపయోగపడుతున్నది. ఇది పెద్ద గాంబ్లర్సుకు ఎక్కువగా ఉపయోగపడుతున్నది. ఈ బిల్లును ఉపసంహరించుకుని గాంబ్లింగ్ డెన్స్ లేకుండా చేయడానికి కృషి చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

(శ్రీ) ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మరొకసారి హామీ యిచ్చారు. చాలా సంతోషం. ఈ హామీలు మాటలలోనే ఉండి పోతున్నాయనేది అర్థం కౌతుంది. అందులో తర్జన భర్జనలు జరిగాయి. గాంబ్లింగును ప్రభుత్వం అణచివేస్తానని అంటున్నప్పటికి అణచివేసినట్లుగా కనిపించ లేదు. ఎన్‌కరేజి చేసినట్లు కనిపిస్తున్నది. ముఖ్యమంత్రిగారు చెప్పిన పాలసీని అమలు చేయవలసిన అవసరం క్యాబినెట్ మొత్తానికి ఉంది. అట్లా లేక్కుండా గాంబ్లింగ్‌ను ప్రోత్సహించే ధోరణిలో ప్రవర్తించడం పాలసీకి భిన్నం అయిన ఆక్టు కౌతుంది. అనేక రకాలుగా వస్తాయి. ప్రభుత్వం వారు మనస్ఫూర్తిగా అమలు

పరచాలి. పాలసీలో తేడా లేదు. ప్రభుత్వం వారు మాటలు చెబుతున్నారు. చేతలు వచ్చేసరికి గాంబ్లింగును ఎన్‌కరేజీ చేస్తున్నారు. ఆర్డినెన్సు కూడా తీసుకు వచ్చి ఎంతో ఎన్‌కరేజ్ చేస్తున్నారు. ఎక్స్‌ట్రార్డినరీ సర్కంస్టెన్సెస్‌లో తేవలసిన ఆర్డినెన్సు గాంబ్లింగ్ డెన్సు యజమానుల లాభం కోసం చేశారు. ఇది ప్రభుత్వ పాలసీకి అనుకూలమైనదా అని ప్రశ్నిస్తున్నాను. ఒక చర్చ జరిగింది. ప్రజలకు ఉపయోగించే పనుల కోసం ఆర్డినెన్సు తీసుకొని రావడంలో తప్పు ఏముంది చొక్కారావుగారు చెప్పడంలో దాదాపు కొన్ని లక్షల రూపాయలు చెరకు రైతులకు ఫ్యాక్టరి యజమానులు బకాయిలు పెట్టినప్పుడు రైతులకు కల్పించిన రక్షణ ఏమిటంటే అధికారం లేదు, చేయలేమంటున్నారు. పొగాకు పండించే రైతులకు కంపెనీలవారు బకాయిలు పెడితే రైతులకు రక్షణ కల్పించాలంటే అధికారం లేదు, చేయలేమంటున్నారు. ప్రజలకు ఉపయోగించే విషయంలో ఆర్డినెన్సు తీసుకురావడానికి అధికారం ఉండి కూడా ప్రభుత్వం ఏమీ చేయలేదు కాని గాంబ్లింగ్ కోసం తీసుకువచ్చారు. అది మంచిది కాదు. త్వరలోనే ముఖ్యమంత్రిగారు హామీ యివ్వవలసిన సమస్య కూడా ఒకటి వచ్చింది. గుంటూరులో జరుగుతున్న అమ్యూస్‌మెంట్ పార్కు గురించి హామీ యిచ్చారు. దానిని అణచి తీరుతామన్నారు. అప్పటినుంచి నేటివరకు గాంబ్లింగ్ డెన్ జరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎట్టి చర్యా తీసుకోలేదు. మునిసిపాలిటీవారు పోలీసువారు దీని గురించి ప్రయత్నం చేస్తున్నారు కాని క్యాబినెట్‌లో ఉండే ఒక మంత్రిగారు వారి తో చేతులు కలిపి తిరుగుతున్నారు. ముఖ్యమంత్రిగారు హామీ యిస్తే అందరు మంత్రులూ హామీ యిచ్చినట్లే. న్యాయశాఖ మంత్రిగారు గుంటూరు వచ్చినప్పుడు అమ్యూస్‌మెంట్ పార్క్ చాలా ఘనమైన విందు చేశారు అప్పుడు కలెక్టర్సు దగ్గర నుంచి అందరు ఆఫీసర్సునూ యిన్‌వైట్ చేశారు. వారు వచ్చినప్పుడల్లా అమ్యూస్‌మెంటు పార్కు కారులో తిరుగుతూ ఉండడం నేను స్వయంగా చూశాను. ముఖ్యమంత్రిగారు హామీ యివ్వడం మరొక మంత్రిగారు గాంబ్లర్సుతో తిరగడం వారి పాలసీకి ఏ విధముగా అనుగుణంగా ఉందో అర్థం కావడం లేదు. గాంబ్లింగుకి అమ్యూస్‌మెంట్ పార్కులకు విరుద్ధమని డిక్లేర్ చేస్తే చాలదు. ఆనెస్టుగా అమలు చేయండి. అమలు చేసినట్లుగా కనిపించండి గాంబ్లర్సు కార్సులో తిరుగుతూ ఉంటే ప్రజలు గ్రహిస్తారు. చెప్పే మాటలు ఆచరణలో చూపించాలి.

Sri A. Sriramulu :—Mr. Deputy Speaker Sir, this Ordinance, this Bill-they are a clear proof of the class character of the Government. What exactly is the character of this Government? Is it a Socialist Government? Is it a Democratic Government? Is it a Federal Government or is it a semifeudal, semi-Capitalist exploiting Government ? These are the three questions. This Bill provides the answer for all the three questions. What is horse-racing? It is a trade on the ignorance, misery and the poverty of the masses of India. This is the definition I give. Horse-racing is a trade on the ignorance of the illetarate masses of India by giving them a lot of inducement,

giving them false hope that they are going to get two lakhs or three lakhs of money. Money is being drained from the purse of the ordinary masses. If the Government is really interested in keeping up its proclamations-day in and day out we are seeing the proclamations of this ruling party who want to remove inequalities, they want to arrest exploitation, these are all words which have lost their significance and meaning. They are proclaiming from the house-tops that they are trying to build up socialism in India. There is a limit for the vagaries of any Government. Nobody will excuse the Government which wants to extend this exploitation which was found in Hyderabad city to the entire country. This class is so wide that it can extend it to whole of India. Perhaps with one more sentence it can go to other countries.

What exactly is the difference between horse-races, matka and the bracket ? I want the Minister, to very clearly tell me. As regards matka, you are encouraging it. Why don't you deal with Manjira Enterprises ? Some considered it as carrying on illegal business of allowing betting of horse-races that take place in all places- What you hold-illegal, you are now giving the licence to the Hyderabad Race Club. You are legalising it. This Race Club is a body of highly privileged men. Not more than 300 will be admitted as Members. Even to secure membership is a very difficult job and this race club has the patronage of almost all the Ministers. I think, our Chief Minister is also a patron. I do not know whether he continues to be. Previously he was the patron.

(శ్రీ జె. వెంగళరావు: — నాకు పేట్రనేజ్ లేదు. అలవాటు కూడా లేదు.

Sri A. Sriramulu:— I am glad. They will rope in very quickly. You must be very careful, otherwise they will trap you also. They are such capable men. They have been trapping millions and millions of people. To trap one single individual it is not going to be a difficult job for them,

About Rs.45 lakhs betting tax was collected by this Race-club. This is the money wich should be immediately credited to the Treasury. This club is simply an agent of the Government betting tax. They do not pay it to the treasury and the Government showed a lot of consideration for this social service organisation which is working for driving out poverty and this entire amount of Rs.45 lakhs has been converted into a loan without the sanction of the Legislature, no such thing can be done. This is undemocratic, So, the Government went to the extent of converting the tax which due to the Government into a loan. This is the patronage this race-club is enjoying. The Finance Minister is more clever when he says 'if I do not promulgate this Ordinance you would all blame me'. We would have supported you to the fullest extent. After all, collection of money is not the only object but it should be in tune with your declared policies. Why don't you licence the prostitutes? You will get much more. Why you are not doing it? Just as Japan and other contrie are doing, stipulating Rs. 10,000 per anum as the licensing fee. You will get lot of money. A civilised Government is also interested in the means for the achievment of ends.

Ends alone are not the criteria. So, this particular measure of issuing on Ordinance on the representation of the Race-Club that exploiting body, a body of privileged men and a body carrying on trade on the ignorance, poverty and misery of the masses of India, this is a surrender to the exploiters. This is a surrender of your principles. Thus, you are establishing that you are a highly captalistic exploiting Government. You are not a socialist and democratic Government.

12-10 p.m Why should they not admit people whoever wants to become members We know Mr. Vengal Rao was the Home Minister. I know from the Debates, he thought that this should be thrown open to everybody-such an extensive body consisting of two to three hundred men enjoying this patronage. This is the point which must be borne in mind. That is why I am appealing to the Finance Minister that we are prepared to lose this Rs.30 lakhs, for this is a stained money, this is useless money and this is a polluted money. This money, if you get Rs. 30 lakhs and spend it on the development schemes, these schemes will not bear fruit and on the other hand it is a tainted money. We do not want this tainted money of Rs.30 lakhs. Please stop this measure; abolish the race-club; do not extend it and extend it to the entire country. My humble request to the Minister and the Chief Minister is please withdraw. You are not very serious about socialism. You are not an exploiting Government.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):-అధ్యక్షా, ఈ ఆర్డినెన్సు బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. గల పర్యాయము ఈ శాఖ ముఖ్యమంత్రిగారి దగ్గర వుండేది. హార్స్ రేసెస్‌ని తీసివేస్తామని హామీ యిచ్చారు. ఇప్పుడు ఈ బిల్లును రంగారెడ్డి గారు తీసుకవచ్చారు. ఈ గేమ్ కేవలము డబ్బు వున్నవారే ఆడతారనికాదు. పేదవారు ఎక్కువగా ఆడుతూ వుంటారు. ఈ రేసెస్ జరిగే కాలమంతా చిన్న వారు కూడ తమ తమ ఆదాయాలను ఇంటి సంక్షేమానికి ఖర్చు పెట్టుకొనకుండా దీనిలో ఖర్చు పెడుతూ వుంటారు. ఇంటిలో బిడ్డలకు అన్నము వుండదు. అద్దె కట్టరు. ప్రభుత్వానికి 30 లక్షల ఆదాయము వస్తుందని ఈ చర్య తీసుకొంటారా? వైన్ షీరు ప్రాగినట్లుగా పేదల రక్తము ప్రాగుతారా? ప్రజలను తీర్చి దిద్దే విధంగా వుండాలి కాని ఈ విధంగా కాదు. రేసెస్ మద్రాసులో జరుగుతున్నా, బెంగుళూరులో జరుగుతున్నా ఇక్కడనుంచి బెట్ కడుతూ వుంటారు. వారుకూడ ఆడుతున్నారా అని ప్రశ్న వేస్తే సరియైన పద్ధతిలో జవాబు చెప్పాలి కాని చాల ఆటలు ఆడుతూ వుంటాను అని సమాధానమివ్వడము న్యాయము కాదు. లేడీ లెజిస్లేటర్సు ఏదైనా అడిగినపుడు ఎట్లా సమాధానమివ్వాలనేది మంత్రులు నేర్చుకోవాలి. రేసెస్ అంటే అదికూడ ఒక గాంబ్లింగ్. యమ్.యల్.ఏ హాస్టల్ గాంబ్లింగ్ హౌస్ క్రింద తయారైనది. అక్కడ ప్లేయింగ్ కార్డ్స్ ఆడకుండా చూస్తాము అని ముఖ్యమంత్రిగారు హామీకూడ యిచ్చి వున్నారు. ఇది గాంబ్లింగ్ కాదా అని అడుగుతున్నాను. ప్రతిబస్తీలోను మట్కా ఆడుతున్నారు. ఈ గాంబ్లింగ్‌ని ఆపుతామని యిచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నాను. ప్రజల కష్టాలు మాకు తెలుసు. రేస్ క్లబ్ వాళ్ళు

రిక్వెస్ట్‌చేస్తే ఆర్డినెన్స్‌ను ఇన్యూ చేస్తారా? ప్రభుత్వము వేసే పన్నులను మోయు లేకుండా వున్నామని ప్రజలు మొర ఎత్తుకొంటూ వుంటే ఏమాత్రము ప్రభుత్వము వినడము లేదే. కూరగాయల నుంచి ప్రతి వస్తువు మండిపోతున్నాయి. అంటే వినేవారు లేరు. 30 లక్షల ఆదాయము ప్రభుత్వానికి పెద్ద మాట కాదు. రేస్ కోర్సు స్థలములో ఒక పెద్ద పరిశ్రమను పెట్టవచ్చు. అన్ ఎంప్లాయిమెంటును పరిష్కరించవచ్చును. ప్లేయింగ్ కార్డ్స్ ఆడుతున్నవారిని ఖతంచేస్తామని చెబుతూ వీరికి పెర్మిషన్ యిస్తున్నారు. కనుక దీనిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వము ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, ఏది ఎట్లా వున్నా ఒక వాస్తవాన్ని మాత్రము చూడవలసి వుంటుంది. షెట్టుబడిదారీ, జమీందారీ ప్రభుత్వము క్రింద తమ బ్రతుకులు జూదము క్రింద మారిపోయినవి అని బయట జనము అనుకొనేది మాత్రము గమనించాలి ఎన్నికల మొదలు రోజూ బజారులో సామాను కొనే వరకు సమస్తమూ జూదము క్రింద మారిపోయింది. దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిది. జమీందారీ షెట్టుబడిదారీ ప్రభుత్వము కనుక వర్గరీత్యా చేసే పని అదే. చెప్పేది ఒకటి, చేసేది మరొకటి. చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని కోరుతున్నాము. డబ్బు రాబట్టుకొనడమే వారి ఉద్దేశ్యమయితే ధనికుల పైన ఆదాయాన్నిబట్టి, ఆస్థులనుబట్టి పన్నులను వేయాలన్నాము. ఇంతకన్న ఎక్కువ ఆదాయం వస్తుంది. ఈ బిల్లువల్ల 30 లక్షలరూ. ల ఆదాయం వస్తూవుంటే మేము చెప్పినట్లు పన్నులు వేస్తే 180, 200 కోట్ల వరకు ఆదాయము వస్తుంది. మిగిలిన పన్నులను వేసే పని వుండదు. ఇదేకాకుండా భాగ్యలక్ష్మి లాటరీ గురించి ఎంత ప్రచారము జరుగుతున్నదో అందరికి తెలుసు. ఒక రూపాయి ఇన్వెస్ట్ చేయండి, 10 లక్షలు వస్తాయి. పాన్‌పాపువాడు పెద్ద బంగళా కట్టుకొన్నాడు. ఈరకమైన మోత రేడియోలో చెవులు చిల్లులు పడేటట్లు విన్పిస్తూ వున్నారు. ఒక నెల జీతము పెడితే 2 సం. లకు సరిపోయే డబ్బు వస్తుందని పెట్టి సర్వనాశనమవుతున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడడము బాగుండదు. డబ్బు వస్తోందని ఇట్లా పోతూవుంటే ఇది ఇంతటితో ఆగదు. మన పవిత్ర భారతదేశములోనే మహా బూష్టు గవర్నమెంటు వ్యభిచార వృత్తికి లైసెన్సులు యిచ్చి నడుపుతున్నది. కొద్దిరోజులలో అక్కడకు దిగజారుతారనడములో నాకు ఎట్టి ఆశ్చర్యము లేదు. ఇది అవినీతికరమైన విషయము. దీనిని ప్రభుత్వము ఉపసంహరించుకోవాలని శ్రీ సి. వి. కె. రావుగారు పెట్టిన తీర్మానమును పూర్తిగా బలపరుస్తున్నాము. గౌరవనీయులైన మంత్రిగారు పీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతి శాసనములో వున్న లేడీ మెంబరు ఈశ్వరీబాయిగారు ఒక్కరే. ఆమె ఉద్దేశాలను శంకించవలసినపని లేదు. మీరుకూడ ఆడతారా అని ఆమె మంత్రిగారిని అడిగినపుడు వేను ఆడే ఆటలు చాల వున్నవి అని మంత్రిగారు అనడము అంటే అది విపరీతార్థానికి దారి తీస్తుంది. అందువల్ల మంత్రిగారు వారంతట వారు సహృదయంతో శాసనము విజ్ఞతను ప్రదర్శిస్తారని ఆశిస్తున్నాను.

12-20 p. m. (శ్రీ) పి. రంగారెడ్డి :—అధ్యక్షా, నేను మిగిలిన విషయాలకు జవాబు చెప్పే ముందు ఆఖరు మాట్లాడిన మార్క్సిస్ట్ సభ్యులు (శ్రీ) ఓంకార్ గారు చెప్పినదానికి సమాధానం చెబుతాను. నేను ఆడే ఆటలు అనేకం ఉన్నాయి అనేదానికి వారు అభ్యంతరం తెలిపినట్లుగా తోస్తున్నది. ఆడే ఆటలలో ఎన్ని మంచి ఆటలు వున్నాయో చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. వారు ఎందుకు దీనినుండి విపరీతార్థం తీసుకున్నారో నేను వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకోలేకుండా వున్నాను. కాని నా భావంలో అనేకమైన మంచి ఆటలు వున్నాయి. ఆ ఆటలు ఆడుతూవుంటాను ఈ ఆట ఆడను అనేదానికి వారు వేరే అభిప్రాయం తీసుకొని వుంటే వారు దానిని ఉపసంహరించుకోవాలికాని నేను ఉపసంహరించుకోవలసిన అవసరం నాకు కన్పించలేదు.

(శ్రీ) ఓంకార్ :—మంచి ఆటలతోపాటు చెడు ఆటల లిస్టు ఇచ్చి మంచి చెడుల మధ్య ఏరకమైన విచక్షణ చూపకుండా వాడిసందుకు వచ్చే అర్థానికి ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పమనండి.

(శ్రీ) పి. రంగారెడ్డి :—ఏమైనా దీనిగురించి కాలాన్ని వృధా చేయనక్కర లేదు. నా మనస్సులో వున్నవి మంచి ఆటలేకాని వేరే ఆటలు కావు.

(శ్రీ) సి. వి. కె. రావు :—మంచి ఆటలు ఏవో చెప్పమనండి.

(శ్రీ) పి. రంగారెడ్డి :—గ్రంథాలయానికి వెళ్ళి మంచి పుస్తకాలు చదవడం మంచి ఆట.

(శ్రీ) సి. వి. కె. రావు ;—నేను ఎప్పుడూ అక్కడ వారిని చూడలేదు.

(శ్రీ) పి. రంగారెడ్డి :—వారు గ్రంథాలయాలకు వెళ్ళకపోతే అది నాతప్పా అధ్యక్షా? అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. సహజంగా, వారు ఇది పెద్ద జూదం. ఈ జూదాన్ని మన రాష్ట్రంలోకాని, ఇంకెక్కడైనాకాని ప్రబలేటట్లు చేయడం, దీనిని వినియోగం చేయడం మంచిదికాదు అని చెప్పారు. దానికి మొదటే నేను సమాధానం చెప్పాను. ఇది ఇదివరకు వుండినదే. ఇప్పుడు వచ్చిన సవరణ ఇంటర్ వెన్యూ అనేదానికిమాత్రమే. 1974 లో యాక్టు చేసినప్పుడుకూడా ఇది చర్చకు వచ్చింది. వాటిలో ఏవేవి నిషేధించాలి అనే విషయం చర్చకు వచ్చింది. మక్తా, పేకాట, ఇంకా కొన్నిరకాల ఆటలు మనం నిషేధిస్తూ వాటిలో చేర్చుకున్నాము. అప్పుడు సభ చర్చించి మలకపేట రేస్‌కోర్సును అనుమతింప చేస్తామని దానికి అనుమతి ఇచ్చారు. పోతే వున్న బృహత్తర సమస్య ఇటువంటివి నిషేధించాలా లేదా అనేది. నిషేధించవలసినవి అనేకం వున్నాయి. ఎబీసీనిటి వున్నవాటిని నిషేధించాలి. వాటిని సమాజంలో పెరగకుండా చూడవలసిన అవసరం వుంది. కాని అవన్నీ శాసనాలవల్ల చేయగలుగుతామా అనేది కూడా చూడాలి. మనం అనేక శాసనాలుచేసి చూశాము. మనకు అనుభవం వుంది. సమాజంలో మార్పు రావాలి, సంఘంలో మార్పు రావాలి. దానికి ప్రయత్నం

చేయాలి. ఆ ప్రయత్నంతోపాటు ఆనాడువున్న వాతావరణాన్ని పురస్కరించుకొని మనం నిజంగా అటువంటివాటిని నిషేధించాలి, రద్దుచేయాలి. అటువంటి సమయాన్ని సత్వరం తీసుకురావడానికి మనమందరం కలసి ప్రయత్నం చేద్దాము.

శ్రీ ఓంకార్ :—చట్టరీత్యా ప్రోత్సహిస్తూ భావరీత్యా నిషేధించడం ఎలా? చట్టరీత్యా నిషేధిస్తూ భావరీత్యా మార్పు తీసుకువస్తే బాగుంటుంది.

శ్రీ పి. రంగారెడ్డి :—సిగిరెట్లు త్రాగడం మంచిది కాదన్నాము, దానికి ప్రచారం చేస్తున్నాము. మన దేశంలో జరుగుతున్నదో లేదో కాని కొన్ని దేశాలలో సిగిరెట్ పెట్టెపైన దయచేసి సిగిరెట్లు త్రాగవద్దు అని ప్రకటించి అమ్మటం జరుగుతున్నది. ప్రచారం గురించి ఒక పద్ధతి చెబుతున్నాను.

శ్రీ ఓంకార్ :—సిగిరెట్లు, జూదము ఒకటే అవుతాయా?

శ్రీ ఎ శ్రీరాములు :—సిగిరెట్ పెట్టెలో ఒక టికెట్ పెట్టి లక్ష రూపాయలు వస్తుందంటే ఎలా వుంటుంది?

శ్రీ పి. రంగారెడ్డి .—ఇప్పుడు అలా చేయడంలేదు.

శ్రీ ఎ శ్రీరాములు :—మద్రాసులో గుర్రాలు పరిగెత్తుతున్నాయి ఇక్కడ కట్టుకోండి అంటున్నారు. ఆవిధంగా ఎంకరేజ్ చేయడంలేదా?

శ్రీ పి. రంగారెడ్డి :—ఆవిధంగా ఎంకరేజ్ చేయడంలేదు. ఇది వున్నప్పటికీ ఎవరూ వెళ్ళకూడదని అంటున్నాము. కాని ఇది వుంది కనుక, ఆదాయం వస్తుంది కనుక అది రద్దు అయ్యేవరకూ మనం ఇది పెట్టుకొంటున్నాము

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—రద్దు చేయటానికి బదులు విస్తృతం చేయాలను కుంటున్నాము.

శ్రీ పి. రంగారెడ్డి :—నూళ్ళూరుపేటలో పెట్టాలంటే మేము పెట్టమా?...

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—తడలో పెట్టదలచుకున్నారా అని నేమ అడిగాను కాని నూళ్ళూరుపేటలో పెట్టమని నేను చెప్పలేదు. నేను చెప్పని విషయాలు చెప్పినట్లుగా మీరు చెబుతున్నారు.

శ్రీ పి. రంగారెడ్డి :—తడలో పెట్టమన్నారు మేము పెట్టదలచుకోలేదు. ఇంకొంతమంది తిరుపతిలో ఎందుకు పెట్టకూడదన్నారు. మేము నిరాకరించాము. దానిని మేము ప్రోత్సహించదలచుకోలేదు.

శ్రీ ఎ. శ్రీరాములు :—కేస్ క్లబ్ మోనోపలి ఎందుకు, ద్వారకా హోటల్లో పెట్టవచ్చుకదా. ప్రతి హోటల్లో ఒక రూమ్ పెట్టుకొని బెట్టింగ్ స్టార్ట్ చేయవచ్చును కదా.

శ్రీ పి. రంగారెడ్డి :—స్టార్ట్ చేసుకోమని మేము చెప్పడంలేదు. స్టార్టు చేసుకోవడం మంచిదికాదు. ఈ రాజధాని పట్టణంలో మనం ఎన్ని జరగకూడదని

అనుకున్నవి జరుగుతున్నాయో మనకు తెలియదా ? మనం జరుగకుండా చూడాలి. అందుకు సమయం వుంది, వాతావరణం వుంది

శ్రీ సి. వి. కె. రావు :—చెడు పనులు జరగకుండా చూడటానికి ఒక ముహూర్తం పెడతారా ?

శ్రీ ఓంకార్ :—జమీందారీ పెట్టుబడిదారి వ్యవస్థ నిర్మూలం కావాలన్నారు దానికైనా సహాయం చేస్తారా ?

శ్రీ పి రంగారెడ్డి :—వారు చెప్పిన విషయాలన్నీ నేను ప్రశాంతంగా విన్నాను. నేను చెప్పేది కూడా ప్రశాంతంగా వినమనండి అధ్యక్షా. నాకు అనుభవం వుంది, నేను అన్‌పార్లమెంటరీ మాట ఏదీ ఉపయోగించను

శ్రీ ఎ. శ్రీరాములు :—టూ మచ్ పార్లమెంటరీ వాడుతున్నారు.

శ్రీ పి. రంగారెడ్డి :—సోషలిస్టు డెమోక్రటిక్ నాయకులు రేస్ క్లబ్ వారు విజ్ఞప్తి చేస్తే, వారు రిప్రజెంట్ చేస్తే ఈ ప్రభుత్వం వారికి వంగి ఆర్డినెన్స్ ప్రతిపాదించిందని చెప్పారు. వారు కాక ఇంకెవరు అడుగుతారు ? నడుపుతున్నది వారు. వారినుండే రిప్రజెంటేషన్ రావాలి ఒక ప్రత్యేకమైన ఒక సంస్థను నిర్వహిస్తూ, మద్రాసు వారితో సంప్రదించుకొని, మాకు ఈ అభిప్రాయం వుంది.....

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—మీరు మొదట చెప్పినప్పుడు మాకైతే మేము ఇస్యూ చేశాము, 30, 35 లక్షల ఆదాయం వస్తుందనే ఆర్డినెన్స్ ఇస్యూ చేశామని చెప్పారు. ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌లో డెన్ టనర్ కోరినప్పుడు ఇస్యూ చేసినట్లు చెప్పారు. మీరు చెప్పిన వాటిలోనే వ్యత్యాసం వుంది. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా, అభివృద్ధి కార్యక్రమాలకోసం ఖర్చుపెట్టటానికి దానిని సంపాదించ కోవాలనే ఉద్దేశంతో ఆర్డినెన్స్ ఇస్యూ చేశామని ప్రారంభోపన్యాసంలో చెప్పారు, ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌లో కోట్టు టనర్ కోరకపోతే ఎట్లా చేస్తామంటున్నారు.

(Mr. Speaker in the Chair)

శ్రీ పి. రంగారెడ్డి :—నేను ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్ చదివాను. గౌరవసభ్యులు కూడ చదివే వుంటారు. కనుక మరల రిపీట్ చేయడం ఎందుకు, మేము చదివింది చెబుతున్నారని అంటారని నేను చెప్పలేదు. మాకు అటువంటి రిక్విజిషన్ వచ్చింది. దానిపైన ఆలోచన చేసి కొంత ఆదాయం వస్తుందనే దానితో ఆర్డినెన్స్ అవసరం గురించి చెప్పాను, 31 వ తేదీనుండి ప్రారంభం అవుతున్నాయి, రెండవ తేది నుండి యివ్వవలసి వచ్చింది. ఇందులోకి వేరవారు కూడా వెడుతున్నారన్నారు నిజమే దీనిని ఎప్పుడో ఒకసారి రద్దు చేసుకోవాలి మద్రాసువారు చేసుకుంటున్నారు. ఏ కారణముచేత చేసినా వారిని అభినందిస్తున్నాను. అటువంటి సమయం

12-30 p. m

రావాలని మనంకూడా రద్దుచేసుకోవాలనే సభ్యుల అభిప్రాయంతో ఏకీభవించడానికి ఎటువంటి ఆక్షేపణ లేదు. పేద్దవారు వెడుతున్నారని ఈశ్వరీబాయిగారు యిత రులు కూడా చెప్పారు. నిజమే, పేదవారు వెళ్లి నష్టపడుతూవుంటే ప్రస్తుతం విచారాన్ని ప్రకటించాలి. పెద్దవారు గ్యాంబ్లింగ్‌కు వెడుతున్నారని వంకా సత్యనారాయణగారు చెప్పారు. వారు వెళ్ళి అక్కడ పోగొట్టుకుంటే దానివల్ల ఆదాయంవస్తే సంతోషపడవలసిందే లక్షాధికారులు, కోటీశ్వర్లు వెళ్ళి పోగొట్టు కుంటే దాని ద్వారా టాక్స్ యీ రూపములో అయినా వస్తూవుంటే ఎందుకు విచారించాలి?

శ్రీ వంకా సత్యనారాయణ:—దానికి అభ్యంగరంలేదు. పెద్దవారు యీ పనిచేస్తూ రెండవ పనికూడా చేస్తున్నారు.బ్లాకుమనీని వైట్‌మనీ చేసుకుంటున్నారు గెలిచినవారి పేరుతో గాకుండా వీరు గెలిచినట్లు కొంత రెమ్యునరేషన్ తీసుకుంటు న్నారు. అది అరికడతారా?

శ్రీ పి రంగారెడ్డి:—పోతే దురదృష్టవశాత్తు యిక్కడ ఒక పదం వాడడం జరిగింది. నేను మరి ఆ పదాన్ని వాడదలచుకోలేదు సభ్యుల మనస్సులో వుండి వుంటుంది. దానిని తమిరు దయతో తమకు వున్న గ్రంథాలను పరిశీలన చేసి యిది అన్‌పార్లమెంటరీఅని చెప్పారు. తమరిని అభినందిస్తున్నాను. ఒక విషయం, యిది అటువంటి పరిభుత్వమా? పీపుల్స్ గవర్నమెంటా అనేది ఒక నిమిషం చర్చ చేస్తే తప్పు లేదేమో అనిపిస్తుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—రూలింగు యిచ్చిన తరువాత పరిస్తావించడానికిలేదు.

శ్రీ పి రంగారెడ్డి:— దాని మిద పరిస్తావించడం లేదు ఇది ఫలానా పరిభుత్వం అనిచెప్పారు. వారు రూలింగు యిచ్చారు.

* * * *

శ్రీ పి. రంగారెడ్డి:—అటువంటి పార్టీని నాలుగున్నర కోట్ల ప్రజలు ..

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—నేను పార్టీని అనలేదు, ప్రభుత్వాన్ని అన్నాను.

శ్రీ పి. రంగారెడ్డి:—ఆ పార్టీవారి ప్రభుత్వమే యిక్కడ వుంది. నాలుగు న్నర కోట్ల ప్రజలలో నాలుగు కోట్ల మంది ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులతో కూడుకున్నటువంటి పాపులర్ గవర్నమెంటు యిక్కడ పని చేస్తున్నదని చెబు తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—కాంగ్రెస్ ప్రభుత్వం అనలేదు, యీ ప్రభుత్వం అన్నాను.

Sri P. Ranga Reddy:—This is Congress Government. This is Andhra Pradesh Government headed by the Congress Government.

---

* * * * Expunged as ordered by the Chair.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నేను అన్నది యీ ప్రభుత్వాన్ని. యీ బిల్లు మూవ్ చేసిన ప్రభుత్వాన్ని, ఆర్డినెన్సు మూవ్ చేసిన ప్రభుత్వాన్ని అన్నాను.

శ్రీ పి. రంగారెడ్డి :—ఏమైనప్పటికి యిటువంటి పార్టీకి యిటువంటి ప్రభుత్వానికి అటువంటిది ఎప్పటినుండి అయిందని అప్పటినుండి ఆలోచిస్తున్నాను. నేను కూడా ఆ పార్టీలోకే వస్తాను; ఆ పార్టీ ప్రభుత్వములోకే వస్తాను; అని మొన్న 17వ తేదివరకు చెప్పినటువంటి శ్రీనివాసులురెడ్డి గారు గ్యాంబ్లర్సు ప్రభుత్వం అన్నారు అంటే దానిలోకే ఎందుకు వస్తానని సంతోషించారని అడుగుతున్నాను.....

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇప్పటికి నేను కాంగ్రెస్ వాదిని. మీరు దూరం కొట్టినా 30 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో వున్నటువంటి కాంగ్రెస్ వాదిని. వ్యక్తి మీకు పనికి రాకపోవచ్చు, కాని నేను కాంగ్రెస్‌ను ప్రేమిస్తాను, మిమ్ములను ప్రేమించ లేను, మీరు ప్రాహ్వ దృష్టితో ప్రజలను హింసించేవారు, చూచేవారు, యీ ప్రభుత్వాన్ని ప్రేమించలేను. 30 సంవత్సరాలు కాంగ్రెస్‌లో వున్నాను మీకు వ్యక్తులతో నిమిత్తం లేదు, పని లాని వ్యక్తులను దూరం కొడుతారు. కావలసిన వ్యక్తులను లోపలకు చేర్చుకుంటారు. అది మీ ప్రభుత్వ వ్యవహారం. తమరు పార్టీ వ్యవహారాలు చర్చించుకుంటే నాకు అవకాశం ఇవ్వాలి. లేకపోతే న్యాయంగాదు. పార్టీ వ్యవహారాలు యీ వేదికమీదకు తేవడం న్యాయమా? మీకు పనికివచ్చేవారు అయితే మంచివారు, మీకు పనికిరానివారు దూరంఉండాలి, యిది ప్రభుత్వ వ్యవహారం పార్టీరాజకీయాలు కావాలంటే యిద్దరికి వేదికమీద అవకాశం యివ్వాలి.

శ్రీ యం. ఓంకార్ :—కాంగ్రెసువారు నాలుగున్నర కోట్ల ప్రజల విశ్వాసం చూరగొని వచ్చారంటున్నారు మంత్రిగారు, ఎన్నికలనే జూదములోనా?

శ్రీ పి. రంగారెడ్డి :—ఉన్నటువంటి వాస్తవాన్ని.....

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఉన్నటువంటి వాస్తవం అంటే ఎప్పుడు వెంగళరావుగారు యిండిపెండెంటుగా కంటెస్ట్ చేయలేదా? నేనే తప్పిదం చేశానా? పార్టీ వ్యవహారాలు ఈ వేదికమీదకు ఎందుకు తెస్తున్నారు? నాకు కూడా అవకాశం యివ్వండి. నేను చెబుతాను.

శ్రీ పి రంగారెడ్డి :—నేను తీసుకరాలేదు. మీరే దానిని ప్రారంభించారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నేను ప్రభుత్వం గురించి అన్నాను. పార్టీ గురించి అనలేదు.

శ్రీ పి. రంగారెడ్డి :—నేను చెప్పాను. ఆ పార్టీకి చెందిన ప్రభుత్వమేవుంది యిక్కడ.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మీ పార్టీ బలం పెనుకాల తెచ్చుకోడానికి అవకాశము కల్పించుకుంటున్నారు. నేను అన్నది ప్రభుత్వమే, ప్రభుత్వం వేరు, పార్టీ వేరు.

Sri P. Ranga Reddy:—It cannot be. I am telling this is Congress Government. It is Congress People's Government headed by Sri J. Vengal Rao, the Chief Minister. I repeat it again. అధ్యక్షా, దురదృష్టవశాత్తు వేరే విషయాలలోకి వెళ్లాము. ఏమైనప్పటికి ఆ సమస్య పరిలేస్తాము. పోతే శ్రీరాములుగారు కూడా చెప్పారు యిటువంటివి అన్ని మనము ప్రోత్సహించకూడదని, దీనిని ఎంత త్వరగా నిషేధించుకుంటే అంత మంచిది అన్నారు. ఆ విషయములో చెప్పాను.

(శ్రీ ఎ. శ్రీరాములు :—45 లక్షలగురించి చెప్పండి. ప్రజలకు తెలియాలి. వారు కలక్టు చేసిన టాక్స్ లోన్‌గా కన్వర్టు చేశారు ఇంటరెస్టులేకుండా అది ఎంత వరకు సబబుగా వుంది? ఇదేనా సోషలిజం అంటే ?

(శ్రీ పి. రంగారెడ్డి :—ముందు యింటరెస్టు లేకుండా యివ్వలేదు. They have paid interest. The total interest they have paid is Rs. 3,96,655.95

(శ్రీ యం. ఓంకార్ :—ఎన్ని ఏండ్లు ? ఎన్ని లక్షల రూపాయలు ? నెలకు నూటికి ఎంతపడింది ?

Sri A. Sriramulu :—A Sentence from the Audit Report, "The betting tax collections so retained by the Club were treated under executive orders of the Government, as loan granted to the Club carrying no interest."

(శ్రీ యం. ఓంకార్ :—ఏది నిజము ? ఆ రిపోర్టు నిజమా ? మంత్రిగారు చేసిన స్టేటుమెంటు నిజమా ?

(శ్రీ సి. వి. కె. రావు :—ఆ యిన్ఫర్మేషన్ ఎక్కడినుండి వచ్చింది ? ఏ సోర్స్ నుండి వచ్చిందో చెబుతారా ?

(శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆడిటు రిపోర్టులో రెవిన్యూ రిసీట్సు పేరగ్రాఫ్‌లో 'without carrying any interest' అని వుంది. యింటరెస్ట్ వసూలు చేసినట్లు మీరు చెబుతున్నారు.

Sri P. Ranga Reddy;—That information relates to 1961—1967. That is also correct. Subsequently we have charged interest. First at 8% and then it was raised to 10%.

Sri A. Sriramulu:— So there is no interest for that Rs.45 lakhs.

Sri P. Ranga Reddy: — I have to agree.

Sri A. Sriramulu:— It is only a statement of fact. For that interest free loan, what is the propriety and what is the object? Are you going to prove the class character of them. This is Congress Government and the Congress has to be defined.

12-40 p.m. శ్రీ ఎం. ఓంకార్ :—మా నియోజక వర్గంలో మొగదంపూర్‌లో ఒక లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌కు ఒక లక్ష రూపాయలు లేవని ఆపారు. ఇప్పటికి 10 సంవత్సరాలు అయింది. వీరికి 45 లక్షల రూపాయలు ఇచ్చారు. ఏ ఉత్పత్తి చేయడానికి ఇచ్చారు? నాన్ ప్రొడక్టివ్ సెక్టారుకు డబ్బు లేదని అంటారు. స్కూలు బిల్డింగుకు డబ్బు లేదని అంటారు. ఇది ఏ ప్రొడక్టివ్ సెక్టారు?

శ్రీ సిహెచ్. కాశయ్య :—ప్రభుత్వం ఇదివరకు ఇంప్రెస్టు వసూలు చేయలేదు కాబట్టి ఇప్పుడైనా ఉస్తర్వులు జారీ చేసి ఇంప్రెస్టు వసూలు చేస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి:—ఇప్పుడు ఇంప్రెస్టు వసూలు చేస్తామని అన్నాము. 1961 నుంచి 1967 వరకు ఇంప్రెస్టు వసూలు చేయాలనేది కూడా పరిశీలనలో ఉంది.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇంప్రెస్టుతో సహా మొత్తం ఏ రోజుకు వసూలు చేస్తారు?

శ్రీ పి. రంగారెడ్డి:—1977 లోగా లభుతుంది. ప్రతి సంవత్సరం వారు కట్టవలసినటువంటిది కడుతూ ఉన్నారు.

శ్రీ ఎం. ఓంకార్ :—ఈ సంవత్సరం ఆఖరులోగా చేయులేరా?

శ్రీ పి రంగారెడ్డి:—ప్రత్యేకంగా నేను చెప్పవలసినటువంటి విషయాలు ఏమీ లేవు. దీనిని సంపూర్ణంగా నిషేధించుకుందామ్ అనేటటువంటి సమయం కోసం వేచి, అటువంటిది తెచ్చే దానికి అందరం ప్రయత్నం చేద్దాము. దీనికి పేదవారు వెళుతున్నారనే విచారాన్ని గౌరవ సభ్యులు ప్రకటించారు. నేను వారి అభిప్రాయాలతో పాలు పంచుకొంటున్నాను. అటువంటి వారిని వెళ్ళవద్దని మనం చెప్పడానికి ప్రయత్నం చేద్దాము. ఏమైనప్పటికీ ఈ సవరణలను సభవారు ఆమోదించాలని కోరుతూ శ్రీ సి.వి.కె. రావుగారు తమ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, చాలా నీరు ప్రవహించేసింది. ప్రభుత్వం డెలిబరేట్‌గా ఒక ఆర్డినెన్స్‌ను తెచ్చి పెట్టింది. సిద్ధాంత రీత్యా, సూత్రాల రీత్యా, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా దీనిని వ్యతిరేకించకతప్పదు. అయితే శ్రీ రంగారెడ్డి గారు తెచ్చినటువంటి ఆర్గ్యుమెంట్స్ కోర్టులో ఇంపుగా ఉంటాయేమో కాని పేతు వాదంగా చూస్తే అంత ఇంపుగా కనబడవని నేను భావిస్తున్నాను. శ్రీ రంగారెడ్డి గారు చాలా లోతైన మనిషి, నిండైన మనిషి. అంతమాత్రంచేత ఆ బ్రహ్మాస్త్రాన్ని ఇటువంటి పనికిమాలిన ఆర్డినెన్స్ మీద ఉపయోగించడం నేను హర్షించలేక పోతున్నాను సినిమాలు, ఇతర ఎన్‌టర్‌టెయిన్‌మెంట్సు ఏదైతే ఉన్నాయో వాటిని పోత్సహించడం మంచిది. అప్పుడు మేము ఏమీ ఆభ్యంతరం చెప్పలేదు. యిప్పుడు జూదాన్ని ప్రోత్సహించడానికి అభ్యంతరం చెబుతున్నాము. కాబట్టి ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వం కార్యాచరణలో ప్రజలను

పీడిస్తున్నది. ప్రజలను చులకన చేస్తున్నది. మిమ్ములను చులకన చేస్తున్నది. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వం ఎందుకు దీనిపైన ఇంత పట్టుదల చూపిస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. శ్రీ రంగారెడ్డి గారికి తెలుసు. ఎంతో రాజకీయ కాలం నుంచి శాసనసభ్యుడు. అనుభవం వున్నటువంటి వ్యక్తి. మా ప్రతిపక్షాలతులు కాంగ్రెసుకు వున్నాయనీ అంటే ఊహా ప్రపంచంలో ఉన్నాడని అనిపిస్తుంది ఏదైనా ఒక విషయం న్యాయమని అపోజిషనువారు లేవనెత్తితే రాజకీయంటి వ్యక్తి ఉపసంహరించుకునేవారు. ఇప్పుడు నేను పాయింటు రైజ్ చేసినది అని కాదు కాదు. కౌన్సిల్ బెంచెస్‌లోని వారి వైపు రాజకీయ రేసు క్లబ్‌ల లో ఎంత మంది మెంబర్స్ నాకు తెలియదు ఈ విషయం రంగారెడ్డి గారిని అడిగితే తప్పు ఏమిటని అనవచ్చు. మనం కొన్ని ధర్మాలకు, నియమాలకు కట్టుబడి ఉండాలి ప్రజల ప్రతినిధులుగా ఉన్నమీపట మనకు గిట్టుబాటు అని అనుకున్నా వాటి జోలికి పోకూడదు. ఈనాడు గ్రామాలలో, పట్టణాలలో ప్రజలు తిండిలేక ఎంతోమంది పస్తులుంటున్నారు. ఇది నెమ్మదిగా పరిష్కరిస్తాము అంటున్నారు హైదరాబాదు రేస్ క్లబ్ కోరింది కాను, ఇంటర్ వెన్యూ రేసులో 80 లక్షలు వస్తుంది కనుక యిది తీసుకొని వచ్చామని అంటున్నారు. ఈ 80 లక్షలు వచ్చేది పోగొట్టడం ఎందుకు అనే భ్రమలో ప్రభుత్వం వుందేమో ? నేను ఒక ఛాలెంజి చేస్తున్నాను. ఒక సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండంగా మార్పు చేసారు. బ్రహ్మాండమైన బలాన్ని సంపాదించుకున్నారు. యిదివరకు ఉన్నటువంటి అలజడులు లేనే లేవు అందుచేత అయన ఊరికి వస్తే –ఆయన, నేను ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో మాట్లాడతాము. ఇది సమంజసమని ప్రజలు ఒప్పుకుంటే నేను ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటాను. అప్పటివరకు ఆగమనండి. మంత్రిగారు చాలా చక్కగా వాదించవచ్చు, న్యాయ రీత్యా, శాసన రీత్యా, సిద్ధాంత రీత్యా చూస్తే ఇదిసబబైనది కాదు. క్లాకు మార్కెటీర్స్, స్మగ్లర్లు, హోర్డర్లు వున్నారు. వారిమీద 80 లక్షలు కాదు 4 కొట్లు వేయండి. మేము సంపూర్ణంగా బలపరుస్తాము. మీకు యిది తప్పు అని తెలిసి కూడా ఎందుకు చేస్తున్నారు ? మనది బాధ్యతతో కూడిన వ్యవస్థ. మనం బాధ్యతతో కూడిన మనుష్యులం. ప్రజలకు జవాబు చెప్పవలసిన మనుష్యులం. కాంగ్రెసు పార్టీకి మెజారిటీ వుందని అంటున్నారు. మీ వ్యవహారం ఎవరికి తెలియనిది ? మీ గుట్టు వ్యవహారము ఎవరికి తెలియదు ? అది చెప్పుకోటానికే సిగ్గుపడవలసిన విషయము. మీరు అధికారంలో ఉన్నారు. మీకు బలం ఉంది. బలం ఎట్లా ఉంటుందో మీ కు తెలియనిదికాదు. మి మ్ము ల ను కొ ట్టు కో మ ని కోరటంలేదు. మిమ్ములను శాసనం చేయవద్దని కోరటంలేదు. ఈ అనర్థకమైన దానిని, అపవాదు తెచ్చేదానిని–మీరు ఎందుకు సమర్థించాలి అని అడుగుతున్నాను. వెంగళరావుగారికి అనుభవం లేదు అనుకొందాము. రంగారెడ్డి గారికి అనుభవం ఉందికదా. వెంగళరావుగారికి నిజామ్‌నవాబుతో, సంజీవరెడ్డి గారితో, సంజీవయ్యగారితో అనుభవాలు ఉన్నవి. కాని రంగారెడ్డిగారికి చాల అనుభవం ఉంది కదా. వారు రాజాజీగారితో ఉండి వ్యవహారాలు నడిపేటపుడు

అన్ని అనుభవాలు జీర్ణించుకొన్నవారుకదా. వారు ఇది తప్పు అని ఒప్పుకొంటున్నారు. దానిని దానిని పొడిగిస్తాము అంటున్నారు. మీరు బ్రహ్మాండమైన బాధ్యతలలో ఉన్నారు. మీరు ఇపుడు దీనిని ఉపసంహరించుకొంటే మీరు కూర్చున్న స్థానంలో ఎంచెల ఇంకా ఉన్నతస్థానంలో కూర్చున్నట్లు అవుతుంది. వెంగళరావుగారు, రంగారెడ్డిగారు—ఇద్దరూకలసి దీనిని ఉపసంహరించుకొంటున్నాము అని చెప్పండి. ఇది సిగ్గుచేటు గవర్నమెంట్, గేంబ్లింగ్ గవర్నమెంట్ అని అంటున్నాను మీరు బాగా ఉండాలి, మీరు బాగా దేశాన్ని పరిపాలించాలి అని కోరేవాడిని నేను. ఈ మంచిపని చేయవలసినదిగా,యీ బిల్లును ఉపసంహరించుకోవలసినదిగా తమద్వారా వారిని కోరుతున్నాను. మీరు ఉపసంహరించుకోకపోతే నేను నా తీర్మానాన్ని ఓటింగుకు ప్రెస్ చేయవలసివస్తుంది.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—మంత్రిగారు చెబుతున్నదానిలో ఒక ఏంబిగ్యుయిటీ కాంట్రడిక్షన్ ఉంది బెట్టింగ్, గేంబ్లింగ్ మంచిదికాదని ఒకవైపు చెబుతున్నారు ఒకవైపు-కాని డబ్బు వస్తున్నప్పుడు ఎట్లా వదలిపెడతాము అని చెబుతున్నారు. శ్రీరాములుగారు ప్రాస్టిట్యూట్స్‌కుకూడ లైసెన్సు ఇస్తే డబ్బు వస్తుందికదా అదికూడా చేస్తారా అని అడిగారు. మంత్రిగారు ఇకముందు ఇటువంటివి బ్యాన్ చేయము—అన్నది ఒక పాలసీమేటర్‌గా చెబితే ఆంధ్రదేశం అంతా సంతోషిస్తుంది.

(శ్రీ పి. రంగారెడ్డి :—ఆంధ్రదేశంలో అదనంగా రేస్ కోర్సులు పెట్టము-అనిపాలసీ స్టేటుమెంట్ చేస్తున్నాను.

Mr. Speaker:— The question is:

"That this House disapproves the Horse Racing and Betting and as such opposes the Ordenence No. 5 of 1974 and the original Act."

Sri C.V.K.Rao pressed for division.

Then the House divided.

Aye-13

Noes-76

Neutrals-Nil.

The motion was negatived.

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax and Gaming (Amendment) Bill, 1975 be taken into consideration."

The motion was adopted.

Mr. Speaker:— The question is:

" That Clauses 2,3 and 4 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2,3, and 4 were added by the Bill.

Mr. Speaker :—There are no amendments to Clause I Enacting formula and Long Title,

The question is :

" That Clause I Enacting Formula and Long Title do stand part of the Bill. "

The motion was adopted.

Clause I Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ranga Reddy :—I beg to move that :

" Andhra pradesh (Telangana Area) Horse Racing and Betting Tax and Gaming (Amendment) Bill, 1975. be passed. "

Mr. Speaker :—Motion moved. The question is :

" The Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax and Gaming (Amendment) Bill, 1975 be passed. "

The motion was adopted.

(Mr. Deputy Speaker in the Chair)

(2) THE ANDHRA PRADESH RESERVED FORESTS (VALIDATION OF NOTIFICATIONS) BILL, 1975

Sri Mohd Ibrahim Ali Ansari :—Sir, I beg to move :

" That the Andhra Pradesh Reserved Forests (Validation of Notifications) Bill, 1975 be taken into consideration. "

Mr. Deputy Speaker :—The question is :

" That the Andhra Pradesh Reserved Forests (Validation of Notifications) Bill 1975 be taken into consideration. "

Motion moved.

Sri C.V K. Rao :—Sir I will ask for some clarification from the Minister who has moved this Bill.

Sri M. Omkar :—Sir, are you not allowing me for discussion; we must express our views about the bill.

Sri C.V.K. Rao:—Does it not need at least some clarification, Sir?

Sri M. Omkar :—Sir, I have given my name. Are you permitting me now ?

Sri C.V.K. Rao :—Sir, at this rate any number of Bills may be passed.

Mr. Deputy Speaker :—Yes, Mr. C.V.K. Rao.

Sri A. Sreeramulu :—Sri a point of order ; According to your order and the aganda, One'o clock is the time for Half Hour Discussion'. Now, this Bill cannot be taken up. 1-00 P.M.

Sri M. Omkar:— The Bill may be postponed for tomorrow.

Sri C.V K Rao:—Sir, I support what my friend, Sri Sriramulu, has said. The difficulty is this : The note regarding purchase and sale price of rice by the Food Corporation of India (meant for Half

Hour Discussion) has been Placed on the Table of the House just now. None of us has studied it. The Minister should have taken care to get it placed atleast when the Assembly session commenced early morning Therefore, I request that this should also be taken up later.

Mr. Deputy. Speaker:— In that case we shall take up the Bill.

Sri V. Srikrishna;— As scheduled, we can take up the Half-Hour Discussion.

Sri C.V.K.Rao:— If there is even one member who has read this, I have no objection, we can have this Discussion.

Sri V. Srikrishna: — I informed the House and Sri.C.V.K Rao as well that the Members who have to speak on behalf of my party have already gone through the paper and they are prepared to participate in the Discussion.

Srimati J. Eshwari Bai: - Sir, How do you expect us to read this just now, when it is four pages back & back. It is not possible to go through the whole thing just now.

Mr Deputy Speaker :—If we are to postpone this discussion then we will have to take up the Bill. Either of the two has to be taken up.

Sri M. Omkar :—If other Members are ready to speak, let us have the discussion.

Sri V. Srikrishna: —I must say it is a lapse on the part of the Government not to have placed the note earlier. Anyhow our Member is ready to speak.

(శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ఇప్పుడు మన ప్రభుత్వం వారి మీద హౌస్‌లో కేవలం ప్రతిపక్షం నుంచే కాకుండా స్వపక్షంనుంచి కూడ ఈ ఎఫ్.సి.ఐ. ద్వారా డిస్ట్రిబ్యూషన్ చేయడంవల్ల చాల విపరీతంగా చార్జెస్ పెరిగి పోవడం, అది కన్‌స్యూమర్ భరించలేని స్థితిలో ఉన్నారనేది ..

(శ్రీ జె. వెంగళరావు: మూడు బిల్స్ ఉన్నాయి. ఆర్డినెన్సు బిల్స్. ఇప్పుడు పూర్తి కావాలి, రేపు నాన్ అఫిషియల్ డే.బి ఎ.సి. లో డిసైడ్ చేసిన ప్రకారం ఈ రోజు పూర్తి కావాలి.

(శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి:—స్పీకర్ రూలింగ్ యిచ్చారు. డిస్కషన్ బిగిన్ అయింది.

(శ్రీ జె. వెంగళరావు :—ఇవ్వాళ సాయంత్రం వేరే డిస్కషన్ పెట్టారు. రేపటి లోపల ఈ బిల్స్ పూర్తి కావాలి.

(శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి :—ఎడ్యుకేషన్ బిల్స్, చాలాయింపార్లెంట్ బిల్స్ ఒక గంటలో పాస్ చేయాలంటే ఎట్లా ?

Smt. J. Eshwari Bai:— Tomorrow is non-official day. How can we taken up all these things tomorrow.

Sri M. Omkar:— If necessary, we can have the meeting in the evening too.

Sri C.V K.Rao: — It may be today evening and also tomorrow evening.

(Mr. Speaker in the Chair)

Sri S. Jaipal Reddy: — Sir, much time is spent on this.

Sri V Srikrishna.— There is the Jawaharlal Technological Univercity Bill. That we can take up tomrorow evening.

Sri J. Vengala Rao:— Tomorrow we have party meeting in the evening, Sir.

Sri A. Sriramulu — The matter for discussion was on the Agenda. But the Minister got the note placed at 12 O'clock. He could have done that at 8-30 a.m. today.

Mr Speaker:— We can close the Discussion at 1-30 p m

However, we will also have an Evening session tomorrow from 3 p.m. to 5 p.m. or so.

HALF-AN-HOUR DISCUSSION

re: Purchase and Sale price of rice by the Food Corporation of India (arising out of S. N. Q. No. 6197 B answered on 7-2-75)

1-10 p.m.

(శ్రీ ఎన్. వెంకటరత్నం :— అధ్యక్షా, ఇంతకుముందు — 7 వ తేదిన జరిగిన సబ్జెక్టుపైనే యీ డిస్కషన్ జరుగుతున్నది. ఆనాడు ఎఫ్. సి. ఐ గురించి డిస్కషన్ జరగలేదు. లెవీ, ప్రొక్యూర్‌మెంటు, ఎఫ్. సి ఐ అంతా కలిసి వచ్చినటువంటిది, అందువల్ల గుది స్ప్లిటప్ చేసి రెండు సబ్జెక్టుగా డిస్కషన్‌కు పెట్టారు. మొదటి నుంచి కూడా — యీ ఎఫ్. సి. ఐ ద్వారా పంపిణీ జరుగుతున్నప్పటినుంచి కూడా ప్రజలు చాలా ఎక్కువ ధర పెట్టి కొనవలసివస్తున్నది. ఇకొక వైట్ ఎలిఫెంట్ అయింది. దీనిని పూర్తిగా తీసివెయ్యడంగాని, దానిస్తానే స్టేట్ కార్పొరేషన్ పెట్టడంగాని అవసరమని యిప్పటికి చాలాకాలంగా ఆందోళన వుంది. గవర్నమెంటు వారు కూడా యిదొక వైట్ ఎలిఫెంట్‌గా తయారైనదనే విషయాన్ని యాక్సెప్ట్ చేశారు. కాని మంత్రిగారు ఏమిచేద్దాం, గవర్నమెంటుకు తోచడం లేదన్నట్లుగా చెబుతున్నారు అంతేగాక, మొన్న మినిస్టర్‌గారు సమాధానం చెబుతూ — ఎఫ్. సి. ఐ కి యీ వాడిపోయిన తరువాత, దానిమీద హాండ్లింగ్ చార్జెస్ దాదాపు కిరీరు. ల వరకు దానిపైపడుతున్నదని చెప్పారు. అంటే రైతువద్ద నుంచి ధాన్యం కొని, మిల్లర్ తీసుకుని, మిల్లర్ ఎఫ్. సి. ఐ కు యిచ్చి తిరిగి అదే రైతుకు అది తిరిగి వచ్చేటప్పటికి కిరీరు,లు దానిపైన హాండ్లింగ్ చార్జెస్ పడుతున్నవి, ఇప్పుడు ఒకటి మనం ఆలోచించాలి. గత సమావేశంలో కూడా యీ డిస్కషన్ వచ్చింది. అప్పుడు ముఖ్యమంత్రిగారు — యీవిధంగా హాండ్లింగ్ చార్జెస్ దీనిమీద పడినందువల్ల కన్‌స్యూమర్ వద్దకు వచ్చేటప్పటికి రేటు ఎక్కువ అవుతున్నది అందువలన, మిల్లర్సుకు ఒక డైరెక్షన్ యిచ్చాము — స్థానికంగా మిల్లర్ ఫేయిర్ ప్రైస్ షాప్స్‌కు సప్లయ్ చేసే సిస్టమ్‌ను ప్రవేశపెడుతున్నాము, తద్వారా ఎఫ్. సి. ఐ వలన పెరిగే ధర తగ్గుతుంది అని ముఖ్యమంత్రిగారు

యిదివరకు ఒకసారి యిదే హౌస్‌లో చెప్పారు. కాని, ఇప్పుడది ఎక్కడా అమలు జరుగుతున్నట్లు కనబడడం లేదు. రైతులవద్ద నుంచి తీసుకునేటప్పుడు యీ నాడు ప్రొక్యూర్ మెంటు రేటు యాభై ఎనిమిదిన్నర వున్నది. రెండుబస్తాల పొడి మిల్ చేసినట్లయితే 105 కేజీలు వస్తుంది. అంటే 110 రు.ల విల్లర గవర్న మెంటు తిరిగి కన్‌స్యూమర్‌కు అమ్మితే 175 పైసలు అవుతుంది. కాని యీనాడు ప్రైవేటుగా మూడు రు లు అమ్ముతున్నారు, హైదరాబాదులో మూడున్నర రు. లు కూడా అమ్ముతున్నారు. ఈ రేటు ఎందుకు పెరుగున్నది? మిల్ చేయించి నట్లతే 115పైసలో 120 పైసలు.రు. అయితే 125 పైసల కంటే ఎక్కువ పడదు. అసలు యిది 175 పైసల వరకు ప్రభుత్వం ఎందుకు పెడుతున్నదనే అందోళన ప్రజల్లో వున్నది. ఎఫ్.సి.ఐ. హాండిల్ చేస్తున్నది. కాబట్టి అంటారు. ఈ నోట్‌లో యిచ్చినది చూస్తే ఇందులోచాలా అనవసరమైన ఖర్చులు మనకు కనబడుతున్నాయి. పెయిర్ స్పిట్ చేసి చూస్తే ప్రతిదానిలోను ఎక్కువ ఖర్చు కనబడుతున్నది. ట్రాన్సిట్ చార్జెస్, స్టోరేజ్ చార్జెస్ యీ విధంగావున్నాయి. లాస్ 2.25 పర్సెంట్ వేశారు. అంటే ప్రతి వందరు.లకు ట్రాన్సిట్ లాసెస్ 2.25 పర్సెంట్ వేశారు. అంటే, వందరు.లకు 2 25 పైసలు ట్రాన్సిట్ లాస్ క్రింద చార్జ్ చేస్తున్నారు. స్టోరేజి చార్జెస్ చాలా ఎక్కువగా వున్నాయి, అలాగే ఇస్యూ చార్జెస్ కూడా ఎక్కువే. ఇదిగాక, లాస్ క్రింద 2.25 పర్సెంట్ వేస్తున్నారు. తరువాత, యింకో ఐటెమ్ చూడండి. పేజి–5:7 చూడండి పైసీస్ యీక్వలైజర్—దాని క్రింద 150 పైసలు పర్ క్వింటాల్ అన్నారు 150 పైసలువున్న దానిని రెండు రూపాయల దాకా పెంచారు. అంటే, పైసీస్ యీక్వలైజర్ క్రింద యాభై పైసలు వేశారన్నమాట. మొదటి నుంచి యీ పేపరు చూస్తే యీ ఎఫ్.సి.ఐ. వేసే రేట్లు చాలా దారుణంగావున్నాయి; చాలా విపరీతంగా వున్నాయి. కన్‌స్యూమర్‌కు యీ రేట్స్ తగ్గించి అందేట్లు చేయాలంటే—యీ ఎఫ్.సి.ఐ ని తీసివెయ్యడమైనా జరగాలి; లేక స్టేట్ కార్పొరేషన్, గొడౌన్స్‌లో నిల్వ చేసుకోవాలి. లేదా మిల్లర్సుద్వారా డైరక్టుగా సప్లయ్ చేయించడమైనా చెయ్యాలి. ఈ మిల్లర్సు తతంగం కూడా వుంది. రైతే కన్‌స్యూమర్, కన్‌స్యూమర్‌కు రైతుకు తేడాలేనప్పుడు మధ్యలో యీ రెండు ఏజన్సీస్ పెట్టడం జరిగింది. ఒకటి మిల్లర్సు; రెండు—ఎఫ్.సి.ఐ. ఈ మిల్లర్సు ఎప్పుడు డబుల్ సిస్టమ్‌ను పెట్టారు. మిల్లర్సు ప్రొక్యూర్ మెంట్ అని పెట్టి, రైతులవద్ద నుంచి ప్రొక్యూర్ చేసేటట్లు అందులో 60 పర్సెంటో 70 పర్సెంటో గవర్న మెంట్‌కు యిచ్చేట్లు తతిమ్మాది వారిష్టం వచ్చినట్లుగా అమ్ముకునేటట్లు. ఇది సిస్టమ్. దీనివలన ద్వంద్వ విధానం డెవలప్ అయింది. 175 పైసలు గవర్న మెంట్ చార్జ్ చేస్తే యీ మిల్లర్సు బయట అమ్ముకునేది — మూడు రు.లకు, మూడున్నరకు. అంత పెంచేస్తున్నారు. ఇదిగాక, తతిమ్మా 40 పర్సెంట్ ఇతర రాష్ట్రాలకు వారు అమ్ముకుంటున్నారు. దీనిలో గవర్న మెంట్ కుమ్మక్కు కూడా వుంది. మిల్లర్సు ఏమంటున్నారంటే — గవర్న మెంట్ రేటుకు, బయటి రేటుకు చాలా తేడా వుంది. ఒక బస్తా ధాన్యం పై దాదాపు 80 85 రు.ల తేడావుంది, ఈ తేడా వలన మాకు నష్టం వస్తున్నది యిది పూడ్చుకోవడం ఎట్లా? అని మిల్లర్సు అడిగితే 'మీ యిష్టం' అని వారి

గవర్నమెంట్ పడిలేస్తున్నది నైతికంగా గవర్నమెంట్ యిది చేయవలసినది కాదు. ఎందుకంటే — గవర్నమెంటు రేటు ఒకటి; బయట రేటు ఒకటి: రెండు రేట్లు ఏలవ్ చేయడంవలన ప్రజలు ఎంతో బాధపడవలసి వస్తున్నది. ఈ పరిస్థితి యిదివరకు షుగర్‌లో వుండేది; యీ నాడు అది పాడిలోకి కూడా వచ్చింది, దీనివలన ప్రజలు ఎంతో కష్టపడుతున్నారు సరే, గవర్నమెంట్ ప్రొక్యూర్ చేసిన ధాన్యమంతా కూడా ప్రజలకు వస్తున్నదా? అంటే ప్రజలకు రావడం లేదు గవర్నమెంట్ యిది ఒప్పుకున్నదే. అందువలన 25 పర్సెంట్ కంటే ఎక్కువ షాప్స్ పెట్టలేక పోతున్నారు మిగతా 75 పర్సెంట్ ప్రజలు కిరు.ల చొప్పున కొనుక్కుంటున్నారు తప్ప 175 పైసలకు వారికి దొరకడం లేదు. ఇదివరకు ముఖ్య మంత్రిగారు 115 పైసలకు అమ్మిస్తామని ప్రామిస్ చేశారు. ఇప్పుడు యీ ప్రొక్యూర్‌మెంట్ రేట్ ఎక్కువ అయినందువల్ల పెంచవలసి వచ్చింది అంటున్నారు. అయినప్పటికి, 175 పైసలకు ప్రభుత్వం కన్స్యూమర్‌కు సప్లయ్ చేయవచ్చు. దానికి చెయ్యవలసిందల్లా ఏమిటంటే — ప్రభుత్వమే యీ వ్యాపారాన్ని చేపట్టినట్లయితే యీ మిడియాస్ తగ్గిపోతాయి. మిల్లర్సు మీడియా, ఎఫ్ సి ఐ. మీడియా ఇవి పోయి ఈ మధ్య దళారీలు పోవలసిన అవసరం ఎంతయినావున్నది. ఎందుకంటే — నేను యింతకుముందు చెప్పినట్లు. తతిమ్మా వారిలాగా రైతుకు వేరే ఆస్తులుగాని జీతాలుకాని,కంపెనీలలో షేర్లుగాని,డివిడెండ్సు గాని లేవు రైతుకు వున్న ఆస్తి అంతా యీ పాడియే. ఈ పాడిలో గవర్నమెంట్‌కు యివ్వాలి; యీ పాడిపైననే ఆధారపడి జీవితం గడుపుకోవాలి. అందువలన, వారివద్ద వున్న పాడి వారు బ్రతకడానికి సరిపోతుందా, లేదా అన్నది మొదట గవర్నమెంట్ ఆలోచించకుండా ప్రొక్యూర్ చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు పంపించడానికి ముందు మన రాష్ట్ర అవసరాలు చూడాలి. గవర్నమెంట్ ప్రొక్యూర్‌మెంట్‌గాక, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను కూడా తన చేతిలో పెట్టుకోవాలి కాని గవర్నమెంట్ ఈవాడు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌పై బాధ్యతను తీసుకోవడం లేదు. రైతు అవసరాన్ని గమనించడం లేదు. ఇందులోని ద్వంద్వ విధానంవలన ప్రజలు చాలా బాధపడుతున్నారు. ఈ ఎఫ్.సి.ఐ ఏజన్సీని తీసివెయ్యాలి; తరువాత మిల్లర్ మీడియా కూడా తీసివెయ్యాలి, డైరెక్టుగా రైతుకు, కన్స్యూమర్‌కు సక్రమంగా సప్లయ్ చేయవలసినదిగా నేను మనవి చేస్తున్నాను.

1-20 p. m.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, వెంకటరత్నంగారు విషయాలన్ని వివరంగా చెప్పారు. నేను కొన్ని ప్రధానమైన విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ఈ లెక్కలలోకి, లేకపోతే యిందులోవున్న మెస్మరిజంలోకి నేను పోవలసిన అవసరం లేదు; కాని గ్రామంలో వుండే సామాన్య మానవునిగా నేనొక ప్రశ్న వేస్తున్నాను. గ్రామాలలో ధాన్య తీసుకువెళ్ళి ఆ పరిసరాలలో వున్న పెద్ద మిల్లు దగ్గర ఆడించినట్లయితే 70-75 పర్సంటు దిగుబడి ఉంటున్నది. పైగా తవుడు, సన్న నూక ఖరీదు కట్టినట్లయితే—యింకా మిగులుతుంది యీ నాడు. ఈ విధంగా గవర్నమెంటు నిర్ణయించిన ప్రొక్యూర్‌మెంటు రేటు ప్రకారం చూచినట్లయితే దొడ్డు ధాన్యం యీనాడు కిలో ఒక్కంటికి రూపాయికి

అమ్మడానికి వీలుంటుంది అని అనేక లెక్కలతోకూడా మిల్లులవారు చెప్పారు. గిట్టుబాటు వుండే విధంగా కిలో ఒక రూపాయికి అమ్మడానికి వీలయ్యే ఏర్పాట్లు చేయకుండా వరంగల్లు బియ్యం హైదరాబాదు తేవడం, హైదరాబాదు బియ్యం జనగాం తీసుకువెళ్లడం, జనగాంలోనివి ఖమ్మంలో పెట్టడం చేసి రేట్లను ఎక్కువగా పెంచడం జరుగుతున్నది.

రెండవది, గవర్నమెంటు లెవీ కొంత, ఫ్రీ మార్కెటు కొంత అనేది చాలా వాణిజ్యకరం, ఆత్మహత్యాసదృశం. అందుచేత యీ మొత్తం వ్యాపారాన్ని గవర్నమెంటే తీసుకోవడం మంచిది. ధనికుల దగ్గర వారి కుంటుంబావసరాలకు వ్యవసాయావసరాలకుపోను మిగిలిన ధాన్యాన్ని నిర్భంధంగా ప్రభుత్వం సేకరించే పద్ధతి పెట్టి వేదలకు ఏలో రూపాయి చొప్పున యిచ్చేటట్లుగా ప్రభుత్వం మొత్తం పాలసీ మార్చుకోవాలి.

(శ్రీ బి. రామకర్మ :—అధ్యక్షా, ఫుడ్ కార్పొరేషను వారి లెక్కలు చూస్తే 74 రూపాయలకు తీసుకున్న ధాన్యం బియ్యం అయ్యేటప్పటికి 115 78 రు.లు అవుతున్నది. ఇది మార్కెటులోకి వచ్చేటప్పటికి సుమారు రెండు రూపాయలవరకూ పెరుతుంది పంట పండించిన రైతుకు సరిపోయే రేటు రావడంలేదు. కన్సూమరుకు తక్కువ ధరకు దొరకడం లేదు. మధ్య వున్నవారు తినేస్తున్నారు దీని తగ్గించాలంటే మొత్తం ధాన్యం వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నదని యింతకుముందుకూడా యీ సభలో చెప్పాము. ఈ సమస్య పరిష్కారం కావాలంటే, ధరలు పెరుగుదలను అరికట్టాలంటే ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అత్యవసరం ఫుడ్ కార్పొరేషను తీసుకొనే ధరకూ కన్సూమరుకు అందే ధరకూ 40—50 రూపాయల తేడా పుండవలసిన అవసరం లేదు. ఫుడ్ కార్పొరేషను బదులు మన రాష్ట్ర ప్రభుత్వమే ఒక సంస్థను ఏర్పాటు చేస్తామని యిదివరకు చెప్పింది. దానిని యింతవరకూ అమలుచేయలేదు. వెంటనే ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. అన్నపూర్ణ అను పేరుగల మన రాష్ట్రంలోనే—ఎక్కువగా పంటలు పండించే రాష్ట్రంలోనే ధరల పెరుగుదల యీ విధంగా వుంటే యిక మిగతా రాష్ట్రాల గురించి చెప్పవలసిన అవసరం లేదు. ప్రభుత్వం వెంటనే ఆహార ధాన్యాల వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :—అధ్యక్షా, ఫుడ్ కార్పొరేషన్ అని, మన రాష్ట్రాన్ని ఆదుకొంటున్న ఒక సంస్థ అనే పేరుతో వ్యవహరించబడుతున్నది. ఒక మహా రాక్షసి అని చెప్పాలి. రైతులు పండించిన పంటకు వడ్లకు బస్తాకు 74 నుంచి 85 రూపాయల వరకూ ధర కట్టుతున్నాము. దానిని ఫుడ్ కార్పొరేషన్ మర పట్టిస్తే క్వింటాలుకు 75 కిలోల వరకూ దిగుబడి—బియ్యం రూపంలో వస్తుంది. ఆ బియ్యాన్ని 100 నుంచి 115 రూపాయల వరకూ అమ్ముతున్నారు. 75 రూపాయలకు కొన్న వడ్లను బియ్యం రూపంలో అందించాలంటే కిలో 1 రూపాయికి యివ్వగలుగుతాము. కానీ ప్రభుత్వం కిలో 1.48 రూపాయలవరకూ

తీసుకువెడుతున్నది. రైతు నుంచి 71 రూపాయలకు కొని బియ్యంగామార్చి రెండు మూడు మాసాలు నిలువ చేసి ప్రజలకు తిరిగి బియ్యం అమ్మడంలో ఎక్కువ చార్జి చేస్తున్నాగు ఫుడ్ కార్పొరేషన్ వల్ల—ధాన్యం చేతులు, స్థానాలు మారడం వల్ల ధరలు పెచ్చయ్యే ప్రమాదమున్నది. మిల్లు నుంచి తిన్నగా కన్సూమరుకే బియ్యం చేరేటట్లు చేస్తే ధరలు పెరగకుండా వుంటాయి మధ్యవర్తులను తగ్గించి నప్పుడే సమస్య పరిష్కారమవుకుంది. ఫుడ్ కార్పొరేషన్ వారి లెక్కలు చూస్తే—ట్రాన్స్‌పోర్టు చార్జెస్, గోడౌన్ చార్జెస్ 50 పైసలు, ఆరు నెలల స్టోరేజికి 1 68 రూపాయలు, స్టోరేజి లాసెస్ మీద 3 రూపాయలకు పైగా వున్నది. ఇవన్నీ తప్పుడు లెక్కలు—ప్రభుత్వానికి దీని మీద పర్యవేక్షణ కూడా లేకుండా ఉన్నది. వారు చూపించే బోగస్ లెక్కల మీద ఆధారపడకుండా మన పర్యవేక్షణలో వుండే ఒక సంస్థను ఏర్పాటు చేసుకోవాలి అవసరమైతే జిల్లాకు ఒక సంస్థను ఏర్పాటు చేసినా తప్పులేదని మనవి చేస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker :—The House stands adjourned to meet again at 5 P. M. to-day.

(The House then adjourned at 1-35 p. m. to meet again at 5 p. m. the same day.)

(The House re-assembled at 5-00 p. m. with the hon. Speaker in the Chair.)

SHORT DISCUSSION ON MATTERS OF URGENT PUBLIC IMPORTANCE:

re: The Report of the Commissioner of Inquiry on Nagarjuna Sagar Right Canal (Perubhotlapalem Deep Cut Contract). 5-00 p. m.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, చాలా దీర్ఘమైన చరిత్ర కలిగిన సమస్య కమిషన్ ఆఫ్ ఇంక్వైరీ రిపోర్టుతో సభ ముందుకు చర్చకు వచ్చింది. పెద్దగా చర్చించవలసిన అవసరం ఉండేది కాదు కాని ప్రభుత్వం ఇచ్చిన మెమొరాండంలో "The Commission of inquiry has arrived at certain conclusions. The Commission of Inquiry in its report has pointed out certain lapses on the part of certain officers namely" అని చెప్పి నలుగురిని మెన్షన్ చేసారు. కాని డెలిబరేట్‌గా ఇటువంటి ఒమిషన్స్ కమిషన్స్ జరగాడానికి కారణమైన ఇతర రాజకీయ నాయకులపై కాని బాధ్యత కలిగిన ఇతరులపై కాని ఏమీ చేయడానికి పూనుకోలేదు. ఒక విషయం స్పష్టంగా చెప్పాలి. కొన్ని పేరాగ్రాఫులలో స్పష్టంగా చెప్పారు. "The real explanation appears to be that a sense of extreme urgency seems to have been imparted on the Department by the Government (with the exception no doubt of the Secretary who was through out persisting that there was no urgency)..... ..... And this was responsible for the Chief Engineer, Superintending Engineer and the Financial Adviser recommending the taking up of the work." తప్పులకు ఎవరు బాధ్యులో స్పష్టంగా ఇవ్వబడింది. There

was no justification for calling for tenders in view of the paucity of funds; especially as the P. D. C. is situated at tail end of the canal there was no urgency for taking up this work,

The decision of the Minister for Irrigation was on 29-6-1971 and approved by the Chief Minister on 30-6-1971 to commence all schemes which required three seasons, and more whatever may be allocations for the years 1972-73 and 1973-74 and hence works may be started accordingly, is not justified. Through this decision does not deal directly with P. D. C. it afforded a handle to the Chief Engineer and the Financial Advisor to justify the commencement of the work immediately." ఈ నిర్ణయం తీసుకోడంలో పాత ఇరిగేషన్ మంత్రి, ముఖ్యమంత్రి ఇద్దరికి ఉంది

The Government could have, however, called for the details from the Chief Engineer when the programme was sent by him on 22-10-1968 in which case the consequences of such defective planning could have been avoided. ఇవన్నీ చూస్తే వారిని బెదిరించో మరొక విధంగానో చేయించినట్లు ఉంది. మాకు వచ్చిన సమాచారం బట్టి సి. ఇ. కృష్ణారావు ఒక వైపు పిరి వత్తిడికి మరొక వైపు బైట దుమారానికి తట్టుకోలేక హార్టు ఎటాక్ వచ్చి చనిపోయారు. ఆయన అల్లుడు నాకుచెప్పారు. ఇతరులు కూడా అంటున్నారు. ఇటువంటి వారిని పట్టుకుని విక్టిమైజ్ చేసి ప్రొసిక్యూట్ చేసి యీ విధంగా చేయించడం తప్పు అనేది మొదటి విషయం. ప్రభుత్వం పీటిని పరిశీలించకుండా ఈ ఆఫిసర్స్‌తో మాత్రమే వదిలడం మంచిది కాదనే అభిప్రాయంతోనే ఈ చర్చ కోరినది. This is biggest irrigation canal in the world The reservoir is the second biggest in India. But the scandal is also so big.. నేను కూడా ఒక ఎక్స్‌ప్లనేషన్ యిచ్చుకోవాలి. ఈ ఇస్యూ లేకప్ చేసి ఇంక్వయిరీ జరుగుతుండగా ఇరిగేషన్ మంత్రి జస్టిఫై చేసుకోడానికి దర్శికి నీళ్లు యివ్వడానికి చెప్పిన మాటను ఆధారం చేసుకుని పి.డి.సి. లేకప్ చేయడం మనకు నీళ్లు వస్తాయనే దురభిప్రాయంతో ఈ సమస్యను శాసనసభలో లేవనెత్తారని ఆ తాలూకాలో కరపత్రం చేసి పంచిపెట్టారు. ఇంత దిగజారుడుగా ఎందుకు వెళ్లారో ప్రజలకు సమాధానం చెప్పుకోవాలి. ఆ రోజున ఇస్తామని ప్రబుద్ధులు చెప్పినప్పటికి ఈరోజున గుండ్లకమ్మ దాటలేదు. ఇంకా ఎంత ఖర్చు చేస్తే నీళ్లు వెడతాయో తెలియదు. ఈ రకంగా ప్రాంతీయ తత్వాలు పెంచి కరప్టు ప్రాక్టీసెస్ పెంచి డబ్బు దిగమ్రింగడానికి ఇరెగ్యులారిటీస్ జస్టిఫై చేసుకోడానికి వెనుకబడిన ప్రాంతాలను ఉపయోగించుకోడం భావ్యమైనదా అనేది అక్కడ నుంచి సమాధానం చెప్పుకోవలసి ఉంది. ఫైనల్‌గా రిపోర్టు వచ్చింది కనుక ఇప్పుడు చెప్పదలచుకున్నాం. ఈ విషయం వచ్చినప్పుడు ఇరిగేషన్ మంత్రి నరసారెడ్డి గారు ఒక ఇంక్వయిరీ వేసారు. సెక్రటరీ రిపోర్టు వచ్చింది రిపోర్టు టేబుల్ పై పెట్టిన తరువాత ముఖ్యమంత్రిగారు కమీషన్ ఆఫ్ ఇంక్వయిరీ వేసారు. మంచిది. ముంద్రా విషయం విచారణకు వచ్చినప్పుడు సుప్రీం కోర్టు జడ్జిని వేసి

Ex. VII (e) and stated that if cross-masonary works costing more than five lakhs are to be taken up there would be a gap of Rs. 372 lakhs for 1972-73 and Rs. 400 lakhs for 1973-74 and unless they were sure that these amounts would be available during ihe next two years, it would not be proper to embark on commitments from which they would find it difficult to revise later on." ఇది ఒక ప్రక్కన ఒక పరిస్థితి యిస్తూ ఉన్నప్పుడు మనం తరువాత వెనక్కు పోలేము, సర్దుకోలేము, ఇరుకులో పడతామని హెచ్చరిక చేస్తున్నప్పటికి కూడా డెసిషను తీసుకునే శాధ్యత గల మంత్రులు రాజకీయనాయకులు ఎందుకు చేశారనేది పరిశీలించవలసిన అవసరం ఉంది. అవన్నీ సీరియస్‌గా కన్సిడరు చేయవలసిన సమస్యలని ముఖ్యంగా చెప్పవలసి ఉంది. రెండవది రెస్పాన్సిబిలిటీ విషయంలో కూడా చాలా పేరగ్రాఫ్స్ ఉన్నాయి. పేజి 28 లోనే ఒక విషయం చెప్పారు. Para 40 is like this.....' It may however be noted that in the D.O. dated 1-7-'9,6 Ex. VII (h), the Chief Engineer was not categorically directed to commence all the works."

Another line in para 39 reads as follows :—"It is therefore clear that on the date when the decision was taken i. e. on 29th / 30th June, 1971 there was practically no hope of getting any additional funds from the Government of India." ఈ యిద్దరి డెసిషను వల్ల వారు వర్క్స్ ఎనెప్ చేసి తీసుకోవలసిన అవసరం కలిగింది, చీఫ్ మినిస్టరు అప్రూవ్ చేసి ఫలానా మినిస్టరు నోట్‌లో పెట్టిన డెసిషన్ తప్పులకు కారణం అయినప్పుడు వారిని వదిలి పెట్టడం అవసరంలేదు మరొకటి పేజ్ 28 లో వ్రాశారు. "It is also in evidence that it was received by the Chief Engineer on the same day with a copy to the Superintending Engineer and the Chief Engineer forwarded it to the Superintending Engineer with an endorsement that it was very urgent. From all these, it is clear that the Chief Engineer and the Superintending Engineer were led to understand that the matter was very urgent and that is probably the reason why they submitted the proposals in such haste even without the revised estimatete being ready." ఇది మళ్ళీ ఎవరు కారణం ? ఇట్లాంటి రివైజ్డ్ ఎస్టిమేట్లు అక్కర లేకుండా చేయించడానికి కారణం ఎవరో చెప్పడానికి శాధ్యత మినిస్టరుది అని చెప్పబడి ఉంది. తరువాత పేజ్ 29 లో మరొకటి యిక్కడ చెప్పి ఉంది. "It may be in the view of the decision of the Government to commence all works, irrespective of funds position he was justified in thinking that no useful purpose would be served by referring to the paucity of funds." "Thus, inspite of the Secretary's objection no effort was made to find out the reasonableness of the tender amount. This detailed analysis was not gone into for fear that the working season would be lost but as I have observed earlier there was no real urgency and the disadvantage caused by losing the working season was not so much as to outweigh the need for a closer scrutiny of the tender." ఇట్లా మళ్ళీ గవర్నమెంటు ఈ రకంగా చేయడంవల్ల అట్లా చేశారు అయినప్పటి

చేసి ఉండాల్సినది, అక్కడ కూడా మంత్రుల మీద బాధ్యత ఉంది. పేజ్ 45 లో మరొక స్ట్రిక్చరు క్రిటిసిజం చేస్తూ బాధ్యత ఫిక్సు చేయడంలో మంత్రుల మీద మరొకటి వాక్సి ఉంది. "Instead of directing further investigation, the Minister for Irrigation merely asked the Chief Engineer to say whether he is hopeful of getting a lower offer if fresh tenders are called for without losing the season..etc." క్లోజర్ స్క్రూటినీ ఆఫ్ ది టెండర్ అవసరం లేకుండానే అర్జెన్సీ అంటూ లేనిపోని అర్జెన్సీతో వారి మడాలుత్రొక్కడం వల్లనే తప్పులకు కారణమైన మంత్రులను విడిచిపెట్టి పూర్ విట్నెస్సును స్కేప్ గోట్స్ చేసి దగ్గర కూర్చుని సంతకాలు పెట్టించిన వారిని దృష్టిలో పెట్టుకోవాలి. తరువాత రివైజ్డ్ ఎస్టిమేట్స్ లేకుండా టెండర్సు కాల్ ఫర్ చేసే ప్రొసీజరు గురించి దీనిలో చాలా క్లియరుగా క్రిటిసిజం వచ్చింది. ఎక్కడో చేశారు, ఇతర రాష్ట్రాలలో చేశారంటే మన రాష్ట్రంలోని దానికి దీనికి యిన్ కంపేరబుల్. దీనికి దానికి సంబంధంలేదు. వాటిలో రివైజ్డ్ ఎస్టిమేట్సు డిపార్టుమెంటు గవర్నమెంటుకి పంపించిన తరువాత శాంక్షను కాకముందు చేశారని యిక్కడ విత్ డ్రా రివైజ్డ్ ఎస్టిమేట్సు ఎప్పుడూ కూడా చేయకూడదు టెండర్స్ కాల్ ఫర్ చేయకూడదు. "I have observed earlier there was no real urgency and the disadvantage caused by losing the working season was not so much as to outweigh the need for a closer scrutiny of the tender' అని చెప్పి యిక్కడ రెండు మూడు చోట్ల క్రిటిసిజం యిచ్చినటువంటిది వుంది. దీనికి బాధ్యతగలిగిన వారు ఎవరు. ఏ రకంగా చేశారని దీనిలో క్రిటిసిజం ఉంది దీనిగురించి తప్పనిసరిగా ఆలోచించాలి శకర్రిటరీని డెలిబరేటుగా బైపాస్ చేశారు. ఫైలు శకర్రిటరీకి యింపార్టెంట్ మేటర్స్‌లో వెళ్ళాలని చెప్పినా శకర్రిటరీ కొన్ని క్లారిఫికేషన్స్‌ను సీక్ చేస్తే చీఫ్ ఇంజనీర్ దగ్గరనుంచి రప్పించమని రిపోర్టు వ్రాస్తే శక్రటరీకి పోనీయకుండా జాయంట్ సెక్రటరీతో డీల్ చేసి వ్యతిరేకిస్తున్న శక్రటరీని బైపాస్ చేసి ఆఫీసర్సు మంత్రుల జాయంటు సమావేశంలో శక్రటరీని ఎక్స్ క్లూడ్ చేసి నిర్ణయం చేసినప్పుడు డెలిబరేటుగా చేసినట్లు ఒకటి ఉందనేది పరిధానంగా దృష్టిలో పెట్టుకోవాలి. ఓల్డు రేట్సు ఎప్పుడో పురాతన కాలంలో పెట్టారు. డిసప్షను వల్ల పేరుభోట్లపాలెం డీప్ కట్ లైనులైటుకి వచ్చిన తరువాత యిటీవల ఎస్టిమేట్సు ఓల్డు ఎస్టిమేట్సుతోనే జరిగింది. 66.85 పర్సంట్ ఎక్సెస్‌గా మినిమం టెండరు కొటేషను చేసినది. ఈ విధముగా జరగడానికి కారణం ఉంది. ఎస్టిమేట్సుకి టెండరు కొటేషనుకు తేడా ఉండడంలో రివైజు చేయకపోవడానికి కారణం వుంది. రివైజ్డ్ రేటుకి సంబంధం కంపేరబుల్‌గా చూడాలంటే తేలిక. కొల్యూషన్, పిక్నెస్, ఫ్రాడ్ బయట పడుతుంది. 66.85 పర్సంట్ ఎంతకాలం ఉంటుంది. అది 100 పర్సంట్ అయినప్పటికి డిటెక్టు చేయడానికి వీలులేకుండా డిపార్టుమెంటు డిపార్టుమెంటల్ టెండర్సు కొటేషన్స్ కంపేరబుల్ ఫిగరు చూసుకొనడానికి వీలులేకుండా ఫార్మ్‌కి బేసిస్ ఉండడానికి కంటిన్యూ చేశారని నా చార్జ్. ఎందుకు చేయలేదనేది మొత్తం పరిశీలించాలి. తరువాత అడ్వాన్సెస్ యివ్వడంలో

higher contract beieng given to individuals. All of us know how many tenders, even in tenders involving Rs. 1,50,000 the shedule of tenders are purchased by large number of persons. When time comes for submission what kinds of pressures are exercised by various circles, including non-Congress circles, every body is interested in some body. Therefore, the whole system is wrong. We must revise and see all these things are rectified. When tenders are given, there would be fair comptition. Otherwise, it would amount to nomination. Thank you.

6-30 p.m.

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, ఉభయపక్షాల సభ్యులు కూడా ఈ రిపోర్టుమీద అభిప్రాయాలు వ్యక్తీకరించిన సందర్భంలో మీద్వారా నేను యీ సభకు ఒక ఎప్పీలు చేస్తున్నాను యీ రాష్ట్రంలో క్లీన్ ఎడ్మినిస్ట్రేషనుతో మనం ముందుకు పోవాలన్నా, లేక ప్రజలు మనకు యిచ్చిన కాన్ఫిడెన్స్‌తో ఈ డెమోక్రసీని ముందుకు నెట్టాలన్నా ఎవరు అధికారంలో వున్నారు, ఎవరు అధికారంలో లేరనే సమస్య కంటే సమస్య మంచిచెడ్డలమీద లెజిస్లేటర్సు ఆలోచించినప్పుడే యీ రాష్ట్రానికి మంచి చేయగలుగుతామని నేను అభిప్రాయపడుతున్నాను ఇవిగాక, యింక ఏ కన్సిడరేషను వచ్చినప్పటికీ కూడా రాష్ట్ర పురోభివృద్ధికి చాలా కష్టం. డెమోక్రసీకి మనమే ప్రమాదం తెచ్చినవారమవుతాము ఈ ఎంక్వయిరీ కమిషన్ రిపోర్టులో అన్నీ ఉన్నాయి, ఏమీ లేవనే ఒక విమర్శ ప్రతిపక్షంనుంచి కూడా వచ్చింది-అదే నాకు చాలా ఆశ్చర్యం. మొత్తం రిపోర్టు అంతటికీ జీవగర్ర వంటి ఒక సెంటెన్స్ యిందులో ఉన్నది అనుభవజ్ఞులు, ఇంగ్లీషులో పండితులు వున్నారు నేను కాకపోయినా. దాని అర్థం ఏమిటో ఒకసారి తొంగుగా ఆలోచిస్తే ఎవరి మీద రిఫ్లెక్షన్సో, ఎవరిమీద కామెంట్సో అనేది అర్థమౌతుంది. 52 వ పేజీలోని 80 వ పేరాగ్రాఫులో యీ విధంగా వుంది. "I am however of the view that every effort should be made to remove even a vestige of suspicion which would naturally be created by entering into such contracts and paying such huge advances on the eve of the elections. If the common man were to have faith in the purity of elections, care should be taken that no room even for suspicion is created by entering into huge contracts and paying large amounts in the eve of elections unless there is compelling need to enter into such contracts at this time." ఎవరిమీదా కామెంట్సులేవు, ఎవరిమీదా యాడ్వర్సు రిపోర్టు లేదు, ఎవరినీ కించపరచలేదుఅన్న నా సోదరసభ్యులను నేనుఅడుగుతున్నాను — యీ చెప్పినది ఎవరిమీదా? ఎలక్షను సందర్భంలో పెద్ద కాంట్రాక్టును యిచ్చి పెద్ద మొత్తాలు ఎడ్వాన్సు చేయడంవల్ల మామూలు ప్రజలలో దురభిప్రాయం పర్పడుతుంది అంటే అర్థం యీ కాంట్రాక్టు వల్ల, యీ మొత్తాలు ఎడ్వాన్సు చేయడం వల్ల ప్రజలలో అటువంటి అభిప్రాయం పర్పడిందనా కాదా? పైగా, యీ విషయాన్ని బయటపెట్టినందుకుగాను సెక్రటరీయే దీనికి కారకులు అని చెప్పడం అతిశయోక్తిగా వున్నది. నేను ప్రతిపక్షం తరఫున అటువంటి సెక్రటరీలుగానీ మంత్రులుగానీ, యింకా పైవారుగానీ రూల్స్ వయోలేట్ చేస్తే, పెద్దపెద్ద మొత్తాలు యిన్వాల్వు అయినప్పుడు దుర్వినియోగం అవుతాయని, ప్రొసీజరు

వయొలేట్ అవుతుందని రిమార్కు చేస్తే దేశభక్తులే అంటాను నేను. ఆయనకు యితరతాగ్గి లోటుపాట్లు వుండవచ్చు గాక. ప్రజాధనం దుర్వినియోగం అయ్యేటప్పుడు, ప్రొసీజరును వయొలేట్ చేసేటప్పుడు ఏ వ్యక్తి అయినా అడ్డుపడితే అది మంచిపనే. 80 వ పేరాలో-యీ సెక్రటరీ యిచ్చిన రిపోర్టు కరెక్టు గతములో ప్రతిపక్షం చేసిన విమర్శ నూటికి నూరుపాళ్ళు కరెక్టు అని యీ రిపోర్టులో 80 వ రిక మెండేషనులో వున్నదా లేదా? ఇతర కన్సిడరేషన్స్‌తో ఆలోచిస్తే యే ఆర్గ్యుమెంట్సయినా చెప్పవచ్చు కానీ వాస్తవాలను మాత్రం ఎవ్వరూ మరుగు పరచలేరు 12 లక్షల రూపాయల ఎడ్వాన్స్ యివ్వడం రైటు అని ఈ కమిషన్ చెప్పిందా? ఎడ్వాన్స్ యిస్తే తప్పు-పైగా ప్రొహిబిషన్ వున్నది. కాంగ్రెసు లెంచస్‌నుంచి సాంప్రదాయం పరికారం, అలవాటు పరికారం ఎడ్వాన్స్ ఇచ్చారు అని చెప్పారు. సాంప్రదాయం పరికారం, అలవాటు పరికారం యివ్వడానికి వీలులేదని కోర్టుల నిషేధం ఉన్నది స్పెషల్ సర్కమ్‌స్టెన్సెస్ వున్నప్పుడు చేయాలి ఆ స్పెషల్ సర్కమ్‌స్టెన్సెస్ ఏమిటో చెప్పాలి. అవి ముఖ్యులు కావాలి. అంతేగాని యిష్టం వచ్చినప్పుడు, ఎలఱను వచ్చినప్పుడు మంత్రిగారి బుర్రలో తోచినప్పుడు ఎడ్వాన్స్ యివ్వాలని పి. డబ్ల్యు. డి కోడులో లేదు. ఆ పని ఇక్కడ జరిగింది. అది స్పష్టంగా యీ కమిషను రిపోర్టులో ఉదహరించడం జరిగింది. కొంత మంది సోదరులు వ్యవసాయం గురించి తెలిసో, తెలియకో చెప్పారు. లేయిలెండు-తోకలో డీప్ కట్ మొదలు పెట్టారు. ఇది సెంటరు నుంచి ఎక్కువ గాగ్రింట్ను తేవడానికట. ఎక్కువ డబ్బు దుర్వినియోగం కావడానికి కూడా ఇది మార్గమే. మనకున్న సోర్సెస్ ఎంత, అదనంగా ఎంత తీసుకురాగలుగుతాము, తీసుకువచ్చిన డబ్బుతో కాలవలతో సహితం తగ్గివ్వడానికి వీలుపుతుందా లేదా అనే ప్లాన్ చూస్తాము తప్ప-కొండను తగ్గివ్వి ఎలుకను పట్టడానికి ప్రయత్నం చేశారు అన్నారు నాగేశ్వరరావుగారు. కొండను తగ్గివ్వే ఎలుకలే వున్నప్పుడు వాటిని తగ్గివ్వి ఎలుకను పట్టుకోనక్కరలేదు.

(శ్రీ వి. నాగేశ్వరరావు:—కుంభకోణం ఏదో వుందనుకున్నాము కానీ కమిషను రిపోర్టులో అటువంటిదేమీ కనిపించలేదని నా అభిప్రాయం.

(శ్రీ వంకా సత్యనారాయణ:-కనబడాలంటే కళ్ళు వుండాలి, వాస్తవాన్ని ఒప్పుకోవాలంటే మనసు ఉండాలి.

Sri A. Sreeramulu :—Since he has made a reference to me, I would invite your kind attention to page 31 last para i. e. 49 I am unable to say that there was any oblique motive on the part of the Government in agreeing to the proposal to call for tenders. It cannot also be said that it was with a view to favour the ultimate successful tenderer as there was no knowledge at that time as to who would submit tenders and who the successful tenderer would be.',

Again if you see para 79 at page 52 it is like this.." ..But in the absence of any clinching material and a definite suggestion I

to the Minister for irrigation and the Chief Minister, I find it difficult to hold merely on the strength of these circum tances that the transaction was entered into with the object of raising funds for elec-i ns."

(శ్రీ వి. శ్రీకృష్ణ:—బాగా స్పెసిఫిక్ గా బాధ్యతలను మూటిగా చెబుతున్న 20 పేరాగ్రాఫులను నేను కోట్ చేస్తాను. దానికి మనం ఏమి చేస్తాము.

Sri A. Sreeramulu:—I am not interested in anybody. I can only go through the material that is with me as an impartial, neutral and third party That is my opinion. As an ordinary man, as a neutral, my feeling is there is nothing. I cannot accuse them.

(శ్రీ వంకా సత్యనారాయణ:— నేను న్యూట్రల్ కాదు నేను పేద ప్రజల-ప్రజాస్వామిక పక్షపాతిని. రాజకీయాలలో న్యూట్రాలిటీ అనేది నా నాలెడ్జిలో మాత్రం లేదు. అందుచేత పర్ స్పెక్టివ్ గా చూచేటప్పుడు మొత్తం రిపోర్టులో క్లించ్ చేసిన పేరా నేను చదివాను. అనేక కాంట్రాడిక్షన్స్ రిపోర్టులో వున్న మాట నిజం. కానీ వాటన్నిటినీ క్రోడీకరించి 80 వ పుటములో చెప్పడం జరిగింది. అందుచేత నా ఆర్గ్యుమెంటు సెనబుల్. ఎవరూ కాదనడానికి వీలులేదు. ఇంపార్షియల్ గా ఆలోచిస్తే, సెయిలెండులో త్రవ్వడం తప్పు అని యిందులో స్పష్టంగా వ్రాశారు. సెయిలెండులో త్రవ్వడానికి కొన్ని కారణాలేవో వుండాలి కాబట్టి.— పైన త్రవ్వకుండా గోయి త్రవ్వితే నీరు ఎక్కడకు పోతుంది? అనుక యీ రిపోర్టు ప్రకారం యిందులో డబ్బు దుర్వినియోగం అయింది. హ్యూజ్ కాంట్రాక్టు యివ్వడానికి వీలులేదు, యివ్వడం జరిగింది. ఎడ్వాన్సు యివ్వడానికి వీలులేదు, యిస్తే నష్టం వస్తుంది. అందులోనూ ఎలక్షను సైములో యీ పని అసలే చేయడానికి వీలులేదు, ప్రజలలో దురభిప్రాయం పర్వడుతుంది అని స్పష్టంగా ఆవాడు ప్రతిపక్షాలు చెప్పిన ఎలిగేషన్సు యీనాడు యీ రిపోర్టులో వచ్చాయి. ప్రభుత్వానికి మనసువుండి యింకా లోతుగా వెడితే యిందులోని వ్యక్తులంతా దొరుకుతారని మనవిచేస్తూ, దీనిని ఎ.సి.బి కి పంపించివుంచే అసలు సంగతి బయట పడేదని మనవిచేస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ జి. కోటయ్య :—అధ్యక్షా, నేను యీ విషయంలో మాట్లాడాలని పేరు యిచ్చాను. పేరుబోట్లపాలెం డీప్ కట్ మాదిరిగానే నా పేరుకూడా యిక్కడ కట్ అయిపోయింది. నా పేరు ఎందుకు రాలేదో—దీనిని ఎంక్వయిరీ చేయించడానికి ఒక కమిషను వేయిస్తారా?

(శ్రీ కె వెంగళరావు :—అధ్యక్షా, గౌరవసభ్యులకు యీనాడు తమరు 6-40 p m. అవకాశం యిచ్చారు—పేరుబొట్లపాలెం డీప్ కట్ మీద చాలామంది మాట్లాడారు అందరు మాట్లాడినది నేను విన్నాను. దీనిమీద వెనుక (శ్రీ పి.వి.నరసింహారావు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, శ్రీ నరసారెడ్డిగారు యిరిగేషను మంత్రిగా వున్నప్పుడు శాసన సభలో చర్చ ప్రారంభమై, అప్పటి గవర్నమెంటు దీనిని

ఎంక్వయిరీ చేసి టేబిల్ మీద పెడతామనే ఎన్యూరెన్సు యివ్వడం, అప్పుడు పి డబ్ల్యు.డి. సెక్రటరీ ఎంక్వయిరీ చేయడం, ఆ రిపోర్టు వచ్చిన తరువాత మళ్ళా ప్రజాప్రభుత్వం వర్పడిన తరువాత ఆ ఎస్యూరెన్సు యింప్లిమెంటు చేయడానికి ఆ రిపోర్టు టేబిల్ మీద పెట్టడం జరిగింది. ఈ రిపోర్టుకు సంబంధించి కొంతమంది సక్రమంగా ఉందని కొంతమంది సక్రమంగా లేదని వాదన వచ్చినప్పుడు ప్రభుత్వం దీనిని ఇంపార్షల్ గా చేయాలనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఆఫ్ ఇంక్వైరీని వేసి హైకోర్టుకు అప్పగించాము. వారు రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టుకు సంబంధించి కొన్ని విషయాలపై నిర్ణయాలు తీసుకొని కొన్ని విషయాలు కన్సిడరేషన్‌లో ఉన్నవని చెప్పి ఆ రిపోర్టును టేబిలుపై పెట్టడం జరిగింది గౌరవసభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మిగతా విషయాలపై నిర్ణయం తీసుకుంటుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్ ఓంకార్ :—డీప్ కట్‌ను ముఖ్యమంత్రిగారు పార్ట్ కట్ చేశారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ముఖ్యమంత్రిగారు చాలా చాకచక్యంగా తప్పుకున్నారు. ఇంక్వైరీ కమిషన్ ముందు ప్రభుత్వం న్యూట్రల్ గా ఎందుకు ఉన్నది? రెండవది, అన్నీ దృష్టిలో పెట్టుకుని నిర్ణయం చేస్తాం అన్నారు. కొంతమంది ఇందులో ఏమీ లేదన్నారు. కొంతమంది ఇందులో చాలా ఉంది అన్నారు. ఆఫీసర్ల మీద నెట్టి దాని వెనుక ఉన్న కారణాలలోనికి పోలేదన్నారు. ఆముదం రాసుకుని దొంగ తప్పుకున్నట్లు తప్పుకుందాం అనుకుంటే ఎట్లా?

శ్రీ జె. వెంగళరావు :—తప్పుకోవడం ఏమీ లేదు. న్యాయం చేయడానికి ప్రభుత్వం వెనుకాడదు. కొంతమంది ఇంక్వైయిరీ కమిషన్ వేసిన తరువాత ముఖ్యమంత్రిగారు భయపడి అందులో ప్రభుత్వం పార్టిసిపేట్ చేయకుండా చేసారని అన్నారు. అది సరైనది కాదు. నేను చెప్పిన దానితో తృప్తి పడతారు. అనుకున్నాను. ఐతే చెబుతాను. ప్రభుత్వం ఒక పక్షంగా ఉండి కొంతమంది మీద కక్ష సాధించడానికి చేస్తున్నదనే వాదనకు అవకాశం లేకుండా పి.డబ్ల్యు.డి. సెక్రటరీ మీద రెండు రకాలుగా చెప్పారు కనుక హైకోర్టు జడ్జిని వేసి నిజానిజాలు తెలియచేయాలని చేసిందే తప్ప భయపడింది లేదు. ప్రభుత్వం ఒక పక్షంగా ఉండి చేయడం మంచిది కాదని కేబినేటు నిర్ణయం తీసుకుని ఆ విధంగా చేసాం. మిగతా విషయాలు ప్రభుత్వ ఆలోచనలో ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నేను ముంబా ఇంక్వైరీకి సంబంధించిన ఎనాలజీ ఇచ్చాము. అక్కడ ఎటర్నీ జనరల్ సహాయం ఇచ్చారని చెప్పాను. నాబోటి వాడు ఎడ్వకేటు పెట్టుకోవాలంటే వెయ్యి రూపాయలు కట్టాలి. అంతా అమ్మినా నాకు అంత రాదు. ఎడ్వకేటు జనరలు ఎసిస్టెన్స్ ఎందుకు ఇవ్వలేదు?

శ్రీ జె. వెంగళరావు :—ప్రభుత్వం పార్టీగా ఉండడం ఇష్టంలేకనే, ఇక్కడ

శ్రీ రాములుగారు ఏ విధంగా న్యూట్రల్‌గా ఉన్నారో ఆ విధంగా న్యూట్రల్‌గా ఉన్నాము.

శ్రీ ఎ. శ్రీరాములు :—రెండు వైపులా వారు గన్ను కోట్ చేస్తున్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ప్రభుత్వ సెక్రటరీపై సీరియస్ ఎలిగేషన్స్ వచ్చినప్పటికి ముఖ్యమంత్రిగారి నుంచి సమాధానం లేదు. అందరూ ఎక్స్‌పోజ్ అవుతారని సమాధానం చెప్పడం లేదా? ఉద్యోగులు మాత్రమే కాక ముఖ్య మంత్రి, ఇరిగేషన్ మంత్రి, ఆర్థిక మంత్రిపై కూడా బాధ్యత ఉంటుంది. కంట్రాక్టర్లకు 12 లక్షల వరకు ఎడ్వాన్సు ఇవ్వడం ఎక్కడా లేదు. కంట్రాక్టర్ల డబ్బు ప్రభుత్వంవద్ద ఉండడం ఉంది కాని ఇదెక్కడా వినలేదు. ఎన్నికల కోసం కాంగ్రెసు ప్రభుత్వం ప్రతి ప్రాజెక్టులోను ఎంతెంత డబ్బు తీసేస్తున్నారో తెలియదు. సి బి. ఐ. కి పంపి ఇంక్వైరీ చేయించి దీనికి కారకులైన వారెవ్వరో బైట పడాలి.

శ్రీ జె. వెంగళరావు :—ఈశ్వరీబాయిగారు చెప్పినవి ప్రభుత్వం నిర్ణయం తీసుకునేటప్పుడు గుర్తుంచుకుని ఆలోచిస్తాం.

శ్రీ ఎమ్. ఓంకార్ :—రిపోర్టు అనుబంధంలో ఇచ్చిన సాక్ష్యాల గురించిన వివరాలు పరిశీలించుకునే అవకాశం కల్పించాలని అన్నాం.

మిస్టర్ స్పీకర్ :—కల్పించాము కదా. నిన్న ఈ రోజున లైబ్రరీలో ఉన్నాయి.

శ్రీ జె వెంగళరావు :—వారు చదువుకోకపోతే నేనేమి చేయను?

శ్రీ ఎమ్. ఓంకార్ :—దీనిని ఎ. సి. బి. కి కాని సి. ఐ. బి. కి కాని పంపి పర్‌న్యూ చేయాలని నా అభిప్రాయం.

శ్రీ జె. వెంగళరావు :—ప్రభుత్వ ఆలోచనలో అన్నీ పెట్టుకుంటాం.

శ్రీ వి. నాగేశ్వరరావు :—కమిషన్ వారు ఉద్యోగుల ప్రొసీజరల్ లాప్స్ అన్నారు కనుక దురుద్దేశంతో చేయలేదు అన్నారు కనుక అధికారుల మీద చర్య తీసుకుంటాము అన్నారు కనుక అంతకంటె చర్య తీసుకోకుండా ఉండాలని మనవి.

శ్రీ జె. వెంగళరావు :—ఇందులో సంబంధం ఉన్న వారందరిపై చర్య తీసుకుంటాము. వెనుకకుపోయే ప్రశ్న లేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :—ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత నేను ఒక చిన్న వివరణ కోరాలి అనుకుంటున్నాను. వారు ఒక పార్టీగా ఉంటూ మధ్య వర్తి పరిష్కారానికి వదిలిపెట్టారు. వారు ఒక కమిషనుకు అప్పగించారు. ఆ నాటి ప్రభుత్వం కాంగ్రెసు ప్రభుత్వమే, ఈనాటి ప్రభుత్వం కాంగ్రెసు ప్రభుత్వమే, ఆ నాటి మంత్రి వర్యులకు కాస్తో కూస్తో అంటు ఉందని తెలియవచ్చింది. తరువాత

ఏదో చేస్తామని ముఖ్య మంత్రిగారు హామీ ఇవ్వడం కంటె దీనిపై వారి ప్రభుత్వం నాలుక కాల్చుకుని శాస్తి చేసుకుంటారా ?

(శ్రీ) జె. వెంగళరావు :—మా ప్రభుత్వం ఎంతో మంచి పని చేసిందని ధైర్యంగా చెబుతున్నాను. నేరం బైటకు వచ్చింది ఇంపార్షల్ ఇంక్వైరీ వేసాము, దానిని సభ ముందు పెట్టాం. సభవారి అభిప్రాయాలు విన్నాను. రేపు ఏమి చేయాలో ఆలోచిస్తాను

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—ఈ సభలో ఇంతగా చర్చ జరిగిన తరువాత త్వరలో చేస్తామని అంటే ఎంత కాలం ? త్వరలో అంటే తొమ్మిది సంవత్సరాలు పట్టినవి ఉన్నాయి. ఇన్ని నెలల లోపల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇస్తారా ?

(శ్రీ) జె. వెంగళరావు :—సమయం చెప్పలేను.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—త్వరలో అంటే తొమ్మిది సంవత్సరాలు, ఆలోచిస్తామంటే ఆరు సంవత్సరాలు. పరిశీలిస్తామంటే పన్నెండు సంవత్సరాలు.

(శ్రీ) జె. వెంగళరావు :—పన్నెండు సంవత్సరాల కంటు తక్కువే ఉంటుంది.

re : Procurement of Levy and distribution of food grains, and Half-an-hour discussion re ; Purchase and Sale Price of rice by the Food Corporation of India.

(Arising out of S.N.Q.No. 6197-B answered on 7-2-75).

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—అధ్యక్షా, లెవీకి సంబంధించిన విషయాలపై నేను మాట్లాడ దలచుకున్నాను. ఈ విషయమై ప్రభుత్వం ఒక ఉత్తరువు ఇచ్చింది. రెండున్నర ఎకరాల నుంచి ఐదెకరాలు వరకు ఉంటే మూడు క్వింటాల్సు, ఐదెకరాలు నుండి పదెకరాలు వరకు ఉంటే నాలుగు క్వింటాల్సు, పదెకరాలు పైన ఉన్న వారినుంచి ఐదు క్వింటాల్సు చొప్పున లెవీ వసూలు చేయాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఈ ప్రకటనలో ఎన్ని మినహాయింపులు ఉన్నప్పటికి ఆచరణలో ప్రభుత్వం కాని క్రింది ఉద్యోగులు కాని అనుసరించే విధానం సామాన్యమైన చిన్న రైతాంగం నష్టపోయేటట్లు ఉందని వారికి అన్యాయం జరుగుతోందని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. కొన్ని ప్రాంతాలలో మెట్ట ప్రాంతాలను మాగాణి ప్రాంతాలను కలిపి లెవీ లెక్కలోనికి తీసుకుంటున్నారు. నాగార్జునసాగరు క్రింద లోకలైజేషన్ క్రింద మాగాణి వరి పండించే ప్రాంతాలు మెట్ట వరి పండించే అరుదడి ప్రాంతాలు ఉన్నాయి. రెంటిని కలిపి లెక్క వేయడం వల్ల అనేక ప్రాంతాలలో 4-5 బస్తాల కంటె రాకపోయినప్పటికి లెవీ క్రిందకు తెస్తున్నారు. సెయిల్ ఎండ్‌లో ఆ మాత్రం కూడా రావు. కృష్ణా, గోదావరి డెల్టాల క్రింద తీసుకున్న విధంగానే తీసుకున్నందువల్ల, ఐ. డి. ప్రాంతాన్ని వెట్‌గా లోకలైజ్ ఐన ప్రాంతాన్ని కలిపి తీసుకున్నందువల్ల చాలా ఇబ్బంది కలుగుతున్నది.

re : Procurement of Levy and distribution of foodgrains ; and
Half-an-hour Discussion :
re : Purchase and Sale price of rice by the Food Corporation of India (arising out of Qn. No. 6197 B answered on 7 2-1975).

6-50 p.m.

వెట్ క్రింద పండించినటువంటి పంట ఐ డి. లో రాదు అనేటటువంటిది మొదటి విషయం ప్రభుత్వ లెక్కల ప్రకారం వెట్ లోకలైజేషన్‌లో ఉండి వెట్ ప్యాడీ కానీయండి, ఐ. డి. క్రింద పండించినటువంటి డ్రయి ప్యాడీ కానీయండి, రెండూ కలిపి చూసి ఎకరానికి యిచ్చినటువంటి లెక్క ప్రకారం వసూలు చేయాలనేటటువంటిది ఒకటి పెట్టినారు. అలాగే ఈ సంవత్సరం నాగార్జునసాగర్ ఏరియాలో నీళ్ళు జూలై 20 వ తారీఖున కెనాల్స్ వదిలిపెట్టారు. అప్పుడు నార్లు పోస్తే ఆగస్టు ఆఖరుకు సెప్టెంబరులో నాట్లు పడినవి. లేటు ప్లాంటేషను, మాన్సూన్సు తక్కువ ఈ సంవత్సరం నాగార్జునసాగర్ ఏరియాలో పంట అంతా కూడా ఎకరానికి 6-7 బస్తాలనుంచి 10 బస్తాల కంటె పండలేదు. మరి నిజమే లెవీ వేయవలసినదే. ఫెయిర్ ప్రయిసెస్ షాప్స్ పెట్టి వేద ప్రజలకు యిండస్ట్రియల్ వర్కర్సుకు మిడిల్ క్లాసెస్‌కు ఆహారపదార్థాలు సప్లయి చేయవలసిన మాట వాస్తవం. దానికి మా పార్టీ తరఫున దానిని హర్షిస్తున్నాం. అయితే రెండవ వైపున ఎక్కడైతే బాగా పంటలు పండినవని అనుకుంటున్నామో కృష్ణా బ్యారేజి క్రింద గోదావరి డెల్టా క్రింద టెయిల్ ఎండ్‌లో ఉండే భూములు తప్ప మిగతా వాటిలో పండే పంటకు నాగార్జునసాగర్ లేట్ ప్లాంటేషను, లేట్ మాన్సూన్, ఫర్టిలైజర్సు సరిగా దొరకక పండిన పంటకు చాలా తేడా ఉంది. ఆ తేడా గమనంలోకి తీసుకోకుండా రూల్సు పెట్టినాం. మెట్టకు మాగాణికి అంతే వసూలు చేస్తున్నాం అంటే కొంతమందికి వాస్తవమైన విషయం చెబుతున్నాను, కొన్ని చోట్ల టయిల్ ఎండ్‌లో బ్లాకు మార్కెట్టులో వేయడానికి చేతకానివారికి మనో వర్తి కుటుంబ ఖర్చులకు సరిపోని చోట్ల కూడా లెవీ అని నోటీసు యివ్వడం జరిగింది. రెమిషను యివ్వవచ్చు, యివ్వడానికి కలెక్టర్సుకు అధికారం ఉంది అనవచ్చు. కాని నేను మాటిగా అడుగుతున్నాను నాగార్జునసాగర్ ఏరియానుంచి వచ్చిన శాసనసభ్యులు శ్రీ కృష్ణారెడ్డిగారినిగాని శ్రీ పీటర్ పాల్ గారిని గాని అడగండి అక్కడ ఆయకట్టు 50% పడిపోయింది. నేను చెప్పిన కారణాలవల్ల. కృష్ణా బ్యారేజి గోదావరి డెల్టా క్రింద పండినవాటితో సమానంగా వేస్తున్నారు. అది న్యాయమా ? దీని గురించి ముఖ్యమంత్రిగారు ప్రత్తి ఉత్పత్తిదారుల కాన్ఫరెన్సుకు గుంటూరు వచ్చినప్పుడు చెప్పాను. కలెక్టరుకి పిటిషన్సు యిచ్చారు. ఇప్పటికి పంట కోయలేదు. శాంపిల్ సర్వే చేసి చూడండి ఎంత పంట పండిందో చూడండి. దాని ప్రకారం తగ్గించండి. గుంటూరు జిల్లాలో యివతల వుండే లెఫ్ట్ బ్యాంకులో గాని నాగార్జునసాగర్‌లో గాని ఎంతమందికి రెమిషను ఇచ్చినారో కలెక్టర్లను అడిగి చెప్పండి. ఏదో కళ్ళ నీళ్లు తుడవడానికి కాదు. ఇండివిడ్యువల్స్‌కి పెటిషన్సు పెడితే యివ్వడం అనేది కాకుండా జనరల్ లైన్ తీసుకుని 50% లెవీ తగ్గించాలనేటటువంటిది చేయాలి. టెయిల్ ఎండ్ ప్రాంతాలలో యిది మరీ ముఖ్యమని మనవి చేస్తున్నాను. అసలు ప్రభుత్వ విధానమని నిర్ణయించినటువంటి దానికే మేము వ్యతిరేకం అని

చెప్పవలసివుంటుంది. నేను లెవీ వసూళ్ళకు వ్యతిరేకం కాదు. ప్రభుత్వ విధానం ఏమిటి? రైతుల దగ్గరనుంచి లెవీ మిల్లర్సు దగ్గరనుంచి మిల్లర్సు లెవీ వసూలు చేస్తున్నారు. మిల్లర్సుకి ప్రభుత్వం లొంగిపోయింది. ఇదివరకు 75% మిల్లర్స కొనుగోలు చేసిన దానిలో లెవీ 50% తగ్గించబోతున్నారు. 75% అన్నప్పుడే దొంగ లెక్కలు చూపించి కొనుగోలు చేసిన దానిలో 25% కూడా యివ్వడంలేదు. ఇప్పుడు 50% అంటే 10 శాతం కూడా రాదు. ఫ్రీ సేల్ ప్రయిస్ కంట్రోల్ సేల్ ప్రయిస్ చూస్తే చాలా తేడా ఉంది, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాలనవచ్చు. ఎప్పుడయితే మిల్లర్సు దగ్గరనుంచి లెవీ వసూలు చేస్తున్నారో దానిని పెచ్చు రేటుకి కొనుగోలు చేసి మిల్లరు ప్రభుత్వానికి యిచ్చే రేటు తక్కువ రేటుకి యివ్వవలసివస్తుంది కాబట్టి ఆ రేటుకి వచ్చే నష్టాన్ని వారు లాభాలు వేసుకొని పబ్లికు కి ఫ్రీ సేలు ప్రయిస్ వారి యిష్టంవచ్చి నట్టు వేస్తున్నారు ఫెయిర్ ప్రయిస్ రు. 1.80 లు అక్కుళ్ళు, వాటిని రు 2 00 లకు రు 2.50 లకు అమ్మే పరిస్థితి వస్తున్నది దీనిని అరికట్టడానికి ఏమి చేస్తున్నారు? రైతు దగ్గర చౌకగా కొనేసే పరిస్థితులలో రైతులకు ఎరువుల సప్లయి లేదు క్రెడిట్ ఫెసిలిటీస్ లేవు. రైతు పండించినదానికీ మినిమం గ్యారంటీ ప్రయిజు లేదు. రైతు తప్పనిసరిగా అమ్ముకుంటున్నాడు. దానిని మిల్లర్సు నిలువ చేసిన తరువాత మాగ్జిమం ప్రయిస్ నిర్ణయిస్తారు ఫ్రీ సేల్ ప్రయిస్ అన్నతరువాత కంట్రోలు ధాన్యం నుంచి ఫ్రీసేల్‌కి పోతే కన్‌స్యూమరు ఎంతో అదనపు రేటు పెట్టవలసివస్తుంది.

వ్యాపారస్థుని దగ్గరనో, భూస్వామి దగ్గరనో 100 బస్తాలు వున్నవంటే వెళ్లి వాటిని యివ్వాలని అడగడానికి ప్రజలకు అధికారము ఏమి వుంది? లెవీ యిచ్చాము, మా యిష్టము వచ్చిన రేటుకు అమ్ముకొంటాము అంటున్నారు. కంట్రోల్ ప్రైస్ అని, ఫ్రీ సేల్ రేటు అని వుంది. ఫ్రీ సేల్ లో యింతకంటే ఎక్కువ రేటుకు అమ్మడానికి వీలులేదనేది ఏమీ లేదు. ప్రభుత్వము అక్కుళ్ళ ధాన్యమునకు క్వింటాల్ 74 రూ.లుగా నిర్ణయించారు. అట్లాగే ఫ్రీ సేల్ ధాన్యమునకు కూడ రేటు నిర్ణయించినపుడే ధాన్యము రేటు కంట్రోల్ అవుతుంది. గత సంవత్సరం డీహోర్డింగ్ కాంపైన్‌లో మా పార్టీ పాల్గొన్నపుడు మిల్లర్స్ వద్దకు పోతే మమ్ములను ఏమి చేయమంటారు. లేవీ యిచ్చాము. ఇవి ఫ్రీ సేల్ ధాన్యము. మమ్ములను ఏమీ అనడానికి వీలులేదు అన్నారు. ఈ సంవత్సరం ధాన్యమును కొనవలసివచ్చేటప్పటికి అంతా దొంగమార్కెట్‌లోకి పోతున్నది. ప్రభుత్వానికి వారిపైన ఏమీ కంట్రోల్ లేని పరిస్థితి వుంది. రైతులకు గిట్టుబాటు అయ్యేటట్లు, కన్‌సూమర్ కి అందుబాటులో ఉండేటట్లు, ఇంత రేటు కంటె ఎక్కువకు అమ్మడానికి వీలులేదు అని పెట్టాలి. కన్‌స్యూమర్ వెళ్లి నీ దగ్గర ధాన్యము వుంది అని అడగడానికి వీలు వుంటుంది. 40 క్వింటాల్స్ కన్న ఎక్కువ ధాన్యము ఎవరి దగ్గరవున్నా ప్రభుత్వానికి లెక్కలు చెప్పాలి అన్నారు. ఎంతమంది చెబుతారు

అనిఅంటున్నాను మిల్లుయజమానులు ఒకకొత్త పద్ధతిని అనుసరిస్తున్నారు. మిల్లులో 7-00 p.m.
100.200 బస్తాలువుంటే అడుగుతారని, భూస్వాములనుంచి కొనివారి యింటివద్దనే వుంచి, మిల్లర్లకు అవసరమునపుడు తీసుకుతెచ్చుకొంటున్నారు. అధికారులు రోడ్ పైన జీపు పెట్టుకొని కూర్చొని లారీధాన్యము పోతూ వుంటే 500, 1000 రూ లలో సంపాదించుకొనే పరిస్థితి వుంది. కనుక ఫ్రీ సేల్ అనేది వుండకూడదు. ఆహార పదార్థముల టోకు వ్యాపారాన్ని జాతీయము చేయాలని మేము పదే పదే కోరినాము. కేంద్రప్రభుత్వము పైన వత్తిడి తీసుకురావాలి. అది చేయనంత వరకు రైతుకు నష్టమే. కన్స్యూమర్‌కి నష్టమే. దళారులు లాభము పొందడానికి, లంచగొండితనమును పెంచడానికి ఉపయోగపడుతున్నది. అందువల్ల ఫ్రీ సేల్ రేటు, కంట్రోల్ రేటు అని రెండు వుండకూడదు. ధాన్యాగారమను కొనే ఆంధ్ర దేశములో ధాన్యం రేటు ఏరకముగా పెరుగుతున్నదీ చూడండి. హైదరాబాదులో కిలో 2.50 పైసలు వుంది. ఫెయిర్ ప్రైస్ షాప్స్‌కి 30 వేల టన్నులు యిచ్చినట్టుగా వారిచ్చిన నోటులోనే వుంది. అవి మధ్య తరగతి, పేదవర్గాల వారికి అన్నపుడు ఆంధ్రదేశములో వున్న 4 కోట్ల జనాభాలో 2 కోట్ల 50 లక్షల మంది కొనుక్కోవాలి కదా. 2 కోట్ల చిల్లర జనాభాకు నెలకు 30 వేల టన్నులు రిలీజ్ చేస్తాము అంటున్నారు. లెక్క కడితే నెలకు తలకు ఒకటిన్నర కిలో వస్తున్నది. కాదంటారా? ధాన్యమును ఉత్పత్తి చేసే మన రాష్ట్రములో నెలకు తలకు ఒకటిన్నర కిలో యిస్తున్నారన్నమాట. ఫెయిర్ ప్రైస్ షాప్స్‌కి కావలసినంత బియ్యాన్ని కేటాయించవలసిన అవసరము వుంది. అట్లా చేసినపుడే లెవీగా వసూలు చేసినది కన్‌సూమర్‌కి వస్తుంది. టోకు వ్యాపారమును జాతీయము చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వము పైన వత్తిడి తీసుకురావాలి. 5 ఎకరాల లోపు వారినుంచి లెవీని వసూలుచేయకూడదు. పైన వున్నవారినుంచి కుటుంబ ఖర్చులు పోను మిగిలినది వసూలుచేసే పద్ధతికి పూనుకొంటే చిన్న రైతులకు అవకాశము వుంటుందనేది గమనములోకి తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వి. ఆర్. యస్. పద్మనాభరాజు (శృంగవరపు కోట) :—అధ్యక్షా, లెవీ సందర్భములో జరుగుతున్న అన్యాయాలనుగురించి ఏ విధంగా చెప్పాలో అర్థము కాని పరిస్థితి వుంది. విశాఖపట్టణము, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ సంవత్సరం వర్షాలు పడకపోవుటవల్ల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి: ఆ జిల్లాలలో లెవీ వసూలు చేయడానికి వీలులేదని ఆ జిల్లాల శాసన సభ్యులము ప్రభుత్వ దృష్టికి తీసుకురావడము జరిగింది. ఇక్కడ శాసన సభ సమావేశము జరుగుతున్నప్పుడు కూడ ముఖ్యమంత్రిగారి దగ్గరకు విశాఖపట్టణము జిల్లా శాసన సభ్యులము వెళ్ళి మేము మా నియోజకవర్గాలను చూసి వచ్చాము. పంటలు పండలేదు. అక్టోబరు ఆఖరులో వర్షాలు పడినా పంట అంతా ఎండి పోయింది. లెవీ పేరుతో ఉద్యోగులు

డిమాండ్ నోటీసులు ఇస్తున్నారు. చిన్నకారు రైతులు 4,5 ఎకరాలు వున్న వారి ఇండ్లలో దూరి లెవీని వసూలు చేస్తున్నారు. చాల అన్యాయము జరుగుతున్నది. ఎగ్జామిన్ చేయించాలని కోరడము జరిగింది. దానికోసము ఆవేశపడకండి, బోర్డు మెంబరును పంపిస్తాను అని పంటలు పండని ప్రాంతాలలో లెవీ వసూలు చేయకుండా వీలుంటే ప్రయత్నము చేస్తాను. కలెక్టరుతో మాట్లాడుతాను అని ముఖ్యమంత్రిగారు ఆరోజున చెప్పారు. ముఖ్యమంత్రిగారు బోర్డు మెంబరు రామిరెడ్డిగారిని పంపినట్లు మాకు చెప్పడమే కాకుండా ఇక్కడ శాసన సభలో ప్రకటన కూడ చేశారు. అక్కడ ఏమి జరిగినది బోర్డు మెంబరు వెళ్ళి వచ్చిన తరువాత తెలియచేస్తామని చెప్పారు. కాని పర్యటన చేస్తున్న బోర్డు మెంబరుగారు అక్కడ నుండే ఒక ప్రకటన చేశారు లెవీని రద్దు చేసే పరిస్థితి లేదు. ఇక్కడ పరిస్థితులు బాగానే వున్నాయి అని పత్రికా ప్రకటన చేశారు. రామిరెడ్డిగారు రైతు కుటుంబమునుంచి వచ్చారు. వారికి రైతుల కష్ట సుఖాలు తెలుసు. ప్రజలకు సహాయము దొరకుతుంది అని ఆరోజున ఆశించాము. కాని వారు ఇచ్చిన రిపోర్టును చూసి బోర్డు మెంబరును పంపించాలని ముఖ్యమంత్రిగారిని ఎందుకు కోరాము అని బాధ పడుతూ వున్నాము ఈ ప్రకటన జరిగిన తరువాత అంతకుముందున్న హెరాస్‌మెంట్ కంటే ఎక్కువ అయినది. 2,3 బస్తాలు పెట్టుకొంటే కూడ 4,5 ఎకరాలవారిని నానా బాధ పెడుతున్నారు. ఇక్కడ చెప్పడము పొరపాటు అయినదేమో అని బాధపడుతున్నాము. శ్రీకాకుళం జిల్లా పరిస్థితి అంతకంటె మరీ అధ్వాన్నముగా వుంది. ఆ జిల్లా శాసన సభ్యులతో మాట్లాడాను. పెక్కులిలో సబ్ కలెక్టరు వున్నారు. ఆయన ఇళ్లలో దూరి వుండే ధాన్యమును బయట పడవేసి, చిందరవందరచేసి రైతులను కొడుతున్నారట ఇది ఏమి ప్రజాస్వామ్యమో ? ఇటువంటి అన్యాయాలు జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఆఫీషియల్స్ రిపోర్టులపైన ఆధారపడకుండా, ఎవరైనా ఒక మంత్రిగారిని ఆ జిల్లాకు పంపించి రిపోర్టులు తెప్పించుకొని ఈ పరిస్థితులను ఆపుదల చేయకపోతే పరిస్థితులు తీవ్ర రూపము దాలుస్తాయని మనవిచేస్తున్నాను. బోర్డు మెంబరుగారు వచ్చినప్పుడు పండకపోయినప్పటికి పండినది అని చెప్పాలనే అభిప్రాయము అక్కడి ఆఫీషియల్స్‌లో వుంది. దానితో బోర్డు మెంబరు ఇంకొక అభిప్రాయానికి వచ్చే అవకాశము లేదు. గ్రామాలలో పావలా పంట పండినదా, అర్ధ రూపాయి పంట పండినదా అనే విషయములో గ్రామాధికారులు ఏ విధంగా వ్రాస్తే ఆ ప్రకారము నోటీసులు యిస్తున్నారు.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది చేర్)

7-10 p.m. పావలా పంట పండిందని, అర్ధరూపాయి పంట పండిందని ఎందుకు వ్రాస్తున్నారో అందరకూ తెలుసు. తహసిల్దారకు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్స్‌కు ఇదే సమయం లంచములు ప్రోగుచేసుకునే సమయం. ప్రజలకు దిక్కులేని పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోకపోతే భీభత్సమైన పరిస్థితులు ఏర్పడతాయని మనవి చేస్తున్నాను. గత నెల రోజుల్లో విశాఖపట్టణం జిల్లాలో గ్రామాలలోని రైస్

మిల్స్ దగ్గరకు వెళ్ళి మీరు ప్రొక్యూర్ మెంట్ చెల్లించలేదని చెప్పి బస్తాలు సీల్ చేసిన సంఘటనలు వున్నాయి. అదేవిధంగా హాల్లర్స్ బెల్ట్స్ రిమూవ్ చేసినవి వున్నాయి. మేము కలెక్టరు దృష్టికి తెస్తే వారు బెల్ట్స్ ఇప్పించడం జరిగింది. ఆక్టోబరులో వర్షాలు కురిస్తే ఏవిధంగా పంట వస్తుందో అర్థం చేసుకోలేనప్పుడు రైతులకు ఏవిధంగా ఉపకారం చేయగలమనేది అనుమానాస్పదంగా వుంది. బోర్డు మెంబరును పంపిస్తాం, రిపోర్టు తెప్పిస్తాం అని ఉచేఱించడం మంచిది కాదు. ప్రజలు చాలా ఆందోళన పడుతున్నారు. ఆదివరకు ముఖ్యమంత్రిగారు అక్కడి కలెకరు జయభారతిరెడ్డిగారితో మాట్లాడతామన్నారు. వారు మంచి ఉద్దేశంతో చేస్తారనే విశ్వాసం నాకుంది. 5,6 ఎకరాలు లిమిట్ పెట్టి అంతకు లోపు లెవీ వసూలు చేయటానికి వీలులేదనే నిర్ణయం తీసుకోవడం చాలా ఆవసరమని మనవి చేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాలో 5,6 ఎకరాలు కలవారు ఎక్కువ మంది వున్నారు. వారికి తిండిగింజలుకూడా మిగలని పరిస్థితులు వున్నాయి. సివిల్ సప్లయిస్ మినిష్టరుగారు ఇక్కడేవున్నారు. మేము చెప్పింది ఒకరోజునగా మాత్రం భావించక ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి వారంరోజులలో ఒక నిర్ణయం తీసుకొనలేకపోతే రైతాంగం చాలా ఇబ్బంది పడతారని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా, ఈ లెవీ కార్యక్రమాన్ని మనం మొదలు పెట్టినప్పటినుండి రాష్ట్రం మొత్తంమీద ఎప్పుడూ లేనంతగా రైతుల హృదయాలలో ఆందోళన, ఆవేదన ప్రబలిందని చెప్పటానికి వేరే తారాక్కాణం అక్కరలేదు,ఇక్కడ ప్రతిరోజూ రిప్రజెంట్ చేయని సభ్యులు లేరనేదే నిదర్శనం. దానికి కారణం ఒక రేషనల్ ఎప్రోచ్ లేకుండా, రైతులకు గల కష్టాలను గుర్తించకుండా వారు పడే ప్రయాస, వారికి అయ్యే ఖర్చులు గమనించకుండా మీరు ఇంత లెవీ ఇవ్వవలసిందేనని బలవంతంగా పుచ్చుకోవడమే, తమలో ఐక్యత లేకపోవడం వల్లనే ఈ అనర్థం వచ్చిందనే ఆవేదన రైతులలో నేడు కల్గింది. ఈ రాష్ట్రంలో నికృష్టమైన వృత్తులు చేసుకొనే వారికి పైతం సంఘం వుంది కాని దురదృష్టవశాత్తూ రైతులకు ఒక యూనియన్ లేకపోవడం వల్ల ప్రభుత్వం తీసుకొంటున్న ఏ చర్యను ప్రశ్నించే హక్కు వారికి లేకుండా పోతున్నది. వారేదైనా మాట్లాడితే వారిపై 'మీసా' ఉపయోగించి అరెస్టు చేస్తాం, జైలులో పెడతాం అని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గ్రామాలకు వెళ్ళి బెదిరిస్తున్నారు. దొంగ వ్యాపారం చేసే వారిపై మీసా ఉపయోగిస్తామంటే అర్థం వుంది కాని ఆహోరాత్రులు కష్టపడి పండించుకున్న పంటను ఇంట్లో పెట్టుకోవటానికి హక్కు లేదని అంటుంటే ప్రజాప్రతినిధులమైన మమ్మల్ని వారుఎంతగా నిందించాలో అంతగా నిందిస్తున్నారు. వ్యవసాయానికి రైతు పెడుతున్న ఖర్చు లేబర్ కు కాని, ఎరువులకు కాని ఇంకా ఇతర ఖర్చులు కాని చూస్తే ఎంత ఎక్కువగా పెరిగాయో దృష్టిలో పెట్టుకోకుండా మీరు ఇంత లెవీ ఇవ్వవలసినదే

అని వారిని పీల్చిపిప్పి చేయడం వారికి ఎంతో బాధగా వుంది. ఈ విషయంలో ప్రభుత్వం రేషనల్ ఎప్రోచ్ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. హైదరాబాదులో ఎయిర్ కండిషన్ గదిలో కూర్చుని ఎకరానికి ఇంత ఇవ్వండి అని ఆర్డర్లు పంపడం న్యాయము, ధర్మము కాదు, రైతుల హృదయాలలో విప్లవ రేఖ ప్రబలింది. దానిని అరికట్టడం సాధ్యం కాదని మనవి చేస్తున్నాను నేను డెల్టా ప్రాంతం నుండి, పుష్కలంగా పండే ప్రాంతంనుండి వచ్చాను మా ప్రాంతంలో లెవి ఇవ్వనూ అన్న రైతు ఒక్కడూ నాకు కన్పించలేదు, నేను అనేకమందిలో సంప్రదించడం జరిగింది. ఏ ఒక్కడూ లెవి ఇవ్వను అని అనలేదు. కాని ప్రొక్యూర్ మెంట్ పేరుతో ఎన్నో దౌర్జన్యాలు జరుగుతున్నాయి. వాటిని ఆర్.డి.ఓ దృష్టికి, కలెక్టరు దృష్టికి తీసుకువస్తే మమ్మల్ని ఏం చేయమంటారు, హైదరాబాదు నుండి శాకీదులు వచ్చాయి, తహసిల్దారుకు ఇంత కోటా, డెప్యూటి తహసిల్దారు ఇంత కోటా అని వసూలు చేయాల అని వస్తున్నవి, మేము వసూలు చేయాలి కదా అని అంటున్నారు. హైదరాబాదులో వుండే ఆఫీసర్లు తమ ఇష్టం వచ్చినట్లు ఆర్డర్లు పంపుతుంటే జిల్లా అధికార్లు ఎంత మానసిక యాతన అనుభవిస్తున్నారో ఆలోచించాలి. తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు రంగాచారిగారు వన్ అఫ్ ది బెస్ట్ ఆఫీసర్స్. ప్రజలు మన్ననా పొందిన ఆఫీసరు హైదరాబాదులోని అధికారులు మానసిక యాతన పెట్టటంవల్ల ఆయన తాలూకాలకు వచ్చి కుప్పలు సీలు వేస్తున్నారు. గోదాములకు సీలు వేస్తున్నారు. అటువంటి ప్రేరేపణ ఇక్కడనుండి ఎందుకు వెళ్ళాలి? హైదరాబాదులో వుండే అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు ప్రజలపై యాక్షన్ తీసుకోవలసిందని చెబుతుంటే కలెక్టరు తప్పనిసరిగా కుప్పలమీలు వేయవలసివస్తున్నది. తూర్పుగోదావరి జిల్లాలో సెంట్రల్ డెల్టా, ఈస్ట్రన్ డెల్టా వుంది. సెంట్రల్ డెల్టాలో మొట్టమొదట కోతలు అవుతాయి. ఈస్ట్రన్ డెల్టాలో ఆలస్యంగా అవుతాయి. ఈ సంవత్సరం 2 లక్షల ఎకరాలకు ఎడిపి నల్ గా ఇవ్వడంవల్ల మొదటి పంటకోసిన వెంటనే రెండోపంట వేసుకోవలసివచ్చింది. ఆకుమళ్లు వేసుకోవడం. చేను దున్నటం ఇటువంటి బాధలు పడుతూ ఒక ప్రక్క

7-20 p.m. వారు వుంటే నువ్వు కుప్ప ఎందుకు కొట్టలేదు. ప్రొక్యూర్ మెంట్ ఎందుకు ఇవ్వలేదు అంటే రైతుకు టైమ్ దొరకాలా ? కుప్పకొట్టడం అంటే తేలికైన పనికాదు. ప్రాక్టికల్ మైండ్ తో ఆలోచించాలి. హైదరాబాదులో కూర్చుని మీరు జనవరి 4 వ తేదీ లోగా లెవి ఇవ్వకపోతే మిమ్మల్ని మీసా క్రింద జైలో పెడతామని అనడం హాస్యాస్పదం. ప్రజలు సహించరు. రైతులు మేల్కొన్నారు ప్రతిగ్రామంలో రైతు సంఘాలు పెట్టుకొని ముందుకువస్తున్నారు. దయచేసి మీసా అనే పదం ఉపయోగించకండి. ప్రభుత్వానికి రేషనల్ ఎప్రోచ్ కావాలి. ప్రభుత్వంలో వుండే ఆఫీసర్స్ లేవి విధించేప్పుడు కూడా ప్రస్తుతం రైతు పరిస్థితిని దృష్టిలో పెట్టుకోవాలి. వారు ఎన్ని ఖర్చులకు లోను అవుతున్నారనేది ఆలోచించాలి. షుగరు యిండస్ట్రీకి డెఫినెట్ యార్డస్టిక్స్

వుపయోగిస్తున్నారు. ప్రభుత్వం లెవీ యిచ్చింది పోను మిగతా 35 పర్సంటు ఓపెన్ మార్కెటులో యిష్టం వచ్చిన రేటుకు అమ్ముకోమన్నారు. పండించిన రైతులు మేము యిచ్చే లెవీ యిచ్చిన తరువాత మా దగ్గిర నుండి ప్రొక్యూర్ మెంటు మార్కెటు ప్రైస్‌కు ఎందుకు తీసుకోకూడదు అని ప్రశ్న వేస్తే సమాధానము చెప్పలేని స్థితిలో వున్నాము కాబట్టి గల ప్రతినిధిగా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. యిది గమనించాలి. ఇంకొక విషయం, రైతుకు ఎంత కావాలి, అగ్రికల్చర్ పర్పస్‌కు ఎంత కావాలి అనేది గమనించాలి. మా తూర్పు గోదావరి జిల్లాలో ప్రాక్టికల్‌గా రైతాంగము కూలీలకు ధాన్యం యిస్తారు తప్ప డబ్బు యిచ్చేది పది పర్సంటు కూడా వుండదు. అది కూడా దృష్టిలో పెట్టుకోవాలి. నెక్స్ట్ క్రాప్ రేజ్ చేయడానికి ధాన్యం ఎంత అవసరం వుంటుంది. అగ్రికల్చర్ చేయించుకోడానికి ఎంత అవసరం వుంటుంది తాను తినడానికి ఎంత అవసరము వుంటుంది అవి అన్ని లెక్క కట్టి మిగిలింది తీసుకోవాలి. ఇది ప్రభుత్వం గమనించాలి. అది దృష్టిలోకి తీసుకోకపోతే ఆ జిల్లాలోని రైతాంగములో ఒక విధమైన కమోషన్ చెలరేగుతుందని మనవిచేస్తున్నాను. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ యిండియా వైట్ ఎలిఫెంటు, చర్వితచర్వణంగా స్టాటిస్టిక్స్ చెప్పి విసిగించకుండా for God's sake you do away with this Food Corporation of India. స్టేటు కార్పొరేషన్ ఏదో పెడుతామన్నారు.

Sri C. V. K. Rao :—Is swearing permitted in the House ?

Sri Kudipudi Prabhakara Rao :—After all, I am praying God and not the Devil.

Sri C. V. K. Rao :—All rightt Let God bless you.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—థ్యాంక్యూ. స్టేటులో కార్పొరేషన్ పెట్టదలచుకున్నప్పుడు పీలైనంతవరకు మిడిల్‌మెన్‌ను తీసివేసి తక్కువ రేటుకు కంజ్యూమర్స్‌కు సప్లయి చేయడానికి అవకాశం వుంది. ముఖ్యంగా మా డెల్టా ప్రాంతములో వుండే రైతాంగముయొక్క అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మా డెల్టాలో పుష్కలంగా పండించినా లెవీ ప్రొక్యూర్‌మెంట్ రూపములో బయటకు పోతూ వుంటే అక్కడ వుండే కంజ్యూమర్స్‌కు, అగ్రికల్చరల్ లేబరుకు, మిడిలుక్లాస్ పీపుల్‌కు బియ్యం లేకపోవడంవల్ల మేము స్కేర్‌సిటి ఫేస్ చేయవలసి వస్తున్నది. ఎప్పుడైతే లెవీ తీసుకుంటున్నారో మా రిక్వయిర్‌మెంటుకు తగినంత అమలాపురములో, కొత్తపేట, రాజోలులో వుంచి మిగిలింది బయటకు తీసుకుపోవాలి. లేకపోతే కాకినాడ, రాజమండ్రిల్లో తీసుకువెళ్లి పెడితే అనవసరంగా టు అండ్ ఫ్రో ఎక్స్‌పెన్సెస్ అవుతారు. దానిని ఎవాయిడ్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri A. Sriramuiu :—Mr. Deputy Speaker Sir, I do not wish to make a speech but only place a few points for consideration by the Minister.

The Preamble of the Procurement Levy Order is like this "whereas the State Government is of the opinion that it is necessary and expedient so to do for maintaining supplies of paddy produced in the State of Andhra Pradesh and for securing equitable distribution and availability there of at fair price in the State of Andhra Pradesh." It is the object. The object is to procure and supply paddy, i. e., rice at fair price to the people. This object is not being served because last year, we procured 6 lakhs tonnes and according to the note we have released only 2.75 lakhs tonnes of rice for the consumption of the people of the State. There has been a flagraut violation of the very object with which this Order has been promulgated.

Secondly, in the name of this levy, the small farmer is being very much harassed, harassed beyond tolerance. There is a lot of lacunae in these orders. Government does not seem to be clear in its thinking. They are now paying this levy at the producers level and particularly at the millers level and in this process, it is the farmer that is suffering. He gives levy of the rate of 3 quintals per acre. Suppose he has been able to produce 10 quintals per acre, the balance of 7 quintals he has to again sell to the miller. There also the prices are being suppressed. Government will have to make up its mind whether to have this levy at one point or at two points. If you want to continue the present levy at these two points, ultimately the farmer is going to be the sufferer.

1972 Order was issued at that time, the levy rate was only 1 quintal and 2 quintals per acre. This order has been modified in regard to the rate of levy. One quintal has been made three quintals and two quintals has been made five quintals. In the case of exemption that has been granted for poor yields that was prescribed in 1972, if a land yields three quintals and less, no levy need be given by that particular cultivator. That exemption limit was stipulated in the year 1972. Though this levy rate has been increased to three and five, this exemption has not been raised. The Government did not consider this at all. They must have been increased. In 1972 order Government was very clear. They said upto 5 and inclusive of five acres, no levy. But in 1974 Government has adopted a very ambiguous direction 2½ acres. and five acres. I have already raised this question. A cultivator cultivated 2 acres 80 cents. If at all he has to give levy, he will have to charge that levy over and above 2½ acres but you are now compelling that ryot to give nine quintals tainking that this exemption limit does not hold good.

Therefore, unless a comprehensive policy of procurement and distribution is adopted, it is impossible to solve this problem. The only idea that can be suggested is to go back to the suggestions given by late Sri Prakasam to have producers-cum-consumers co-operaiive societies. That is the only way.

If you can atleast start it on an experimental measure, link up the producer with the consumer, you can do away with the Food Corporation of India. Naturally the Government is freely surrendering to the combined pressures of the millers because as we see from the newspapers, you are reducing the millers levy. That is one. So, all these things can be eliminated if you get back to the scheme of Producer-cum-Consumer Co-operative Societies at least on an experimental basis.

Finally, to please Delhi, do not harass the poor farmers of Andhra Pradesh. This is my humble submission. If you want to please them, atleast please the people of this State. They must pay a suitable compensation and if this process is continued you will certainly know what exaetly would be the results of this particular process of harassment of the small farmer. These are may suggestions.

(శ్రీ యం. ఆదినారాయణరెడ్డి (కందుకూరు) :—అధ్యక్షా, ఈ సంవత్సరం ప్రకాశం నెల్లూరు జిల్లా ప్రాంతాలలో వర్షాలు వెనుకబడినందువల్ల పైరులు ఆలశ్యంగా నాటడంవల్ల ఫలితం చాలా తక్కువ రావడం జరిగింది. ఎకరాకు ఆరు మొదలు పది బస్తాల వరకు ఫలితం అందింది. కాని ప్రభుత్వం నిర్ణయించినటువంటి లెవీ రేట్ను 5 ఎకరాలు మించిన రైతు మేజర్ యిరిగేషన్ ప్రాజెక్టులు కాకుండా వుండే వాటిలో, ఎకరానికి మూడు క్వింటాల్ను చొప్పున 15 క్వింటాల్ను యివ్వ వలసి వుంటుంది. అంటే 5 ఎకరాలు సేద్యం చేస్తే యీ సంవత్సరము మా ప్రాంతములో దాదాపు 30 నుండి 40 క్వింటాల్ను ధాన్యం వస్తుంది. అందులో ప్రభుత్వానికి 15 క్వింటాల్స్ పోతుంది. ప్రభుత్వానికి లెక్క లెలుసో లెలియదో గాని అయిదుగురు సభ్యులు వున్న కుటుంబానికి ఒక్కొక్క సభ్యుడికి పది క్వింటాల్ను అవుతుంది. వారు తీసుకుపోయేదిగాక యింకా 15 క్వింటాల్ను ధాన్యం ఆ రైతుకు బాకీ అవుతుంది. ఎఫ్.సి ఐ.కి పోయింది తిరిగి రైతు ఫేర్ ప్రైస్ షాప్స్ ద్వారా తాను అమ్ముకున్న ధాన్యానికి 30 శాతం 40 శాతం అధికంగా యిచ్చి తీసుకోవలసి వస్తుంది. లెవీ ధాన్యం రేట్లు నిర్ణయించారు. మా ప్రాంతములో ఎక్కువగా మొలకొలుకులు, ఐ. ఆర్—20 పండుతాయి. వాటికి క్వింటాలు ధర రూ 84లు అని నిర్ణయించారు. ఇప్పుడు సేద్యం చేయడంలో చాలా కష్టాలున్నాయి. ఈ 7-30 p.m. విషయం గౌరవనీయులైన మంత్రిగారికి తెలుసు. 1972 లో ఫెర్టిలైజర్సు రేటు ఎంత ఉంది? ఈనాడు నూటికి నూరు వంతులు పెరిగింది. అనాడు లేబర్ రేటు రూ. 2 లు ఉండేది. ఈనాడు రూ. 5 లు అయింది. ప్రభుత్వం విధించేటటువంటి శిస్తులోనే 100 రెట్లు పెరిగింది. అన్నింటిలోను నూటికి నూరు పాళ్లు రైతునకు ఖర్చు పెరిగితే ధాన్యం రేటు మాత్రం రూ. 77 ల ఉండేదానికి రూ. 7 లు

పెంచారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంయొక్క ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకొనడం చాలా శోచనీయమైన విషయం. ఒకప్పుడు హర్యానాలో గోధుమ రేటు సక్రమంగా పెంచకపోతే హర్యానా ప్రభుత్వం ఒక విధానాన్ని అనుసరించింది. ఆ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించకపోతే పర్మిట్ లే అనుసరిస్తారని పెచ్చరిక చేస్తున్నాను. మా ప్రాంతంలో 10 క్వింటాళ్ళ మొల కొలుకుల ధాన్యం రూ. 1500 లు ఫ్రీ మార్కెట్టులో అమ్ముతున్నాయి. ఐ. ఆర్—20 ధాన్యం రూ. 1100 లు ఫ్రీ మార్కెట్టులో అమ్ముతున్నాయి. ఈ రెండింటికి డిఫరెన్సు రూ. 400 లు ఉంది. కాని ప్రభుత్వంవారు ఐ.ఆర్—20 ధాన్యానికి, మొలకొలుకుల ధాన్యానికి ఒకే రేటు నిర్ణయించారు డీలర్సు రైతుల దగ్గర మొలకొలుకులు సేకరించి, ఐ. ఆర్—ధాన్యాన్ని బయటనుంచి తెచ్చి పర్మిట్ ఇస్తున్నారు. దానిలో వారు పుట్టికి రూ. 200 ల లాభం ఆర్జిస్తున్నారు. కాబట్టి దయచేసి ఫ్లాట్ రేటు పెంచడానికి ప్రయత్నం చేయండి. మిల్లర్సు ద్వారా లెవీ తీసుకునే దానికన్నా, ఓపెన్ మార్కెట్టు క్రేడ్ తీసివేసి ప్రభుత్వమే ఈ ఆహారధాన్యాలను తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మీరే మార్కెట్టులోకి వచ్చి రైతు దగ్గరనుంచి తీసుకుంటే బాగుంటుంది. మీసాయాక్టు క్రింద అరెస్టు చేస్తామని నోటీసులు సెర్వు చేస్తున్నారు రైతులకు. ఇది చాలా అరాచకమైన విషయం వారు రాత్రింబవళ్లు శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి వీలులేకుండా నిర్బంధాలు విధించడం చాలా శోచనీయం. ఇప్పటికైనా ఆ మీసా పదాన్ని తీసివేసి ఆన్ రిక్విజిషను రైతులనుంచి తీసుకోవాలని కోరుతున్నాము. నేను స్వయంగా పర్యటించి జిల్లా కలెక్టరుగారిని తీసుకొనివెళ్ళి కొన్ని ప్రదేశాలు చూపించాను, ఆ పాయింటాలలో క్రాప్ సర్వే చేయించమని కోరాను. మా ప్రక్క పంటు విలువ అచాలలో లెక్క కడతారు. 87 నయా పైసలు మొదలుకొని 25 నయాపైసల వరకు పంట ఫలితం ఉన్నది. 25 పైసలు ఉంటే రెమిషను ఇస్తారు. 87 పైసల ఫలితం వచ్చినప్పుడు కూడా ఈ లెవీ వర్తించకుండా చేయవచ్చు. వారికి పండేది 5, 6 క్వింటాల్సు మాత్రమే. దానిలో 4 క్వింటాల్సు తీసుకొనిపోతే అతనికి ఏమి మిగులుతుంది? ఈ విషయం వారి దృష్టికి తీసుకొని వచ్చినా నిర్బంధంగా లెవీని వసూలు చేస్తున్నారు. రైతాంగాన్ని నెమ్మది నెమ్మదిగా చంపుతారు అనే అపోహాలు కలుగుతున్నాయి. వాటివల్ల వచ్చే చిక్కులను, విపత్కర పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని మరొకసారి హెచ్చరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, ఈ ఫుడ్ కార్పొరేషను ఒక వైట్ ఎలిఫెంటుగా తయారైంది. వీరికి ఆఫీసు ఖర్చులు, జీతాలు ఇవన్నీ పోవాలి. దీనివల్ల రైతులు లాభపడడంలేదు, కన్స్యూమర్సు లాభపడడంలేదు మిల్లర్సు బాగున్నారు, కార్పొరేషను బాగున్నది. అసలు కన్స్యూమరుకు కిలో బియ్యం 1-10 పైసలకు అమ్మే అవకాశం ఉంది. అది ప్రభుత్వం ఆలోచించకుండా

ఫుడ్ కార్పొరేషను పెట్టి వారియొక్క బొజ్జలు పెంచుతున్నది. మిల్లర్సు ధాన్యం కొని ఆడినప్పుడు తవుడు, నూకలు వస్తాయి. ఇవన్నీ వారు అమ్ముకుంటారు. వారికి లాభం అవుతాయి. అందుచేత గవర్నమెంటే డైరక్టుగా ఎందుకు కొనకూడదని అడుగుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాతకు ప్రభుత్వమని పేరున్నది. ఆ పేరు పోవాలంటే ఫుడ్ కార్పొరేషన్‌ను తీసివేసి ప్రభుత్వమే డైరెక్టుగా ఆహార ధాన్యాలను కొనాలి. అప్పుడు కన్‌స్యూమర్స్‌కు 1-00, 1-10 పైసలకు అమ్మే పరిస్థితులు ఉంటాయి. కాబట్టి ఇప్పుడైనా ఆ పాలసీని మార్చుకుంటే బాగుంటుంది. ట్రాన్సపోర్టు ఛార్జెస్ పెంచారు. మంత్రులు ఫ్యానుల క్రింద సోఫాల మీద కూర్చొనిఉంటే బీదల సంగతి వారికెలా తెలుస్తుంది? ఇప్పుడైనా వారి పరిస్థితులను గురించి తెలుసుకోండి. ఈ లెవీ కలెక్షను గురించి చెప్పవలసి ఉంటుంది మీరు ఇచ్చిన నోటులోనే రైసు ధరలు ఇచ్చారు పాత బియ్యం క్వింటాలు 300 రూ.లు, 320 రు.లుకొత్త బియ్యం 250, 280 రూ. లు. కూలివానికి రోజుకు ఎంత కూలిదొరుకుతుంది. వారు ఎట్లాగ బ్రతకగలుగుతారు? మంత్రులకు క్వార్టర్సు దగ్గరనుంచి, ఎలక్ట్రిసిటీ దగ్గరనుంచి అన్నీ ఫ్రీయే. అందుచేత మీకు బాధలేదు. బాధపడేవాడిని అడిగితే బాధ తెలుస్తుంది. ఎల్లారెడ్డిలో పోచారం అనే చెరువు ఉన్నది. దానిని జోనల్ సిస్టం చేశారు. ఒకప్రక్క నీరు ఇస్తే రెండవప్రక్క ఉండదు. వారు పంట పండించినా పండించకపోయినా—వారికి 5 ఎకరాలు ఉంటే-5 క్వింటాల్స్ వారినుండి వసూలు చేస్తారు. 5-10 ఎకరాలమధ్య ఉంటే 4 క్వింటాల్స్ వసూలుచేస్తారు. ఈవిధంగా వసూలుచేస్తే- ఇక ఆ రైతులు ఎట్లా బ్రతకాలి? నాకు గుంటూరు నుండి, మంగళగిరి నుండి కర్నూలు నుండి, ఆదోని నుండి కొలిగ్రామ్స్ వస్తున్నాయి. అక్కడ చిన్నవారిని బాధపెడుతున్నారు. ప్రభుత్వం లెవీగాని, టాక్స్‌గాని వేయవద్దు అని నేను అనటంలేదు. అది బాగా బలిసినవారినుండి తీసుకోండి. ఇపుడు వారిని వదలిపెట్టి పేదవారిని పట్టుకొని బాధపెడితే ఎట్లా? రేషన్ షాపులలో రేషన్ యే ఉండదు. రైతుకూలీలు కష్టపడి పంట పండిస్తే వారికి కడుపునిండా అన్నము దొరకదు. కష్టపడే రైతుకు కూలీకి అన్నము దొరకపోతే ఈ ప్రభుత్వం ఎవరికి అన్నము పెడుతుందని అడుగుతున్నాను. ఇవాళ రైతులు కూలీలు తిరగబడితే యీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూర్చుంటుంది? ప్రభుత్వం చిన్నరైతులను, కూలీలను రెచ్చగొట్టకుండా మీ మర్యాద కాపాడుకోవాలి. మీరు పేదవారికొరకు మంచి పనులు చేయాలి. ఈ కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలను పీడిస్తున్నారు. ఒకప్పుడు బ్రిటిష్‌వారు ప్రజలను పీడిస్తుంటే-పరాయివాడు పీడిస్తున్నాడు- అన్నాము. కాని ఇవాళ ప్రజల నుండి ఓట్లు తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంవారే ప్రజలను పీడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే యీ ఎఫ్. సి. ఐ ని ఎత్తి పారేయాలి. మిల్లర్స్‌ను తొలగించాలి. ప్రభుత్వం డైరెక్టుగా రైతులతో డీల్ చేయాలి. రైతులకు కనీసం సరైన తిండి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచందారెడ్డి (దొమ్మాట్):—అధ్యక్షా, ఎఫ్. సి. ఐ యొక్క బియ్యం కొనుగోలు అమ్మకము ధర గురించి మాట్లాడేముందు రిజెయిల్

డీలర్సుకు ఎలా చేసిన మార్జిన్స్ గురించి ఒక మాట చెబుతాను. ట్విన్ సిటీస్‌లో 9 రూ.ల 10 పై.లు ఇచ్చినారు. జిల్లాలలో 7 రూ. ల 20 పై.లు ఇచ్చారు. దీనిలో డిస్టెన్స్ ఎంత అన్నది ఏమీలేదు. ముఖ్యంగా సిటీలో తక్కువ ఖర్చు అవుతుంది. జిల్లాలలో ఇంటీరియర్ గ్రామాలకు పోవలసిఉంటుంది కాబట్టి ఎక్కువ ఖర్చవుతుంది. జిల్లాలలో అయినా, లేక సిటీలో అయినా ఇన్ని మైళ్ళ లోపల ఉంటే ఇంత అని, ఇన్ని మైళ్లకన్నా ఎక్కువ ఉంటే ఇంత అని ఏదైనా లెక్క ఉండాలిగాని—ఇపుడు మోస్టు అన్ సైంటిఫిక్‌గాఉన్నది. సిద్దిపేట పట్టణానికి ఒక ఫర్లాంగు దూరం తీసుకుపోయినవాడికి 7 రూ ల 20 పై. లే. 80 మైళ్లు ఇంటీరియర్ తీసుకుపోయినవాడికీ 7 రూ. పై.లే అంటే ఇది చాలా అన్యాయము. దీనిని గురించి పరిశీలన చేయాలని కోరుతున్నాను. ఎఫ్. సి. ఐ. కొనుగోలు అమ్మకం ధరలు—నాలుగు రకాలు ఉన్నవి. షార్టుబోర్డు, లాంగ్‌బోర్డు, మీడియం స్లెండర్, లాంగ్, షార్టు స్లెండర్ -అని ఉన్నవి. వారు కొన్నటువంటి ధరకు మళ్ళీ వారు అమ్ముతున్నటువంటి ధరకు తేడా 38 రూ. 25 పై. నుండి 44 రూ. 91 పై.ల వరకు ఉంది. నాలుగు వెరైటీస్‌కు నాలుగు రకాలతేడా ఉంది. నిజంగా యీ తేడా చూస్తే రైతులకు కడుపు మండుతుంది, కన్‌జూమర్స్‌కు కడుపు మండుతుంది. ఇందులో సందేహం లేదు. ఇంతవరకు నాకు కూడ యీ ఎఫ్. సి. ఐ. తెల్ల ఏనుగు-అనే అభిప్రాయం ఉండినది. అయితే పెద్దలు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన నోట్ బాగా పరిశీలించిన తర్వాత—ఇది తెల్ల ఏనుగు కాదు, అసలు ఇది ఏనుగు అవునా కాదా-అని ఆలోచించ వలసిన అవసరం కలిగిందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఇపుడు మనం స్టేట్ లెవెల్‌లో కార్పొరేషన్ పెట్టుకోదలచుకొన్నాము. మంచిదే. ఎఫ్.సి ఐ.తో మన స్టేటు గవర్నమెంట్ మాట్లాడటం ఇబ్బందితో కూడుకొన్నటువంటి వ్యవహారము. అంతేగాకుండా మనం ఎక్కడికక్కడ స్థానికంగా సర్దుబాటు చేసుకోవలసిన దానికి కూడ తోడ్పడుతుంది. అందుకు స్టేటు లెవెల్‌లో కార్పొరేషన్ పెట్టుకొంటే నాకు ఏమీ అభ్యంతరం లేదు. మంత్రిగారు మొన్న ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఓవర్ హెడ్ చార్జెస్ కొన్ని ఎవాయిడ్ చేయలేము అన్నారు. అంటే కొన్ని చేయగలము అని అర్థం. కాని వారు ఆ చేయగలిగినవి ఏమిటో చెప్పలేదు. కాని యీ నోట్‌లో అయినా చూపిస్తే సంతోషించేవారము. ట్రాన్స్‌పోర్ట్ చార్జెస్ 8.75 పై. హేండ్లింగ్ చార్జెస్ 70 పర్ క్వింటాల్ ఉంది. ఒకవేళ ఇంతకన్నా ఎక్కువ ఎఫ్.సి.ఐ. కు ఖర్చు అయినట్లు ఉంటే-అది మన ప్రభుత్వం ఇవ్వదు. ఒకవేళ ఇంతకన్నా తక్కువ ఖర్చు అయినట్లు ఉంటే - ఆ మిగులుబాటు మన ప్రభుత్వానికి జమ చేయవలసి ఉంటుంది; అనేది నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్. ఇది మన లెక్కలో వస్తుంది. కాని ఇది కన్‌జూమర్ భరించవలసి ఉంటుంది. కాని మన ప్రభుత్వానికి ఆ డబ్బు వచ్చి జమ అవుతుంది. స్టోరేజ్ ఫర్ సిక్స్ మన్త్స్ చార్జెస్, టాన్సిట్ స్టోర్ లాస్

చార్జెస్—యీ చార్జెస్ ఎవరు పెట్టుకొన్నా తగ్గవు. ప్రైయిస్ యీక్వలైజేషన్ ఫండ్ అని 2 రు.లు పొ్రవైడ్ చేశారు. ఇది ఎందుకు అంటే—ఏదైనా అన్‌ఫోర్‌సీన్ ఎక్స్‌పెండీచర్ జరిగితే దాని కొరకు యీ రెండు రు.లు అట్లాగే పెట్టారు. మామూలుగా అన్‌ఫోర్‌సీన్ ఎక్స్‌పెండిచర్ ఏమీ జరగదు. ఎందుకంటె అన్నింటికి ఇందులో పకడ్‌బందీగా చేశారు. ఆ డబ్బు కూడ మన స్టేటు గవర్నమెంట్ దగ్గరకు వచ్చి జమ అవుతుంది. బదనామీ అయ్యేది ఎఫ్. సి. ఐ. ఆ డబ్బు స్టేటు గవర్నమెంట్ దగ్గర జమ అవుతుంది. స్టేట్ అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ లాంగ్ బోల్డ్‌కు షార్ట్ బోల్డ్‌కు 4 రు. 60 పై. పర్ క్వింటాల్—మన ప్రభుత్వానికి వారు జమ చేయవలసి ఉంటుంది. మీడియమ్ స్లెండర్, లాంగ్ షార్టు స్లెండర్ అయితే 8 రు.ల చొ.న ఎఫ్.సి.ఐ. వారు మన ప్రభుత్వ బొక్కసములో జమ చేయవలసిన అవసరం ఉంది. కాని—మనకు ఎఫ్.సి.ఐ. వారి కార్లు, బంగళాలు, వారి జీత భత్యాలు, ఖర్చులు మాత్రమే కనబడుతున్నవి. వారు ఎంత తీసుకొంటున్నారు అన్నది మనం పరిశీలించవలసి ఉంటుంది. వారు అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ క్రింద 1 రు. 60 పై లు మాత్రమే తీసుకొంటున్నారు, మనం తెల్ల ఏనుగు అని ఏదైతే అనుకొంటున్నామో—అది ఎఫ్ సి ఐ—అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ క్రింద తీసుకోనేది 1రు. 60 పై.లు మాత్రమే మన ప్రభుత్వానికి అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ క్రింద 4 రు. 58 పై.లు ఇస్తున్నది. అయితే లెక్కలలో దానిని 10రు. 62 పై.లు కూడ పెంచారు, ఇది ఎఫ్.సి.ఐ. కాదు తీసుకొంటున్నది. మన ప్రభుత్వానికి వస్తున్నది. క్వాంటిటీ కట్స్ అని పెడతారు. పొడుగు లేదని అడ్డం లేదని చెబుతారు. కట్స్‌లో మాయిశ్చర్ తప్ప మిగతా కట్స్‌వల్ల కట్ చేసిన డబ్బు అంతా మన ప్రభుత్వం బొక్కసానికే జమ అవుతుంది. అది ఎఫ్. సి. ఐ.లో జమ కాదు. ఈ కట్స్‌వల్ల 65-66 సం. నుండి సుమారు 2 కోట్ల రూ. మన స్టేట్ గవర్నమెంట్‌కు వచ్చినవి. మనం కేంద్రానికి బియ్యం యిస్తుంటే—మనకు బోనసు కూడ వస్తుంది. ఆ విధంగా 65—66 నుండి మన స్టేట్ గవర్నమెంట్‌కు 8 కోట్ల రూ.లు బోనసు వచ్చినట్లు నాకు తెలుస్తున్నది. దీనినిబట్టి మనం ఇందులో ఏమి ఖర్చులు తగ్గించాలి అన్నది పరిశీలించవలసి ఉంటుంది. అట్లా పరిశీలించినపుడు—మన ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని మనం తగ్గించుకోవలసి ఉన్నది. కన్‌జూమర్ భరిస్తున్న బరువు భారానికి కారణం—మన స్టేట్ గవర్నమెంట్ అని చెబుతున్నాను. సేల్స్ టాక్స్, టర్‌నోవర్ టాక్స్ పేరుమీద మనకు 2 రు.లు పర్ క్వింటాల్ వస్తున్నది. అది మన రాష్ట్ర ప్రభుత్వంయొక్క బొక్కసంలో జమ అవుతున్నది. ఈ విధంగా చూసినట్లయితే ఎఫ్. సి. ఐ. వారు తీసుకొనేది కేవలం 1 రు. 60 పై. పర్ క్వింటాల్ మాత్రమే. ఇతర ఖర్చులు పోగా మనం తీసుకొనేది 14 రూ.లు 15 రూ లు ఉంది. ఇంటరెస్టు క్రింద 12 పర్సెంట్ చార్జి చేస్తున్నారు. మనం ఎన్నో ఇండస్ట్రీస్‌కు, బిర్లా మహాశయులకు టాటా మహాషయులకు తక్కువ ఇంటరెస్ట్‌తో డబ్బు ఇస్తున్నటువంటి సంగతి మనకు తెలుసు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కూడ అట్లా వారికి

ఇస్తున్నది. ఇది ప్రతి మనిషికి కావలసిన సమస్య. ఈ సిస్టమ్‌ద్వారా మనం వేదవారిని ఆదుకొంటున్నాము. బ్యాంకులు 12 పర్సెంట్ వడ్డీ తీసుకోవలసిన అవసరం ఏమిటి? ఈ వడ్డీని తగ్గించడానికి ప్రభుత్వం ఏదైనా కాంపెన్‌సేషన్ చేయాలి. లేదా, బ్యాంకులను ప్రత్యేకంగా రిక్వెస్టుచేసి తక్కువ వడ్డీతో వచ్చే టట్లు చేయాలి. ఆ విధంగా చేసినట్లయితే—యీ కొనుగోలుకు అమ్మకానికి 40, 50 రూ.ల తేడా ఏదైతే వస్తున్నదో దానిని తగ్గించడానికి అవకాశం ఉంది.

కాబట్టి నేను చెప్పిన పాయింట్స్ అన్నీ కూలంకషంగా చర్చించి మనం ఏ రకంగా తక్కువ చేయగలము, ఎంత తక్కువ చేయగలము—అన్నది ఒక హవుస్ కమిటీ వేస్తే బాగుంటుందని నేను ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. హవుస్ కమిటీ చాలా లోతుకుపోయి అసలు యీ ఎఫ్. సి. ఐ. తెల్ల ఏనుగా, లేక పిల్లి యా ఏమిటి అన్నది పరిశీలించి, దీని వైజ్ ఎట్లా కట్ చేయగలుగుతాము, కన్‌జూమర్స్‌ను ఎట్లా ఆదుకోగలుగుతాము, ప్రొడ్యూసర్‌ను ఎట్లా ఆదుకోగలుగుతాము అన్నది—ఒక సొల్యూషన్ తీయ వచ్చుననని నా సంపూర్ణ విశ్వాసము. ఇపుడు రెండు రకాల లెవీ ఉన్నది. ప్రొడ్యూసర్స్‌కు సంబంధించిన లెవీ జయప్రదం చేయటానికీ అందరం కో ఆపరేట్ చేస్తున్నాము మిల్లర్స్ లెవికి సంబంధించి కొంచెం గొడవలు జరుగుతున్నాయి. ఇపుడు మిల్స్‌వారితో మనకు వేచి వచ్చింది. మన లెవీ సిస్టమ్ 100 పర్సెంట్ సక్సెస్ కావాలంటే—యీ మిల్స్ అన్నీ ప్రభుత్వం తీసుకొంటే తప్ప 100 పర్సెంట్ సక్సెస్‌ఫుల్ చేయలేము. ప్రొడ్యూసర్స్ లెవికి సంబంధించినంతవరకు చాలా ఉత్సాహంగా ఉన్నాము. మా ప్రాంతంలో లెవీ డే అని పెట్టి పోయిన సంవత్సరం కమీషనర్ ఇ. వి. రామిరెడ్డిగారిని తీసుకు వెళ్ళాము. యీ సంవత్సరం నర్సారెడ్డిగారిని తీసుకు వెళ్ళాము. వందలాది బండ్లలో వేలాది క్వింటాళ్ళ ధాన్యం ఒక రోజు మీరంతా తీసుకురాండి, పెద్దలు వస్తున్నారు అంటే —బండ్లు కట్టుకొని రైతులు ఉత్సాహంగా ధాన్యం తీసుకువచ్చారు. అయితే ఆ విధంగా ఉత్సాహంగా తీసుకువచ్చిన రైతులకు అవేక ఇబ్బందులు ఉన్నివి. మన స్టేట్ గవర్నమెంట్‌కు ఏజెంట్స్ ఎఫ్. సి. ఐ. ఈ ఎఫ్. సి. ఐ. కి ఇంకొక ఛోటా ఏజంట్ ఉన్నాడు. ఆ ఛోటా ఏజంట్‌తో చాలా ప్రమాదం ఉంది. మనకు యీ ఎఫ్. సి. ఐ యే కవబడుతున్నదిగాని—ఆ ఏజంట్ ప్రమాదం కన బడటం లేదు. ఒక్కొక్క ఛోట అక్కడ ఎవరూ ఉండరు. మా తాలూకాలో ఆరు సెంటర్స్ ఉన్నాయి. ఆ ఆరు సెంటర్స్‌లో ప్రతిరోజు ఆ క్వాలిటీ ఇన్స్‌పెక్టరు అక్కడ ఉండడు. ఆ క్వాలిటీ ఇన్స్‌పెక్టర్ ఉంటే—ఆయన ఏది చెబితే అది వేదము. ఆయన ఎంత కట్ అంటే అంత కట్. దానికి ఎదురు మాట్లాడితే మన ధాన్యం ఇంటికి తీసుకుపోమంటారు. మళ్ళీ అయిదారు మైళ్ళు ఇంటికి తీసుకుపోవాలంటే—అందులో చాలా సాధక బాధకాలున్నాయి. కట్స్ వెడ తారు. డబ్బు పేమెంట్‌కూడ అక్కడ సరిగా ఉండదు. వారాలు, వెళ్ళు త్రిప్పుకొనే పరిస్థితులు ఉన్నవి.

ఏజెంటులకు మరొక ఏజంటులు కాకుండా నేరుగా ఎఫ్. సి. ఐ. తీసుకొనే పద్ధతి ఇంట్రొడ్యూస్ చేస్తే రైతులకు కొంత విముక్తి కలుగుతుందని మనవి చేస్తున్నాను. డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో 16058 ఫెయిర్ ప్రైస్ షాప్స్‌కు 80 వేల టన్నుల ధాన్యం పోయిన నెలలో రిలీజ్ చేసినాము. 11,8188 టన్నుల చక్కెర పోయిన నెల వస్తున్నది. అది ఎట్లా పోతుందో తెలియదు. పోతున్నదనేది సందేహం లేదు, ఇట్లా ఫంక్షన్ చేస్తున్నాయనేదానిలో రహస్యం లేదు. ప్రతిపక్షం వారికి తెలుసు. ప్రభుత్వ పక్షం వారికి తెలుసు. మంత్రివర్యులకు తెలుసు. ఈ లోపాలతో కూడుకున్నటువంటి ఫంక్షనింగు యున్నది. దీనిని సరిచేయాలి. ముఖ్యంగా డీలర్స్ దగ్గర బొరపాట్లు జరుగుతున్నాయనేది యున్నది. ఒక్కొక్కసారి డీలర్స్‌ను ఏడిపించి, పర్మిట్స్ యిచ్చేవారు తాసిల్దార్లు గాని, ఎఫ్. సి. ఐ. దగ్గర గాని డీలర్స్‌ను బాధపెట్టడం వల్ల వారికి అవసరమైన ఖర్చులు కూడ కలిపి అమ్ముడానికి ప్రయత్నం చేస్తున్నట్లు కూడ మనకు తెలుసు. ఫంక్షనింగు ఆఫ్ ది ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఎట్లా జరుగుతున్నాయనేదానిలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. బొరపాట్లు జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప వీలు కాదని మనవిచేస్తున్నాను. ఫెయిర్ ప్రైస్ షాప్స్‌లో చక్కెర, గోధుమ, బియ్యం ఎట్లా డిస్ట్రిబ్యూషన్ అవుతున్నాయని రెప్యూ చేయడానికి డిస్ట్రిక్టు లెవెల్ ఫుడ్ కమిటీ, తాలూకా లెవెల్ ఫుడ్ కమిటి ఉండేది. ఇప్పుడు వాటిని రద్దు చేయడం జరిగింది. ప్రభుత్వం ఈనాడు ఉన్న పరిస్థితులలో టి. ఎ. లు, డి. ఎ. లు ఇవ్వలేక డిస్ట్రిక్టు లెవెల్ ఫుడ్ కమిటి రద్దు చేశారేమో తెలియదు గాని, తాలూకా లెవెల్ కమిటి విషయంలో టి. ఎ, డి. ఎ. కాదు, చాయ్ కూడా తాగించరు. జిల్లాలలో చాల అన్యాయాలు జరుగుతున్నాయి. పట్టణాలలో వాయిస్ వుంటుంది కాబట్టి యిస్తున్నారు. పల్లెటూళ్ళకు చాల అన్యాయం చేస్తున్నారు. ఫుడ్ కమిటీస్ జిల్లా స్థాయిలో తాలూకా స్థాయిలో ఇమిడియేట్‌గా రివైజ్ చేసి అన్ని పార్టీలకు కొంత కాకపోతే కొంత అయినా స్థానం కలుగజేస్తే బాగుపరచడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తూ యింతటితో శెలవు తీసుకుంటున్నాను.

7-50 p.m.

(శ్రీ) బి. బసప్ప (ఉరవకొండ) :—అధ్యక్షా, ప్రొక్యూర్ మెంట్ లెవి గురించి చాల మంది పెద్దలు మాట్లాడినారు. ప్రొక్యూర్ మెంట్ వసూలు చేసే దానిలో ఉద్యోగస్థులు మెలుగుతూ ఉండే విధానాన్ని ఆలోచన చేసినప్పుడు వారికి టార్గెట్స్ ఫిక్స్ చేసినప్పుడు, దానిని వసూలు చేసే దానిలో వారు పెద్ద రైతులను మినహాయించి వారితో లాలూచి పడి వారి కోటాను భర్తీ చేసుకోడానికి చిన్న రైతులను ఎక్కువగా పీడిస్తూ ఉండేది పరిపాటిగా జరుగుతూ ఉంది. ఇది ప్రభుత్వం గమనించి భూస్వాములు, ఎక్కువ పండించే వారి దగ్గర వసూలు చేయడం ధర్మం. కాబట్టి పెద్దవారి దగ్గర నుంచి వసూలు చేయవలసి యున్నదని మనవి చేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు అవసరం అయితే ప్రొక్యూర్ మెంట్ పెద్ద పెద్ద భూస్వాముల దగ్గరే ఎక్కువగా వసూలు చేసి బీద ప్రజల యొక్క అవసరాలను తీర్చడానికి ప్రయత్నం చేస్తాను అని చెప్పినారు. చాల సంతోషం; రాయలసీమలో, అనంతపురం

జిల్లాలో తుంగభద్ర హై లెవెల్ కానెల్ క్రింద నీళ్లు చాలా లేట్‌గా విడిచి ఉండే దానివల్ల ఆ పైరులకు రోగాలు వచ్చిన దానివల్ల పంట సరిగా పండలేదు. క్రొత్తగా ఆయకట్టు అయింది. ఆ ఆయకట్టులో పంట విరివిగా పండి పరిస్థితులలో అక్కడ విపరీతంగా వసూలు చేయడం గురించి మేము ఎన్నోసార్లు గవర్నమెంటుకు కలెక్టరుకు మొర పెట్టుకొన్నాము. ఏమీ లాభం లేకుండా యున్నది. నిర్బంధంగా వసూలు చేస్తున్నారు, దీనిని అరికట్టవలసిన అవసరం యున్నది. మా ప్రాంతంలో మెట్ట ధాన్యం, మిల్లెట్స్ పంటా చాలా విరివిగా యున్నది. ఈ మిల్లెట్స్ బియ్యం రేట్స్ కంటె ఎక్కువ రేట్ ఉన్నదంటే చాల విచిత్రంగా యున్నది. జొన్నలు క్వింటాల్ 200 రూపాయలు అమ్మే పరిస్థితులు ఉన్నాయి. జొన్నలు, సజ్జలు వగైరా మిల్లెట్స్ మన ప్రాంతంలో పండేవి దేశం యావత్తు రవాణా అయ్యే దానికి వీలు కలుగ జేసిన దానినుంచి బియ్యం ధర కంటె ఎక్కువ ధర అయింది. జొన్నలు మహారాష్ట్ర, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు రవాణా అయి పండించిన రైతుకు ఏ మాత్రం ఉపయోగ పడకుండా అవుతున్నది. దీనిని గురించి చీఫ్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకువస్తే ఆల్ యిండియా లెవెల్‌లో చేయవలసి యున్నదని చెప్పారు అయితే రాష్ట్ర ప్రభుత్వం దీనిని గురించి సరైన యాక్షన్ తీసుకొని భారత ప్రభుత్వానికి నచ్చచెప్పి ఈ మిల్లెట్స్ యితర రాష్ట్రాలకు పోకుండా చేస్తే కాయకష్టం చేసే రైతు కూలీలకు తోడ్పడుతుందని మనవి చేస్తున్నాను. ఫెయిర్ ప్రైస్ షాప్స్ గురించి చెప్పవలసి వస్తే పేరుకు మాత్రం షాప్స్ ఉన్నాయి. వాటిల్లో ధాన్యం దొరకడం లేదు. నెలకు రెండు మూడు కిలోల కంటె ధాన్యం పంచడం లేదు. సప్లయి చాల తక్కువ యున్నది. వెనకపడి ఉండేపాంతాలలో ఫెయిర్ ప్రైస్ షాపులలో ధాన్యం అమ్మించకపోతే అక్కడ చాలవిషమ పరిస్థితులు ఏర్పడతాయి. గోధుమ గురించి మాట్లాడినప్పుడు గోధుమలు బస్తీలలో వేస్తారుగాని పల్లెటూళ్ళలో కనీసం రోగం వస్తే పథ్యం ఉండేదానికి అయినా వీలు కలుగజేసే పరిస్థితులు లేవు. గోధుమలు ప్రతి పల్లెలో ఎక్కువగా సప్లయి చేయవలసిన అవసరం ఎంతైనా యున్నది. పల్లెటూళ్ళలో చక్కెర బొత్తిగా అమ్మడం లేదు. ఫెయిర్ ప్రైస్ షాప్స్ డీలర్స్, కో-ఆపరేటివ్ సొసైటీస్ లలో చాల అధ్వాన్నంగా వున్నాయి. బ్లాక్‌మార్కెటీర్స్ చేతులలో ఫెయిర్ ప్రైస్ షాపులు వున్నాయి. దానిపైన అజమాయిషి లేదు. ఉద్యోగులు లాలూచి పడి వాళ్ళు లాభాలు పొందేదానికి ప్రయత్నం చేస్తున్నారు. ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఏమి చేస్తున్నాయి, సక్రమంగా మెలుగుతున్నాయా అని అజమాయిషి చేయడం లేదు. గ్రామ స్థాయిలో అన్ని పార్టీలకు సంబంధించిన కమిటీలు ఏర్పాటుచేసి వారి యొక్క అనుమతితో సరిగా అమ్ముతున్నారా లేదా అని తెలుసుకొనే అవకాశం కలుగజేయవలసిన అవసరం ఎంతైనా యున్నది. జిల్లా స్థాయిలో తాలూకా స్థాయిలో ఫిర్కా స్థాయిలో, గ్రామ స్థాయిలో ఆహార

కమిటిలు వేసి ఈ విధంగా అమ్మించే దానికి ప్రయత్నం చేస్తాము అని చెప్పారు. కాని ఆ కమిటీలు వేయలేదు కనీసం గ్రామాలలో కమిటిలు వేసి ధాన్యంవచ్చి నప్పుడు ధాన్యం వచ్చినదని తెలిపేదానికి టామ్ టామ్ వేసినట్లయితే ధాన్యంవచ్చి నదని అందరు కళ్లు తెరుస్తారు ధాన్యం సక్రమంగా పంచుతారా లేదా అని తెలుసుకొని పంచించుకొనే ప్రయత్నం చేసుకుంటారు. వచ్చిన ధాన్యం దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకొనేదానికి ప్రభుత్వం సక్రమమైన మెషినరి ఏర్పాటు చేసి ఈ యొక్క లోపభూయిష్టమైన అధికారుల పైన సక్రమంగా చర్య తీసుకోకుండా పోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు. సామాన్య ప్రజానీకానికి కావలసినంత ధాన్యాన్ని పెంచడం అవసరం. గ్రామాలలో రైతులు కూలీలకు ధాన్యరూపంగాయివ్వకుండా డబ్బు యిస్తున్నారు. అది చాల అన్యాయం. ఇప్పుడు విపరీతంగా రేట్లు అయిన దానినుంచి రైతులే కొంతమంది వ్యాపారస్థులుగా తయారై వారు పండించిన పంటను వేరేప్రాంతాలకు బ్లాక్ మార్కెట్‌లో పంపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. రైతు కూలీలకు డబ్బు యిస్తారే గాని ధాన్యం యివడ్డం లేదు. ప్రభుత్వం దీనిని గమనించాల్సిన అవసరం యున్నది. సామాన్య మానవునికి సక్రమంగా ఆహారాన్ని సరఫరా చేయకుండా పోతే పరిస్థితులు చాల విషమించి ప్రభుత్వం మీద అపనమ్మకం ఏర్పడి ప్రభుత్వానికి కళంకం ఏర్పడుతుంది. కాబట్టి దీనిలో ముఖ్యమంత్రిగారు దీనికి సంబంధించిన మంత్రి ఎక్కువగా శ్రద్ద తీసుకొని సక్రమంగా వినియోగం అయ్యేటట్లు చూస్తారని ఆశిస్తూ విరమించుకుంటున్నారు.

Sri M. Narayana Reddy:--Before the commencement of the debate, the time may be extended by half-an-hour.

Mr. Deputy Speaker :—Yes.

Sri M. Narayana Reddy :—The Government has now made i clear that the emphasis of procurement is now on producers rather than on millers. In pursuance of this they have amended the schedule on 21st October, 1974. I want the Hon. Minister to note how this has been amended. Only the Schedule was amended in the old order as Mr. Sreeramulu pointed out, 2 1/2 acres to 5 acres, 5 acres to 10 acres and 10 acres and above. When they have amended the Schedule in the last page, they have failed to notice the anomaly that has resulted in not amending the exemption clause. The result is, even if a ryot gets an yield of 3 quintals 1 kg.' he has to purchase another 1 quintal and 99 kg. and surrender to the department. Is it the policy? I have brought it to the notice of the Commissioner and he has appreciated the anomaly and assured that necessary remedial action would be taken. This is agitating the ryots in rural areas-not that they are unwilling to pay levy. We are leaving these anomalies to the administrative machinery without applying our own mind. So, this should have been amended. It is high time it should be amended now. Clause 6 was brought into effect four years ago when there was only one quintal or two quintals. Any upgrading of levy should also necessarily result in the upgrading of exemption. Otherwise, it will appear to be absurd, impracticable and unrealistic. You kindly note that.

The other thing is that if any commonsense is applied, when 2 1/2 acres to 5 acres is mentioned, O acres to 2 1/2 acres is exempted. Such lapses are mentioned in various Acts. By not properly amending, they have issued administrative instructions to the Collectors that they should collect from O to 5 acres also. Why? Instead of amending properly to make it clear to all lay-men, why should there be a mere administrative instruction? In what manner the Civil Supplies Department is functioning, Mr. Ramachandra Reddy has clearly pointed out. Administrative charges are being collected to the extent of Rs. one crore. Bonus is given by the Central Government to the extent of several crores of rupees. Is there any improvement in the Department? Is there any additional staff? Is there any attitude of commercialism in the functioning? It is like any other Department. Then, why should they collect administrative charges' when Tahsildars, Girdawars and Patwaris have to act for you? Except your District Supply Officer. you have no other machinery. Why do you collect these charges? What I want is that you must have a independent functioning. Whether it is Corporation or no Corporation, the Department must have its own policy and set up administrative machinery and the personnel at all levels. Then only it will succeed.

Now they have agreed to procure 9 lakh tonnes of rice in Kharif and Rabi seasons. Kharif is over. They could have only 4.1 tonnes. That is not even a half. That means we are not going to procure 9 lakh tonnes as targetted. They blame the ryots for not getting adequate stocks to the millers because the ryots are not bringing into the market. That is not a fact- It is the defective execution of the policy by the Department. I want the Hon. Minister to look into the present law, the A. P. Control and procurement of Rice from the Miller, which says that the levy of rice from each miller will be collected to the extent of 50% in other districts and 75% in those 5 districts on the daily milling basis.

Sir, supposing a hundred quintals is milled in a mill to-day. Then he has to pay 50 quintals on that day. He is entitled to sell in free market the other 50 quintals. What are our Collectors doing? Our Collectors and D. R Os. are going against the law. They are fixing a target of 1000 quintals, 10,000 or 20,000 quintals as procurement of levy to each and every mill and asking them to surrender for 2 months. Only thereafter they are entitled to sell in free market. From where would he bring the amount? Is it not a counter productive executive? Should we not hang the officers who are violating the law? The law says on the daily milling basis, you should take 50%, and allow for sale the other 50%. If not, take 75% and allow him 25% for sale. I understand that the Commissioner also had given instructions that it should not be done. Is it being implemented in Nizamabad, I want to know? Not in Warangal nor anywhere. So, law is being violated by the law enforcing authority and what amount of harassment is being caused. The ryot is not getting any price. Why the miller has to purchase for the next two or three months, only to surrender to F. C. I. or to the Civil Supplies. He would on

pay more. Since he would not pay more, the ryotes would not bring to the market. This is a vicious circle. Instead of understanding the situation and instead of appreciating it, this kind of notice is given. At the same time, you are blaming the ryots who are only honest in these days and all others can share through. Let us not blame the peasantry. We are all responsible, but not the ryot. That is why we are able to get foodgrains. So this counter productive policy must be ended from to-morrow, if we have any sense of realism and if we really want to procure.

We have surrendered to the authorities of Patwaris and Girdawars. What they are doing? For larger patteduar, they are splitting up, They are advising them to split up only to get exemption. Where there is no yield they are enforcing. Collectors and Tahsildars are given power to grant exemption. Instead of exempting in view of the seasonal conditions in a particular area, even though applications are there already, there is no inspection. On the other hand, prosecutions are proposed in Nizamabad District against innocent ryots, who did not really get the yield, only to show to the Commissioner. This sort of prosecutions are being launched to harass the people and the reaction of this harassment will come upon the head of the public representatives, not on the officers who are very much secure in their service. With great anger, I must submit to you, Sir.

Sir, we have appointed Advisory Committees in the State, District and Taluk levels. Now where are those Advisory Committes for Civil Supplies. In 1972 they worked very well and we could ventilate our grievance. During the President's Rule they were not functioning. Why not, after our Popular Government? Why they are not allowed to function at all levels, I want to ask the hon. Minister? When they were allowed in 1972, why not after the President Rule? Unless you have some thing, why should you not allow these Committees to function? About the distribution, let us profit by the example set up by the Orissa Government. There the distribution of fertilisers etc., is made by Samithis. Samithis are doing this job better than the Tahsildars, Girdawars and others. So let us profit by the example set up by the Orissa Government and experiment. Let Samithis be allowed to distribute the fertilisers etc., so that there will be more popular involvement.

Regarding Check-posts, they said that they have made blocks. In Telangana, Nizamabad and Khammam are one block and the other seven districts are the other block. They say only to the extent of rice, permission is required from the Collector. Has anyone checked up whether those permissions are being given and how many applications are pending for permission in Collectors' offices. They said there is no restriction for paddy movement in the block. What is that block consisting of 7 districts in Telangana Region excluding Khammam and Nalgonda? Our people are unable to take from one village to the nearest market. I don't know who is manning those informal check-posts. In spite of showing the patwaris' receipts or

of sarpanches, they are not allowing. We have brought to the notice of the Minister for Panchayat Raj, Sri L. Laxman Das when he visited Nizamabad one week back. In his presence, hundreds of persons have represented and he also assured to know why this kind of thing is happening.

Whenever a restriction is imposed, that restriction is being multiplied by the enforcing authority at the lower level and the blame for such a harassement is coming on the heads of the political executive and the public representatives. This aspect has to be very seriously considered by our political executive and the public representatives and therefore, there should not be any harassment. Nobody is objecting to the levy and it should not be incommensurate with the yield. About this fair price shops and the distribution I have got to tell one point. Whenever this allotment is made in one month one district 200 tonns, in another month 800 tonns, it is causing lot of inconvenience. We don't understand why a consistent policy of allocation is not made. I can understand in respect of wheat, because we have to get it from outside. In respect of rice, we are having surplus stock. We are contributing to the Central pool. How could there be variation in such a proportion from month to month allotment and once that allotment is reduced the local officers are reducing much further. Therefore, there should be a deeper discussion about it. Let the hon. Minister call for a meeting and examine all the issues as to how our Civil Supplies Department is functioning, what steps must be taken to improve the functioning, so that, the image of the administration may improve. Kindly call for a meeting very soon and go into all details which are agitating everyone in one matter or the other.

I would once again request you to kindly see whether you cannot arrange the distribution through Panchayat Samithis rather than through our Tahsildars and Deputy Tahsildars.

Thank you.

8-10 p. m. (శ్రీ ఎం. తులసీదాస్ (సోంపేట):—అధ్యక్షా, సభ్యులు చాలామంది మాట్లాడిన తరువాత వారు చెప్పినంత గట్టిగా నేను చెప్పవలసిన అవసరం లేదు. వీరు వారు అన్నటువంటి తేడాలు లేకుండా అందరూ చెప్పినదానివల్ల సామాన్య రైతులు, ప్రజలు పడే బాధలు అర్థమవుతాయని నేను భావిస్తున్నాను. దీని కంతటికీ నాకు ఒకే లోపం కనిపిస్తున్నది. ఉద్యోగస్థులను కాన్ఫిడెన్సులోకి తీసుకొని, వారు ఏది చెబితే అదే సరైనదని ఆమోదించడంవల్ల యీ పొరపాటు జరిగిందని నేను భావిస్తున్నాను. ప్రజలు, ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రజా ప్రతినిధులున్నారు. ప్రజాప్రతినిధులను కాన్ఫిడెన్సులోకి తీసుకొని వారు చెప్పేది విని, తరువాత ఉద్యోగస్థులు యిచ్చిన రిపోర్టులను చూచి—యీ రెండింటినీ కలిపి చూచి ఒక విధానాన్ని రూపొందిస్తే తప్పకుండా యీ సమస్యలకు ఒక పరిష్కారం వస్తుంది. అంతేగాని మంత్రిగారికి ప్రశ్న వేసిన వెంటనే ఉద్యోగస్థులు యిచ్చే నోటు

ఇక్కడ చదవడం సరైనది కాదు. ఇక్కడవుండే పెద్దపెద్ద ఉద్యోగస్థులకు, మంత్రులకూ, మనకు కూడా తెలుసు. క్రింద వుండే ఉద్యోగస్థులు కొంతమంది అవినీతిగావుంటూ ఇక్కడనుంచి చెప్పేవి ఆచరణలో పెట్టడంలేదు. అయితే, కొంత మంది మంచి ఉద్యోగస్థులుకూడా వున్నారు, లేరని నేననను. ఈ నోటులో ప్రాశాఖ విత్ ది జోన్స్ రిస్ట్రిక్షన్స్ లేవని. కానీ మిల్లుకు తీసుకువెడుతున్నప్పటికూడ డి.ఆర్.ఓ,గానీ తహశీల్దారుగానీ అతి అల్లరి చేయడం జరుగుతున్నది మంత్రులకు, బాధ్యత కలిగిన ఉద్యోగస్థులకూ గౌరవ సభ్యులు చెప్పడం జరుగుతున్నది. వారు యిన్స్ట్రక్షన్స్ యిచ్చామంటున్నారు కానీ క్రింద స్థాయిలో పని జరగడంలేదు. అందువల్ల కేవలం ఉద్యోగస్థులమీద పూర్తిగా ఆధారపడి పనిచేసే విధానం సరైనదికాదు. కొంతమంది సభ్యులు సూచించినట్లు వాస్ కమిటీ వేయవచ్చు. లెజిస్లేటర్సును కాన్ఫిడెన్సులోకి తీసుకొని వారు చెప్పే భావాలను క్రోడీకరించి ఆ విధంగా చేసినట్లయితే సరిగా చేయవచ్చుననడంలో నాకు సందేహంలేదు. రైతే దేశానికి వెన్నెముక అని మహాత్మాగాంధిగారు చెప్పారు. మనమంతా ఆమోదించాము. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్నది. కానీ యీ నాడు ఆ రైతుకే నష్టం, కష్టం కలిగించడం బాగాలేదు. రైతుదగ్గరవుండే కూలీ పనిచేసి గింజలు తీసుకుంటున్నాడు కూలీ డబ్బులు తీసుకోకుండా గింజలు తీసుకోవటంవల్ల రెండు లాభాలున్నాయి. అతను బియ్యం కోసం డిపోకువెళ్ళి కాలం వృధా చేసుకోవలసిన అవస్థ వుండదు. రైతు కూలీకి యిచ్చే గింజలనుకూడా దృష్టిలో పెట్టుకొని ఆ ధాన్యాన్నికూడా ప్రభుత్వం లెవీ నుంచి మినహాయించవలసిన అవసరమున్నది. ఇప్పుడు రెండున్నర ఎకరాలవరకూ లెవీ మినహాయింపు వున్నది. విశాఖపట్టణం, శ్రీకాకుళం, రాయలసీమ జిల్లాలలో కరువు వచ్చింది. కరువు ప్రాంతాలనుకూడా లెవీ నుంచి మినహాయించకుండా – పండినచోట తీసుకుంటాము. పండనిచోట తీసుకోము అంటున్నారు. ఒకే ప్రాంతములో పండినచోట తీసుకుంటాము అంటే ఆ ప్రక్కన పండనివారికి వారు గింజలు యివ్వాలి కదా. ఒకరిద్దరు రైతులకు పంట పండితే వారినుంచి ప్రభుత్వం లెవీ తీసేసుకుంటే యిక మిగతా రైతులకు గింజలు అందే పరిస్థితి లేదు. ఉద్యోగస్థులు సామాన్యమైన రైతులను బాధలు పెడుతున్నట్లు అనేకమైన రిపోర్టులు వచ్చాయి. మేము మంత్రులకు, ముఖ్యమంత్రి గారికీ, బోర్డు మెంబర్సుకూ కూడ చెబుతున్నాము. వీరు ఫోనులు చేస్తారు, కానీ అక్కడ ఆచరణలోనికి రావడం లేదు. ఇదంతా తుణ్ణంగా పరిశీలన చేసి సామాన్య రైతులకు కూలీలకు యిబ్బంది లేని విధంగా గింజలు లేనిచోట గింజలు సరఫరా చేసే విధంగా చేయాలి. మనం కాకులను కొట్టి గ్రద్దలకు వేయవలసిన అవసరం లేదు. ఎవరి మెప్పుకోసమో మన రైతులను పీడించి యితరులకు యివ్వవలసిన అవసరం లేదు. రైతాంగానికీ, కూలీలకూ కూడ తిండిగింజలు వుండేటట్లుగా సరైన చర్య తీసుకోవాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. పాలవెల్లి :—అధ్యక్షా, ఇంతవరకూ మాట్లాడిన సభ్యులందరూ కూడ యీ ప్రొక్యూర్ మెంటు లెవీ, యీ డిస్ట్రిబ్యూషను పద్ధతి యెట్లా జరుగుతున్నదో, ఎంత లోపభూయిష్టంగా వున్నదో చెప్పి వున్నారు. మేము స్వయంగా వీక్షించిన విషయాలను మెమొరాండాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళడం, వారు ఉద్యోగస్థులకు వాటిని పంపించడం మనం చూస్తూనే ఉన్నాము.

(మిస్టర్ స్పీకర్ రెజ్యూమ్డ్ ది చైర్)

అక్టోబరు నెలలో వర్షాలు వచ్చి, నాట్లు కూడా లేని పరిస్థితులలో ఎంత యీడ్లు వస్తుందనేది కూడా గమనించకుండా వ్యవహరిస్తున్నారు కాబట్టి మా జిల్లాను ప్రొక్యూర్ మెంటు లెవీ నుంచి ఎగ్జంప్టు చేయాలని కోరాము. దానిమీద వారు యిక్కడినుంచి అధికారులను పంపించారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్లున్నది యిది. మేము చెప్పినదంతా బూడిదలో పోసిన పన్నీరై పోయింది. శాసనసభ్యులతో ఒక చర్చ ఏర్పాటు చేసి, పరిస్థితులు యిలా వున్నాయని చెబితే మేము మరొకసారి వారికి చెప్పుకొని వుండేవారము. భీమునిపట్టణం తాలూకాలో మూడు అణాల పంట కూడా లేదు. మరి పుష్కలంగా పండిందని ప్రకటన చేస్తున్నారు. చోడవరం తాలూకాలో పశుగ్రాసానికి కూడా లేక నానా అగచాట్లు పాలవుతుంటే బలవంతంగా లెవీ వసూలు చేయడం బాధాకరంగా వున్నది. ఈ నోటులో రెయిన్ ఫెడ్ పాడీ ఎగ్జంప్టు చేయబడిందన్నారు. రెయిన్ ఫెడ్ పాడీ అంటే ఏమిటి? వర్షాధారంవల్ల పండిన భూమిలో ఉత్పన్నమైన పంట యీ లెవీనుంచి మినహాయింపు అంటే యికా యీ లెవీ ఉండవలసిన అవసరం లేదు. దీనిని బట్టి అక్కడ 80 శాతం ప్రాంతం టాంక్ ఫెడ్ ఏరియాగానే ఉన్నది. వర్షం వస్తేనే కదా చెరువులలోకి నీరు వచ్చేది. ఆ నీటితో పంట పండుతుంది. ఈ సంవత్సరం వర్షం చాలా ఆలస్యంగా వచ్చింది.

8-20 p. m. చిన్న చిన్న వాగులున్నాయి. వాటికి అతి కష్టమీద అడ్డుకట్టలు కట్టి అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి ఏ కొంచెమో పండిస్తే అది 20 శాతం కిందకు వస్తుంది. ఏ కొండలోనో కోనలోనో వర్షం పడితే ఆ నీరు రావాలి, లేకపోతే లేదు. ఈ ప్రకారంగా చూస్తే విశాఖపట్నం జిల్లాను వెంటనే వారిచ్చిన నోట్ ప్రకారమే మినహాయిస్తూ ఉత్తరువులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ నిర్ణయం చేయడంలో ఏ మాత్రం ఔచిత్యం కాని రేషనేల్ కాని ఉందా అనే అనుమానం కలుగుతున్నది. రెండున్నర ఐదెకరాల మధ్యన ఉంటే మూడు క్వింటాల్స్ అని మిగతా సోర్సెస్ ఐతే ఒక క్వింటాల్ అని అన్నారు ఇది చాల విషమ పరిస్థితులకు దారితీస్తుందని మనవిచేస్తున్నాను. పొరపాటున ఏ రైతు ఐనా 250 సెంట్లు ఊడిస్తే ఆ విషయం కరణానికి తెలిస్తే ఈ ప్రకారం యిచ్చుకోవలసి ఉంటుంది. ఎంతో కష్టంమీద రైతు పండిస్తాడు. రైతు తానే స్వయంగా పండిస్తాడా, ఇతరుల సహాయం తీసుకుంటున్నాడా, ఎంతమంది పాలేర్లు ఉన్నారు,

వారికి గింజలు కొలవాలా అక్కరలేదా. రైతు కుటుంబ సభ్యులు ఎందరు, ఎంత పోతుంది, ఎంత మిగులుతుంది అనే అంచనా లేకుండా ఈ రకంగా ఒక స్లాబ్ వేసి ప్లాట్‌గా వేస్తే ఇర్రేషనల్ అని మనవిచేస్తున్నాను. విశాఖపట్నం జిల్లాలో 16 అణాల పంట అంటున్నారు. అంటే పూర్తి పంట అన్న మాట. విశాఖపట్నం జిల్లాలో 12 బస్తాల కంటే ఎక్కువ పండదు. అంటే పది క్వింటాల్స్ అన్నమాట. ఈ ప్రాంతాలను వెంటనే లెవీ నుంచి మినహాయించాలని మనవిచేస్తున్నాను. ఇక డిస్ట్రిబ్యూషన్ విషయం. ఇందులో చాలా విషయాలు చెప్పారు. వేల కొలది ఫెయిర్ ప్రైస్ దుకాణాలు పెట్టామని అన్నారు. పెట్టినవి కూడా చాలా ఇబ్బందికరంగా ఉంటున్నాయి. పది గ్రామాలను ఒక గ్రూప్ చేసి ఒక డీలరుకు యిస్తున్నారు. మిగతా పది గ్రామాల ప్రజలు ఇక్కడకు వచ్చి తెచ్చుకోవలసి వస్తున్నది. రోజూ కష్టపడితే కాని గడవదు కదా. అట్టి పరిస్థితులలో పది గ్రామాలు పోయి తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంది. ఇదివరకు ప్రతి గ్రామానికి అవకాశం ఇచ్చారు. అదే విధంగా ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ వాటిని ఏర్పాటుచేయాలని కోరుతున్నాను, చక్కెర అలకేషన్ గురించి చెప్పవలసి వుంది. చోడవరంలో చక్కెర ఫాక్టరీ వుంది. అక్కడ చక్కెరను డిస్ట్రిబ్యూషన్‌కు నిజామాబాదు పంపుతున్నారు. బోధన్ చక్కెర చోడవరం పంపుతున్నారు. ఎక్కడ చక్కెరను అక్కడే డిస్ట్రిబ్యూట్ చేస్తే ఓవర్ హెడ్ ఛార్జెస్ చాలా తగ్గుతాయి. మరొక విషయమై కూడా సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి సుబ్బారాయుడు గారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. గ్రామాలలో చిన్న చిన్న హాల్టర్లు ఉన్నాయి. స్వంతానికి బస్తా రెండు బస్తాలు ఆడించుకోవాలన్నా గ్రామాధికారుల నుంచి సర్టిఫికేట్లు తెచ్చుకోవాలని నిర్బంధం చేస్తున్నారు. ఇది చాలా అరాజకత్వంగా ఉంది. హరాస్‌మెంట్ చాలా ఎక్కువగా ఉంటున్నది. దీనిని వెంటనే తొలగించాలని కోరుతున్నాను. మా జిల్లాలోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని లెవీ నుంచి ఎగ్జెంప్టు చేయాలని హరాస్‌మెంట్ లేకుండా చేయాలని కోరుతున్నాను. హరాస్‌మెంట్ లేదని వస్తున్న ప్రకటనలు వాస్తవం కాదని మేము స్వయంగా చూచామని అనుభవం మీదనే చెబుతున్నామని మనవిచేస్తూ సరైన నిర్ణయం చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్షా, ధాన్య సేకరణ విధానం, పంపకం విధానం పూర్తిగా ఫెయిలయినవని చెప్పడానికి ఈ డాక్యుమెంటులోనే ఒక విషయం తెలియజేశారు. బియ్యం ధర పెరుగుదలలో ఉంది అన్నారు. ధాన్య సేకరణ చేయడం ఎందుకు ? పంపకం చేయడం ఎందుకు ? ప్రజలకు చౌకగా బియ్యం అందుబాటులో ఉండాలనే కదా, బియ్యం ధర పెరుగుతూనేఉంటే మన విధానం ఫెయిలయినట్లే గదా. పాత బియ్యం కిలో రు. 3.00 ల నుంచి రు. 3.20 ల వరకు ఉంది. క్రొత్త బియ్యం రు. 2.50 ల నుండి రు. 2.80 ల వరకు వుంది. ప్రభుత్వం పాలసీ మొత్తం పూర్తిగా ఫెయిలయినదని రుజువు

అవుతున్నది. రైస్ మువ్‌మెంటుకు సంబంధించి రిస్ట్రిక్షన్స్ పెట్టవద్దని కలెక్టర్లకు ఉత్తరువులు ఇచ్చినట్లు చెప్పారు. నేను ప్రభుత్వ దృష్టికి ఒక విషయం తెచ్చాను ఒక వ్యక్తి తన రెండెకరాల భూమిపై వచ్చిన బియ్యం తెచ్చుకోడానికి వీలు లేకపోతే ముఖ్యమంత్రిగారికి తెలియచేసాను. ఈ స్టేటుమెంటు మా ముఖాన పడవేసి వారు గైరుహాజరైనారు. ఇంటర్-స్టేటు రవాణాదారులలో 11 చెక్ పోస్టులు పెట్టారు, దానివల్ల మసూరీ ధర రు. 2.52 పైసలనుంచి రు. 2.40 లకు వచ్చిందని అంటున్నారు. అది వాస్తవమా అంటున్నాను, ఇటువంటి అబద్ధాలు, అసత్యాలు చెప్పవలసిన పని ఏమి వుంది? మార్కెట్లలో చాలాచోట్ల ప్రజలతో చర్చించినప్పుడు, సమావేశాలు జరిపినపుడు ఏమీ తగ్గలేదని స్పష్టంగానే వుంది. అప్పుడు అంకెలు వేస్తున్నారు. బోడిగుండుకు మొదట వేలుకు ముడివేసినట్లుగా చెక్ పోస్టులు పెట్టాం, బోర్డర్లలో స్మగ్లింగ్ ఆగిపోయింది. ధరలు తగ్గాయి అనడం సరైనది కాదు బియ్యం, పంచదార పంచడానికి చవక దుకాణాలు పెట్టాం అన్నారు. కొన్ని నెలలు సప్లయి లేనేలేదు. తూర్పు గోదావరి జిల్లాలో పంచదార యివ్వడమేలేదు మద్రాసునుంచి తెచ్చుకోవాలి, అంటున్నారు. ఈ విధానాలన్నీ ప్రజలను ఏడిపించే పద్ధతిలో నడుస్తున్నాయి తప్ప మరేమీ కాదు. ఇక్కడ చక్కగా ఏర్ కండిషన్డ్ గదులలో కూర్చుని, ప్రజలతో సంబంధం లేకుండా, రైతు పరిస్థితి తెలియకుండా, రైతు ఎంతకష్టపడి ఎన్ని యమయాతనలు పడి పండిస్తున్నాడో తెలుసుకోకుండా, ఇక్కడ తయారు చేసిన సూత్రాలు, సిద్ధాంతాలు ఏకరువుపెట్టడం ఎంత త్వరగా మానుకుంటే అంత మంచిదని నేను హెచ్చరిస్తున్నాను. ఇప్పుడు రైతు సుఖంగా లేడు కన్స్యూమరు సుఖంగా లేడు. ఇది మొనాబలిస్టులను మిల్లర్లను పెద్ద భూస్వాములను బాగుపరచే విధానం. ఎట్లాగు వారు పాలనచేయడానికి పుట్టనేపుట్టారు, దేవుడు జాతికి ఆ వరం ఇచ్చాడు కనుక వారు బాగుపడే పనులు చేసుకోమనండి. ప్రజలను ఎందుకు బాధపెడతారు? ఈ మాయ విధానాలు ఎందుకు అమలు చేస్తారు? వాస్తవంగా మీకు ప్రజలను మేలు చేయాలని ఉద్దేశం ఉంటే—రైతు పంట పండిస్తున్నాడు. అతనికి గిట్టుబాటు ధర ఇచ్చి పంట స్వాధీనం చేసుకోవచ్చును కదా. దానిపై మిల్లరుకు పర్సంటేజి అతని శక్తికిగాను ఇచ్చి ప్రజలకు పంపిణీ చేయించండి. ఇటువంటి కాగితాలు మా ముఖాన పడవేయడం మానివేయండి. సుబ్బారాయుడు గారు ఏమి ఉపన్యాసం చెబుతారా అని నేను అప్పుడే తల్బిబ్బులు అవుతున్నాను. ఈ ప్రభుత్వం ప్రజలను ఏడిపించడానికి ఉంది తప్ప ప్రజలను సుఖపెట్టడానికి కాని వాస్తవ విషయాలను తెలుసుకుని సక్రమంగా అమలు చేయడానికి కాని ఉందని నేను అనుకోడం లేదు. ఈ ప్రభుత్వం ఎప్పుడు దారిలో పడుతుందో నేను చెప్పలేను పది ఏమైనా ప్రజలకు బియ్యం అందుబాటులో ఉండాలి. రైతు ఇబ్బంది పడకుండా మధ్య దళారీలు మాయ పద్ధతులు అవలంబించకుండా ప్రభుత్వం దీనిని తన చేతులలోనికి తీసుకోడం కష్టమైన పని కాదు. అది ఎంత త్వరగా చేస్తే

అంత మంచిదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. సుబ్బారాయుడుగారు ఆ విధంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, మంత్రిగారు మొత్తం డిబేటు అంతా ఫాలో అయినారనుకుంటాను, సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా తమ అభిప్రాయం చెప్పడం జరిగింది. అదేమిటంటే రెండున్నర ఎకరాలు దాటిన 5 ఎకరాల వరకు ఎకరానికి మూడు క్వింటాల్సు చొప్పున లెవీ వేయడం సబబుకాదు ఎందుచేతనంటే మూడు ఎకరాల వాడికి 10 బస్తాలు, 12 బస్తాల వరకు పడుతుంది. తినడానికి గింజలు మిగులవు అనేటటువంటి ఆర్గ్యుమెంటు మొత్తం ఏకగ్రీవంగా చెప్పడం జరిగింది. ఈ విషయంలో మంత్రిగారు స్టేటుమెంటు యిచ్చేటప్పుడు కన్ సెషను యిస్తారని నేను కోరుతున్నాను తాను తినడానికి, పాలేరుకి తినడానికి ఉండదు. అందుకోసం సిస్టంలో తప్పు ఉంది. ఒక పాయింట్ మంత్రిగారు గుర్తించాలి. మన యిస్యూ ప్రయిస్‌కి మన ప్రొక్యూర్‌మెంటు ప్రయిస్‌కి చాలా డిఫరెన్సు ఉంది. 115 రూపాయలకి మనం తీసుకున్నటువంటి పార్ట్ బోల్డ్ 184 రూపాయిలకి అమ్ముతున్నాం. అలాగే 120 రూపాయలకు తీసుకున్న లాంగ్ బోల్డ్ 189 రూపాయలకు అమ్ముతున్నాం. అట్లాగే మీడియం కూడా 181 అల్లా 183 అంటే 30 రూపాయల నుంచి 36 రూపాయలవరకు మనం మధ్యస్థంగా పెంచుతున్నాం అనేటటువంటి గవర్నమెంటు వారు యిచ్చిన లెక్కల ప్రకారం అర్థం అౌతోంది. అంత అవసరమా? ప్రభుత్వ నేకరణ ధరకు రిలీజ్ ధరకు క్వింటాల్‌కు 36 రూపాయలు ఎందుకు పడాలి అన్నప్పుడు మొన్నటి వరకు రామచంద్రారెడ్డిగారు చెప్పిన నోషన్ ఒకటి ఉండేది. వైట్ ఎలిఫెంట్ ఎఫ్.సి.ఐ.కి యిస్తున్నాం. ఈ 36 రూపాయలు మింగేస్తున్నారు, అందుచేత పెరిగిందనే అభిప్రాయం ఆంధ్ర ప్రజానీకానికి ఉంది. కాని మన ప్రభుత్వం యిచ్చినటువంటి స్టాటిస్టిక్స్ చూస్తే సెంట్రల్ గవర్నమెంటు వల్ల ఎఫ్.సి.ఐ. వల్ల పెరిగేది రెండు రూపాయలు మూడు రూపాయల కంటె ఎట్టి పరిస్థితులలోను వారి వల్ల ధర పెరగడం లేదు. మిగిలినది స్టేటు గవర్నమెంటు వల్ల పెరుగుతున్నది. అందుకోసం సంథింగ్ కాంగ్ సంవ్వేర్ ఎఫ్.సి.ఐ.ని ఆధారం చేసుకుని స్టేటు గవర్నమెంటు వ్యాపారం చేస్తూ తినేవారికి విపరీతమైన ధరలకువస్తుందని సుబ్బారాయుడుగారు యిచ్చిన స్టేటుమెంటుప్రకారం కన్‌క్లూషన్‌కు రావచ్చును.ఎలారాడో వారుచెప్పాలి. బ్రోకెన్స్ అనే పేరుతో కట్స్ ఉన్నాయి. దీని లెక్కలు సరియైనవి తీస్తే గవర్నమెంటుకు కోటి రూపాయల వరకు వస్తుంది. కాని యిందులో చూపించలేదు. అది కూడా తినేవాడి మీదనే పడుతుంది. ప్రభుత్వం దళారీగా పనిచేస్తున్నది లేదనికి గాని, కన్‌స్యూమరుకు గాని న్యాయ సమ్మతంగా యాక్టు చేయడం లేదు రెండే మార్గాలున్నవి. ప్రభుత్వం కంప్లీటుగా మొత్తం ప్రొక్యూర్ మెంటు చేసి ప్రభుత్వమే పబ్లిక్ డిస్ట్రిబ్యూషను సిస్టం ఏర్పాటు చేయడం ఒక మార్గం: లేదా ఈ దళారులు లేక మిడిల్ మెన్ ఎప్పుడైతే తమంతంతకి వచ్చారో వ్యవసాయదారులు

8 30 p m.

దగ్గర కంట్రోలు రేటుకు తీసుకుంటూ ఓపెన్ మార్కెట్ ప్రభుత్వం ఒప్పుకుంటున్నప్పుడు బస్తాకు 50-60 రూపాయలు తేడా ఉంటుంది. స్వేచ్ఛగానే దాని రేటు పెంచుకుంటాడు. దీనికి ఎవరు బాధ్యులు? ప్రభుత్వం యొక్క పాలసీయే ఈ విషయంలో రెస్పాన్సిబుల్. హోర్డర్సు ఎందుకు హోర్డు చేస్తారు? పల్లికు మార్కెటులో బాగా పెరుగుతుంది. భూస్వాములు కూడా చీఫ్ ధాన్యం కొని మిల్లగుకు యిచ్చేసి, లేదా డిఫరెన్సు యిచ్చేసి నిలవ పెడుతున్నారు మార్కెట్టు రేటు ఎక్కువ ఉంటుంది కనుక కొంతమంది మిల్లర్సు రైతుల పేరుతో దాస్తున్నారు. దురదృష్ట వశాత్తు ఒక పెద్ద రైతు 4,000 బస్తాలు నిలువ చేస్తే అతనిని పట్టుకుంటే కేసుకూడా పోయినట్లు తెలిసినది తమ దృష్టికి తెస్తున్నాను. అంటే చిన్నవారి మీద హెరాస్‌మెంటు పెరుగుతుంది. పెద్దవారు తప్పుకుపోతున్నారు. ప్రభుత్వ విధానంలోని లోపమే దీనికి కారణం. మిల్లరు మీద ఆధారపడి ప్రొక్యూర్‌మెంటు మీగ ఆధారపడి స్వేచ్ఛగా రేటు పెంచుకోనిచ్చినందువల్ల రేటు పెరుగుతున్నది. రేటు కంట్రోలు చేయాలంటే మిడిల్ మెన్‌ను తీసివేస్తే తప్ప మన తరం కాదు ఈ రేటు తగ్గించడం. అందుచేత ఈ విషయంలో...

(శ్రీ) చల్లా సుబ్బారాయుడు :—హోల్ సేల్ ట్రేడింగ్ చేక్ ఓవర్ తప్పయింకొక మార్గం ఏమైనా ఉంటే ఆచరణ యోగ్యమైన మార్గం ఉంటే సజెస్టు చేయండి.

(శ్రీ) వంకా సత్యనారాయణ :— మంత్రిగారికి హోల్ సేల్ ట్రేడు చేకింగ్ ఓవర్ అంటే ఎందుకు భయమో నాకు అర్థం కావడం లేదు. స్టాఫ్ కావాలి. డబ్బు కావాలి. అవన్నీ ఉన్నాయి. ఎందుకోసం కాంగ్రెసు పార్టీ పాలసీని మంత్రిగారు మరచిపోయినారో తెలియదు. కాని ఫుడ్ గ్రెయిన్సు ఎసెన్షియల్ కమోడిటీస్ వాటిలో హోల్ సేల్ ట్రేడింగ్ జాతీయం చేయాలనే అసెంబ్లీ తీర్మానములున్నాయి.

(శ్రీ) చల్లా సుబ్బారాయుడు :—ప్రిన్సిపుల్ పైన ఒప్పుకుంటున్నాము.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—కొన్ని అవరణ యోగ్యమైన ఆల్టర్నేటివ్స్ ఉన్నవి, ఎఫ్.సి.ఐ. కి ధాన్యం ఎప్పుడైతే యిచ్చామో ఎఫ్.సి.ఐ. రేటు మన రాష్ట్ర ప్రభుత్వం వేయదు. ఆలిండియా మీద వారు అన్ని చార్జెస్ కలిపి యావరేజీ చేస్తుంటారు. అందుచేత తణుకులో బియ్యం తణుకులోనే ఎఫ్.సి.ఐ. వారి దగ్గరకు వెళ్లి వచ్చేసరికి బస్తాకు 86 రూపాయలు చెల్లించాలి. తణుకు గోడౌనులో పెట్టినా 86 రూపాయలు పెరిగిందంటే అది ఆలిండియా యావరేజీ వేయడంవల్ల ఆ రేటు పెరుగుతుంది. ప్రభుత్వం స్టెయిటుగా ఏ జిల్లాలోనివి ఆ జిల్లాలోనే తాలూకాలోని ఆ తాలూకాలోనే అక్కడి గోడౌన్సులోనే ప్రభుత్వమే ధాన్యాన్ని కొని ఆఫ్.ఎఫ్.సి.ఐ. ఏజెన్సీ ద్వారా కాకుండా డైరెక్టుగా ప్రభుత్వమే కొని నిలువ పెట్టడం ద్వారా 86 రూపాయలనుంచి 80 రూపాయలవరకు రెడ్యూస్ చేయగలుగుతాము.

(శ్రీ చల్లాసుబ్బారాయుడు :— ఏ ఐటెమ్సు క్రింద తగ్గించడానికి వీలుంటుందో వెస్ట్ గోదావరికి సంబంధించి సలహాలు యివ్వండి

(శ్రీ వంకా సత్యనారాయణ :— అన్ని ఐటెమ్సులోను తగ్గించవచ్చు నాగార్జునసాగర్‌లో ధాన్యం ఎండుతుంది అక్కడ గోడౌను ఫెసిలిటీ లేదు. తెనాలిలో గుంటూరులో ధాన్యం పంపిణీ కావాలంటే అక్కడ నుంచి తెప్పిస్తారు.

(శ్రీ చల్లా సుబ్బారాయుడు :—స్టోరేజి ఫెసిలిటీ లేదు. ఎక్కడో ఒక చోట నిలవ పెట్టాలి.

(శ్రీ వంకా సత్యనారాయణ :—స్టోరేజి ఫెసిలిటీకి ప్రభుత్వం పూనుకుని కట్టించాలి. లేదంటే ఎట్లా? మేము లేదని చెప్పవచ్చు కాని మీ డ్యూటీ ఏమిటని అడుగుతున్నాము. అందుచేత స్టోరేజి ఫెసిలిటీస్ క్రియేటు చేయాలి మిల్లర్సు దగ్గర స్టోరేజి ఫెసిలిటీస్ ఉన్నాయి. వాటిని వాడుకోవాలి, స్టేట్ వేర్ హౌసింగ్ పెట్టి ఏ ప్రాంతంలో ఉన్న ధాన్యమును కొని ఆ ప్రాంతంలోనే నిలువ పెట్టాలనే ఆలోచన ఉంటే ఈ ప్రాబ్లెమ్సు సాల్వ్ అవుతాయి. త్రూ ఏజెన్సీస్ ద్వారా వ్యాపారం చేసి కోట్లు సంపాదించాలనే ఆలోచన విడిచిపెట్టాలి డిస్ట్రిబ్యూషన్ సిస్టం కూడా కేవలం ఆఫీసర్సు మీద ఆధారపడ్డారు. పబ్లికు కంట్రోలు లేనందువల్ల డిస్ట్రిబ్యూషను సిస్టం ఫెయిల్ అయినది. పాపులర్ కమిటీస్ ఆధ్వర్యాన డిపోస్ పెట్టి ఏ గ్రామానికి ఎంత ఎంత పంపించాలి. అవసరం, లేబరు ఎక్కడ ఉంది అని పాపులర్ కమిటీస్ ద్వారా తప్పితే బ్యూరాక్రసీ మీద ఆధారపడితే సమస్యలు తప్పవు, లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ ఎరైజ్ అవుతుంది. అందుకోసం డిస్ట్రిబ్యూషనులోనే మార్పు రావాలి. ప్రొక్యూరుమెంటులోనే మార్పు రావాలి. మిడిల్ మెన్‌ను మనం తొలగించి ఎఫ్.సి.ఐ. ద్వారా కొని అమ్ముతాం అంటున్నారు. కేవలం లాభాపాశే కనిపిస్తున్నది. ఎందుచేతనంటే ఎఫ్. సి. ఐ. కంటె మీకు వచ్చిన లాభం ఎక్కువ కనిపిస్తున్నది. మిల్లరుల మీద ఆధారపడకుండా ఉంటే ధరలు కంట్రోలు చేస్తారు. ఆధారపడి కొంత ఫ్రీగా వదిలినందువల్ల మార్కెట్టు ధర పెరిగింది. కారణం మీ విధానం వ్యక్తిగతంగా సివిల్ సప్లయిస్ మినిస్టరు సమస్య కాదు. ప్రభుత్వంయొక్క ప్రొక్యూర్‌మెంటు విధానం మిల్లర్సు మీద ఆధారపడే విధానంవల్ల ధర పెరిగింది. ఆల్టర్నేటివ్‌గా స్టేటు ఏ ప్రాంతంలో ఉండే ధాన్యం అక్కడే ప్రొక్యూరు చేసి నిలువ ఉంచినట్లయితే ఎక్కడ డెఫిసిట్ ఉందో అక్కడికి తెచ్చుకుంటాము. పైగా రిలీజ్ ధరలు పెరుగుతుంటే ప్రొక్యూరుమెంటు మొదలు పెట్టాం. స్టేటు బఫరు స్టాకులోనుంచి ఎప్పుడైతే రిలీజ్ చేస్తారో అప్పుడు మార్కెట్టు ధర కంట్రోలు అవుతుంది. ఆ పని చేయాలి. డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో పాపులర్ కమిటీస్ ద్వారా డిస్ట్రిబ్యూట్ చేయాలి. మిడిల్ మెన్‌ను

తీసివేయాలి. మొత్తం లేక్ ఓవర్ చేయరు. మాకు తెలుసును. మీకు భయంగా ఉంది. మీ రెస్పాన్సిబిలిటీస్ ఎక్కువ కొతాయి. అందుకోసం లేక్ ఓవర్ కాకుండా ఇప్పుడున్న మిడిల్ మెన్ మీద ఆధారపడకుండా ఉండే సిస్టం ఉంది. దానిని పరిశీలన చేసి అమలుపరిస్తే ధరలు కంట్రోలు చేయగలం లేకపోతే చేయలేమని మనవి చేస్తున్నాను.

8-40 p. m. షుగర్ పట్టణాలలో వున్నవారు ఎక్కువ తింటారని, పల్లెలలో వున్నవారు తక్కువ తింటారని పల్లెలలో అరకిలో, పావు కిలో ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయం. ఈ నాడు గ్రామాలలో కాఫీ, టీ వ్యాపారం ఎక్కువ అయింది కనుక కార్డ్ సిస్టమ్ పై ఫ్యామిలికి ఇంత ఇవ్వాలనే పద్ధతి ప్రవేశపెట్టాలని, గ్రామాలకు ఇచ్చే కోటా పెంచాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) సి హెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రొడ్యూసర్ లెవిలో వుండే సాధకబాధకాల గురించి మాట్లాడారు. చాలా మంది ప్రొడ్యూసర్ లెవి తీసుకోకూడదనే మాట చెప్పలేదు. కాకపోతే ఎగ్జెమ్షన్ లిమిట్ దాటిన తరువాత 30 సెంట్లు కాని, అర ఎకరం కాని ఎంత వున్నప్పటికి రెండున్నర ఎకరాలకు మించిన రేటునే అన్వయిస్తున్నారని చెప్పారు. లెని సమస్యకు పోక ముందు గౌరవసభ్యులకు ఒక మాట మనవిచేయదలచాను. దేశం మొత్తం మీద పండిన పంటలను రైతుల అవసరాలు పోను మిగిలిన సర్ ప్లస్‌ను తీసుకొని, నిల్వచేసి ఏ ఏ ప్రాంతాలకు అవసరమో ఆయా ప్రాంతాలకు సప్లయి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుని నడపే పద్ధతి ఒకటి వుంది. ప్రొక్యూర్‌మెంట్ విధానంలో లోపాలు వున్నాయని గౌరవసభ్యులు చెప్పారు. గ్రామాల నుండి ధాన్యం తెచ్చి మిల్స్‌లో ఆడించి గోడౌన్స్‌లో నిల్వచేయడం, ఫలానా జిల్లాలో ఫలానా గ్రామంలో ఇంత ఈ సమయంలో అవసరం అని తుఱ్ఱుంగా ఒక ప్లాన్ వేసి లారీల ద్వారా కాని, రైళ్ల ద్వారా కాని పంపాలి. లారీల ద్వారా పంపితే చాలా ఎక్కువ ఖర్చు అవుతుంది. ఒక వైపు పంటలు దెబ్బతిన్నాయని చెపుతారు. పాలవెల్లి గారు శ్రీకాకుళం జిల్లాలో పంటలు దెబ్బతిన్నాయి అంటూ మరొక వైపు ఫెయిర్ ప్రైస్ షాప్స్‌లో ఎలాట్‌మెంట్ తగ్గించారు అని చెబుతారు. ప్రభుత్వం ముందు రెండు సమస్యలు వున్నాయి. ప్రభుత్వం ఈ మొత్తం బాధ్యత తీసుకోవడమా లేకపోతే తరుగు రాష్ట్రాలు కేరళ కాని, మరొకటి కాని వాటికి సహాయపడటానికి సెంట్రల్ పూల్‌కు సంబంధించినంతవరకు ప్రొక్యూర్ చేసి మిగిలింది ఫ్రీమార్కెట్‌లో వదలిపెట్టటమా ? పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ కావాలని కొందరు సభ్యులు చెప్పారు. మా గ్రామంలో లేదు. మా గ్రామానికి కావాలి, మా గ్రామానికి తక్కువ ఇచ్చారని పెద్దలు చెబుతున్నారు. అటువంటప్పుడు మొత్తం రైతాంగం నుండి తీసుకొని సప్లయి చేయడం. ఆ విధానం అమలు పర్చటానికి వీలు కానప్పుడు ప్రొడ్యూసర్స్ లెవి అమలు జరపడం. పల్లెలలో, మారుమూల గ్రామాలలో

ధాన్యం తీసుకోవాలన్నప్పుడు చాలా ఇబ్బందులు కలుగుతాయి, ఎక్కువ ఖర్చు అవుతుంది ఆ అనుభవంతోనే కొంతవరకూ ప్రొడ్యూసర్స్ లెవి మానుకోవడం జరిగింది. మిల్ లెవి మీదనే ఆధారపడటం జరిగింది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మన రాష్ట్రంలో తక్కువగా వుంది. రాను రానూ మన రాష్ట్రములో ఎక్కువ చేస్తున్నాము అది కేంద్ర ప్రభుత్వ విధానం అయితేనేమీ, కాంగ్రెసు విధానం అయితేనేమీ అది చేస్తున్నాము నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ మిల్లర్స్‌కై టార్గెట్ ఫిక్స్ చేసి, పట్టిడి చేస్తున్నారని చెప్పారు. మనకు ధాన్యం కావలసి వచ్చినప్పుడు రూల్స్ ప్రకారం కొంత చేయకతప్పదు. ప్రొక్యూర్ మెంట్ రేట్‌కు మార్కెటు రేటుకు తేడా వున్నప్పుడు రైతాంగం నుండి కాని, మిల్లర్స్ నుండి కాని ఆందోళన రావడం సహజం. ప్రొక్యూర్ మెంట్ రేటుకు, మార్కెటు రేటుకు 20,30 రూపాయలు తేడా వున్నప్పుడు ఎంతో కష్టపడి కూలీలకు కాని, ఎరువులకు కాని ఎంతో ఎక్కువ ఖర్చు పెట్టి పండించిన రైతు బాధ పడతాడు. అది కాదని నేను అనను ఒకప్రక్క శ్రీకృష్ణగారు కిలో రూపాయికి, రూపాయి పావలాకు, డబ్బయి అయిదు పైసలకే సప్లయి చేయాలని చెబుతున్నారు. ఖండాలు తీసుకొని వస్తారు. దేశ ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని, ప్రొక్యూర్ మెంట్ రేటు పెంచితే ఫైనాన్షియల్ ఇంపాక్ట్ ఏవిధంగా వుంటుందనేది లెక్క వేసి - ఒక్క మాట చెబుతాను. ప్రొక్యూర్ మెంట్ రేట్ పెంచటానికి గట్టిగా ప్రయత్నం చేసింది మన రాష్ట్రం ఒకటేనని మనవిచేస్తున్నాను. కేంద్రం అన్ని విషయాలు దృష్టిలో పెట్టుకొని 74 రూపాయలు నిర్ణయించడం జరిగింది. వ్యత్యాసం వుంది. రైతులు చాలా బాధపడుతున్నారు, మార్కెటులో అన్నీ ఎక్కువ ధరలకు కొని ఇక్కడ ధాన్యం ప్రొక్యూర్ మెంట్ రేటుకు ఇవ్వాలంటే వారు నష్టపడుతున్నారని నాగయ్యగారు చెప్పారు ఇది నిజమే అది ఒక విషస్ సర్కిల్. It is vicious circle, that has been our experience, But what is the way out ! అనేది గౌరవసభ్యులు ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

Sri M. Narayana Reddy :—Sir, a number of specific issues have been raised in the debate. The Minister is beating about the bush. It he going to answer the points raised here or not, or whether he would do so at the end or what, we do not know. So far we are hearing things, in general. We have not questioned the imple mentation of policy and Rules framed by the Government. If violation of a Rule is treated as a business tactic, I have nothing to say!

8-50 p. m.

శ్రీ వి. శ్రీకృష్ణ:— నారాయణరెడ్డిగారు పాలసి వున్నట్లు చెబుతున్నారు. గవర్నమెంటుకు పాలసి,ఒకటి వున్నదని అనుకుంటున్నారు. పాలసి ఏమిటో మాకు తెలియడం లేదు అది ఏమిటో చెప్పడంలేదు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ వద్దనుకున్నారా పెట్టదలచుకున్నారా?

(శ్రీ) సి హెచ్. సుబ్బారాయుడు :—పబ్లిక్ డిస్ట్రిబూషన్ సిస్టం ఇప్పుడు వున్నది కదా.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—మీ పంపకంవల్ల మనిషికి ఒకటిన్నర కిలో ఇస్తున్నారు.

(శ్రీ) సి. హెచ్. సుబ్బారాయుడు :—ఇంకా మినహాయింపులు కావాలి. ప్రొడ్యూసర్ లెవి తీసుకోకూడదు అని మాట్లాడితే ఎట్లా? ప్రభుత్వ యంత్రాంగంలో క్రింది నుండి పై వరకు ఎక్కడ ఏ లోపం లేకుండా నడుపుతున్నామని చెప్పటానికి సాహసించడం లేదు అక్కడక్కడ లోపాలు లేవని కాదు.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ :—ఓపెన్ మార్కెటు రేటుకు, గవర్నమెంటు నిర్ణయించిన రేటుకు తేడా వుండటంవల్ల రైతు లాభ పడుతున్నాడు అని మంత్రిగారి చెప్పారు. ఆ మార్జిన్ తగ్గటానికి గవర్నమెంటు ఏ స్టెప్స్ తీసుకుంటున్నది?

(శ్రీ) సి హెచ్. సుబ్బారాయుడు :—ప్రొడక్షన్ పెరిగితే తప్ప ఈవిషియస్ సర్కిల్ నుండి తప్పుకోటానికి వీలులేదని మనవి చేస్తున్నాను. We must make all efforts to raise our production.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—పంచదార ప్రొడక్షన్ పది సంవత్సరాల నుండి పెరుగుతున్నా ధర కూడా ఆంజనేయుని తోక మాదిరి పెరుగుతూనే వుంది. ప్రొడక్షన్ పెరుగుతున్న కొద్ది ధరలు పెరుగుతున్నాయి.

(శ్రీ) సి హెచ్. సుబ్బారాయుడు :—ఇతర దేశాలకు పంపిస్తున్నాము అనా మనమే కాదు, ఇతర దేశాలు కూడా చేస్తున్నాయి. రష్యా చేస్తున్నదీ, చైనా చేస్తున్నది...

(శ్రీ) యం. నాగిరెడ్డి :—ప్రొడక్షన్ పెరగడం ఒక్కటే కాదు, రైతుకు కావలసిన వస్తువులు, ఎరువులు, ఎసెన్షియల్ కమోడిటీస్ సక్రమమైన రేటుకు ఇప్పించాలి. అవి బ్లాకు మార్కెట్‌లో తప్ప కంట్రోలు రేటుకు దొరకడం లేదు

(శ్రీ) సి హెచ్. సుబ్బారాయుడు :—చొక్కారావుగారి పుణ్యాన ఈ సంవత్సరం ఎరువులు ఎక్కువగా వచ్చాయి

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ :—మన ఎచీవ్‌మెంట్సు గురించి చెప్పేటప్పుడు మన ప్రొడక్షన్ ఫిగర్సును బ్రహ్మాండంగా చూపుతారు. మన రాష్ట్రంలో ప్రొడక్షన్ దాదాపు 41 లక్షల టన్నుల పాడి వుందని; 5 నుండి 6 లక్షల టన్నులు సర్‌ప్లస్ వుందని గవర్నమెంటు అనేకసార్లు చెప్పింది. బంపర్ క్రాప్ 15 లక్షలు అదనంగా పండింది, ప్రొడక్షన్‌తో పాటు ధరలు కూడా పెరుగుతున్నాయి. మనకు చైనా వద్దు పరలోకం వద్దు. ఓపెన్ మార్కెట్‌లోవున్న రేటుకు,గవర్నమెంటు నిర్ణయించిన

రేటుకు వున్న తేడాను తగ్గించటానికి ప్రభుత్వం దగ్గర పాలసి వున్నదా, ఏమైనా స్టెప్సు వున్నవా చెప్పండి.

శ్రీ సిహెచ్ సుబ్బారాయుడు :—నాకు తెలిసినంతవరకు పోయిన సంవత్సరం 41 లక్షల దిగుబడి వుంటే ఈ సంవత్సరం 38 లక్షలు వుంది. ప్రొడక్షన్ తగ్గింది కాని పెరగలేదని మనవిచేస్తున్నాను. శ్రీ కాకుళం, విశాఖ జిల్లాలో అనావృష్టి వల్ల ప్రొడక్షన్ తగ్గిందన్నారు, ధరలు తగ్గటానికి గౌరవసభ్యుల వద్ద ఏమైనా మార్గాలు వుంటే చెప్పండి, మార్కెట్‌కు రాగానే మిల్లర్స్ కాని పెద్ద పెద్ద రైతులు కాని, ట్రేడర్స్ కాని హోర్డింగ్ చేస్తూవుండటం వల్ల ధరలు పెరుగుతున్నాయనేదానిలో సందేహం లేదు. కోర్టులో పిగి పోయింది అని వంకా సత్యనారాయణగారు ఒక ఉదంతం చెప్పారు. ప్రొడ్యూసర్సు లెవి ఇవ్వని పెద్ద రైతులను మీసా క్రింద పట్టుకుంటే కుడిపూడి ప్రభాకరరావుగారు ఎంత దుర్మార్గం అని చెప్పారు. పెద్దవారి వద్ద వుండే ధాన్యాన్ని రిక్విజిట్ చేయటానికి చర్యలు తీసుకుంటున్నాము, లెవి ఇచ్చిన తరువాత రైతాంగం తమ కిష్టమైన ధరకు తాము అమ్ముకొనే స్వేచ్ఛ ఇచ్చారుకదా.

శ్రీ వంకా సత్యనారాయణ :—అవసరమైన లెవి ఇచ్చిన తరువాత అదే పనిగా హోర్డింగ్ చేసుకుంటూ పోయినప్పుడు టచ్ చేస్తే ఎవరూ అభ్యంతరం State; and పట్టరూ. వాటిని రిక్విజిట్ చేయవద్దు అని ఎవరూ చెప్పటంలేదు. కాని ఆలా (I రిక్విజిట్ చేయడం లేదనే మా చార్జి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మంత్రిగారు ఒక్క మాటకు సమాధానం చెప్పండి గవర్నమెంటుకు ఇంటి ట్రేడెడ్ వైస్ పాలసి వున్నదా ?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—లేదు. తప్పవుంటే మేము ఒప్పుకుంటాము. ధరలు తగ్గాలంటే అవసరాలకు మించి వున్న ధాన్యం ప్రతి రైతు నుండి రిక్విజిట్ చేసి తీసుకోవడం ఒక సాధనం. రైతులకు కావలసిన ఎసెన్షియల్ కమ్మోడిటీస్ సరసమైన ధరలకు అందించడం లేదని సభ్యులు చెప్పారు. మేము అంగీకరిస్తున్నాము. ఏదైనా గౌరవసభ్యులు సలహా ఇవ్వండని కోరుతున్నాను.

9.00 P. M. Mr. Speaker :—The House now stands adjourned to meet again at 8. 30 a m. tomorrow.

(The House then adjourned till Half-past Eight of the clock on Friday the 14th February, 1975.)